అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

www.navatelangana.com

సోమవారం 09-09-2024 సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 | సంచిక : 251 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 16 పేజీలు | వెల : 6.50

ఇంకా చల్లారని మణిపూర్

- 400 రోజులు.. 230కి పైగా మరణాలు
- 67 వేల మంది నిరాశ్రయులు



7లో

హైడ్రా దడ

ఎఫ్టీఎల్‌, బఫర్‌ జోన్లలో అక్రమ నిర్మాణాల కూల్చివేత

దాదాపు మాయమైన మాదాపూర్‌ సున్నం చెరువు

సున్నం చెరువును పూడ్చి..బోర్లు వేసి నీటి వ్యాపారం

అమీన్‌పూర్‌లో ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలు నేలమట్టం

ఆదివారం తెల్లవారుజాము నుంచే కూల్చివేతలు

వివరాలు 15లో



వైద్యులను రక్షించలేం

హింసకు వ్యతిరేకంగా డాక్టర్లను కాపాడే విషయంలో కేంద్రం స్పష్టీకరణ : ఆర్టీఐ సమాచారంలో వెల్లడి

న్యూఢిల్లీ : దేశంలో వైద్య సంరక్షణ నిపుణులు, వైద్యులపై జరిగే హింసకు వ్యతిరేకంగా తీసుకునే చర్యలపై కేంద్రం మరోసారి తన వైఖరిని తెలిపింది. తాము ఎలాంటి ప్రత్యేక చట్టాన్నీ రూపొందించబోమని స్పష్టం చేసింది. సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) కింద అడిగిన ప్రశ్నకు సమాధానంగా కేంద్రం ఈ విషయాన్ని వెల్లడించింది. ఇటీవల కోల్‌కతాలోని జూనియర్‌ డాక్టర్‌పై దారుణ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం రేపిన ...15లో



యూఎస్‌లో రాహుల్‌


మూడు రోజుల పర్యటన

స్వాగతం పలికిన ప్రవాసీ భారతీయులు, ఐఓసీ సభ్యులు

రెండు దేశాల బంధాన్ని బలోపేతం చేసే చర్చల కోసం ఆసక్తిగా చూస్తున్నా : రాహుల్‌ 15లో







ఎస్సారెస్పీ, సాగర్‌ ప్రాజెక్టుల నుంచి నీరు విడుదల

మళ్లీ వరద పోటు

మరోసారి ఎస్సారెస్పీ, సాగర్‌ గేట్లు ఎత్తివేత

ఎడతెరపిలేకుండా కురుస్తున్న వర్షాలతో ఇప్పటికీ రాష్ట్రం తేరుకోలేదు. జలదిగ్బంధం నుంచి బయటపడినా..ఇంకా వరద బురద, ఇండ్లలో ఉన్న సామాన్లన్నీ దెబ్బతిన్నాయి.తినటానికి సరుకుల్లేక, పూట గడవక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాలు మరింతగా భయాందోళనకు గురిచేస్తున్నాయి. ప్రాజెక్టులకు వరదపోటు ఉధృతమవుతోంది. నీటి ప్రవాహాలను కిందకు వదిలేస్తున్నారు. దీంతో మళ్లీ ముప్పు పొంచి ఉన్నదని ఇప్పటికే ముంపుల్లో ఉన్న ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

వివరాలు 7లో

ఎగువ నుంచి ఉధృత ప్రవాహం

ప్రాజెక్టుల నుంచి కొనసాగుతున్న నీటి విడుదల

బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం

పలుచోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం

ఎక్కువ ప్రాంతాలకు మోస్తరు వర్ష సూచన

వివరాలు 15లో...

అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు

మీడియా అకాడమీకి రూ.10 కోట్లు



వ్యవస్థలపై నమ్మకం పెంచేందుకు ప్రక్షాళన: జేఎన్‌జే హౌసింగ్‌ సొసైటీకి భూపత్రాలను అందజేసిన సీఎం రేవంత్‌ రెడ్డి

మిగతా జర్నలిస్టులకు ఫ్యూచర్‌సిటీలో భాగస్వామ్యం చేస్తామని హామీ

సమస్యలను ప్రజాకోణంలో రాసేది కమ్యూనిస్టు పత్రికలే

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్‌

అర్హులైన ప్రతి జర్నలిస్టుకు న్యాయం చేస్తామని సీఎం రేవంత్‌ రెడ్డి హామీ ఇచ్చారు. వారందరిని ఫ్యూచర్‌ సిటీలో భాగస్వాములను చేస్తామని తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో సమాచార శాఖ, మీడియా అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జవహర్‌లాల్‌ నెహ్రూ జర్నలిస్టు హౌసింగ్‌ సొసైటీకి (పేట్‌ బషీర్‌బాగ్‌) భూమికి సంబంధించిన హక్కు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ రుగ్మతలకు చికిత్స చేసే డాక్టర్లు జర్నలిస్టులని కొనియాడారు. అలాంటి జర్నలిస్టులు అనారోగ్యం బారిన పడకుండా నాటి ముఖ్యమంత్రి వై.ఎస్‌.రాజశేఖర్‌ రెడ్డి . ఇండ్ల స్థలాలు కేటాయించాలని నిర్ణయించినట్టు గుర్తుచేశారు. ఆరోగ్య భద్రత కూడా ...3లో

నలిమెల భాస్కర్‌కు కాళోజీ పురస్కారం

అందెశ్రీ నేతృత్వంలో కమిటీ ఎంపిక



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్‌

ప్రముఖ సాహితీవేత్త, బహుభాషా కోవిదుడు నలిమెల భాస్కర్‌కు 2024 కాళోజీ నారాయణరావు సాహితీ పురస్కారం లభించింది. ఆయన జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా సాహితీ పురస్కారం అందిస్తోంది. ఈ ఏడాది అవార్డు గ్రహీత ఎంపిక కోసం అందెశ్రీ నేతృత్వంలో ఏర్పాటు చేసిన కమిటీ సిఫారసుల మేరకు భాస్కర్‌ను ...15లో

రైతు రుణమాఫీ సగం కూడా కాలేదు

సురేందర్‌రెడ్డిది ఆత్మహత్య కాదు..సర్కారు హత్యే

రైతులందరికి వెంటనే రుణమాఫీ చేయాలి : మాజీ మంత్రి హరీశ్‌రావు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్‌

రాష్ట్రంలో సగం మంది రైతులకు కూడా రుణమాఫీ కాలేదని మాజీమంత్రి హరీశ్‌రావు విమర్శించారు. ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అందరికీ రుణమాఫీ అయిందని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పేవన్ని పచ్చి అబద్ధాలని ఆరోపించారు "తొమ్మిది నెలల కాంగ్రెస్‌ పాలన రైతుల పాలిట యమపాశంగా మారింది. సురేందర్‌రెడ్డి ఆత్మహత్యే దానికి సాక్ష్యం. నా చావుకు కారణం క్రాప్‌ లోన్‌ మాఫీ కాకపోవడమేనని తన బ్యాంక్‌ పాస్‌ బుక్‌ మీద సూసైడ్‌ నోట్‌లో ఆయన స్పష్టంగా రాశారు" అని హరీశ్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. పంద్రాగస్టు వరకే రైతులందరికి రుణమాఫీ చేశామని సీఎం అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. రేషన్‌ కార్డుతో లింక్‌ లేదని అసెంబ్లీ సాక్షిగా సర్కార్‌ చెప్పిన మాటలన్ని అబద్ధాలేనని గుర్తు చేశారు. ప్రభుత్వం చెబుతున్న మాటలకు చేతలకు పొంతన లేదని స్పష్టమవుతుందోని అన్నారు. రేంత్‌రెడ్డి పాలనలో ఇప్పటి వరకు 475 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని విమర్శించారు. రుణ మాఫీకి రూ.49 వేల కోట్లని ఎన్నికల ముందు చెప్పిన సీఎం అసెంబ్లీలో ఆ మొత్తాన్ని రూ.31 వేల కోట్లకు కుదించారనీ, బడ్జెట్లో మాత్రం రూ.27 వేల కోట్లు మాత్రమే కేటాయించారని విమర్శించారు. తీరా అమలుకొచ్చేసరికి రూ.16 వేల కోట్లు మాత్రమే విడుదల చేశారని గుర్తు చేశారు. రైతు భరోసా అంతుచిక్కని సమస్యగా మారిందని ఎద్దేవా చేశారు. వ్యవసాయ శాఖ మంత్రి మాటలకు, ముఖ్యమంత్రి మాటలకు పొంతన లేకుండా ఉందని విమర్శించారు. ప్రభుత్వం ఎన్నికల ముందిచ్చిన హామీ మేరకు వెంటనే రైతులందరికి ...15లో

రాజకీయాలకతీతంగా ఆదుకోవాలి



వరద బాధితులకు కేంద్రం అండగా ఉంటుంది

మంత్రి పొంగులేటితో కలిసి ఖమ్మంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పర్యటన

నవతెలంగాణ-తిరుమలాయపాలెం

విపత్తులు వచ్చినప్పుడు రాజకీయాలకు అతీతంగా ప్రజలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని, వరద బాధితులకు కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని, అన్ని రకాలుగా సహకారం అందిస్తుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం రాకాసి తండాలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి కిషన్‌ రెడ్డి, ఎంపీలు ఈటల రాజేందర్‌, కొండా ...15లో

హర్యానా ఎన్నికల వేళ బీజేపీకి తలనొప్పి

మొదట కంగనా..

ఇపుడు బ్రిజ్‌ భూషణ్‌ వంతు



వివరాలు 3లో...

మున్నేరు ఉప్పెనతో జనజీవనం కకావికలం అయింది. ఆర్థికంగా అనేక నష్టాలను చవిచూడాల్సి వచ్చింది. ఆస్తి, ప్రాణనష్టం భారీ స్థాయిలో చోటు చేసుకుంది. రూ.339.46 కోట్ల విలువైన ప్రభుత్వ, ప్రయివేటు ఆస్తులు దెబ్బతిన్నట్టు ప్రాథమిక అంచనా వేశారు. ఆగస్టు 31, సెప్టెంబర్‌ 1 తేదీన సంభవించిన వర్షాలు, వరదలపై ఈనెల 6వ తేదీ వరకు అందిన సమాచారం ప్రకారం ఈ ప్రాథమిక అంచనాలను రూపొందించారు.

మున్నేరు నష్టం రూ.339 కోట్లు

మౌలిక సదుపాయాలకు రూ.180 కోట్లు

రూ.111 కోట్ల విలువైన పంటలు నీటిపాలు

దెబ్బతిన్న ఇండ్లు 15వేలు..నష్టం రూ.10 కోట్లు

స్కూల్స్‌, హాస్పిటల్స్‌లాస్‌ రూ.9.23 కోట్లు

విద్యుత్‌శాఖకు రూ.7కోట్లు..మత్స్యసంపద రూ.4 కోట్లు

పశుసంపద రూ.కోటికి పైగా..వరదల్లో ఆరుగురు మృతి



నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

ప్రభుత్వ అంచనాల ప్రకారం రోడ్లు, వంతెనలు, ఇతరత్ర మౌలిక సదుపాయాలు దెబ్బతినడంతో రూ.180 కోట్లు నష్టం వాటిల్లినట్టు తేల్చారు. రూ.111.87 కోట్ల విలువైన పంటలు దెబ్బతిన్నట్టు నిర్ధారించారు. విద్యుత్‌శాఖకు రూ.7కోట్ల నష్టం వాటిల్లింది. స్కూల్స్‌, హాస్పిటల్స్‌ దెబ్బతినడంతో రూ.11 కోట్ల నష్టం జరిగింది. 15,055 ఇండ్లలోకి నీరు చేరింది. తద్వారా రూ.9.78 కోట్ల నష్టం వాటిల్లిందని, పక్కా ...3లో

రోడ్డు పక్కన పసికందు

- గుర్తుతెలియని వ్యక్తులు వదిలేసి వెళ్లిన వైనం
- శిశువు ఏడుపులు గమనించి చేరదీసిన మాజీ ఎంపీటీసీ పస్తం లక్ష్మీ నరహరి
- పసికందు ఆస్పత్రికి తరలింపు
- పిల్లలు అవసరం లేకపోతే 1098 సమాచారం ఇవ్వండి : మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారుల విజ్ఞప్తి



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

సిద్దిపేట జిల్లా దుబ్బాక రూరల్ మండలం తిమ్మాపూర్ గ్రామంలో శనివారం దారుణం చోటుచేసుకుంది. అప్పుడే జన్మించిన నవజాత శిశువును గుర్తుతెలియని వ్యక్తులు బట్టలో చుట్టి ప్లాస్టిక్ టబ్‌లో బోర్లేసి తిమ్మాపూర్ జాతీయ రహదారిపై వదిలేసి వెళ్లారు. ఈ క్రమంలో ఆ పక్కగా వెళుతున్న మాజీ ఎంపీటీసీ పస్తం లక్ష్మీ నరహరి.. జాతీయ రహదారి పక్కనున్న గోదాం సమీపంలో పసికందు ఏడుపులు వినిపించడంతో వెళ్లి చూసి చేరదీశారు. అనంతరం సిద్దిపేటలోని సంరక్ష పిల్లల ఆస్పత్రికి తరలించారు. ఈ విషయం తెలుసుకున్న దుబ్బాక ఐసీడీఎస్ సీడీపీఓ ఎల్లయ్య, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు హుటాహుటిన ఆస్పత్రికి వెళ్లి శిశువుపై ఆరా తీశారు. అనంతరం వైద్యాధికారులతో మాట్లాడి బాబు ఆరోగ్య పరిస్థితులు తెలుసుకున్నారు.

అనంతరం సీడీపీవో ఎల్లయ్య మీడియాతో మాట్లాడుతూ.. బాబు 2.2 కేజీలు ఉన్నాడని, ప్రస్తుతం ఎలాంటి ఆరోగ్య సమస్యలు గుర్తించలేదని వైద్యులు నిర్ధారించినట్టు తెలిపారు. చికిత్స అనంతరం శిశు గృహానికి పంపనున్నట్టు చెప్పారు. తెలిపారు. మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు మాట్లాడుతూ.. ఎవరికైనా పిల్లలు అవసరం లేకపోతే చైల్డ్ లైన్ నెంబర్ 1098కు సమాచారం ఇవ్వాలని, అంతే కానీ రోడ్డు పక్కన వదిలి వెళ్లడం సరికాదని విజ్ఞప్తి చేశారు.

బీఆర్ఎస్‌కు గడ్డం శ్రీనివాస్ యాదవ్ రాజీనామా

నవతెలంగాణ -సుల్తాన్‌బజార్



బీఆర్ఎస్ పార్టీకి ఆ పార్టీ సీనియర్ నేత, హైదరాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి గడ్డం శ్రీనివాస్ యాదవ్ గుడ్ బై చెప్పారు. గతంలో హైదరాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌గా సేవలందించిన ఆయన ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో హైదరాబాద్ పార్లమెట్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చెందారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి పదవితో పాటు పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్టు తెలిపారు. తన రాజీనామా లేఖను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్‌కు పంపించినట్టు చెప్పారు. త్వరలో గోషామహల్ అసెంబ్లీ నియోజకవర్గం ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అనుచరులు, శ్రేయోభిలాషులతో చర్చించిన అనంతరం భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానన్నారు.

బాసర ట్రిపుల్ ఐటీపై సర్కార్ ద్వంద నీతి

- మాజీమంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బాసర ట్రిపుల్ ఐటీ సమస్యలపై సర్కార్ ద్వంద నీతి ప్రదర్శిస్తున్నదని మాజీమంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా స్పందించారు. పూర్తి స్థాయి వీసీ నియామకం, నిధుల గోల్ మాల్, సిబ్బంది నియామకాలు తదితర 17 డిమాండ్లతో విద్యార్థులు నాలుగు రోజులుగా ఆందోళన చేస్తున్నారు. ప్రతిపక్షంలో ఉన్నపుడు ప్రచార యావ కోసం ట్రాక్టర్‌లో వెళ్లి కళాశాల గోడ దూకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నానాయాగి చేశారు. గద్దెనెక్కిన తర్వాత ఎందుకు మాట్లాడటం లేదు" అని ప్రశ్నించారు.

Galada Power and Telecommunication Ltd.
Regd. Office: P 2/6 I.D.A, Block III, Uppal, Hyderabad-500039.
CIN:L64203TG1972PLC001513 Website: www.galadapower.com Email: fa@galadapower.com

ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా కంపెనీ యొక్క డిపాజిటరీ పార్టిసిపెంట్స్/ ఆర్‌టిఏతో వారి ఇమెయిల్ అడ్రస్‌లను నమోదుచేసిన సభ్యులకు ఎలక్ట్రానికల్లీ పంపబడిన ఏజిఎం నోటీసులో పేర్కొన్న వ్యాపార నిర్వహణకు గలాడ పవర్ అండ్ కమ్యూనికేషన్ లిమిటెడ్ (ది కంపెనీ) యొక్క సభ్యులు 52వ వార్షిక సర్వసభ్య సమావేశం కంపెనీ రిజిస్టర్డు ఆఫీసు: పి 2/6, ఐడిఏ, బ్లాక్ 3, ఉప్పల్, హైదరాబాద్-500039 వద్ద సోమవారం, 30 సెప్టెంబర్, 2024 ఉ.11.00గం.లకు (ఐఎస్‌టి) నిర్వహించబడును.

కంపెనీ యొక్క నోటీసు మరియు వార్షిక రిపోర్టు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.galadapower.com లో మరియు బిఎస్ఇ లిమిటెడ్: www.bseindia.com లో కూడా అప్‌లోడ్ చేయబడినది.

ఆమోదించబడిన రిజల్యూషన్ ప్లాన్ నిబంధనల ప్రకారం, కంపెనీ యొక్క ప్రస్తుత పెయిడ్-అప్ ఈక్విటీ షేర్ క్యాపిటల్ రూ.10 చొప్పున రూ.7,48,980కు సంబంధించి యొక్క 74,89,880 ఈక్విటీ షేర్ల నుండి రూ.7,48,98,800 మొత్తంలో రూ.74,898 ఈక్విటీ షేర్లకు తగ్గించబడింది. మూలధన తగ్గింపు కోసం బిఎస్ఇ రికార్డ్ తేదీ 01.09.2023ని ఆమోదించింది. ప్రస్తుతం ఉన్న ఈక్విటీ షేర్ హోల్డర్లలో 01.09.23 నాటికి ఈక్విటీ షేర్ హోల్డింగ్ వారి హోల్డింగ్‌లో 1%కి తగ్గించబడింది మరియు తదనుగుణంగా ఇ-ఓటింగ్ లెక్కించబడుతుంది. విజయవంతమైన రిజల్యూషన్ దరఖాస్తుదారులకు తాజా ఈక్విటీ షేర్లు 84,20,000 ఈక్విటీ షేర్లు రూ.10 చొప్పున ఒక్కొక్కటి ఆమోదించబడిన రిజల్యూషన్ ప్లాన్ ప్రకారం రూ.8,42,00,000 కూడా జారీ చేయబడ్డాయి. ఆర్ఓఐ పైన పేర్కొన్న వాటిని ఆమోదించింది మరియు అందువల్ల, కంపెనీ యొక్క పెయిడ్-అప్ ఈక్విటీ మూలధనం 84,94,898 ఈక్విటీ షేర్లు ఒక్కొక్కటి రూ.10గా ఉంది, అదే మొత్తంలో తేదీ నాటికి రూ.8,49,48,980. దీని ప్రకారం బిఎస్ఇ, కస్టోడియన్లు మరియు ఆర్‌టిఏలకు సమాచారం అందించారు. కంపెనీ యొక్క ఈక్విటీ షేర్ క్యాపిటల్ పబ్లిక్ షేర్‌హోల్డింగ్‌లో అవసరమైన మార్పులను బిఎస్ఇ కోరినందున ఈ విషయంలో కార్పొరేట్ వర్క ...

సభ్యులు దిగువ విషయాలను కూడా గమనించగలరు.

1) ఇ-ఓటింగ్ కొరకు నోటీసు పంపుట పూర్తయిన తేదీ: 03.09.2024
2) రిమోట్ ఇ-ఓటింగ్ ప్రారంభ తేదీ& సమయం: 27.09.2024న ఉ.10.00గం.ల నుండి 29.09.2024న సా.5.00గం.లకు
3) తేదీ 23.09.2024 (కటాఫ్ తేదీ) ...
4) నోటీసు డిస్పాచ్ తరువాత మరియు కటాఫ్ తేదీకి ముందుగా కంపెనీ యొక్క వాటాలను కొనుగోలుచేసిన మరియు సభ్యులుగా మారినా వ్యక్తులు ఏజిఎంనోటీసు రిఫరింగ్ ద్వారా లాగిన్‌ఐడి& పాస్‌వర్డ్‌ను పొందవచ్చును, ఇవి కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.galadapower.com, ఎన్‌డిఎల్: www.evoting.ndsl.com, బిఎస్ఇ లిమిటెడ్:www.bseindia.com లో అందుబాటులో ఉన్నాయి.

బోర్డు ఉత్తర్వుల మేరకు
For GALADA POWER AND TELECOMMUNICATION LIMITED
వి.సుబ్రమణియన్
సిఎఫ్ఓ & సెక్రటరీ

తేది: 09-09-2024
ప్రదేశం: హైదరాబాద్

HDFC BANK We understand your world

రిజిస్టర్డ్ ఆఫీసు: హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ హౌస్, సేనాపతి బాపత్ మార్గ్, లోయర్ ప్యారెల్(వెస్ట్), ముంబయి-400013 మరియు దీని మరొక ఆఫీసు: రిటైల్ పోర్ట్‌ఫోలియో మేనేజ్‌మెంట్: హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్, 1వ అంతస్తు, ఐ-థింక్ టెక్నో క్యాంపస్, కంజుర్‌మార్గ్ (ఈస్ట్), ముంబయి-400042.

హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌కు తాకట్టుపెట్టిన సెక్యూరిటీల విక్రయానికి సంబంధించిన విక్రయాపు సమాచారం మరియు బహిరంగ ప్రకటన

దిగువ పేర్కొన్న హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ ("ది బ్యాంక్") యొక్క రుణగ్రహీతలకు తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వద్ద తనఖాపెట్టి రుణ స్వభావం/సెక్యూరిటీలపై ఓవర్‌డ్రాఫ్ట్‌ల రూపంలో రుణ సౌకర్యం పొందిన సెక్యూరిటీల గురించి దిగువ విధంగా చూపబడినవి.

లోన్ అగ్రిమెంట్ ప్రకారం బకాయి ఉన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో రుణగ్రహీత విఫలమైన కారణంగా, దిగువ పేర్కొన్న రుణ ఖాతా నెంబర్లు డెలింక్వెంట్ స్థితిలో ఉన్నాయి. దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు బ్యాంక్ నుంచి అనేక నోటీసులు పంపడం జరిగింది, చివరిగా దిగువ చూపబడిన తేదీల్లో సేల్ నోటీసు పంపబడింది. దిగువ పేర్కొన్న రుణ ఖాతాలకు సంబంధించి బకాయి ఉన్న మొత్తాన్ని 7రోజుల్లోపు తిరిగి చెల్లించాలి, ఒకవేళ నిర్దిష్ట గడువులోపు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించకపోయినట్టయితే బ్యాంక్ వారు ఇకపై ఎలాంటి నోటీసు జారీ చేయకుండా తనఖాపెట్టిన సెక్యూరిటీలను విక్రయించనున్నారు.

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్‌కు బకాయి ఉన్న మొత్తాలను తిరిగిచెల్లించడంలో రుణగ్రహీతలు అశ్రద్ధచేసి విఫలమయ్యారు కాబట్టి లోన్ అగ్రిమెంట్ ప్రకారం రుణగ్రహీత బ్యాంక్ వద్ద తనఖాపెట్టిన సెక్యూరిటీలను తమకు ఉన్నహక్కులను సద్వినియోగం చేసుకొని 16 సెప్టెంబర్, 2024 తేదీన లేదా ఆ తరువాత బకాయిలను రాబట్టుకునే క్రమంలో విక్రయించనున్నారు. రుణగ్రహీతలకు తెలియజేయునది ఏమనగా ఏ క్షణంలోనైనా బ్యాంక్ వారు తనఖాపెట్టినసెక్యూరిటీల విలువ స్టాక్ మార్కెట్ అనుగుణంగా తగ్గినట్టయితే ఒక క్యాలెండర్ ఒకరోజు (1)లోపు సదరు సెక్యూరిటీలను ఎలాంటి నోటీసు ఇవ్వకుండా విక్రయించే అధికారం బ్యాంక్ వారికి ఉంటుందని తెలియజేయనైనది.

తనఖాపెట్టిన సెక్యూరిటీలను విక్రయించిన తర్వాత కూడా బ్యాంక్‌కు రావాల్సిన బకాయి మొత్తం సరిపోక పోయినట్టయితే మిగతా మొత్తాన్ని రుణగ్రహీత/లు బ్యాంక్‌కు చెల్లించాల్సి ఉంటుంది.

క్ర సం.	రుణ ఖాతా నెంబర్	రుణగ్రహీతల పేరు	04 సెప్టెంబర్, 2024 నాటికి బకాయి మొత్తం	అమ్మకపు నోటీసు తేదీ
1	XXXX7890	రవి కుమార్ అలంపల్లి	6,95,872.52	09-09-2024

తేది: 09-09-2024
ప్రదేశం: తెలంగాణ
సం/-
హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్

SHALIMAR AGENCIES LTD
CIN: L51226TG1981PLC114084
Registered Office: Plot.No 19, Sanali Spazio, Software Unit Layout, Cyber Tower Area, Madhapur, Rangareddy, Hyderabad, Telangana, 500081. Ph:9030057374, email id: shalimaragenciesltd@gmail.com website: www.shalimaragenciesltd.com

సభ్యులకు ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, కంపెనీ యొక్క 43వ వార్షిక సర్వసభ్య సమావేశం, సోమవారం, 30 సెప్టెంబర్, 2024న మ॥12.30గం.లకు, ప్లాట్ నం.19, సనాలి స్పాజియో, సాఫ్ట్‌వేర్ యూనిట్ లేఅవుట్, సైబర్ టవర్ ఏరియ, మాధాపూర్, రంగారెడ్డి, హైదరాబాద్, తెలంగాణ-500081 వద్ద నిర్వహించబడుతుంది.

ఎంసిఏ అనుసరించి మరియు కంపెనీ /ఆర్‌టిఏ లేదా డిపాజిటరీ పార్టిసిపెంట్స్ (డిపి)తో ఎవరి ఇమెయిల్ ఐడిలైతే రిజిస్టరై ఉన్న సభ్యులకు ఇ-మెయిల్ ద్వారా మాత్రమే 2023-2024 కొరకు వార్షిక నివేదిక తోపాటు వార్షిక సర్వసభ్య సమావేశం యొక్క ప్రకటనలో పంపవలసిందిగా సెబీ వివిధ సర్క్యులర్స్ జారీచేసింది. అందుకుగాను దయచేసి గమనించవలసింది ఏమనగా, ఎవరి ఇమెయిల్ అడ్రసెస్‌నైనే సమకూర్చని ఎవరైనా, 43వ వార్షిక సర్వసభ్య సమావేశం మరియు 2023-2024 కొరకు వార్షిక నివేదికను పొందలేరు. అయితే, కంపెనీ వెబ్‌సైట్ www.shalimaragenciesltd.com మరియు బిఎస్ఇ వెబ్‌సైట్ (https://www.bseindia.com/). పై అందుబాటులో ఉంటాయి.

ఏవేని సందేహాల విషయంలో, సభ్యులు ఇమెయిల్ ద్వారా కంపెనీని సంప్రదించవచ్చును.

For SHALIMAR AGENCIES LTD
సం/-
బాబు ఏదలపుపాటి పురుషోత్తం
మేనేజింగ్ డైరెక్టర్
(DIN: 03466935)

తేది: 06.09.2024,
ప్రదేశం: హైదరాబాద్

Nagarjuna Fertilizers And Chemicals Limited
CIN: L24129TG2006PLC076238
Regd. Office: D. No 8-2-248, Nagarjuna Hills, Punjagutta, Hyderabad 500082, Telangana
Website: www.nfcl.in; Email: investors@nfcl.in; Ph. 040-23358405

18వ వార్షిక సర్వసభ్య సమావేశం, ఇ-ఓటింగ్ మరియు పుస్తక ముగింపు ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా 18వ ఏజిఎం నోటీసులో పేర్కొన్న వ్యాపార నిర్వహణకు నాగార్జున ఫర్టిలైజర్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఎన్ఎఫ్‌సిఎల్) యొక్క సభ్యుల 18వ వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజిఎం) వీడియో కాన్ఫరెన్సింగ్ (వీసి) లేదా ఇతర ఆడియో విజువల్ మీన్స్ (ఓఏవిఎం) ద్వారా సోమవారం, 30సెప్టెంబర్, 2024న ఉ.10.00గం.లకు (ఐఎస్‌టి) నిర్వహించబడును.

కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ (ఎంసిఏ)చే జారీచేసిన జనరల్ సర్క్యులర్ 14/2020, 17/2020, 202/2020 మరియు 02/2021 తేది.8 ఏప్రిల్, 2020, తేది.13 ఏప్రిల్, 2020, తేది.05 మే, 2020 మరియు 13 జనవరి, 2021, 05 మే, 2022, 28 డిసెంబర్, 2022 మరియు 25 సెప్టెంబర్, 2023 మరియు సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (సెబీ) (ఇకమీదట 'ది సర్క్యులర్స్'గాపేర్కొనబడును)చే జారీచేసిన సర్క్యులర్ నెం.సెబీ/హెచ్ఓ/సిఎఫ్‌డి/సిఎండి1/సిఐఆర్/పి/2020/79, సర్క్యులర్ నెం.సెబీ/హెచ్ఓ/సిఎఫ్‌డి/సిఎండి2/సిఐఆర్/పి/2021/11 మరియు నెం.సెబీ/హెచ్ఓ/సిఎఫ్‌డి/సిఎండి2/సిఐఆర్/పి/2022/62, సర్క్యులర్ నెం.సెబీ/హెచ్ఓ/సిఎఫ్‌డి/పిఓడి-2/పి/సిఐఆర్/2023/4 మరియు సెబీ/హెచ్ఓ/సిఎఫ్‌డి/సిఎఫ్‌డి-పిఓడి-2/పి/సిఐఆర్/పి/2023/167 వరుసగా తేది.12 మే, 2020, 15 జనవరి, 2021 మరియు 13 మే, 2022 ,05జనవరి, 2033 మరియు 07అక్టోబరు, 2023యొక్క నియమాలను అనుసరించి ఉమ్మడి వేదిక వద్ద సభ్యుల భౌతిక హాజరు లేకుండానే వీసి/ ఓఏవిఎం ద్వారా 18వ ఏజిఎం నిర్వహించబడును.

18వ ఏజిఎం నోటీసు మరియు ఆర్థిక సంవత్సరం 2023-24 కొరకు వార్షిక రిపోర్టును కంపెనీ/ డిపాజిటరీ పార్టిసిపెంట్స్‌తో నమోదుచేసిన ఇమెయిల్ ఐడిలుగల సభ్యులకు ఎలక్ట్రానిక్లీ పంపబడినవి. 18వ ఏజిఎం మరియు ఆర్థిక సంవత్సరం 2023-24 కొరకు వార్షిక రిపోర్టు యొక్క ఇమెయిల్ ట్రాన్స్‌మిషన్ 08 సెప్టెంబరు, 2024న పూర్తి అయినది.

ఏజిఎం నోటీసు కంపెనీ యొక్క వెబ్‌సైట్: http://nfcl.in/inv_annual.htm పై మరియు బిఎస్ఇ మరియు ఎన్ఎస్ఇ వెబ్‌సైట్ అనగా వరుసగా www.bseindia.com & www.nseindia.com మరియు www.evotingindia.com పై కూడా లభించును.

పుస్తక ముగింపు మరియు రికార్డు తేది:

సెబీ (లిస్టింగ్ అబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 42ను నియమాలు మరియు కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 91ను అనుసరించి, 18వ ఏజిఎం నిమిత్తం కంపెనీ యొక్క సభ్యుల రిజిస్టర్ మరియు వాటా బదిలీ పుస్తకాలు 24 సెప్టెంబర్, 2024 నుండి 30 సెప్టెంబర్, 2024 వరకు (రెండు రోజులతోసహా) మూసియుండును.

ఎలక్ట్రానిక్ మోడ్ ద్వారా ఓటింగ్:

సవరించిన కంపెనీస్ (మేనేజ్‌మెంట్ & అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014 యొక్క రూల్ 20తో చదవగల కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 108 మరియు సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (లిస్టింగ్అబ్లిగేషన్స్ మరియు డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 44ను అనుసరించి, ...

ఎ) ఇ-ఓటింగ్ ప్రారంభ తేది మరియు సమయం: శుక్రవారం, 27 సెప్టెంబర్, 2024న ఉ.09.00గం.లకు (ఐఎస్‌టి)
బి) రిమోట్ ఇ-ఓటింగ్ ముగింపు తేది& సమయం: ఆదివారం, 29 సెప్టెంబర్, 2024న సా.05.00గం.లకు (ఐఎస్‌టి)
సి) పై పేర్కొన్న తేది& సమయం తరువాత ఇ-ఓటింగ్‌కు అనుమతి ఉండదు
డి) ఓటు అర్హతను నిర్ణయించుటకు కటాఫ్ తేది: 23 సెప్టెంబర్, 2024
...

జె) రిమోట్ ఇ-ఓటింగ్ విధానం మరియు వివరణాత్మక ప్రక్రియను 18వ ఏజిఎం నోటీసును సభ్యులు అనుసరించాలి. రిమోట్ ఇ-ఓటింగ్‌కు సంబంధించిన ఏదేనిప్రశ్నలు లేదా సాధకబాధకల విషయంలో, సభ్యులు శ్రీ.రాకేష్‌దల్వీ, సీనియర్ మేనేజర్ (సిడిఎస్ఎల్), సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్, ఏ వింగ్, 25వ అంతస్తు, మారథాన్ ఫ్యూచరెక్స్, మఫత్‌లాల్ మిల్ కంపౌండ్స్, ఎన్ఎం జోషి మార్గ్, ల్యోయర్ ప్యారెల్ (ఈస్ట్), ముంబయి-400013 వారిని సంప్రదించండి లేదా helpdesk.evoting@cdslindia.com కు ఇమెయిల్ చేయండి లేదా టోల్‌ఫ్రీ నెం.18002109911 పై కాల్ చేయండి లేదాఇన్వెస్టర్స్ సర్వీసెస్ 040-23358405 పై కాల్ చేయండి లేదా investors@nfcl.in కు వ్రాయండి.

For Nagarjuna Fertilizers and Chemicals Limited
సం/-
కె రాహుల్ రాజు
మేనేజింగ్ డైరెక్టర్

ప్రదేశం: హైదరాబాద్
తేది: 08 సెప్టెంబర్, 2024

ADROIT INFOTECH LIMITED
(CIN:L72300TG1990PLC011129)
REGISTERED OFFICE: Plot No.7A, Road No.12, MLA Colony, Banjara Hills, Hyderabad -500034, Tel: +91-40-2355 2284/85/86 ,Fax : +91-40-2355 2283 , E-Mail: cs@adroitinfotech.com, website: www.adroitinfotech.com

ప్రకటన

34వవార్షిక సర్వసభ్య సమావేశం (ఏజిఎం), పుస్తక ముగింపు మరియు ఇ-ఓటింగు సమాచార ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా వార్షిక సర్వసభ్య సమావేశం నోటీసులో పేర్కొన్న వ్యాపార నిర్వహణకు మెసర్స్ అడ్రోయిట్ ఇన్ఫోటెక్ లిమిటెడ్ వాటాదారుల 34వ ఏజిఎం, సోమవారం, 30 సెప్టెంబర్, 2024న ఉ.09.00గంటలకు వీడియో కాన్ఫరెన్సింగ్ ("విసి") / ఇతర ఆడియో-విజువల్ మీన్స్ ("ఓఏవిఎం) ద్వారా నిర్వహించబడుతుంది.

వివిధ సర్క్యులర్‌లకు అనుగుణంగా, సాధారణ సర్క్యులర్ నెం 09/2023 తేదీ సెప్టెంబర్ 25, 2023, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ జారీ చేసింది మరియు సెబీ సర్క్యులర్ నెం.SEBI/HO/CFD/CFD-PoD-2/P/CIR/2023/167 తేదీ అక్టోబర్ 7, 2023న సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) జారీ చేసింది (ఇకపై సమిష్టిగా"సర్క్యులర్‌లు"గా సూచిస్తారు), 2023-24 ఆర్థిక సంవత్సరానికి ... www.adroitinfotech.com ... www.bseindia.com ... www.nseindia.com ... CDSL ... www.evotingindia.com ...

...

10) ... investor.relations@vccipl.com

డైరెక్టర్ల బోర్డు తరఫున మరియు తరపున
అడ్రోయిట్ ఇన్ఫోటెక్ లిమిటెడ్
సం/-
ప్రదేశం: హైదరాబాద్
తేది: 06-09-2024
కంపెనీ సెక్రెటరీ & కంప్లయన్స్ ఆఫీసర్

BIO GREEN PAPERS LIMITED (STRING METAVERSE LIMITED)
[CIN: L62099TG1994PLC017207]
Regd Office: Survey No.66/2, Street No.03, 2nd Floor,Raidurgam, Prasanth Hills,Nav Khalsa, Gachibowli, Serilingampally, Dargah Hussain Shahwali, Hyderabad-500008, Telangana, India. Email: cs@stringmetaverse.com, info@stringmetaverse.com, http://stringmetaverse.com/

30వ వార్షిక సర్వసభ్య సమావేశం

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా ఏమనగా తేది.06 సెప్టెంబర్,2024 నాటి ఏజిఎం నోటీసులో పేర్కొన్న వ్యాపార నిర్వహణకు వీడియో కాన్ఫరెన్సింగ్ లేదా ఇతర ఆడియో వీడియో మీన్స్ (ఓఏవిఎం) ద్వారా కంపెనీ సభ్యుల 30వ వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజిఎం) సోమవారం, 30 సెప్టెంబర్, 2024 ఉ.11:30 గంటలకు నిర్వహించబడును. కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ('ఎంసిఏ') జారీచేసిన అనేక సర్క్యులర్‌లు మరియు ఇందులోజారీ చేయబడిన సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) సర్క్యులర్‌లతో చదవగల కంపెనీల చట్టం, 2013లోని వర్తించే నిబంధనలకు అనుగుణంగా వీసీ/ఓఏవిఎం ద్వారా ఏజిఎం నిర్వహించబడును, ఉమ్మడి వేదిక వద్ద సభ్యులు భౌతికంగా హాజరుకాకుండా ... www.stringmetaverse.com ... helpdesk.evoting@cdslindia.com ... cs@stringmetaverse.com ... www.evotingindia.com ... helpdesk.evoting@cdslindia.com ...

For Bio Green Papers Limited
సం/-
తేది: 07.09.2024
ప్రదేశం: హైదరాబాద్
కంపెనీ సెక్రెటరీ & కంప్లయన్స్ ఆఫీసర్

ఫారం నెం.యుఆర్‌సి-2

చట్టంలోని చాప్టర్ XXI యొక్క పార్ట్ I క్రింద రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన నోటీసు ఇవ్వవలసిన ప్రకటన

(కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 374(బి) మరియు కంపెనీల (రిజిస్టర్ చేయుటకు అధికారం ఇవ్వబడిన) రూల్స్, 2014 లోని రూల్ 4(1)నకు అనుగుణంగా)

స్వయం ఇన్ఫినిటీ ఎల్ఎల్‌పి

1. ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, స్వయం ఇన్ఫినిటీ ఎల్ఎల్‌పి, ఏదైతే కంపెనీల చట్టం, 2013లోని చాప్టర్ XXI యొక్క పార్ట్ I క్రింద వాటాల ద్వారా కంపెనీ లిమిటెడ్‌గా రిజిస్టర్ కానున్నదో, కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 366 యొక్క సబ్-సెక్షన్ (2)నకు అనుగుణంగా అది రిజిస్ట్రార్ ఎట్ హైదరాబాద్ వద్ద దరఖాస్తు చేసి యున్నది,
2. కంపెనీ యొక్క ప్రధాన ఉద్దేశ్యాలు దిగువ విధంగా కలవు :
   - ఆహార ధాన్యాలు, తృణధాన్యాలు, సుగంధ ద్రవ్యాలు, శుద్ధిచేసిన ఆహారాలు, రెడీ-టు-ఈట్ మీల్స్, ఘన ఆహారాలు, క్యాన్డ్ ఫుడ్స్, పాల ఉత్పత్తులు, బేకరీ ఉత్పత్తులు, మిఠాయిలు, స్నాక్స్, పానీయాలు మరియు మానవుల లేదా జంతువుల వినియోగానికి సరిపడే ఏవైనా ఫుడ్ ఐటంలు మాత్రమే కాకుండా అన్ని రకాల ప్యాక్ చేయబడిన ఆహార ఉత్పత్తులతోపాటు దిగుమతులు, ఎగుమతులు, వాణిజ్యం, కొనుగోలు, అమ్మకం, పంపిణీ, మార్కెటింగ్, మరియు వ్యాపారాల నిర్వహణకు..
3) ప్రతిపాదిత కంపెనీ యొక్క డ్రాఫ్ట్ మెమొరాండం మరియు ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్ యొక్క ప్రతిని ఆఫీసు : డోర్ నెం.3-3-110/165/ఏ, ఫ్లేమెంట్ పార్క్, హైదర్‌గూడ, అత్తాపూర్, హైదరాబాద్, రాజేంద్రనగర్, తెలంగాణ, ఇండియా, 500048 వద్ద పరిశీలించుకోవచ్చును.
4) ఈ దరఖాస్తును వ్యతిరేకించదలచిన ఏ వ్యక్తి అయినా వ్రాతపూర్వకంగా వారి అభ్యంతరాలను కంపెనీకి దీని రిజిష్టర్డు ఆఫీసు వద్ద ఒక కాపీతో ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి ఇరవైఒక్క రోజుల్లోపు సెంట్రల్ రిజిస్ట్రేషన్ సెంటర్(సిఆర్‌సి), ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ అఫెయిర్స్(ఐఐసిఏ), ప్లాట్ నెం.6, 7, 8, సెక్టార్-5, ఐఎంటి మనేసర్, గుర్గామ్, హర్యానా-122050 వారికి వ్రాతపూర్వకంగా, దాంతోపాటు ఒక కాపీని కంపెనీకి దాని రిజిస్టర్డ్ ఆఫీసుకు పంపించవలెను.

తేది : 09 సెప్టెంబర్, 2024
దరఖాస్తుదారు పేరు
స్వయం ఇన్ఫినిటీ ఎల్ఎల్‌పి.

VELJAN DENISON LIMITED
CIN: L29119TG1973PLC001670
Regd. Office: Plot No.44, 4th Floor, HCL Towers, Chikoti Gardens, Begumpet, Hyderabad-500 016. Ph: +91-40-2776 4546 Fax: +91-40-2776 5253
Website: www.veljan.in E-mail: info@veljan.in

50వ వార్షిక సర్వసభ్య సమావేశం, ఇ-ఓటింగ్ & పుస్తక ముగింపు ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, తేది.6 సెప్టెంబర్, 2024 నాటి ఏజియం నోటీసులో ఇవ్వబడినట్లుగా వ్యాపారంపై సమీక్షకుకు మెసర్స్ వెల్జాన్ డెనిసన్ లిమిటెడ్ యొక్క సభ్యుల50వ వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజియం) సోమవారం, సెప్టెంబర్ 30, 2024న ఉ.11:30గం.లకు, ప్లాట్ నెం.ఏ18& 19, ఏపీఐఐసి బాలానగర్, హైదరాబాద్-500 037 లో వీడియో కాన్ఫరెన్స్ (వీసి)/ ఇతర ఆడియోవిజువల్ మీన్స్ (ఓఏవిఎం) ద్వారా నిర్వహించబడుతుంది.

వార్షిక రిపోర్టుతోసహా ఏజిఎం నోటీసు డిపాజిటరీ పార్టిసిపెంట్/కంపెనీతో వారి ఇమెయిల్ ఐడిలను నమోదుచేసిన వాటాదారులకు ఎలక్ట్రానికల్లీ పంపబడును

50వ ఏజియం ప్రకటన మరియు ఆర్థిక సంవత్సరం 2023-24 కొరకు వార్షిక రిపోర్టు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.veljan.in ... www.bseindia.com ... comp_secy@veljan.in ...

...

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, డివిడెండ్ చెల్లింపులు కంపెనీ యొక్క వార్షిక సర్వసభ్య సమావేశం నిమిత్తం కంపెనీ యొక్క సభ్యుల రిజిస్టర్ మరియు వాటా బదిలీ పుస్తకాలు శనివారం, 21 సెప్టెంబర్, 2024 నుండి సోమవారం, 30 సెప్టెంబర్, 2024 వరకు (రెండు రోజులతోసహా) మూసియుంటాయి.

For VELJAN DENISON LIMITED
బి. నరహరి
కంపెనీ సెక్రటరీ

ప్రదేశం: హైదరాబాద్
తేది: 07-09-2024

KERNEX MICROSYSTEMS (INDIA) LTD.
(AN ISO 9001 : 2015 CERTIFIED COMPANY CIN:L30007TG1991PLC013211)
Regd Office:Plot No.38(part) - 41, Hardware Technology Park, TSIIC Layout, Survey No.1/1, Kancha Imarat, Raviryal (Village), Maheswaram Mandal, Ranga Reddy (Dist.) Hyderabad - 501 510. Phone: +91 8414667601

32వ వార్షిక సర్వసభ్య సమావేశం, రిమోట్ ఇ-ఓటింగ్ మరియు పుస్తక ముగింపు ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా ఏజిఎం నోటీసులో పేర్కొన్న వ్యాపార నిర్వహణకు కెర్నెక్స్ మైక్రోసిస్టమ్స్ (ఇండియా) లిమిటెడ్ సభ్యుల 32వ వార్షిక సర్వసభ్య సమావేశం(ఏజిఎం) **సోమవారం, 30 సెప్టెంబర్, 2024 సా.04:00 గంటలకు** (ఐఎస్‌టి) వీడియో కాన్ఫరెన్స్ ("విసి")/ ఇతర ఆడియో విజువల్ మీన్స్ ("ఓఏవిఎం") ద్వారా జరుగుతుంది, ఎంసిఏ మరియు సెబీసర్క్యులర్‌లతో చదవుకూకంపెనీల చట్టం, 2013 (చట్టం) మరియు దాని క్రింద రూపొందించిన నియమాలు మరియు సెబీ (లిస్టింగ్ అబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్), రెగ్యులేషన్స్, 2015 ... www.kernex.in ... www.evoting.nsdl.com ...

...

కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 91 మరియు వర్తించే నిబంధనల ప్రకారం, 32వ ఏజిఎం నిమిత్తం కంపెనీ యొక్క సభ్యుల రిజిస్టర్ మరియు వాటా బదిలీ పుస్తకాలు మంగళవారం, 24 సెప్టెంబర్, 2024 నుండి సోమవారం, 30 సెప్టెంబర్ 2024 వరకు (రెండు రోజులు కలుపుకొని) మూసివేయబడతాయి.

రిమోట్ ఇ-ఓటింగ్ వ్యవధి సెప్టెంబర్ 27, 2024 శుక్రవారం (ఉ.9:00 గంటలకు ఐఎస్‌టి) ప్రారంభమై, 29 సెప్టెంబర్, 2024 ఆదివారం (సాయంత్రం 5:00 ఐఎస్‌టి) ముగుస్తుంది. ...

... evoting@nsdl.com ... https://www.evoting.nsdl.com ... 1800-1020-990 ... evoting@nsdl.co.in ... https://www.evoting.nsdl.com ... www.kernex.in ... www.bseindia.com ... www.nseindia.com ...


For KERNEX MICROSYSTEMS (INDIA) LIMITED
ఎం.డి. నారాయణ రాజు
హోల్ టైమ్ డైరెక్టర్
DIN - 07993926

ప్రదేశం: హైదరాబాద్
తేది: 07-09-2024

మోడీ ద్వంద్వ వైఖరి

- లైంగికదాడి నిందితులపై విరుద్ధ ప్రకటనలు
- గుజరాత్‌లోని ఘటనపై ఒకలా.. బెంగాల్ ఘటనపై ఇంకోలా
- ప్రధాని తీరు పట్ల ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్న సామాజిక కార్యకర్తలు








న్యూఢిల్లీ : దేశంలో మహిళలపై జరుగుతున్న దారుణాల పట్ల మోడీ వ్యాఖ్యలు పరస్పరం విరుద్ధంగా కనిపిస్తున్నాయి. మహిళల పట్ల జరుగుతున్న అమానవీయ, దారుణ ఘటనలను తప్పుబడుతూ.. నిందితులను కఠినంగా శిక్షించాలని, వారు ఎంతటివారైనా విడిచిపెట్టకూడదని ఆగస్టు 15న ఎర్రకోటపై ప్రసంగిస్తూ మోడీ అన్నారు. కోల్‌కతా ఘటన అనంతరం ఎర్రకోట వేదికగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మహిళల పట్ల దారుణాలను ఉపేక్షించరాదనీ, మహిళల రక్షణ దేశం ప్రాధాన్యత అని ఆయన అన్నారు.

పశ్చిమ బెంగాల్‌లో జూనియర్ వైద్యురాలిపై జరిగిన దారుణ ఘటనపై మోడీ స్పందించిన తీరు మంచిదే అయినా.. గతంలో సంచలనాత్మకంగా మారిన కొన్ని కేసుల విషయంలో నిందితుల పట్ల ఆయన, ఆయన ప్రభుత్వం వైఖరిని మాత్రం సామాజికవేత్తలు తప్పుబడుతున్నారు. "మోడీ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో గుజరాత్‌లోని బిల్కిస్ బానో కేసు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. బిల్కిస్ బానోపై సామూహిక లైంగికదాడికి పాల్పడిన నిందితులు, ఆమెకు సంబంధించిన కుటుంబ సభ్యులు 14 మందిని హత్య కూడా చేశారు. ఇందులో మూడేండ్ల చిన్నారి కూడా ఉండటం గమనార్హం. ఈ ఘటనతో సంబంధమున్న 11 మంది జైలు జీవితాన్ని గడుపుతున్న సమయంలో బీజేపీ ప్రభుత్వం వారి విడుదలకు మార్గం సుగమం చేసింది. దీంతో వారు జైలు నుంచి విడుదలయ్యారు. జైలు నుంచి విడుదలైన తర్వాత నిందితులకు ఘగన స్వాగతాలు లభించాయి. ఈ పరిణామంపై ఆందోళన వ్యక్తం చేసిన బిల్కిస్ బానో తిరిగి సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీంతో నిందితులు తిరిగి జైలుకు వెళ్లాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి" అని సామాజికవేత్తలు గుర్తు చేస్తున్నారు. తన స్వంత రాష్ట్రంలోనే మహిళపై దారుణ ఘటనకు తెగబడిన నిందితులు జైలు నుంచి విడులయ్యేలా బీజేపీ ప్రభుత్వం తీసుకున్న చర్యలపై మోడీ ఏ సమాధానం చెప్తారని వారు ప్రశ్నిస్తున్నారు. మహిళల భద్రత పట్ల ఆవేదన చెందుతున్నానన్న మోడీ.. లైంగికదాడి నిందితుల పట్ల సానుకూలంగా వ్యవహరించటం దేనికి నిదర్శనమని వారు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు.

ఈశాన్య రాష్ట్రమైన మణిపూర్ గతేడాది నుంచి హింసతో అట్టుడికిపోతున్నది. అక్కడ దిగజారిన పరిస్థితులు యావత్ సమాజాన్ని ఆందోళనకు గురి చేస్తున్నాయి. మహిళలను నగ్నంగా ఊరేగించిన ఘటనలు అక్కడ చోటు చేసుకున్నాయి. అక్కడ కేంద్రంలో, ఇక్కడ రాష్ట్రంలో అధికారంలో ఉన్నదీ బీజేపీనే. అయినప్పటికీ, పరిస్థితులను సద్దుమణిగేలా చేయటంలో మాత్రం కాషాయపార్టీ తీవ్రంగానే విఫలమైంది. కోల్‌కతా ఘటన విషయంలో స్పందించినంత వేగంగా ప్రధాని మోడీ మణిపూర్ ఘటనలో మాట్లాడకపోవటం దేనికి సంకేతమని సామాజికవేత్తలు ప్రశ్నిస్తున్నారు. కేవలం బీజేపీయేతర పార్టీ పాలిత రాష్ట్రాల్లో జరిగే దారుణాల మీదనే స్పందించే ప్రధాని తీరు దేశానికి ఏ మాత్రమూ మంచిది కాదని వారు అంటున్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో జరిగితే ఒకలా.. ఇతర పార్టీలు పాలిస్తున్న రాష్ట్రాల్లో మహిళలపై జరుగుతున్న నేరాల పట్ల ఇంకోలా మాట్లాడటం సరికాదని చెప్తున్నారు.

అర్హులైన జర్నలిస్టులందరికీ
ఇండ్ల స్థలాలు



(మొదటిపేజీ తరువాయి)

కల్పించారు. దాదాపు 1100 మంది జర్నలిస్టుల సమస్యకు కాంగ్రెస్ పాలనలోనే శాశ్వత పరిష్కారం చూపించినట్టు తెలిపారు. ప్రతి సమస్యకు పరిష్కారముంటుందని తన నిశ్చితాభిప్రాయమంటూ, అయితే పరిష్కరించాలనే వారికి నిబద్ధత ఉండాలని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చిక్కు సమస్యగా మారితే దానికి పరిష్కారం కాంగ్రెస్ చూపించిందని ఉదహరించారు. జవహర్‌లాల్ నెహ్రూ పేరు మీద ఏర్పడిన సొసైటీ సమస్యకు ఆయన వారసులుగా తాము పరిష్కరించినట్టు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పైనుంచి ఆదేశాలుండవని సీఎం స్పష్టం చేశారు. అంతా పాలనాపరమైన ప్రక్రియలో భాగంగా జరిగిపోతుందని తెలిపారు. ఆ ప్రక్రియలో భాగంగా ఇంతకాలం పట్టిందే తప్ప జాప్యం కాదని చెప్పారు. న్యాయపరమైన చిక్కులు మళ్లీ ఎదురవకుండా ఉండేందుకే తగిన జాగ్రత్తల కోసం సమయం తీసుకున్నట్టు తెలిపారు.

వ్యవస్థలపై నమ్మకం పెంచేందుకు ప్రక్షాళన చేస్తున్నట్టు సీఎం తెలిపారు. సమాజంలో రాజకీయ వృత్తి పట్ల చిన్నచూపు చూసే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వృత్తిలో ఉన్నవారు బంధుమిత్రుల కోసమే పని చేస్తారనే అభిప్రాయాన్ని పోగొట్టేందుకు ప్రజాభిప్రాయం, పాత్రికేయుల అభిప్రాయాల మేరకు కాంగ్రెస్ ప్రజాపాలన సాగిస్తున్నదని తెలిపారు. జర్నలిస్టు వ్యవస్థను ప్రక్షాళన చేయాల్సిన అవసరముందని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఇటీవల రాజకీయ పార్టీలు పెట్టిన పత్రికల్లో జర్నలిస్టులు ఇతరుల కార్యక్రమాలను ఇబ్బంది పెట్టేందుకే అన్నట్టుగా ఉన్మాదిగా వ్యవహరించే ధోరణి పెరిగిందని తెలిపారు. ఈ పరిస్థితిని ఎలా పరిష్కరించాలో సూచించాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. జర్నలిస్టుకు నిర్వచనం ఏంటి? ఎవరిని జర్నలిస్టుగా గుర్తించాలి? అనేది తనకు సమస్యగా మారిందని సీఎం తెలిపారు. ఇటీవల కాలంలో ఒకరు యూట్యూబ్ అంటే మరొకరు నా ట్యూబ్ అంటూ జర్నలిస్టు అని చెప్పుకుంటున్నారు.

నిజమైన జర్నలిస్టులకు అక్రిడిటియేషన్ కార్డులు, ఆరోగ్య భద్రత, ఇంటిస్థలం ఇచ్చే విషయంలో నిబద్ధత కలిగి ఉన్నామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అదే సమయంలో ఆ ట్యూబ్ అంటూ ఈ ట్యూబ్ అంటూ గొట్టం పట్టుకుని తమకు తాము జర్నలిస్టులుగా చెప్పుకుంటూ సమాజంతో వ్యవహరించే తీరును ఆయన విమర్శించారు. ఇలాంటి వారిపై దాడి జరగగానే జర్నలిస్టులపై దాడిగా ఆపాదించుకోవద్దని సూచించారు. జర్నలిస్టుల నైతిక హద్దు చెప్పాలని ప్రశ్నించారు. ఎలాంటి భాష, పదప్రయోగం ఉపయోగించాలి? అని ప్రశ్నించారు. జర్నలిస్టుల్లో ప్రజల సమస్యలను వెలికి తీసే ఒక వర్గం ఉంటే, మరో వర్గం పత్రికల యజమాన్యాల ముసుగులో ఉన్న రాజకీయ నాయకులను వెనుకేసుకునే వారున్నారని తెలిపారు. సీఎంఓ, సచివాలయం, అసెంబ్లీ పాసులకు సంబంధించి ఎవరికి ఇవ్వాలనే దానిపై విధి విధానాలు రూపొందించాలని సీఎం సూచించారు. దెబ్బతిన్న వ్యవస్థలను సరి చేస్తున్నట్టు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గత పదేండ్లలో రాష్ట్రానికి ఒక విధానమంటూ లేకుండా పోయిందని ఆయన విమర్శించారు. పర్యాటకం, విద్యుత్, క్రీడలు, జర్నలిజం ఇలా ఒక్కో వ్యవస్థను సరి చేసుకుంటూ వస్తున్నామని తెలిపారు. మీడియా అకాడమీ కార్యకలాపాల నిర్వహణ కోసం రూ.10 కోట్లను సీఎం స్పెషల్ ఫండ్స్ నుంచి విడుదల చేయనున్నట్టు తెలిపారు.

ఆందోళన వద్దు

ఇండ్ల స్థలాల కోసం ఎదురు చూస్తున్న మరో రెండు, మూడు వేల మంది జర్నలిస్టులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. భవిష్యత్తులో నాలుగో సిటీగా వస్తున్న ఫ్యూచర్ సిటీలో వారిని భాగస్వాములు చేస్తామన్నారు. అలాగే గ్రామీణ, మండల విలేకరుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రాజకీయ నాయకులు, పాత్రికేయులు పరస్పరం గౌరవించుకున్నప్పుడే సమాజం మనల్ని గౌరవిస్తుందని తెలిపారు.

ఇది ప్రారంభమే...ముగింపు కాదు
-మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

జర్నలిస్టుల ఇండ్ల స్థలాల పంపిణీకి సంబంధించి ఇది ముగింపు కాదనీ, ప్రారంభమేనని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. రాబోయే నాలుగేండ్ల మూడు నెలల్లో ఇంకా ఇవ్వాల్సిన వారికి ఇస్తామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం మాదిరిగా కక్షసాధించే మాటలు మాటలేదనీ, ఎవరిపైనా ఇందిరమ్మ రాజ్యంలో కక్షసాధింపు చర్యలు లేవని తెలిపారు.

బీఆర్ఎస్‌కు రెండు సార్లు జర్నలిస్టులు, ప్రజలు కర్రుకాల్చి వాత పెట్టినా బుద్ధి రాలేదని విమర్శించారు. హైదరాబాద్ ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామీణ, మండల కేంద్రాల్లో పని చేసే జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలివ్వాలని కోరారు. తెలంగాణ మీడియా అకాడమీ చైర్మెన్ కె.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నెల రోజుల్లో జర్నలిస్టులతో మరింత పెద్ద సభను ఏర్పాటు చేయబోతున్నట్టు తెలిపారు. జర్నలిజం వృత్తి గౌరవాన్ని మరింత పెంచేందుకు వీలుగా చర్యలు తీసుకోవాల్సిన అవసరముందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఐదేండ్ల నుంచి పదేండ్ల అనుభవం కలిగిన దాదాపు మూడు వేల మంది ఇండ్ల స్థలాల కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వచ్చిన ఎన్నికల సమయాన్ని మినహాయిస్తే నికరంగా రెండు నెలల సమయంలోనే జవహర్‌లాల్ నెహ్రూ హౌసింగ్ సొసైటీ సమస్యను పరిష్కరించిందని తెలిపారు. కార్యక్రమానికి సమాచార, పౌర సంబంధాలశాఖ కమిషనర్ హనుమంతరావు స్వాగతం పలికారు. అంతకు ముందు మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు సీఎం రేవంత్ రెడ్డి రూ.ఒక లక్ష చొప్పున ఆర్థిక సహాయం చెక్కులను అందజేశారు.

సమస్యలను ప్రజాకోణంలో రాసేది కమ్యూనిస్టు పత్రికలే

సమాజంలో ఉన్న సమస్యలను ప్రజల కోణంలో కమ్యూనిస్టు పత్రికలు రాసేవని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఏనాడు ఆ పత్రికలపై తీవ్రమైన ఆరోపణలు, అభ్యంతరాలు వ్యక్తమయ్యేవి కావని గుర్తుచేశారు. చాలా సందర్భాల్లో ఆ పత్రికల్లో పని చేసే జర్నలిస్టుల నుంచి సమాచారాన్ని, వారికున్న అవగాహన, విశ్లేషణ అడిగి తెలుసుకునేవారమని చెప్పారు. ఆ పత్రికల్లో జర్నలిస్టులుగా ఉన్న వారే ఉత్తమ జర్నలిస్టులుగా పని చేసే వారని తెలిపారు. మారిన పరిస్థితిలో కొంత మంది కమర్షియల్ పత్రికల్లోకి మారినా ఆ విలువలను కొనసాగించేవారన్నారు. రాజకీయ పార్టీలు వారి విధానాలను చెప్పుకునేందుకు గతంలో పత్రికలను నెలకొల్పుకున్నారని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. సిద్ధాంత వైరుధ్యాలున్నప్పటికీ రాజకీయ పార్టీలు తమ సిద్ధాంత భావవ్యాప్తి చేయడం ద్వారా ప్రజలను ఆకర్షించి సమాజానికి మేలు చేసేందుకు ఆ పత్రికలను ఉపయోగించుకునే వారని తెలిపారు. అలాంటి పత్రికల స్థాపన విషయంలో కమ్యూనిస్టులు ప్రథమ కోవలోకి వస్తారన్నారు. వారు సిద్ధాంతపరమైన అంశాలే రాసేవారు, విశ్లేషించేవారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.

త్రిపుర సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జితేంద్ర చౌదరిపై దాడికి వీహెచ్‌పీ గూండాల యత్నం

గూండాలను అరెస్టు చేయాలని సీపీఐ(ఎం) ఆందోళనలు



అగర్తల : బీజేపీ అధికారంలో ఉన్న త్రిపురలో విశ్వ హిందూ పరిషత్ (వీహెచ్‌పీ) గూండాలు మరోసారి రెచ్చిపోయారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి, పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యులు, అసెంబ్లీలో ప్రతిపక్ష నేత జితేంద్ర చౌదరి ఇంటి వద్ద వీహెచ్‌పీ గూండాలు శుక్రవారం విధ్వంసం సృష్టించారు. జితేంద్ర చౌదరిపై దాడికి ప్రయత్నం చేశారు. త్రిపుర రాజధాని అగర్తలలో కృష్ణనగర్‌లోని జితేంద్ర చౌదరి నివాసం వద్దకు శుక్రవారం ఉదయం ముందుగా జితేంద్ర చౌదరి, సీపీఐ(ఎం) కు వ్యతిరేకంగా నినాదాలు చేసుకుంటూ సుమారు 100 మంది విహెచ్‌పి గూండాలు అక్కడకు చేరుకున్నారు. నివాసం వద్ద విధ్వంసానికి ప్రయత్నించారు. ఇంటిలోకి దూసుకెళ్లి జితేంద్ర చౌదరిపై దాడికి యత్నించారు. అయితే ఈ విషయం తెలుసుకున్న సీపీఐ(ఎం) నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున అక్కడకు చేరుకోవడంతో వీహెచ్‌పీ గూండాల యత్నం ఫలించలేదు. తరువాత వచ్చిన పోలీసులు వీహెచ్‌పీ గూండాలను చెదరగొట్టారు. ఈ దాడి వెనుక ఉన్నది రాష్ట్ర మంత్రి, బీజేపీ నాయకుడు సుధంగ్షు దాస్‌గా భావిస్తున్నారు. జితేంద్ర చౌదరి ఇటీవల అసెంబ్లీలో బీజేపీ నాయకులు చేస్తున్న విద్వేష వ్యాప్తిగా వ్యతిరేకంగా మాట్లాడారు. సుధంగ్షు దాస్ ఇటీవల చేసిన ఫేస్‌బుక్ పోస్టు కారణంగా రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో మైనార్టీలపై అల్లర్లు చేలరేగాయని విమర్శించారు. పదుల సంఖ్యలో మైనార్టీల ఇండ్లను తగుల బెట్టారని, ఆటోరిక్షాలతో సహా 13 వాహనాలను దగ్ధం చేశారని తెలిపారు. తాను చేసిన ఫేస్‌బుక్ పోస్టుపై సుధంగ్షు దాస్ క్షమాపణలు చెప్పాలని, అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్పీకర్‌ను జితేంద్ర చౌదరి కోరారు. ఈ నేపథ్యంలో జితేంద్ర చౌదరి ఇంటిపై దాడి జరిగింది.కాగా, జితేంద్ర చౌదరిపై ఇంటిపై దాడిని నిరసిస్తూ త్రిపురలో పలు ప్రాంతాల్లో సీపీఐ(ఎం) నాయకులు, కార్యకర్తలు ఆందోళనకు దిగారు. పశ్చిమ అగర్తల పోలీస్‌స్టేషన్ ముందు సీపీఐ(ఎం) నాయకులు, మాజీ మంత్రి మాణిక్ దేవ్, లోక్‌సభ మాజీ సభ్యులు శంకర్ ప్రసాద్ దత్తా, రాజ్యసభ మాజీ ఎంపీ, లెఫ్ట్ ఫ్రంట్ కన్వీనర్ నారాయణ్ కర్, ఇతర నాయకులు ఆందోళనకు దిగారు. రోడ్డును దిగ్బంధించారు. వీహెచ్‌పీ గూండాలను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ, వీహెచ్‌పీ నాయకుల కారణంగా రాష్ట్రంలోని శాంతియుత వాతావరణం కలుషితమువుతుందని విమర్శించారు.గోమతి జిల్లాలోని అమర్‌పూర్ వద్ద కూడా సీపీఐ(ఎం) నాయకులు, కార్యకర్తలు ఆందోళన నిర్వహించారు.

ము'న్నీరు' నష్టం రూ.339 కోట్లు

(మొదటిపేజీ తరువాయి)

ఇండ్లతో పాటు 146 గుడిసెలు దెబ్బతినడంతో రూ.11 లక్షల నష్టం వచ్చిందని అంచనాలు రూపొందించారు. ఇలా మొత్తంగా రూ.339 కోట్ల నష్టం వాటిల్లినట్టు నిర్ధారించారు.

మౌలిక సదుపాయాల నష్టం వివరాలు..

మౌలిక సదుపాయాల పరంగా 75.77 కి.మీ రోడ్లు దెబ్బతినడంతో రూ.55.58 కోట్ల నష్టం వాటిల్లింది. 8,276 కి.మీ మేర ఒంద్రు మేటలు వేయడంతో రూ.16.49 కోట్లు, 62 మీటర్ల మంచినీటి సదుపాయాలు దెబ్బతినడంతో రూ.కోటికి పైగా నష్టం వాటిల్లినట్లు అంచనాలు వేశారు. ఇవేకాక 66 స్కూల్స్ దెబ్బతినడంతో రూ.1.2 కోట్లు, రెండు ఆస్పత్రులకు నీరు రావడంతో రూ.30లక్షలు, 3,500 విద్యుత్ స్తంభాలు, 570 ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతినడంతో రూ.7.73 కోట్ల నష్టం

వాటిల్లినట్లు అంచనాలు వేశారు.

రూ.111 కోట్ల విలువైన పంటలకు నష్టం..

ప్రభుత్వ అంచనాల ప్రకారం మొత్తం రూ.111.87 కోట్ల విలువైన పంటలు దెబ్బతిన్నట్టు పేర్కొన్నారు. 18,375 మంది రైతులకు చెందిన 31,119 ఎకరాల పత్తి దెబ్బతినడంతో రూ.43 కోట్లు, 63 మందికి చెందిన 96 ఎకరాల మొక్కజొన్న నీటిపాలై రూ.13 లక్షలు, పెసరపై వరద ప్రభావంతో రూ.కోటి, 30,460 మంది రైతుల పొలాలు దెబ్బతినడంతో రూ.58 కోట్లు, మొత్తంగా 49,319 మంది రైతులకు చెందిన 73,740 ఎకరాల పంటలు వరద పాలు కావడంతో రూ.103 కోట్ల నష్టం వాటిల్లినట్లు వ్యవసాయశాఖ అంచనాలు తయారు చేసింది. ఇవికాక 4,209 మంది రైతులకు చెందిన 6,174 ఎకరాల ఉద్యాన పంటలు వరద ప్రభావంతో దెబ్బతిన్నాయి. దీనివల్ల రూ.8.64 కోట్ల నష్టం వాటిల్లింది. మొత్తంగా 53,528 మంది రైతులకు చెందిన 79,914 ఎకరాలు వర్షార్పణం కావడంతో రూ.111.87 కోట్ల లాస్‌ను రైతులు చవిచూడాల్సి వచ్చింది. ఇక 180 చెరువుల్లో 3,500 టన్నుల చేపలు వరద పాలు కావడంతో రూ.4.29 కోట్ల మత్స్యసంపద దెబ్బతింది.

మరోసారి మున్నేరుకు వరద..?

ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలతో ఖమ్మంలోని మున్నేరుకు వరద ప్రవాహం పెరుగుతోంది. ప్రస్తుతం 16 అడుగులకు చేరడంతో అధికారులు అప్రమత్తం అవుతున్నారు. ఆదివారం అర్ధరాత్రికి మళ్లీ వరద వచ్చే అవకాశం ఉండటంతో రెండు రోజుల పాటు వరద ప్రభావిత ప్రాంతాల్లోని రోడ్లన్నీ బ్లాక్ చేయాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.



ఆరు కుటుంబాలకు రూ.30 లక్షల పరిహారం

వర్షాలు, వరదల కారణంగా చనిపోయిన మొత్తం ఆరుగురి కుటుంబాలకు రూ.30 లక్షల ఎక్స్‌గ్రేషియాను చెల్లించారు. ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షల చొప్పున ఆరుగురు మృతుల కుటుంబాలకు ఈ పరిహారం అందించారు. కూసుమంచి, సింగరేణి మండలంలో ఇద్దరు చొప్పున, మధిర, ఎర్రుపాలెంలో ఒక్కొక్కరి చొప్పున ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఆరుగురు ఈ వరదల్లో మరణించారు. ఇంకా రకరకాల నష్టాలను చవిచూడాల్సి వచ్చింది. అయితే ఈ వరదల్లో దెబ్బతిన్న ఒక్కో ఇంటిలో సుమారు రూ. లక్ష నుంచి రూ.5 లక్షలకు పైగా నష్టం వాటిల్లి ఉంటుందని ప్రజల నుంచి అందుతున్న సమాచారం.

కార్పొరేట్ అనుకూల బీజేపీని గద్దెదించాలి

ప్రజలకు కిసాన్, మజ్దూర్ మహా పంచాయత్ పిలుపు
సెప్టెంబర్ 28న షహీద్ భగత్ సింగ్ జయంతి

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

అసెంబ్లీ ఎన్నికల్లో కార్పొరేట్ అనుకూల బీజేపీని అధికారం నుంచి గద్దె దించాలని హర్యానా ప్రజలకు కిసాన్, మజ్దూర్ మహా పంచాయత్ పిలుపునిచ్చింది. హర్యానాలోని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్కేఎం), సెంట్రల్ ట్రేడ్ యూనియన్ల ఉమ్మడి వేదిక (సీటీయూ) సంయుక్త కార్మిక- రైతు మహాపంచాయత్ హిసార్‌లోని రైతు మార్కెట్ ప్రాంగణంలో జరిగింది. ఈ సందర్భంగా అక్టోబర్ 5న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీని గద్దె దించాలని ప్రజలకు పిలుపునిస్తూ తీర్మానాన్ని ఆమోదించింది. హర్యానా రాష్ట్ర రైతులు, కార్మికులు, ఉద్యోగుల సంఘాల నేతల అధ్యక్షతన జరిగిన ఈ మహాపంచాయతలో ఎస్కేఎం నుంచి జోగేంద్ర సింగ్ ఉగ్రహన్,పి కృష్ణప్రసాద్, రాజన్ క్షీరసాగర్, సీఐటీయూ నుంచి ఎఆర్ సింధు ప్రసంగించారు. బీజేపీ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వ హయాంలో ఐదేండ్లుగా రైతులు, కార్మికులపై జరుగుతున్న అణచివేతను ఖండించారు. బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం వ్యవసాయాన్ని కార్పొరేటీకరించడానికి మూడు వ్యవసాయ చట్టాలను, కనీస వేతనం, 8 గంటల పనిని నిరాకరిస్తూ.. కార్మికులను బానిసలుగా మార్చడానికి నాలుగు లేబర్ కోడ్‌లను ఆమోదించిందని తెలిపారు. ప్రభుత్వ రంగ యూనిట్ల ప్రయివేటీకరణకు బీజేపీ అండగా నిలిచి బడా కార్పొరేట్ సంస్థలకు అప్పగిస్తోందని విమర్శించారు. స్వాతంత్ర్యానంతరం నిరుద్యోగం తారాస్థాయికి చేరిందని, ధరల పెరుగుదల, వలసలతో సామాన్యుల జీవనోపాధిపై క్రూరమైన దాడులు జరిగాయని విమర్శించారు.బీజేపీ డబుల్ ఇంజిన్ సర్కారు విధానాలకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమాలపై అణచివేత తారాస్థాయిలో ఉందన్నారు. రైతు, కార్మికుల, ఉద్యోగుల ఉద్యమాలపై భయంకరమైన అణచివేత చర్యను అందరూ చూశారని తెలిపారు. రైతుల ఉద్యమంపై అణచివేతలో 736 మంది రైతులు అమరుల య్యారని, ఈ అణచివేతను మరిచిపోలేమని తెలిపారు. హర్యానా ప్రజలు నెలల తరబడి బందీలుగా ఉన్నారని గుర్తు చేశారు. రైతులకు ఎంఎస్‌పీతో అన్ని పంటల కొనుగోలుకు చట్టపరమైన హామీ, రుణమాఫీ, కార్మికులకు కనీస వేతనం రూ. 26,000, పర్మినెంట్ ఉద్యోగాల నియామకం, స్కీమ్ వర్కర్లతో సహా తాత్కాలిక ఉద్యోగుల క్రమబద్ధీకరణ, రోజువారీ వేతనం రూ. 600తో 200 రోజుల ఉపాధి హామీ పని, ఉద్యోగులకు పాత పెన్షన్ స్కీమ్ పునరుద్ధరణ, భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లో ప్రజా వ్యతిరేక నిబంధనల రద్దు, కార్మిక- రైతు ఉద్యమాలపై అణచివేతకు ముగింపు పలకడం వంటి ప్రధాన డిమాండ్లను బీజేపీ పదేండ్ల పాలనలో తిరస్కరించిందని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఈ డిమాండ్లను మరింత బలంగా లేవనెత్తాలని సూచించారు.

17న గ్రామాలు, పట్టణాల్లో కిసాన్, మజ్దూర్ సభలు

సెప్టెంబర్ 17న బీజేపీ ని ఓడించేందుకు రాష్ట్రంలోని అన్ని గ్రామాలు, పట్టణాల్లో కిసాన్, మజ్దూర్ పంచాయితీ నిర్వహించాలని ఈ మహాపంచాయత్ నిర్ణయించింది. ఆ తరువాత కరపత్రాలను పంపిణీ చేసేందుకు ఇంటింటికి ప్రచారం నిర్వహించాలని తీర్మానించింది. సెప్టెంబర్ 28న షహీద్ భగత్ సింగ్ జయంతిని కార్పొరేట్, సామ్రాజ్యవాద వ్యతిరేక దినంగా జరుపుకోవాలని, ఆ రోజున సదస్సులు, సాయంత్రం కాగడ ప్రదర్శన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపు ఇచ్చింది. గోసంరక్షణ పేరుతో మైనారిటీలు, సామాన్యుల పై హింసాత్మక హత్యాకాండకు పాల్పడుతున్న నేరగాళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని మహాపంచాయత్ డిమాండ్ చేసింది. ఇలాంటి హంతకులను బీజేపీ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం కాపాడుతోందని మహాపంచాయత్ ధ్వజమెత్తింది. ఈ సందర్భంగా అఖిల భారత కిసాన్ సభ, సీటీయూ హర్యానా, బీకేయూ ఏక్తా ఉగ్ర, పగ్డి సంభాల్ జట్టా, కిసాన్ సభ అజయ్ భవన్, బీకేయూ (తికాయత్), ఐఎన్‌టీయూసీ, బీకేయూ ఘాసి రామ్ నైన్, ఏఐటీయూసీ, సర్వ కరమ్‌చారి సంఘ్, భారతీయ కిసాన్ సంఘర్ష్ సమితి, రాష్ట్రీయ కిసాన్ మంచ్, హర్యానా కిసాన్ మంచ్, భారతీయ కిసాన్ కమ్‌గర్ అధికార మోర్చా, కిసాన్ మహాసభ, ఎఐకెకెఎంఎస్, రూరల్ లేబర్ అసెంబ్లీ, ఆల్ ఇండియా ఫార్మ్ లేబర్ యూనియన్, రివల్యూషనరీ ఫార్మర్స్ యూనియన్, ఏఐయూటీయూసీ, మైనారిటీ సంక్షేమ సంఘంతోపాటుఇతర సంఘాలు హాజరయ్యారు.

హర్యానా ఎన్నికల వేళ బీజేపీకి తలనొప్పి

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ కథ ముగిసిందనుకునేలోపు, బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ ఎపిసోడ్ తెరపైకి వచ్చింది. హర్యానా ఎన్నికల వేళ బీజేపీకి తలనొప్పి పెరిగింది. ఒకపక్క పార్టీలోని అసంతృప్తి, మరోవైపు పార్టీలోని నేతలు సున్నితమైన అంశాలపై నోటికి వచ్చినట్టు మాట్లాడటంతో.. ఆ పార్టీకి మరింత నష్టాన్ని తెచ్చిపెడుతోంది. దీంతో బీజేపీ నష్ట నివారణ చర్యలకు పూనుకుంది. తొలుత హర్యానా ప్రజలుకు సెంటిమెంట్‌గా ఉన్న రైతు ఉద్యమంపై బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ అనుచిత వ్యాఖ్యలు చేయడంపై దుమారం రేగింది. అసలే బీజేపీపై గుర్రుగా ఉన్న రైతాంగానికి పుండుమీద కారం చల్లినట్టు అయింది. కంగనా వ్యాఖ్యలపై అగ్గిమీద గుగ్గిలమైన హర్యానా, పంజాబ్ రాష్ట్రాల్లో బలమైన రైతు సంఘాలు ఆందోళనకు దిగాయి. మరోవైపు పంజాబ్, హర్యానా బీజేపీ నేతలు కూడా కంగనా వ్యాఖ్యలను ఖండించారు. దీంతో ఆ పార్టీ పరిస్థితి కుడితిలో పడ్డ ఎలుకలా అయింది. వెంటనే బీజేపీ జాతీయ నాయకత్వం నష్ట నివారణ చర్యలకు దిగింది. ఆ పార్టీ అధ్యక్షుడు జెపి నడ్డా, కంగనా రనౌత్‌ను ఢిల్లీకి పిలిచి.. ఇక విధాన పరమైన అంశాలపై మాట్లాడొద్దని నోటికి తాళం వేశారు.

తాజాగా రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూఎఫ్ఐ) మాజీ అధ్యక్షుడు, బీజేపీ నేత బ్రిజ్ భూషన్ శరణ్ సింగ్ ఎపిసోడ్ వెలుగులోకి వచ్చింది. ఇటీవల రెజ్లర్లు వినేశ్ ఫొగట్, భజరంగ్ పునియా కాంగ్రెస్‌లో చేరారు. దీంతో బీజేపీ నేత, డబ్ల్యూఎఫ్ఐ మాజీ అధ్యక్షులు బ్రిజ్ భూషన్ సింగ్ రెచ్చిపోతున్నాడు. కాంగ్రెస్‌లో చేరిన తరువాత ఇద్దరు రెజ్లర్లను బ్రిజ్ భూషణ్ సింగ్ లక్ష్యంగా చేసుకున్నారు. హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో వినేశ్ ఫొగట్‌కు కాంగ్రెస్ టికెట్ ఖరారు చేసింది. దీంతో బ్రిజ్ భూషన్ సింగ్ గత రెండు రోజులుగా వినేశ్ ఫొగట్, పునియాపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తున్నారు. బ్రిజ్ భూషన్ సింగ్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలతో స్టార్ రెజ్లర్లు వినేశ్ ఫొగట్, భజరంగ్ పునియా పెద్ద ఎత్తున ఉద్యమించడంతో బీజేపీ ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఆయనకు ఎంపీ టికెట్ నిరాకరించింది. దీంతో వినేశ్ ఫొగట్, భజరంగ్ పునియా కాంగ్రెస్‌లో చేరినప్పటి నుంచి బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ వారిద్దరిపై నిరంతరం విమర్శలు చేస్తూనే ఉన్నారు. అయితే వినేశ్ ఫొగట్‌పై హర్యానాలో సానుభూతి ఉంది. ఆ హర్యానాలోని రైతు సంఘాలు, బలమైన జాట్ వర్గం ఆమెకు మద్దతుగా ఉంది. ఆమెపై బ్రిజ్ భూషణ్ చేసిన విమర్శలతో బీజేపీకి నష్టం జరగడంతో పాటు, మరోవైపు కాంగ్రెస్‌కు సానుకూలత పెరుగుతోందని ఆ పార్టీ భావించింది. ఈ నేపథ్యంలో నష్ట నివారణ చర్యలకు దిగింది.



నా ప్రతి అడుగులో నా వెంట ప్రజలే వినేశ్ ఫొగట్

బ్రిజ్ భూషన్ శరణ్ సింగ్ చేసిన వ్యాఖ్యలపై వినేశ్ ఫొగట్ తనదైన శైలిలో స్పందించారు. ఆమె ఆదివారం జులనా నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వినేశ్ ఫొగట్ మాట్లాడుతూ తాను రెజ్లింగ్‌లో ఏది గెలిచినా అది ప్రజల వల్లనే గెలిచానని, రాజకీయాల్లోనూ విజయం సాధిస్తానని ఆశిస్తున్నానని అన్నారు. జంతర్ మంతర్ వద్ద తాము చేపట్టిన ఆందోళన గురించి తరువాత మాట్లాడుతానని పేర్కొన్నారు. తమను అక్కడ కూర్చునేలా బీజేపీ చేసిందని అన్నారు. బ్రిజ్ భూషణ్ అంటే దేశం కాదు, తన ప్రతి అడుగులో నా సొంత ప్రజలే నా వెంట ఉన్నారని తెలిపారు. ప్రజలు నా సొంతమని, ప్రజలే నన్నను ఆదరించారని పేర్కొన్నారు. అన్ని పోటీల్లో విజయం సాధిస్తానని, పతకం రాలేదన్న బాధ భారత్‌లోని ఎయిర్‌పోర్టుకు చేరుకున్న తరువాత తగ్గిందని అన్నారు. ఎన్నో సవాళ్లు ఎదుర్కొంటానని, ఇకపై తాను చేసే ప్రతి యుద్ధంలో విజయం సాధిస్తానని వినేశ్ ఫొగట్ స్పష్టం చేశారు.

హర్యానా అసెంబ్లీ ఎన్నికల వేళ ఎలాంటి పొరపాట్లు చేయకూడదని, పార్టీ నాయకుల వ్యవహారశైలితో ప్రతిపక్ష పార్టీలు లబ్ది పొందకుండా ఉండేందుకు బీజేపీ అవసరమైన చర్యలు తీసుకుంటోంది. దీనిలో భాగంగా నడ్డా బ్రిజ్ భూషణ్ శరన్ సింగ్‌ను పిలిపించి తలంటినట్టు సమాచారం. ఎన్నికల వేళ ఫొగట్, పునియాపై మీడియాతో మాట్లాడవద్దని సూచించారు. మీడియాకు దూరంగా ఉండాలని సూచించారు.


రెజ్లర్లపై బ్రిజ్ భూషణ్ విమర్శలు

తనకు సంబంధంలేని ఆ మూడు ఘటనలకు తనను బాధ్యుడిని చేశారని, ఎప్పటికైనా సత్యం గెలుస్తుందని బ్రిజ్ భూషణ్ సింగ్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ నేతలను పాండవులతో పోల్చిన ఆయన, మహాభారత కాలంలో పాండవులు ద్రౌపదిని పణంగా పెట్టారన్నారు. ఇప్పటి వరకు పాండవులను దేశం క్షమించలేదన్నారు.. తాను ఇప్పటికీ మౌనంగా ఉండేవాడినని, కానీ సాక్షి మాలిక్ ఇప్పటికీ మహిళల కోసం పోరాడుతున్నాని చెప్పడం వలనే స్పందించాల్సి వచ్చిందని అన్నారు. ఫొగట్, పునియా కాంగ్రెస్‌లో చేరడం కోసం అవాస్తవాలను ప్రచారం చేశారన్నారు.

కొంతమంది స్వార్థ ప్రయోజనాల కారణంగా తన పరువు, ప్రతిష్టలతో పాటు రెజ్లింగ్‌కు నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. ఒలింపిక్స్‌లో కనీసం ఐదు పతకాలు సాధించేవాళ్లమని, కానీ కొందరి కారణంగా పతకాలు రాలేదని అన్నారు. వినేశ్ ఫొగట్ పారిస్ ఒలింపిక్స్‌లో నిబంధనలు ఉల్లంఘించినందుకే పతకం చేజారిందని విమర్శించారు. హర్యానా ప్రజలు ఎన్నికల్లో ఆలోచించి ఓటు వేయాలని బ్రిజ్ భూషణ్ సూచించారు. భజరంగ్ పునియా హర్యానాకు హీరో కాదని, విలన్ అంటూ విమర్శించారు.

నవతెలంగాణ దర్వాజ 4
సోమవారం 9-9-2024 || హైదరాబాద్

కాళోజీ చైతన్య గమనం



కాళోజీ అంటే ఒక ప్రజాస్వామిక గొంతుక. ఒక ధర్మాగ్రహపు ధిక్కారం. హక్కుల ధ్వని. స్వేచ్ఛా నినాదం. కాళోజీ జీవితమే కవిత్వం. 'అతడు అలవోకగా జీవించాడు. అంతే అలవోకగా కవిత్వం రాశాడు. అతని మాట కవిత, అతని యెడద కవిత, అతని ప్రాణం కవిత. అతని కవిత్వం అతని జీవితమంతటి నిరాడంబరం. కాళోజీ గొడవ మనిషి కాదు. కాళోజీది మనిషి గొడవ. ఏ పట్టింపులూ లేక ఎక్కడ ఉద్యమం వుంటే అక్కడ ప్రత్యక్షమయ్యే సామాన్య మాన్యుడు, అసామాన్యుడు కాళోజీయే' అని చెప్పిన దాశరథి రంగాచార్య మాటలు అక్షర సత్యాలు. 'అన్యాయాన్నెదిరిస్తే నా గొడవకు సంతృప్తి. అన్యాయాన్నెదిరించినోడే నాకు ఆరాధ్యుడు' అని నినదించినవాడు కాళోజీ. ఆయన జీవితంలోని ప్రధాన లక్షణం నిర్భయంగా బతకడం, స్వేచ్ఛగా జీవించడం, నిండా నిండిన ప్రేమతో సహజంగా నదిలాగా బతకడం. మనుషులని అచ్చంగా ప్రేమించడం, ప్రతి ఒక్కరినీ మనుషులు కాబట్టి ఇష్టపడటం, వారి గురించి ఆరాటపడటం ఆయనకే స్వంతమైన విషయం. ఆనాడు నిజాం నిరంకుశత్వానికి, సాంస్కృతిక అణచివేతకు వ్యతిరేకంగా జరిగిన 'ఆంధ్రమహాసభ'లో పాల్గొని చైతన్యాన్ని నింపుకున్నాడు. క్విట్ ఇండియా ఉద్యమంలోనూ పాల్గొన్నాడు. తెలుగు భాషకు జరుగుతున్న అన్యాయాన్ని ఎదిరించాడు. తెలుగు భాషలో కనిపించే ఆంధ్ర, రాయలసీమ, తెలంగాణ, కళింగ ప్రాంతాల మాండలికాలు కలిస్తేనే తెలుగు భాష అని నిర్వచించాడు. వ్యవహారిక భాషను ప్రేమించాడు. 'ఏ భాషనీది యేమి వేషమురా? ఈ భాష ఈ వేషమెవరి కోసమురా? తెలుగు బిడ్డవురోరి తెలుగు మాట్లాడుటకు సంకోచపడియెదవు సంగతేమిటిరా? అన్య భాషలు నేర్చి ఆంధ్రంబు రాదనుచు, సకిలించు ఆంధ్రుడా! చావవెందుకురా!' అని తీవ్రంగా విమర్శించాడు. తెలుగు భాషాభిమానాన్ని ప్రకటించాడు.

కాళోజి గారిని స్మరించుకోవడం, ఆయన చెప్పిన విషయాలను నెమరువేసుకోవడమే కాదు, సాంస్కృతికమైన అనేక విషయాలపై ఇంకా స్పష్టంగా పని జరగకపోవటాన్ని ప్రశ్నించవలసే వున్నది.

ఆనాడు నైజాము నవాబు పాలన మన సాంస్కృతిక జీవనాన్ని ధ్వంసం చేస్తున్నదని ఎదిరించిన మనం, ఇంకా తెలంగాణలో సాంస్కృతిక పునరుజ్జీవనానికి పూనుకోనేలేదు. ప్రత్యేక రాష్ట్రం వచ్చి పది సంవత్సరాలు గడిచింది. వచ్చిన ప్రభుత్వాలు మన సాంస్కృతిక విధానమేమిటో కూడా నిర్ణయించలేదు, ప్రకటించలేదు. తెలంగాణ భాషకు సంబంధించిన పదకోశాన్ని కూడా తయారు చేసుకోలేకపోయాం. మన భాషలో పరిపాలన సాధించడం అసలు డిమాండులోనే లేకుండా పోయింది. పరిపాలన ప్రజాభాషలో లేకుండా ప్రజాస్వామ్యం ఎలా మనగలుగుతుంది! పాఠశాల పుస్తకాలలో ఇంకా మన భాష రాలేదు. మన జీవనం రాలేదు. ఇక గ్రంథాలయాల పరిస్థితి చాలా దైన్యంగా మారింది. విజ్ఞాన తెలంగాణ ఏర్పడడానికి గ్రంథాలయాలు ప్రధాన పాత్ర పోషిస్తాయి. వాటి నిర్వహణ ఏది? గ్రామీణ జానపద కళారూపాల కొనసాగింపు, శిక్షణ, పరిశోధన, రికార్డు చేయడం ఇంకా చేయాల్సే వుంది. ఆధ్య కళలకు సంబంధించి, ప్రభుత్వేతర వ్యక్తులు చేసిన కృషే కనపడుతున్నది కానీ, ప్రభుత్వం పట్టనట్టే వ్యవహరిస్తున్నది. ఇక రచయితల, కవుల, కళాకారుల కార్యశాలలు లేవు. వారి ఆదరణా లేదు. కేవలం కార్యక్రమాలకే పరిమితమైపోతున్నారు. పటిష్టమైన కార్యాచరణ ఏదీ లేదు. కవులు, రచయితలు సొంతంగా పుస్తకాలు వేస్తే కనీసంగా కొనే గ్రంథాలయాలూ లేవు. పూర్వం మన ప్రాంత రచయితలు, కవులు, ఈ నేలకు పేరు తెచ్చిన వారి జన్మ స్థలాలను సాహిత్య సాంస్కృతిక కేంద్రాలుగా తీర్చిదిద్దాలన్న డిమాండునూ పట్టించుకోనేలేదు. దాదాపు సంవత్సర కాలంగా సాహిత్య అకాడెమీకి, భాషా సంఘానికి ఛైర్మన్‌లనే నియమించుకోలేకపోతున్నాం.

తెలంగాణ వారసత్వం అని ఊరికే చెబితే ప్రయోజనం లేదు. బాంచనని బతికిన సామాన్యుడు బందూకు పట్టిన చరిత్రను, తోలుతిత్తుల మోగించి ఆధిపత్యాన్ని గోల్కొండ ఖిల్లాకింద ఘోరీ కడతానని గానం చేసిన సామాన్యుల వీరగాథలను నేటి తరానికి అందించాలి. కాళోజీ యాదిలో మరింత చైతన్యయుతంగా సాంస్కృతిక పునరుజ్జీవనం కోసం పోరాడాలి. అలాంటి పోరాటం చేసిన నాడే కాళోజీకి వారసులంగా నిలుస్తాం.

(కాళోజీ 110వ జయంతి సందర్భంగా)

- కేపసి

ఎవని వాడుక భాష వాడు రాయాలె. ఇట్ల రాస్తే అవతలోనికి తెలుస్తదా అని ముందర్నే మనమనుకునుడు, మనను మనం తక్కువ చేసుకున్నట్లె. ఈ బానిస భావన పోవాలె. నే నెన్నో సార్లు చెప్పిన. భాష రెండు తీర్లు - ఒకటి బడి పలుకుల భాష, రెండోది పలుకు బడుల భాష. పలుకు బడుల భాషగావాలె. - కాళోజీ

యానాది బతుకు పోరే 'పాయి దరువులు'

మనిషి పుట్టినప్పటి నుంచే తమ అనుభవాలను, అనుభూతులను, ఆలోచనలను కథగానో, నవలగానో పంచుకుంటున్నారు. ఇదంతా మనిషిలోని భాషా సామర్థ్యం వలన సాధ్యమైందని చెప్పవచ్చు. అయితే ప్రపంచ సాహిత్యంలో 17 వ శతబ్దంలో స్పానిష్, ఫ్రెంచి దేశాల్లో మొదటగా నవల పుట్టింది. అది తెలుగు సాహిత్యానికి వచ్చేసరికి యింకో శతాబ్ద కాలం పట్టింది. నవల విస్తృతిచేతనో, విశాలతనం చేతనో, అనేకానేక పనుల ఒత్తిడి మధ్య విశ్రాంతి లేకపోవడం చేతనో కొత్త నవలల పుట్టుక కష్టమౌతున్నది. ఒకప్పుడు పతాక స్థాయిలో తెలుగు సాహిత్యాన్ని ఏలిన నవలా ప్రక్రియ యిప్పుడు పతనావస్థలోకి చేరింది.

ఆది నుండి కొంతమంది చేతుల్లోని సాహిత్యం అస్తిత్వ ఉద్యమాల పుణ్యమా అని అందరి చేతుల్లోకొచ్చింది. ఫలితంగా ఎవరెవరి జీవితాలను వాళ్ళు సాహిత్యంలోకి తెచ్చారు. తెస్తున్నారు. అట్టడుగు జీవితాలను అక్షర ఆయుధంతో అజరామరం చేస్తున్నారు. ఈ కోవలోనే దళిత సాహిత్యం, స్త్రీవాద, ముస్లీం వాద సాహిత్యం తమతమ అస్తిత్వాలను, ఉనికిని నిలబెట్టుకుంటున్నాయి. అయితే దళిత సాహిత్యంలో యితర వర్గాల జీవితాలు వచ్చినంతగా యానాది జీవితపు సాహిత్యం రాలేదనేది కాదనలేని సత్యం. కేవలం వేళ్ళు మీద లెక్కబెట్ట కలిగే కేశవరెడ్డి గారి 'చివరి గుడిసె', ఏకీల వెంకటేశ్వర్లు గారి 'ఎన్నెల నవ్వు', చెంచు నవల మాత్రమే ప్రధానంగా దర్శనమిస్తున్నాయి.

దీనికి కారణాలు ఆ సామాజిక వర్గాల్లో పెరగని అక్షరాస్యత, సామాజిక, ఆర్థిక పరిస్థితులు కావచ్చు. అందుచేత ఆ వర్గంలోని నవలా సాహిత్యంలో చాలా ఖాళీలు ఏర్పడ్డాయి. ఏర్పడుతున్నాయి. ఆ ఖాళీలను పూరించాల్సిన బాధ్యత తెలుగు సాహితీకారుల పై ఎంతైనా ఉన్నది.


"ఇతిహాసపు చీకటి కోణం అట్టడుగున పడి కాన్పించని కథలన్నీ కావాలిపుడు, దాచేస్తే దాగని సత్యం రావాలిపుడు" అన్న శ్రీ శ్రీ మాటలను నిజం చేస్తూ ఈ సందిగ్ధ సమయాన ఇటీవల కె.వి.మేఘనాథ్ రెడ్డి చిత్తూరు జిల్లా మొరుసునాడు సజీవ భాషలో వచ్చిందే 'పాయి దరువులు' యానాది జీవితపు నవల. దీన్ని ఆ ఖాళీలను పూరించే గొప్ప ప్రయత్నంగా చూడవచ్చు.

ఆధిపత్య నిచ్చెన మెట్ల సమాజంలో దళిత ఆదివాసీలు అణచివేతకు గురవుతూనే వున్నారు. అందునా యానాది జీవితాలు అత్యంత దుర్భరమైనవి. వీరికి స్థలాన్ని బట్టి పేర్లు, పనులు మారిపోతుంటాయి తప్ప, వీరి బతుకులెప్పుడూ భారమే. వీరిని కొన్ని చోట్ల ఇరలోల్లంటే, మరికొన్ని చోట్ల చెంచులంటారు. ఒక చోట ఎలుకలు పడితే యింకో చోట పాములు పడుతారు. మరికొన్ని చోట్ల ఒడుపుగా వెదురు బుట్టలల్లుతారు. మొత్తానికి అడవిలో క్రూర జంతువులను సైతం వేటాడిన బలమైన సమూహం. నేటి సాంఘిక సమాజంలో బలహీనమైపోయి Habitual Offenders (తరచూ దొంగతనంచేసే నేరస్థులు) అనే ముద్రతోనే బతకాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఏర్పరిచారు. అయితే కొంతమంది త్యాగాల వలన ఒక తరానికి యింకో తరానికి మధ్య ఆలోచన స్థాయిలో, శైలిలో, సామాజిక చైతన్యంలో, అవగాహనలో సుస్పష్టమైన తేడాలున్నాయి. ముందు తరమోళ్ళకి అన్యాయం జరిగినా, నోరు మెదపకుండా అణిగిమణిగి భయపడుతూ బతుకీడ్చిన పాత తరం ఒకపక్క వుంటే అదే అన్యాయాన్ని మనసులో పెట్టుకొని గుండె ధైర్యంతో ఎదిరించే 'పాయి దరువు' నవలలోని నేటి తరపు యానాది చిన్నమ్మి గొప్ప ఉదాహరణ. ఈ నవల యానాది జీవితాన్ని, జీవన విధానాన్ని, అణచివేతను, అన్యాయాన్ని మాత్రమే చిత్రించలేదు. దానికి వ్యతిరేకంగా ఎదిరించిన బతుకు పోరును, మురికెరగని మట్టి మనుషుల సంబంధాలని, రంగులద్దని మట్టి భాషతో చిత్రించిందీ నవల.

"చందమామ వో.. చందమామ/ చిన్నమ్మి జాడేదే చందమామ/ అడివి దావల్లో, అల్బంద రాయిల్లో/ మెతుకు కాళ్ళతో, రాయితొక్కడతో/ ఏడేడ చిత్ర సెమ పద్దుందాదో..!/ ఏడనేసి దొమ్మదాయికాలు పద్దుందాదో..!!" అని పాపులమ్మ పాడే పాటొకటి చాలు చిన్నమ్మి బతుకు పోరు ఏపాటిదో చెప్పడానికి. చిన్నమ్మి చాలా కాలం వరకు గుండెలో గుర్తుండిపోయే సజీవ పాత్ర. ఎందుకంటే ఎవరి ప్రేమను పొందకుండానే అందరికీ సమానంగా ప్రేమను పంచే ప్రేమమూర్తి. వారానికి మేపిన బొల్లిమేకకి తమ బిడ్డలైన లింగాలగోడుకి పాయి దరువులేసిన (విడదీసిన) ఆధిపత్య, భూస్వామి రాజయ్య పుట్టినప్పుడే అనాథైన లింగాలగోడిని చిన్నమ్మి తనలాగే ప్రేమిస్తుంది. లింగాలగోడికి పాల్తపిచ్చడానికి వొచ్చిన రాజయ్య కొడుకు ఆనందుడిని తనలాగే ప్రేమిస్తుంది. ఆనందుడితో పాటు అడివికి వచ్చిన కుక్కపిల్ల పొట్టోడిని తనలాగే ప్రేమిస్తుంది. ఈ విషయంలో చిన్నమ్మి యేసు క్రీస్తు చెప్పిన "నీలాగే నీ పొరుగు వారిని ప్రేమించుమూ" అన్న మాటలు గుర్తుకొస్తాయి.

తమను తరతరాలుగా వేధిస్తున్న రాజయ్య కొడుక్కి కూడా అడివిలో జాగ్రత్తలు చెప్పిన అడివి మల్లెపువ్వులాంటి మనసున్న బాయన్న తారాస పడుతాడు.

లింగాలగోడు కనిపించక పోతే అడవింతా వెతికిన



"ఇతిహాసపు చీకటి కోణం అట్టడుగున పడి కాన్పించని కథలన్నీ కావాలిపుడు, దాచేస్తే దాగని సత్యం రావాలిపుడు" అన్న శ్రీ శ్రీ మాటలను నిజం చేస్తూ ఈ సందిగ్ధ సమయాన ఇటీవల కె.వి.మేఘనాథ్ రెడ్డి చిత్తూరు జిల్లా మొరుసునాడు సజీవ భాషలో వచ్చిందే 'పాయి దరువులు' యానాది జీవితపు నవల. దీన్ని ఆ ఖాళీలను పూరించే గొప్ప ప్రయత్నంగా చూడవచ్చు.

చిన్నమ్మి ప్రేమ, తపన, పట్టుదల కనిపిస్తుంది. దొడ్డి నుంచి అడవికొచ్చేసరికి అలిసిపోయి శ్యాలమానొంక దగ్గిర నీల్లు తాగితే మనమూ కాసేపు మేకలతో పాటు సేదదీరుతాం.

వోడేసెట్ల గుంట కాడ చిన్నమ్మి ఆనందుడికి సంగటితో పాటు చింతొక్కిస్తే మన నాలుకూరి లొట్టలేస్తాం. గంగమ్మ జాతర కోసం లింగాల మేకపోతుని బలి కుట్టిగా నిర్ణయించి రాజయోల్లు చెవులు కోస్తే మనమూ అల్లాడిపోతాం. బాధపడిపోతాం. పాపులమ్మతో పాటు మనమూ ఒకరుగా గుడిసెలో నిలబడి దిగులుపడతాం. కౌండిన్య అడివి, కలుంకూరి గుట్ట మొత్తాన్ని మేకలతో పాటుగా మనం కూడా ఓసారి తిరగాడిన అనుభూతి పొందుతాం.

అక్కడున్న వైదిగం చెట్లను, పుట్లను చూసొస్తాం. మేక కాపరుల్లో ఒకరిగా వుంటాం. చిన్నమ్మిపై లింగాల మేక ద్వారా ఆధిపత్య రాజయ్య పన్నిన కుట్రను చూసి కోప్పడతాం. ఇలా మనం కూడా నవల్లోని పాత్రల్లో ఒకరిగా, నవలతో పాటుగా ప్రయాణిస్తాం.

యానాదుల ఆయుధమైన గసిగ కర్ర (గూసి కొయ్యి) వారికి ఏవిధంగా తోడుంటాదో, ఈరమ్మ సినబ్బకు యానాది కులదైవం కన్నియమ్మ తన మహత్యంతో కాపుగాస్తాదో, నారప్ప కుండ డప్పు కొడితే యానాది గుడిసెలంతా ఏవిధంగా చిందులాడిందో స్పష్టంగా బొమ్మ కడతాడు రచయిత. తన రచనాశక్తితో, శైలితో, సామర్థ్యంతో సమర్థవంతంగా నడిపిన తీరు పాఠకుడిని ఏకబిగిన నవలను అమాంతం చదివిస్తుంది. నవల మొత్తం రచయిత వాడిన మొరుసునాడు యాస, భాష నవలకు అదనపు సింగారాన్ని, సొగసును చేకూర్చింది. నవలలోని చాలా పదాలు తెలుగు సాహితీ నిఘంటువుల్లో చేర్చదగినవి. అర్థాలు తెలుసుకోదగినవి. మనసులో ఇంకిపోయి మనసును శుద్ధి చేసే వొడేసేట్ల గుంట నీరు లాంటిది.

పెద్దబ్బి భార్య బూలచ్చిని ఆధిపత్య కామహంకారుడు రాజయ్య చెడిపి చంపితే, ఏమిచేయలేని నిస్సహాయ స్థితిలో తప్పంతా తమదేనని ఒప్పుకున్న పాపులమ్మ ఒకపక్క ఏడుస్తాంటే, చంపింది ఎవరని తెలిసినా ఏమిచేయలేని తనంతో బాధపడిపోయి, భార్యమీదున్న ప్రేమతో తాను చనిపోయిన పెద్దబ్బి మరణం యింకో పక్క ఏడిపిస్తుంటే, వీరిమధ్య నేదర బిడ్డప్పుడే అనాథగా మిగిలిన చిన్నమ్మి బాధపెడుతుంది. నిజాన్ని చిన్నమ్మికి తెలియకుండా దాచేస్తూ వచ్చిన చిన్నాయిన బోడెన్న. బతుకు పోరులో కడుపు కోతతో అడవుల్లో కాయకష్టం చేసే చిన్నమ్మి, తల్లిని మంటుబెట్టిన రాజయ్య కొడుకు ఆనందుడుతో ప్రేమలో పడి, ఆ తర్వాత కొంత కాలానికి జరిగిన సంగతి తెలిసి రాజయ్యని ఏం చేస్తుంది? ఆనందుడుపై ప్రేమతో తల్లిని చంపిన రాజయ్యను వదిలేస్తుందా? లేదా చిన్నమ్మి కన్నియమ్మగానో, కాళీ మాతగానో మారి వధించిందా? చిన్నమ్మి ఆనందుడు కలుస్తారా? చిన్నమ్మి ప్రాణానికి ప్రాణంగా పెంచుకున్న లింగాల మేక ఏమవుతుంది? చిన్నమ్మినే తనకున్న ఏకైక దిక్కుగా భావించిన పాపులమ్మ ఎలా బతుకుతాది? అనేదే నవల. ఇదంతా తెలియాలంటే పాయి దరువులు నవల చదవాల్సిందే. మూల వాసుల గోసను, యానాది గుడిసెల గాయాల వెతలను కథలు కథలుగా వినాల్సిందే.

ఈ నవల చదివిన తర్వాత ఒక మంచి పల్లె ప్రేమను సినిమాగా చూసినంత తృప్తినిస్తుంది. యానాది జీవితాల పట్ల స్పష్టమైన అవగాహనను తెప్పిస్తుంది. చిన్నమ్మి ప్రేమ, ప్రాణ త్యాగాలు మనల్ని వెంటాడతాయనడంలో ఎలాంటి సందేహం లేదు. ఆదివాసీ గిరిజన నవలా సాహిత్యంలో మైలు రాయిగా ఈ నవలను పేర్కొనవచ్చు. గొప్ప చేర్పుగా భావించొచ్చు. రచయిత కె .వి. మేఘనాథ్ నుంచి మరిన్ని రచనలు రావాలని కోరుకుందాం.

- గిద్దకింద మాణిక్యం, 9492164107

వరదలు!



కష్టపడి పండించిన పంట
అల్ప పీడనాల సుడిగుండంలో పడిపోతే
ఆ రైతుకి ఎంత కష్టం?
కడుపు కాలు కట్టుకొని
అప్పుల వంతెన మీద కత్తుల నడకతో
నిత్యం కన్నీరు కార్చినా
చేతికందివచ్చే సమయంలో
ఉరుములేని పిడుగులా
అకాల సకల వర్షం కుంభ వృష్టిగా మారితే
ఇక కన్నీటి వరదల్లో కొట్టుకుపోయేను
కల్తీ ఎరువులనించి దళారి దోపిడీలనుంచి
అడవి జంతువుల విధ్వంసం నుంచి
కన్న బిడ్డలా కాపాడుకున్నా
తీరం దాటని తుఫానొకటి బలి తీసుకుంది
ప్రభుత్వాలెన్ని మారినా
సగటు రైతు బతుకు ఎప్పుడు నీటి మీద రాతనే
వాగ్దానాలు చేసి గద్దె ఎక్కినా
వాడి బతుకు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే.
ప్రతి రంగానికి హక్కులు ఉంటాయి
ఒక్క రైతుకి మాత్రమే బాధ్యతలు
నోరున్న మూగ జీవి
గొంతు ఎత్తలేక కంట నీరుతో విలపిస్తున్నాడు
ప్రతి కాలం పరీక్షలు పెడుతూ రైతు ఉసురు తీస్తుంది
కొన్ని వేల సార్లు చస్తూ బతుకుతూ
రేపటిపై ఆశతో ముందుకు సాగుతాడు ..
ఇంత అన్నం పెట్టే రైతుని
వరదలు కబళించకుండా కాపాడుకొంటేనే
వాడు మిగులుతాడు
లేదంటే వరదల్లో కొట్టుకుపోయిన
ఒక అనాథ శవమే వాడిది ..

- పుష్యమీ సాగర్, 7997072896

పాలమూరు వలస బతుకుల వ్యథా చిత్రాలే 'ఉయ్యాల కథలు'

నిరుపేదల చిత్రాలన్నీ ఒక్క తీరే! బడుగు బతుకుల కష్టాలన్నీ ఒక్క తీరే! శ్రమ దోపిడీకి గురయ్యే బతుకు వేదనలన్నీ కన్నీటి మూటలే! కన్నీరు కార్చటమే సమస్యకు పరిష్కారమైతే ఇట్లాంటి కథలకు అర్థమే లేదు. కన్నీటి నుంచి కసి రగిలించే, దోపిడీ పట్ల పిడికిలి బిగించే, దైన్యం నుంచి ధైర్యం నూరిపోసే, కథలే కావాలిప్పుడు.

డాక్టర్ గీతాంజలి గారి 'ఉయ్యాల కథలు' ఈ దేశపు నిర్లక్ష్యపు వురికొయ్యకు వేలాడుతున్న దైన్యపు గాథలు. పాలమూరు ఈ దేశపు ప్రతి మారుమూలకూ ప్రతీక. ఏ పల్లెలో అడుగిడినా కనబడేవి ఉన్న ఊరితో, కన్నతల్లితో పేగు బంధాలు ఛిద్రమై పరాయీకరించుకున్న శ్రమ బంధాల యదార్థ గాథలు. వ్యథార్థ జీవుల పరివేదనలు. నిరంతరం శ్రమ సంబంధాల్లో అడుగడుగునా మోసపోయే బలి పశువుల దీనగాథలు.


ఎటు చూస్తే అటు దగా, వేదన, ఆకలి, దు:ఖం, నిస్సత్తువ, నిస్తేజం, మోసం, నిష్కపటత్వం. అనుక్షణం మోసపోతూ, రెక్కలు ముక్కలు చేసుకుని కల్తీ లేని శ్రమ అందిస్తూ కూడా, కల్తీ ఆహారం తింటూ, కల్తీ మందులు తాగుతూ, కల్తీ విద్యా, కల్తీ వైద్యం, కల్తీ సరుకులు పొందుతూ బతుకు వెళ్ళమార్చడమే జీవితం అనుకుంటే ఈ కథలు వాటికి దర్పణాలు. ఇందులోని ఏడు కథలు ఏడిపించే కథలే. ఏడిపించి వదిలేయడమే కాదు, ఏదో ఒకటి చేయమని గుండెల్లో గుబులు పుట్టించే కథలు. గీతాంజలి గారి కథనాలన్నీ ఏడిపిస్తాయి. అదే సమయంలో పిడికిలి బిగించడాన్ని కూడా నేర్పిస్తాయి. ఈ కూట నీతుల్ని ప్రశ్నించమని అర్థిస్తాయి.

మొగడు పోయిన ఒంటరి ఆడది భాగ్యమ్మ కథ 'ఎండి గజ్జలు'లో వందల భాగ్యమ్మలు దాగి ఉంటారు. చిరు ఆశల్ని కూడా తీర్చుకోలేని వేల మంగలు వుంటారు. కట్నం కాటుకు బలయ్యే వేల అపర్ణలు వుంటారు. ఇంట్లో కుంపటిలా ఎదుగుతున్న మంగ. చదువుకుంటానని ఒక్కతీరున ఏడ్చే మంగని పూల కొట్టు సేటు దగ్గర పనికి కుదుర్చుతుంది. నెత్తి మీద అప్పులు. మిత్తి కోసం తల వంపులు. ఎండి గజ్జలంటే ప్రాణం పెట్టే మంగను సేటు కొడుకు మాయమాటలతో మోసం చేస్తాడు. ప్రతి గల్లీలో ఉండే ఈ సేట్లు ఎందరో మంగల్ని తాయిలాలతో వశం చేసుకోవడం ఇక్కడ మామూలే.

రెక్కలు విరుచుకొని పని చేసే భాగ్యమ్మకి ఎండి గజ్జెలు బిడ్డకు కొనివ్వకుండా ఆపింది సేటూ, మిత్తీ కట్టేదాకా వదలని షావుకారూ కాదు. అపర్ణ ప్రాణం తీసింది కట్నం కాదు! అయ్యను చంపిందీ, బిడ్డని చంపిందీ, మంగ ఎండి గజ్జల కోసం తన వయసును పణంగా పెట్టిందీ, రేపో మాపో భాగ్యమ్మని చంపేదీ, శ్రమించకుండా బద్ధకించినందుకు కాదు! రెక్కలు ముక్కలు చేసుకున్న శ్రమంతా దోపిడీ గాడి గాదెల్లో మూలగటానికి వెళ్ళిపోయి చేతిలో చిల్లి గవ్వలు కూడా మిగలక పోవడమే! నెత్తురోడ్చి, పొద్దస్తమానం చిత్తడై, ఛిద్రమై, రూపాయలు వాడికిచ్చి, పైసలతో ఇంటికొస్తే ఆ పైసలు మిత్తీలకు పోయి నోటికాడ కూడు లేకుండా పోయిన దైన్యం కాదా చంపేది? శ్రమ చేయనందుకు కాదు, శ్రమ చేసిన చేతులకి, న్యాయంగా రావాల్సిన ఫలితాన్ని అందకుండా చేయడం వల్లే అని చెప్పటమే అసలు విషయం.

మేస్త్రీ మోసంతో రైలెక్కిన కూలీలు ఎన్నడూ చూడని మంచునేలమీద అడుగిడి, రాజధాని వీధుల్లో చేతులు చాపి, బిడ్డని అమ్ముకునే కర్మలు అనుభవించి, కష్టమ్మ ఒడ్డున పుట్లు పండించి, వట్టి చేతులతో ఇంటికి పోలేని దైన్యం పాలమూరు నుంచి కాశ్మీరు కథ. కన్న వూరిని వదిలేయడం అంటే మృత్యు వేదనే!

టిప్పర్ బోల్తా కొట్టి రెక్కలు విరిగి చావుబతుకుల్లో కొట్టుకొనే వార్తలు ఈ దేశంలో వినని రోజుంటుందా? దేశం గాని దేశంలో పనికెళ్లి బతుకుపోరులో కృష్ణమ్మ తనువు చాలించి శవమై ఇంటికొస్తుంది. బొందిలో ప్రాణం ఉన్నంత కాలం పుట్టిన



వూరుతో బంధం పెనవేసుకొని వుంటుంది. అయినా అందరికీ ఆ అదృష్టం ఉండదు. కొందరికి చస్తే తప్ప! హృదయ విదారకమైన ఈ వేదనలన్నీ వలస బతుకుల్లో సర్వసాధారణమైపోయాయి. కృష్ణమ్మ కథ గుండెల్ని పిలుస్తుంది. సరిగ్గా ఇదే వేదనతో కనీసం ఇంటికి కూడా చేరలేని వలస కూలి బాలయ్య కథ ప్లాట్ఫారం నెంబర్ 34 కంటతడి పెట్టిస్తుంది.

స్త్రీ స్వేచ్ఛల జెండా రెపరెపలు అంతర్జాతీయ వేదికల్లో ఎగురుతుంటాయి ఓ వైపు. అయినా సరే ఈ దేశపు దళితవాడల్లో తన మాంసాన్ని తన ఇష్టం లేకుండానే పందారం చేసే అనసూయ లాంటి జోగినిలు ఈ దేశపు గుండెల మీద బర్త్ మార్క్‌లా సిగ్గు కోసం కప్పుకున్న వలువ పక్కకు తప్పుకున్నప్పుడల్లా కనబడుతూ వుంటారు విచిత్రంగా! ఉయ్యాల మీద ఆసేతు హిమాచలం శవమై నగ్నంగా ఊగుతూ పోగొట్టుకున్న ఈ దేశపు పరువును నిరంతరం ప్రశ్నిస్తూనే ఉంటుంది.

పోలేపల్లి పీనుగ ఈ దేశపు అంతరాత్మ! ఆత్మ వంచనా శిల్పం. హస్కు కొట్టే పందుల దొడ్లకు కోట్ల కొద్ది ప్రజాధనాన్ని వెచ్చించటం నేరం కాదని అనుకోవడమే పెద్ద నేరం. నిలబడటానికీ, చస్తే పాతి పెట్టడానికీ, నిరంతరం అదే నేలతో మమేకమై బతికే ఈ జీవచ్ఛవాల కోసం ఆరడుగుల నేల కూడా లేకుండా చేసి కోటి పీనుగల్ని ఒకేసారి తగలేసేటంత సెజ్జులను వాడేసుకునే బతికున్న పీనుగుల కథ ఇది! నేలతల్లి గుండెల మీద నల్ల తారు పూయడమే అభివృద్ధి ఎలా అవుతుందో ఈ కథ అడుగుతుంది.

సంపదలు సృష్టించి, ఈ దేశపు వెన్నెముకను నిటారుగా నిలబెట్టడం కోసం తామెలా వెన్ను విరుచుకొని కొవ్వత్తిలా కరుగుతారో ఈ కథలోని కృష్ణమ్మలు, చంద్రమ్మలు, భాగ్యమ్మలు, ఎల్లమ్మలు, అనసూయమ్మలు, రషీదాలు చెబుతారు. ఎవరికీ పట్టని ఈ అమాయకపు జీవుల నెత్తుటి కూడుని నిర్లజ్జగా మేసే ధనికస్వామ్యం పతనం కావలసిన అవసరాన్ని ఈ కథల్లో ప్రతిభావంతంగా చెప్తారు.

- వి.విజయకుమార్

'కరీంనగర్ కథలు' పుస్తక పరిచయ సభ

రంగినేని సుజాతా మోహన్‌రావు ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ సిరిసిల్ల ఆధ్వర్యంలో 'కరీంనగర్ కథలు' పుస్తక పరిచయ సభ ఈ నెల 14వ తేదీ ఉదయం 10.30 గంటలకు రంగినేని ట్రస్ట్, కరీంనగర్‌లో జరుగుతుంది. ఈ సభకు రంగినేని మోహన్‌రావు, ఆచార్య సి.మృణాళిని, అల్లం రాజయ్య, ఆచార్య సి.కాశీం, జూకంటి జగన్నాథం, డా॥నలిమెల భాస్కర్, రంగినేని నవీన్ కుమార్ హాజరవుతారు.

కవి సంధ్య స్వర్ణోత్సవ సంచిక, కవన కోకిలలు ఆవిష్కరణ

ఈ నెల 14, ఉదయం 10గంటలకు రవీంద్రభారతి కాన్ఫరెన్స్ హాలులో కవి సంధ్య 50 వ సంచిక ఆవిష్కరణ సభ జరుగుతుంది. శివారెడ్డి, రమణాచారి, కె. శ్రీనివాస్, వాడ్రేవు చినవీరభద్రుడు, మామిడి హరికృష్ణ, దాట్ల దేవదానంరాజు, ఏనుగు నరసింహా రెడ్డి, కోయి కోటేశ్వరరావు, గూటం స్వామి పాల్గొంటారు. ఇదే సభలో నాగరాజు రామస్వామి గారి 'కవన కోకిలలు' పుస్తకం ఆవిష్కరణ, అంకితం ఉంటుంది.

- శిఖామణి, కవి సంధ్య

బెల్లి యాదయ్యకు ఉదారి నాగరాజు స్మారక అవార్డు

కవి ఉదారి నాగదాసు స్మారక కవితా అవార్డును ఈ సంవత్సరం ప్రముఖ కవి బెల్లి యాదయ్యకు ప్రకటించారు. ఈ అవార్డు ప్రదానం ఈ నెల 15వ తేదిన ఆదిలాబాద్‌లో జరుగుతుంది.

- డా. ఉదారి నారాయణ, 9441413666

వర్గీకరణ సంఘీభావ కవితల కోసం

ఎస్సీ, ఎస్టీల్లో అభివృద్ధి పరంగా మరింత వెనకబడ్డ కులాలు, జాతులకు విద్య, ఉద్యోగ రంగాలలో ప్రాధాన్యతతో కూడిన పంపిణీ న్యాయం కల్పించడానికి సుప్రీమ్ కోర్టు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన అధికారం ఉందని తీర్పులో స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల ఉపవర్గీకరణకు సంఘీభావంగా తీసుకురాబోయే పుస్తకానికి వచన, పద్య కవితలను అక్టోబర్ 15 లోగా పంపవల్సిందిగా ఆహ్వానిస్తున్నాం. కవితలు పంపవలసిన అడ్రస్: ప్లాట్ - 297,రోడ్ - 21, సెక్రటేరియట్ కాలనీ, సియుసి పోస్ట్,గచ్చిబౌలి, హైదరాబాద్ - 500046 వాట్సప్ నంబర్లు: 9441091305, 9948311667, మెయిల్ ఐడి - joopakasubadra@gmail.com

నా కంటే ముందే...

వాళ్ళు పిలిచారని ఆనందంగా వెళ్ళాను
కానీ నా కంటే ముందే నా కులం అక్కడకి వెళ్ళిందని వెళ్ళాక తెలిసింది.
నా ముఖాన్ని జత చేస్తూ వేసిన
ఓ కుర్చీ నాపై జాలితో ఓ వైపుగా ఒదిగి చూస్తుంది.
నా గురించిన మాటలు చెల్లాచెదురుగా
అప్పటికే పడివుండటం చూసి నేనేంటో అక్కడ వెతొక్కోసాగాను
అతుకులేసిన మర్యాద సగం సగం చూపులతో
ముఖాన్ని గీసుకుంటూ నలుగురి మధ్యలో నా ప్రతిభ వేదికెక్కకుండా
ఎక్కడ నా పేరుకు రెక్కలు మొలిచి ఊరంతా ఎగురుతాయోనన్న
భయాన్ని కనిపించనీయని నటన నా మనసుకు మంటపెట్టి
దూరాన్ని చాలా దగ్గరగా చూపుతూ ఒంటరితనాన్ని మెడకు చుట్టి
మూలన కూర్చోబెట్టింది కిక్కిరిసిన ప్రసంగాల్లో
నా అక్షరం ఎవరి గొంతులోనో మెరిసి
తలలన్ని బొంగారాళ్లా నా వైపు తిరిగినా
వివక్ష పొడిపొడి ప్రశంసల్లో దాగి ఏ క్షణం నిద్రపోకుండా
ఏదో ఓ రూపంలో అహాన్ని చూపాలని కాచుకోవడం ప్రత్యక్ష అనుభవం.
ఐతే ఎప్పటికైనా నిజం, వివక్ష ఎదురుపడే రోజున
ఔను... నేనొస్తున్నని తెలిసి నా కంటే ముందు ఆ వివక్ష
పారిపోయే రోజు ఒకటి వస్తుంది.

- చందలూరి నారాయణరావు, 9704437247

తెలంగాణ సాయుధ పోరాటం మహత్తరమైనది

- చరిత్రను వక్రీకరిస్తున్న మతోన్మాదులు :

సురవరం సుధాకర్ రెడ్డి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణ సాయుధ పోరాటం మహత్తరమైందనీ, ఆ పోరాటాన్ని మతోన్మాదులు వక్రీకరిస్తున్నారని సీపీఐ జాతీయ మాజీ కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ సాయుధ పోరాట సేనాని రావి నారాయణరెడ్డి వర్ధంతి సందర్భంగా ఆ పోరాట చరిత్రను నాలుగు భాషల్లో ముద్రించి ప్రచురించిన బుక్‌లెట్‌ను ఆయన విడుదల చేశారు. చరిత్ర పుటల్లో సువర్ణక్షరాలతో లిఖించదగ్గది తెలంగాణ సాయుధ పోరాటమన్నారు. మతోన్మాద శక్తులు చరిత్రకు సంబంధంలేనీ, వాస్తవికతను వక్రీకరిస్తూ హిందూ, ముస్లిం పోరాటంగా చిత్రీకరిస్తున్నారన్నారు. మత చాందసవాదుల కుట్రలను, వక్రీకరణను తిప్పికొడుతూ తెలంగాణ సాయుధ పోరాటాన్ని వాస్తవికత చరిత్రను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణను లౌకిక, ప్రజాస్వామ్యం వైపు నడిపించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ సాయుధ పోరాట వాస్తవిక గాథ నేటి యువతరానికి తెలియాల్సి ఉందన్నారు. వేల ఎకరాల భూములు ఆక్రమణకు గురయ్యాయనీ, మహిళలపై అఘాయిత్యాలు జరిగేవనీ, మాట వినకపోతే క్రూరమైన శిక్షలు విధించేవారని గుర్తు చేశారు. కష్టాల కడలి నుంచి బయటపడాలని ఆలోచిస్తున్న క్రమంలో ఆంధ్రమహాసభ ఉద్యమం ప్రారంభమైందన్నారు. కమ్యూనిస్టు పార్టీ గ్రామాల్లో ప్రజలను సంఘటితం చేసి, భూస్వామ్య వ్యతిరేక పోరాటాన్ని నిర్మించిందన్నారు. రైతుల పంటలను భూస్వాములు లాక్కుంటున్న తరుణంలో ప్రజలు తిరగబడ్డారని చెప్పారు. చేతికి దొరికిన ఆయుధంతో దొరల గూండాలను తరిమి కొట్టారని వివరించారు. అలాంటి మహత్తరమైన సాయుధ పోరాట చరిత్రను అభాసుపాలు చేసి, వక్రీకరించడం ద్వారా రాజకీయ లబ్దిని పొందాలని బీజేపీ చూస్తోందని విమర్శించారు. సెప్టెంబర్ 11-17 మధ్య తెలంగాణ సాయుధ పోరాటాన్ని స్మరించుకుందామంటూ పిలుపునిచ్చారు. సీపీఐ జిల్లా కార్యదర్శి ఛాయాదేవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి, ఈటి నరసింహ, బి విజయలక్ష్మి, ఉజ్జిని రత్నాకర్ రావు, రవీంద్ర చారి, ముత్యాల యాదిరెడ్డి, శేఖర్ రెడ్డి, చందు, స్టాలిన్, కమతం యాదగిరి, పల్లె నరసింహ కలకొండ కాంతయ్య, కాంపల్లి శ్రీనివాస్, మామిడి చెట్ల వెంకటస్వామి, నెర్లకంటి శ్రీకాంత్, ఉమరాన్, చెట్టు కింద శ్రీనివాస్, కిషన్, లక్ష్మణ్, అనిల్, కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

గుజరాత్ గ్రామాల్లో కలకలం..

పిల్లలతో సహా 12 మంది తీవ్ర జ్వరంతో మృతి

అహ్మదాబాద్: నలుగురు పిల్లలతో సహా 12 మంది తీవ్ర జ్వరాలతో మరణించారు. శ్వాస తీసుకోవడంలో కూడా ఇబ్బంది కలుగుతున్నదని రోగులు వాపోయారు. అయితే రోగం ఏమిటన్నది డాక్టర్లు సైతం గుర్తించలేకపోతున్నట్లు ఆ గ్రామస్తులు ఆరోపించారు. గుజరాత్‌లోని కచ్ జిల్లాలో ఈ పరిస్థితి నెలకొన్నది. లఖ్‌పత్ తాలూకాలోని బెఖాడా, సనాంద్రో, మోర్గార్, భరవంద్ గ్రామాల్లో జనం వింత రోగాల బారిన పడుతున్నారు. జ్వరం, జలుబు, దగ్గు, న్యుమోనియా, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందితో రోగులు బాధపడుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

ఎస్డీఆర్ఎఫ్‌ను బలోపేతం చేయండి

ప్రభుత్వానికి మానవ హక్కుల వేదిక విజ్ఞప్తి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ప్రకృతి వైపరీత్యాల నివారణ కోసం ఏర్పాటు చేసిన ఎస్డీఆర్ఎఫ్‌ను మరింత బలోపేతం చేయాలని మానవ హక్కుల వేదిక ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు వేదిక ఉభయ రాష్ట్రాల సమన్వయ కమిటీ సభ్యులు ఎస్ జీవన్‌కుమార్, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ తిరుపతయ్య, వరంగల్ ప్రధాన కార్యదర్శి దిలీప్, హైదరాబాద్ నగర ప్రధాన కార్యదర్శి సంజీవ్ ఆదివారంనాడొక పత్రికా ప్రకటన విడుదల చేశారు. వరదల వల్ల పదుల సంఖ్యలో ప్రజలు మరణించారనీ, 117 గ్రామాలు నష్టపోయాయనీ, 58 వేల ఇండ్లు దెబ్బతిన్నాయని తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ.పది లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలనీ, పంట నష్టపోయిన రైతులకు పరిహారం, పునరావాస సహాయాలను అందించాలని కోరారు. వరద బాధితులకు రెండునెలలపాటు నిత్యావసర సరుకులను రేషన్ దుకాణాల ద్వారా ఉచితంగా అందించాలనీ, వరదల్లో ఆధార్, సర్టిఫికెట్లు, భూమి పత్రాలు వగైరా కోల్పోయిన వారికి ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేసి నకలు కాపీలు అందించే ఏర్పాట్లు చేయాలని కోరారు.



నిర్మాణదశలో ఉన్న ఇండ్లను మాత్రమే కూలుస్తున్నాం

- ఇండ్లు, స్థలాల ఎంపికపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : హైడ్రా కమిషనర్ రంగనాథ్
- రెండు రోజుల్లో షెడ్‌ను తొలగిస్తాం : సినీనటుడు మురళీమోహన్

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్లలో అక్రమంగా నిర్మించిన పలు ఇండ్లు, షాపులు, తదితర నిర్మాణాలను ఆదివారం పలు చోట్ల కూల్చివేయగా, వీటిపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించారు. ఫ్టీఎల్, బఫర్‌జోన్‌లో అనుమతి లేకుండా నిర్మిస్తున్నారని, ఇప్పటికే నిర్మించిన ఇండ్లలో నివాసం ఉంటే, వాటిని కూల్చమని, నిర్మాణదశలో ఉన్న కొత్త వాటిని మాత్రమే కూల్చుతున్నట్టు తెలిపారు. నగరవాసులు ఇకపై తమ సొంత ఇంటి కలను సాకారం చేసుకొనే క్రమంలో అప్రమత్తంగా వ్యహరించాలని సూచించారు. ప్రధానంగా అపార్టుమెంట్లు, వ్యక్తిగత ఇండ్లతో పాటు స్థలాలు కొనుగోలు చేసే ముందు ఇవి ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలో ఉందా లేదా అని ముందుగా ప్రజలు నిర్ధారించుకోవాలని తెలిపారు. సున్నం చెరువులో నిర్మించిన కొన్ని షెడ్లు వాణిజ్యపరంగా వినియోగిస్తున్నారని, గతంలో కూడా వాటిని కూల్చేశారని, అయినా నిర్మాణాలు చేపట్టడంతోనే ఇప్పుడు కూల్చేసినట్టు చెప్పారు. కాగా, హెచ్‌ఎండీఏ పరిధిలోని 7 జిల్లాల్లో చెరువుల పరిరక్షణ కోసం లేక్ ప్రొటెక్షన్ కమిటీ చైర్మెన్ బాధ్యతలను సైతం హైడ్రాకు అప్పగించడంపై ప్రభుత్వ యంత్రాంగం కసరత్తు చేస్తోంది. ఇదే కాని జరిగితే.. హైదరాబాద్, సంగారెడ్డి, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, మెదక్, గజ్వేల్, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో చెరువుల ఆక్రమణలకు చెక్ పడనున్నదని తెలుస్తోంది.

రెండు రోజుల్లో షెడ్‌ను తొలగిస్తాం : హైడ్రా నోటీసులపై స్పందించిన మురళీమోహన్

టీడీపీ మాజీ ఎంపీ, టాలీవుడ్ ప్రముఖ నిర్మాత మురళీ మోహన్ హైడ్రా నోటీసులపై స్పందించారు. స్థానికుల ఫిర్యాదుతో హైడ్రా అధికారులు రంగలాల్ కుంట చెరువును పరిశీలించారు. బఫర్ జోన్‌లో మూడు అడుగుల మేరకు రేకుల షెడ్డు ఉన్నట్టు గుర్తించారు. బఫర్ జోన్‌లో 3 అడుగుల మేరకు రేకుల షెడ్ ఉన్నట్లు గుర్తించామని అధికారులు అంటున్నారని.. అందుకు హైడ్రా అధికారులు రావాల్సిన అవసరం ఏమీ లేదని.. ఆ షెడ్డును రెండు రోజుల్లో తామే కూలుస్తామని మురళీమోహన్ స్పష్టం చేశారు. కాగా గచ్చిబౌలి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని రంగలాల్ కుంట చెరువులో ఫుల్ ట్యాంక్ లెవల్(ఎఫ్‌టీఎల్), బఫర్ జోన్‌లో నిర్మించిన నిర్మాణాలను తొలగించాలని జయభేరి నిర్మాణ సంస్థకు హైడ్రా అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలో మురళీమోహన్ స్పందించారు.

నేడు ఐఐహెచ్‌టీని ప్రారంభించనున్న సీఎం

- ఏటా 60 మంది విద్యార్థులకు శిక్షణ
- నేతన్న చేయూత కింద రూ.290 కోట్ల నిధుల పంపిణీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

చేనేత రంగంలో అధునిక శిక్షణ ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ (ఐఐహెచ్‌టీ) నేడు కొలువు దీరనుంది. సోమవారం హైదరాబాద్‌లోని లలిత కళాతోరణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లాంఛనంగా ప్రారంభిం చనున్నారు. ఇప్పటివరకు దేశంలో కేవలం ఆరు ప్రదేశాల్లో మాత్రమే ఈ సంస్థలు న్నాయి. రాష్ట్ర విభజన తర్వాత, ఈ ప్రాంతానికి సేవలందిస్తున్న సంస్థ నెల్లూరు జిల్లా వెంకటగిరిలో ఉన్నందున ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మారింది. దాంతో ఈ ప్రాంత విద్యా ర్థులు చేనేతలో సాంకేతిక నైపుణ్యం పొందేందుకు ఏపీ, ఒరిస్సాకు వెళ్లాల్సి వస్తోంది.ఈ నేపథ్యంలో రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ సర్కార్ ఈ ఇనిస్టిట్యూట్‌పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేసింది.

ఏటా 60 మంది విద్యార్థులకు శిక్షణ

ఏటా 60 మంది విద్యార్థులకు చేనేత, టెక్స్ టైల్ సాంకేతికతలో మూడేండ్ల డిప్లొమా కోర్సును ఈ సంస్థ అందించనుంది. శిక్షణ తర్వాత విద్యార్థులకు ప్రభుత్వ టెక్స్‌టైల్ ఇన్‌స్టిట్యూట్లతో పాటు ప్రయివేటు, అపెరల్ ఇండస్ట్రీస్, ఫ్యాషన్ రంగాల్లో ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఈ సంస్థ ద్వారా పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన వారితోపాటు ఇతర వర్గాలు కూడా చేనేత రంగం వైపు మళ్లే అవకాశముందని సర్కార్ భావిస్తోంది. నేతన్నకు చేయూత పథకం కింద 36,133 మంది లబ్ధిదారులకు రూ. 290 కోట్లను సీఎం ఈ సందర్భంగా అందజే యనున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావుతో పాటు పలువురు మంత్రులు, అధికారులు పాల్గొననున్నారు.

గల్ఫ్ సంక్షేమ విధానాన్ని రూపొందించండి

- వేం నరేందర్‌రెడ్డికి ఎమ్మెల్యేల వినతి



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

గల్ఫ్ సంక్షేమ బోర్డు, ఎన్ఆర్ఐ విధాన ప్రక్రియను వేగవంతం చేయాలని కాంగ్రెస్ ఎన్ఆర్ఐ ప్రతినిధి బృందం ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డిని కోరింది. ఈమేరకు ఆదివారం ఆయన్ను కలిసి వినతిపత్రం సమర్పించింది. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్ భూపతిరెడ్డి, ఆర్మూర్ నియోజకవర్గం ఇన్‌చార్జి పి.వినయ్‌కుమార్‌రెడ్డి, ఎన్ఆర్ఐ విభాగం రాష్ట్ర చైర్మెన్ అంబాసిడర్ డాక్టర్ బీఎం వినోద్‌కుమార్, గల్ఫ్ జేఏసీ నేతలు మందభీంరెడ్డి, చెన్నమనేని శ్రీనివాసరావులతో ఆయనతో చర్చించారు. ఈనెల 17న గల్ఫ్ ప్రభావిత ప్రాంతాల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ప్రభుత్వం ఉన్నత స్థాయి సమావేశం ఏర్పాటు చేస్తామని ఆయన చెప్పారు.

వ్యవసాయ, అనుబంధ రంగాల విద్యార్థులకు మేలైన ఉపాధి

- డాక్టర్ ఆర్ సి అగ్రవాల్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వ్యవసాయ, అనుబంధ రంగాల్లో విద్యనభ్యసించిన విద్యార్థులు, శిక్షణ పొందిన యువతకు మేలైన ఉపాధి కల్పించడమే ధ్యేయంగా ఆరోడీన్ కమిటీ సిఫార్సులు ఉన్నాయనీ, వారికి నైపుణ్య శిక్షణ, స్టార్టప్ వాతావరణం కల్పించేందుకు అనుగుణంగా విద్యలో మార్పులు చేసినట్టు భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఆర్ సి అగ్రవాల్ తెలిపారు. హైదరాబాదులోని కన్హా శాంతి వనంలో భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి, హార్ట్ ఫుల్ నెస్ ఎడ్యుకేషన్ ట్రస్ట్, కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయం, డాక్టర్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు ఏర్పాటుచేసిన భారతీయ వ్యవసాయ వైస్ ఛాన్సలర్ల జాతీయ సదస్సు ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. విద్యార్థులు నైపుణ్యత ఎంతగా పెంచుకుంటే ఉపాధి అవకాశాలు అంతగా ఉంటాయని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో వ్యవసాయ విద్యనభ్యసించిన వ్యవసాయ ఆధారిత ఉద్యోగాలు పుష్కలంగా ఉంటాయనీ, వ్యవసాయ విద్యార్థులకు మేలైన ఉపాధి అవకాశాలు ఉంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం ట్విన్ డిగ్రీలు, డ్యూయల్ డిగ్రీలు, జాయింట్ డిగ్రీలపై రూపొందించిన మార్గదర్శకాలపై చర్చించారు.

పాఠశాలల అభివృద్ధికి 'యూడైస్' ఆధారం!

- ఈ నెలాఖరులోగా పూర్తికి అధికారుల చర్యలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

పాఠశాలల్లో ప్రతి విద్యార్థీ యూడైస్‌లో నమోదు కావాల్సిందే. ఈ క్రమంలో విద్యాశాఖ అధికారులు విద్యార్థుల సంఖ్య తేల్చేందుకు చర్యలు చేపట్టారు. పాఠశాలలతోపాటు విద్యార్థులు, ఉపాధ్యాయుల వివరాలన్నీ ఒకేచోట నమోదు చేయనున్నారు. ఈ నెలాఖరులోగా పూర్తి చేసేందుకు అధికారులు సిద్ధమయ్యారు.

స్కూళ్లతో పాటు విద్యార్థులు, ఉపాధ్యాయులు వివరాల ఒకేచోట నమోదు

హైదరాబాద్ జిల్లాలో ఒకటో తరగతి నుంచి 10వ తరగతి వరకు 776 ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలలుండగా.. మరో 3వేల వరకు ప్రయివేట్, కార్పొరేట్ పాఠశాలలున్నాయి. వీటిలో 7.58లక్షల మంది వరకు విద్యార్థులు ఉన్నారు. యూడైస్‌లో పాఠశాల స్థాయిలో సర్వం సమాచారాన్ని నిక్షిప్తం చేస్తున్నారు. ఈ సమాచారం ఆధారంగా విద్యాశాఖ ప్రణాళికలు రూపొందించనుంది. దీనికి అనుగుణంగా బడ్జెట్ కేటాయించి అమలు చేస్తారు. పాఠ్య పుస్తకాలు, రాత పుస్తకాలు, ఏకరూప దుస్తులు, మధ్యాహ్న భోజనం, వివిధ రకాల నిధులను యూడైస్ ఆధారంగానే కేటాయిస్తారు.

మూడు గంటలకోసారి అప్‌డేట్

జిల్లాలో ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రయివేట్, కార్పొరేట్ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయుల వివరాలు ఇదివరకే ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. 2021-22 వరకు యూడైస్‌గా కొనసాగగా.. గత విద్యా సంవత్సరం నుంచి యూడైస్ ప్లస్‌గా అప్‌గ్రేడ్ చేశారు. ఏడాదికోమారు సమాచారం అప్‌డేట్ చేయగా.. ప్లస్‌లో మాత్రం మూడు గంటలకోమారు సాంకేతికత ఆధారంగా సమాచారం అప్‌డేట్ జరుగుతోంది. తద్వారా కచ్చితత్వం వెల్లడవుతోంది. ఈ వెబ్‌సైట్‌ను మూడు భాగాలుగా విభజించారు. పాఠశాల భౌతిక వసతులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల మాడ్యుల్స్‌గా విభజించి సమాచారం నిక్షిప్తం చేస్తున్నారు. డిప్యూటీ ఈవోలు, ఐవోఎస్‌లు, హెచ్‌ఎంల నేతృత్వంలో నిర్వహణ కొనసాగుతోంది. పాఠశాలకు క్రీడా స్థలం ఉందా.. గదులెన్ని ఉన్నాయి.. ఇంకా ఏమేం అవసరం.. ఫర్నిచర్, ల్యాబ్, ఇతరత్రా సదుపాయాలు ఉన్నాయా.. అమలవుతున్న కార్యక్రమాలు.. తదితర అంశాలు వెబ్‌సైట్‌లో ఎప్పటికప్పుడూ అప్‌డేట్ చేస్తున్నారు.

ప్రతి విద్యార్థికీ 'పెన్' కేటాయింపు

యూడైస్ ప్లస్ అనే పోర్టల్ భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తుంది. దీనిలో ప్రతి సంవత్సరమూ అన్ని పాఠశాలల్లో భౌతిక వసతులు, విద్యార్థుల నమోదు, ఉపాధ్యాయుల, ఆర్థిక వివరాలు ప్రత్యేక పథకాలకు సంబంధించిన అంశాలను ప్రధానోపాధ్యాయులు నమోదు చేయాల్సి ఉంటుంది. క్రోడీకరించిన ఈ వివరాలను వివిధ పథకాల అమలుతో పాటు వాటి పర్యవేక్షణ, మూల్యాంకనానికి బడ్జెట్ కేటాయింపునకు పథకాల అమలులో పారదర్శకతకు కచ్చితత్వానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపయోగిస్తాయి. అంతేకాక యూడైస్ ప్లస్‌లో నమోదు చేసిన ప్రతి విద్యార్థికీ ఒక పర్మినెంట్ ఎడ్యుకేషన్ నెంబర్ కేటాయిస్తారు. దీని ద్వారా ఆ విద్యార్థి దేశవ్యాప్తంగా ఏఏ పాఠశాలలో ఏఏ తరగతులు చదివాడు కచ్చితంగా తెలుస్తోంది. అంతేకాక రాష్ట్ర ప్రభుత్వం కూడా యూడైస్‌లో నమోదైన విద్యార్థుల సంఖ్య ఆధారంగానే పాఠ్యపుస్తకాలు, రెండు జతల ఏకరూప దుస్తులు, నోటు పుస్తకాల పంపిణీ చేస్తుంది. గత సంవత్సరం నుంచి పదో తరగతి విద్యార్థుల నామినల్ రూల్స్ కోసం కూడా యుడైస్‌లో నమోదైన టెన్త్ విద్యార్థులను పరిగణలోకి తీసుకుంటున్నారు.

టీచర్లకు జాతీయ కోడ్ నెంబరు!

విద్యార్థుల మాదిరిగానే ఉపాధ్యాయులకు కూడా ఒక జాతీయ కోడ్ నెంబర్‌ను యూడైస్ కేటాయిస్తుంది. తద్వారా ప్రతి పాఠశాలలో కచ్చితంగా నమోదయ్యే విద్యార్థుల సంఖ్యతోపాటు ఉపాధ్యాయుల సంఖ్య కూడా తెలుస్తుంది. తద్వారా ఉపాధ్యాయ విద్యార్థుల నిష్పత్తి లెక్కించొచ్చు. ఈ విధంగా యూడైస్‌లో నమోదు చేసే వివరాలను అత్యంత గోప్యంగా, ప్రామాణికంగా నిర్వహించడానికి మండల విద్యా అధికారి కార్యాలయం నుంచి రాష్ట్ర సంచాలకుల కార్యాలయం వరకు వివిధ అంచెలలో సిబ్బందికి శిక్షణ పూర్తిచేస్తున్నారు. ఈ ప్రాముఖ్యత దృష్ట్యా అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తప్పనిసరిగా తమ పాఠశాలకు సంబంధించిన సమగ్ర వివరాలను యూడైస్ ప్లస్‌లో నిర్ణీత గడువు లోపల నమోదు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్.రోహిణి ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు.

మండలాల వారీగా శిక్షణ

ఈ వివరాల నమోదును ఎలా చేయాలో ప్రధానోపాధ్యాయులకు జిల్లా, మండల స్థాయిలో ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా స్థాయిలో డిప్యూటీ ఈవోలు, ఐవోఎస్‌లు, పాఠశాల కాంప్లెక్స్ హెచ్‌ఎంలకు శిక్షణ ముగియగా.. అన్ని పాఠశాలల హెచ్‌ఎంలకు మండల స్థాయిలో మండల కేంద్రాల్లో శిక్షణ దాదాపు పూర్తి చేశారు. ఇక కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి కేటాయించే పథకాలు, బడ్జెట్ యూడైస్‌లో నమోదైన పాఠశాలలు, విద్యార్థుల సంఖ్య ఆధారంగానే ఇవ్వనుంది. కాబట్టి అన్ని మేనేజ్‌మెంట్‌ల ప్రధానోపాధ్యాయులు దీనిని అత్యంత ప్రాముఖ్యత విషయంగా పరిగణించి తమ తమ పాఠశాలల వివరాలను ఈ యుడైస్ ప్లస్ పోర్టల్‌లో నమోదు చేసి.. సంబంధిత వివరాలను మండల విద్యాధికారి, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుల సంతకంతో జిల్లా విద్యాశాఖకు అందజేయాల్సి ఉంటుంది.

ఇంజినీరింగ్ కాలేజీల నాన్‌టీచింగ్ సిబ్బందికి

తొలి పీఆర్సీ వర్తింపజేయాలి

- వయోపరిమితి 61 ఏండ్లకు పెంచాలి : భూపాల్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఇంజినీరింగ్ కాలేజీల నాన్‌టీచింగ్ సిబ్బందికి తొలి పీఆర్సీ వర్తింపజేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సీబీఐటీ కాలేజీలో సస్పెండ్ చేసిన ఆరుగురు ఉద్యోగులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ప్రయివేటు ఇంజినీరింగ్ కాలేజీల నాన్ టీచింగ్ స్టాఫ్ ఫెడరేషన్(సీఐటీయూ అనుబంధం) విస్తృతస్థాయి సమావేశం కె.వి.సుబ్బారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా భూపాల్ మాట్లాడుతూ..నాన్‌టీచింగ్ సిబ్బంది వయోపరిమితిని 61 ఏండ్లకు పెంచాలని కోరారు. కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఇంజినీరింగ్ కాలేజీ నాన్‌టీచింగ్ సిబ్బంది సమస్యల పరిష్కారం విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి జోక్యం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఖమ్మం వరద బాధితుల సహాయం నిమిత్తం సమావేశంలో విరాళాలు సేకరించారు. సమావేశంలో సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రుద్రకుమార్, నందగోపాల్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

నాన్‌టీచింగ్ స్టాఫ్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా రమేశ్‌బాబు, కె.వి.సుబ్బారావు

తెలంగాణ ప్రయివేటు ఇంజినీరింగ్ కాలేజీల నాన్ టీచింగ్ స్టాఫ్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా రమేశ్‌బాబు, ప్రధాన కార్యదర్శిగా కె.వి.సుబ్బారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆ ఫెడరేషన్ చీఫ్ ప్యాట్రన్‌గా ఎస్.వీరయ్య, గౌరవాధ్యక్షులుగా భూపాల్ ఉండనున్నారు.

కోశాధికారిగా వి.వెంకటేశ్, ఉపాధ్యక్షులుగా సంజీవ, ఐలయ్య, సంయుక్త కార్యదర్శులుగా రామకృష్ణ, అనురాధ, కార్యనిర్వాహక కార్యదర్శులుగా మహమ్మద్ ముజఫర్ అహ్మద్, కార్యవర్గ సభ్యులుగా విఠల్, మంజుల, నర్సింగరావు, అశోక్. ఎం.కృష్ణ, బి.యాదగిరి, వి.యాదగిరి, రాములు, ప్రేమలతారెడ్డి, జె.అనంత కృష్ణ, హేమకుమార్, మజీద్ జుబేర్, రత్నయ్య వెంకటయ్య ఉన్నారు.

'రవాణా' నిబంధనలు ఉల్లంఘిస్తే

అమెరికా తరహా శిక్షలు

- డ్రైవింగ్ లైసెన్సులూ రద్దు
- రవాణా ఉద్యోగులకు త్వరలో పదోన్నతులు : మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టీకరణ



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రవాణాశాఖ నిబంధనల్ని ఉల్లంఘిస్తే అమెరికా తరహాలో డ్రైవింగ్ లైసెన్సుల రద్దుతో పాటు కఠిన శిక్షలు కూడా విధించే యోచనలో ప్రభుత్వం ఉన్నదని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారంనాడాయన హైదరాబాద్‌లో తెలంగాణ ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్ టెక్నికల్ ఆఫీసర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. రోడ్డు భద్రతపై కఠినంగా వ్యవహరించాల్సిందేననీ, ఆ మేరకు సుప్రీంకోర్టు మార్గదర్శకాలు, నిబంధనల్ని కఠినతరం చేస్తామని తెలిపారు. వీటి అమల్లో భాగంగానే ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి ఆగస్టు 31 వరకు 6,936 డ్రైవింగ్ లైసెన్సులను రద్దు చేశామన్నారు. భవిష్యత్‌లో డ్రంక్ అండ్ డ్రైవ్, రోడ్డు ప్రమాదాలు, సిగ్నల్ జంపింగ్ వంటి నిబంధనల ఉల్లం ఘనపై మరిన్ని కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. పాశ్చాత్య దేశాల తరహా చట్టాలను ఇక్కడ కూడా తెస్తే తప్ప, రోడ్డు ప్రమాదాలను నివారించలేమని అభిప్రాయపడ్డారు. అయితే దానికంటే ముందు ట్రాఫిక్ రూల్స్, రోడ్‌సేఫ్టీపై యునిసెఫ్ ఆధ్వర్యంలో విద్యాశాఖ ద్వారా పాఠశాలలు, కళాశాలల్లో అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వం ఇటీవల ఉపాధ్యాయులతో పాటు ఇతర శాఖల ఉద్యోగులకు పదోన్నతులు కల్పించిందనీ, దీనివల్ల వారి పనివిధానం మెరుగుపడాలని భావిస్తున్నామన్నారు. త్వరలో రవాణాశాఖలో కూడా పదోన్నతులు కల్పిస్తామని స్పష్టం చేశారు. విధుల్లో ఎవరు నిర్లక్ష్యంగా వ్యవహరించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కేంద్రప్రభుత్వం తెచ్చిన రోడ్డు రవాణా సవరణ బిల్లులోని అంశాల్లో కొన్నింటిని రాష్ట్రంలో అమలు చేయాలని భావిస్తున్నామన్నారు. వాహన కాలుష్యంపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. కార్యక్రమంలో జేటీసీ రమేష్, తెలంగాణ ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్ టెక్నికల్ ఆఫీసర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి, అధ్యక్షులు పీ రవీంద్రకుమార్ గౌడ్, కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ మార్గం రవీందర్, కోశాధికారి చంద్రశేఖర్, జాయింట్ సెక్రెటరీ జే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

28న కలెక్టరేట్ల ఎదుట ధర్నాలు

- తెలంగాణ యూనివర్సిటీస్ ఎంప్లాయీస్, వర్కర్స్ యూనియన్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలోని యూనివర్సిటీలలో పనిచేస్తున్న టైమ్ స్కేల్, డైలీవేజ్, ఎన్ఎంఆర్, కంటింజెంట్, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ యూనివర్సిటీస్ ఎంప్లాయీస్, వర్కర్స్ యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు జె.వెంకటేశ్, అధ్యక్షులు మెట్టు రవి, ప్రధాన కార్యదర్శి వి.నారాయణ డిమాండ్ చేశారు. ఆదివారం హైదరాబాద్‌లో ఆ యూనియన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..జెన్‌టీయూ, అంబేద్కర్, కాకతీయ యూనివర్సిటీల్లో పనిచేస్తున్న సిబ్బందికి ఈపీఎఫ్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఐదుశాతం ఐఆర్‌ను అన్ని వర్సిటీల్లో అమలు చేయాలనీ, కాకతీయ యూనివర్సిటీలోని పెండింగ్‌లో ఉన్న 81మంది నాన్‌టీచింగ్ సిబ్బంది పీఆర్సీని వెంటనే క్లియర్ చేయాలని కోరారు. వర్సిటీల్లోని నాన్‌టీచింగ్ డైలీవేజ్, ఎన్ఎంఆర్, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ తదితర క్యాడర్లకు రెగ్యులర్ ఉద్యోగుల మూల వేతనాన్ని కనీస వేతనంగా నిర్ణయించాలని కోరారు. జీవో నెంబర్ 60 ప్రకారం కనీస వేతనాలు తప్పనిసరిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.

పదేండ్లు దాటిన వారిని టైం స్కేల్‌లో గుర్తించాలని విన్నవించారు. కాంట్రాక్టర్ మారితే సిబ్బందిని తొలగించే అన్‌ఫెయిర్ లేబర్ ప్రాక్టీసెస్‌ను మానుకోవాలని డిమాండ్ చేశారు. రిటైర్డ్ అయిన సిబ్బందికి రూ.7.5 లక్షల రిటైర్డ్ బెనిఫిట్స్ చెల్లించాలని కోరారు. ఈఎస్ఐ, పీఎఫ్ అమలు చేయాలనీ, గుర్తింపు, హెల్త్ కార్డులివ్వడంతో పాటు బస్‌పాస్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. మహిళా ఉద్యోగులకు ఆరు నెలలతో వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీల్లో పనిచేస్తున్న సిబ్బంది సమస్యల పరిష్కారం కోసం ఈ నెలంతా దశలవారీగా కార్యక్రమాలు చేపట్టాలనీ, 28న కలెక్టరేట్ల ఎదుట ధర్నాలు చేయాలని సమావేశంలో నిర్ణయించారు.



ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

- నష్టం అంచనా వేయాలని ఆదేశాలు ఇచ్చాం
- బాధితులను ఆదుకునేందుకు ఎంతైనా ఖర్చు చేస్తాం : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- ముంపునకు గురైన పొలాలు, రోడ్లు పరిశీలన

నవతెలంగాణ-చింతకాని

వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో వచ్చిన వరదల వల్ల ఇండ్లు మునిగిపోయి, సర్వం కోల్పోయిన ప్రతి బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందని, అందుకోసం ఎంతైనా ఖర్చు చేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఆదివారం ఆయన చింతకాని, బోనకల్, ముదిగొండ మండలాల్లో పర్యటించి.. ముంపునకు గురైన పొలాలు, రోడ్లను పరిశీలించారు. తొలుత చింతకాని మండలంలోని మత్కేపల్లి, నామవరం మున్నేటి బ్రిడ్జి పక్కన ముంపునకు గురైన పంట పొలాలను, వరదల వల్ల తెగిపోయిన చెరువు కట్టలను, రోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా మొత్తం అతలాకుతలమైందన్నారు. వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయని, ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలు బయటకు రాకుండా అప్రమత్తంగా ఉండాలని కోరారు. భారీ వర్షాల వల్ల వచ్చిన వరదలు కారణంగా చాలామంది రైతులు పంటలు నష్టపోయి ఉన్నారన్నారు. నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం అండగా ఉండి ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. ఇప్పటికే అధికారులకు పంట నష్టం అంచనా వేయాలని ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వర్లు, మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు మడిపల్లి భాస్కర్, కొప్పుల గోవిందరావు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నాగార్జున, ఎంపీపీ పూర్ణయ్య, మహిళ సంఘం మండల అధ్యక్షులు తన్నీరు ప్రగతి, వైరా ఏసీపీ ఎస్ కే రెహమాన్, సీఐ సాగర్, చింతకాని ఎస్ఐ ఎస్.కె నాగుల మీరా తదితరులు ఉన్నారు.

పోలింగ్ బూత్ కేంద్రంగానే సభ్యత్వ కార్యాచరణ

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అధికారమున్నా, లేకున్నా సిద్ధాంతం కోసమే తమ పార్టీ పనిచేస్తున్నదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి చెప్పారు. పోలింగ్ బూత్ కేంద్రంగా సభ్యత్వ కార్యాచరణ రూపొందించుకుని ముందుకు సాగాలన్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని హోటల్ కత్రియాలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ప్రధాని నుంచి బూత్ లెవల్ ఏజెంట్ వరకు ప్రతి ఒక్కరూ మరోమారు సభ్యత్వం తీసుకోవాలని పార్టీ నిర్ణయించిందన్నారు. పార్టీలో చేరితే ఇన్సూరెన్స్ ఇస్తామని మభ్యపెట్టాల్సిన అవసరం లేదనీ, స్వచ్ఛంధంగా చేరేవారికే సభ్యత్వం ఇవ్వాలని పార్టీ సూచించిందని తెలిపారు. రెండు సీట్ల నుంచి వరుసగా మూడోసారి అధికారం వచ్చే స్థితికి పార్టీ ఎదిగిందన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ తమదేనని చెప్పారు. పార్టీలో క్రియాశీల సభ్యత్వం కోసం కనీసం 100 మందితో సభ్యత్వం చేయించాలనీ, సభ్యత్వ సేకరణను నిర్దేశిత షెడ్యూల్ లోపు పూర్తిచేయాలని సూచించారు. ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ మాట్లాడుతూ..తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తామని చెప్పారు. వికసిత్ భారత్ లక్ష్యంగా తమ పార్టీ ముందుకెళ్తున్నదన్నారు. రంగులు మార్చే రాజకీయ నాయకులను చూసి ఊసరవెల్లి సైతం సిగ్గుపడుతున్నదని విమర్శించారు. దేశ ప్రయోజనాల కోసం వక్ఫ్‌బోర్డుపై నిర్ణయం తీసుకున్నామన్నారు. సభ్యత్వ నమోదు ఇన్‌చార్జి అరవింద్ మీనన్ మాట్లాడుతూ..నియమాలకు అనుగుణంగా తమ పార్టీ ముందుకెళు తున్నదన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర సంస్థాగత ఇన్‌చార్జి చంద్రశేఖర్ తివారీ, ఎంపీలు డీకే అరుణ, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రామచందర్‌రావు, తమిళనాడు, కర్నాటక ఇన్‌చార్జి పొంగులేటి సుధాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్‌కు రెండు నెలల వేతన విరాళం

- కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీల నిర్ణయం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

వరద బాధితుల విషయంలో కాంగ్రెస్ పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. వరద బాధితుల కోసం రెండు నెలల జీతాన్ని ఇవ్వాలని ప్రజాప్రతినిధులు నిర్ణయించారు. వరద సాయంలో భాగంగా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ప్రభుత్వ సలహాదారులు, కార్పొరేషన్ల చైర్మెన్లు తమ రెండు నెలల వేతనాన్ని సీఎం రిలీఫ్ ఫండ్‌కు విరాళంగా ఇచ్చారు సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ నూతన అధ్యక్షులు బొమ్మన మహేష్‌కుమార్‌గౌడ్ సూచనమేరకు ఆదివారం ఈమేరకు నిర్ణయం తీసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు తమ రెండు నెలల జీతాన్ని సీఎం సహాయనిధికి ఇస్తున్నట్టు ప్రకటించారు.

సీఎం సహాయనిధికి విరాళాలు



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ప్రముఖ వ్యాపారవేత్త రవి రహేజా ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.ఐదు కోట్లు విరాళంగా అందించారు. జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో రేవంత్ రెడ్డిని కలిసి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా సీఎం ఆయన్ని అభినందించారు. అలాగే మరో ప్రముఖ వ్యాపారవేత్త జీవీకే రెడ్డి కూడా సీఎం సహాయనిధికి రూ. ఐదు కోట్లు విరాళంగా ఇచ్చారు. ఆయన కూడా సీఎం నివాసంలో రేవంత్‌రెడ్డిని కలిసి చెక్ అందచేశారు. వెల్లూర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (వీఐటీ) వ్యవస్థాపకులు, ఛాన్సలర్ డాక్టర్ జీ విశ్వనాథన్, ఉపాధ్యక్షులు శంకర్ విశ్వనాథన్ కూడా సీఎం రిలీఫ్‌ఫండ్‌కు రూ.50 లక్షలు విరాళం అందచేశారు. కేఎస్ఆర్ కన్‌స్ట్రక్షన్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ నర్సింహారెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జలంధర్‌రెడ్డి రూ.రెండు కోట్లు విరాళంగా ఇచ్చారు. నాగార్జున కన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ రంగరాజు, డైరెక్టర్ సూర్య రూ.కోటి విరాళాన్ని సీఎం రేవంత్‌రెడ్డికి అందచేశారు. క్రెడాయ్ తెలంగాణ రాష్ట్రశాఖ ఆధ్వర్యంలో కోటిరూపాయల్ని సీఎం రిలీఫ్ ఫండ్‌కు విరాళంగా ఇచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డి నివాసంలోక్రెడాయ్ ప్రతినిధులు ఈ చెక్కును ఆయనకు అందచేశారు.



సీఎం ఇంట్లో చవితి వేడుకలు

వినాయక చవితి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దంపతులు జూబ్లీహిల్స్ నివాసంలో పూజలు చేశారు. వారితో పాటు నూతన టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ దంపతులు కూడా ఈ పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మెన్ కోదండరెడ్డి తదితరులు కలిసి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సీఎం ఖైరతాబాద్ మహాగణపతిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 70 ఏండ్లుగా నిష్ఠతో, భక్తి శ్రద్ధలతో గణేష్ ఉత్సవ సమితి ఇక్కడ ఉత్సవాలను నిర్వహించడం అభినందనీయమనీ, వీటిని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటుందని చెప్పారు. హైదరాబాద్ నగరంలో 1లక్షా 40వేల విగ్రహాలను ఏర్పాటు చేసి పూజిస్తున్నారనీ, ఆ మండపాలకు ప్రభుత్వం ఉచిత విద్యుత్ అందిస్తున్నదని తెలిపారు.



సీఎంను కలిసిన బీసీ కమిషన్ చైర్మెన్

బీసీ కమిషన్ చైర్మెన్‌గా నియమితులైన నిరంజన్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో చైర్మెన్‌తో పాటు కమిషన్ నూతన సభ్యులు జయప్రకాశ్, సురేందర్, బాలలక్ష్మి కూడా సీఎంను కలిశారు. తమకు కమిషన్‌లో అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

టీజీసీపీజీఈజీ సెట్ తొలి విడతలో 21,505 సీట్ల కేటాయింపు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణ కామన్ పోస్టు గ్రాడ్యుయేట్ ఎంట్రెన్స్ టెస్టు(టీజీ సీపీజీఈటీ) తొలి విడతలో 21,505 సీట్లు కేటాయించినట్టు టీజీసీపీజీఈటీ సెట్ కన్వీనర్, ప్రొఫెసర్ ఐ.పాండురంగారెడ్డి తెలిపారు. ఆదివారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. అందులో పీజీతో పాటు ఐదేండ్ల పీజీ డిప్లొమా కోర్సులు కూడా ఉన్నాయని తెలిపారు. మొత్తం 28,323 మంది వెబ్ ఆప్షన్లు పెట్టుకోగా తొలి విడతలో 21,505 మందికి సీట్లు కేటాంచామనీ, అందులో పురుషులు 5,811 మంది, మహిళలు 15,694 మంది ఉన్నారని పేర్కొన్నారు. సీట్లు పొందిన వారు నిర్దేశిత ఫీజును కాలేజీలకు ఆన్‌లైన్ ద్వారా చెల్లించాలని సూచించారు. సీటీ పొందిన కాలేజీల్లో టీసీ ఇవ్వాలని తెలిపారు. ఎస్ఎస్‌సీ, డిగ్రీ మెమోలు, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలను వెరిఫికేషన్ చేయించుకోవాలని సూచించారు.

లంచం అడిగితే కంప్లైంట్ చేయండి

- విద్యుత్ వినియోగదారులకు ఎన్పీడీసీఎల్ సీఎమ్‌డీ విజ్ఞప్తి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

విద్యుత్ సిబ్బంది ఎవరైనా లంచం అడిగితే తక్షణం సంస్థ యాజమాన్యానికి లేదా అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) కు ఫిర్యాదు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఉత్తర ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎన్పీడీసీఎల్) సీఎమ్‌డీ వరుణ్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆదివారంనాడొక పత్రికా ప్రకటన విడుదల చేశారు. విద్యుత్ వినియోగదారులకు మెరుగైన నాణ్యమైన సేవలు అందించేందుకు సంస్థ కట్టుబడి ఉన్నదనీ, సేవలు అందించే క్రమంలో సంస్థ సిబ్బంది వినియోగదారులకు ఇబ్బంది కలిగేలా ప్రవర్తిస్తే ఉపేక్షించబోమని హెచ్చరించారు. విద్యుత్ సిబ్బంది లంచం అడిగితే 92810 33233 ఫోన్ నెంబర్‌కు లేదా అవినీతి నిరోధక శాఖ టోల్ ఫ్రీ నంబర్ 1064 కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని చెప్పారు. విద్యుత్ సిబ్బంది వినియోగదారులకు సిటిజన్ చార్టర్‌కి లోబడి సేవలు అందించాలనీ, ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు.



పారా ఒలింపిక్స్‌లో కాంస్యపతకం సాధించిన తెలంగాణకు చెందిన యువ అథ్లెట్ దీప్తి జీవాంజినీ, కోచ్ రమేశ్‌లను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ(సీతక్క) ఆదివారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో అభినందిం చారు. వారిని శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో శాట్ చైర్మెన్ శివసేనారెడ్డి, దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మెన్ ముత్తినేని వీరయ్య పాల్గొన్నారు.

మళ్లీ వరద పోటు



నవతెలంగాణ-నిజామాబాద్ డెస్క్/నిజాంసాగర్/విలేకరులు

అటు మహారాష్ట్ర.. ఇటు కర్నాటకలో కురుస్తున్న భారీ వర్షాలతో ప్రాజెక్టుల్లోకి వరద ప్రవాహం కొనసాగుతుండటంతో గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. మంజీరా నది నుంచి ప్రవాహం పెరగడంతో ఎస్సారెస్పీకి మరోసారి వరద ఉధృతి పెరిగింది. లక్ష క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతుండగా.. 24 గేట్లు ఎత్తి దిగువకు 1.26 లక్షల క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి విడుదల చేస్తున్నట్టు ఏఈఈ రవి తెలిపారు. ప్రాజెక్టు ఎగువ ప్రాంతమైన మహారాష్ట్రతో పాటు ఇటు నిజాంసాగర్ గేట్లు సైతం ఎత్తివేయడంతో మంజీరా నీరు వచ్చి గోదావరిలో కలుస్తుండటంతో వరద ప్రవాహం పెరిగింది.

దాంతో శనివారం పూర్తి స్థాయి నీటి మట్టానికి చేరువకావడంతో ఉన్నత అధికారుల ఆదేశాల ప్రకారం శనివారం రాత్రి 10:45 గంటలకు 9 గేట్లు ఎత్తి 28,116 క్యూసెక్కుల మిగులు జలాలు దిగువకు విడుదల చేశారు. వరద పెరుగుతున్నా కొద్దీ క్రమంగా గేట్లు ఎత్తివేత పెంచుతూ ఆదివారం సాయంత్రం 7 గంటల సమయానికి 24 గేట్ల ద్వారా 99,968 క్యూసెక్కులు గోదావరి నదిలోకి వదిలి ఎస్కేప్ గేట్ల ద్వారా 4000 క్యూసెక్కుల జలాలు గోదావరి నదిలోకి వదులుతూ వరద కాలువ ద్వారా 18000, కాకతీయ ప్రధాన కాలువకు 4000 క్యూసెక్కుల జలాలు వదులుతూ మిషన్ భగీరథ ద్వారా 231 క్యూసెక్కుల తాగునీటిని సరఫరా చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1091 అడుగులు 80.50 టీఎంసీలు కాగా ప్రస్తుతం 1090 అడుగులు 80 టీఎంసీల నీటిమట్టం ఉన్నట్టు ప్రాజెక్టు అధికారులు పేర్కొన్నారు.

నాగార్జునసాగర్‌కు పోటెత్తుతున్న వరద

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతోంది. దాంతో 24 గేట్లు ఎత్తి 2.99 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సాగర్ పూర్తిస్థాయి నీటిమట్ట 590 అడుగులు 308 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 588 అడుగులు 312 టీఎంసీలుగా ఉంది. అల్మట్టి డ్యామ్ దాని దిగువన ఉన్న జూరాల, సుంకేసుల ప్రాజెక్టు నుంచి 2 లక్షలకు పైగా వరద నీరు శ్రీశైలం డ్యామ్‌కు చేరుతోంది. ఆదివారం నాటికి శ్రీశైలం ప్రాజెక్టు 8గేట్లను 10 అడుగులు పైకి ఎత్తి నాగార్జునసాగర్‌కు నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 885 అడుగులు, 215.807 టీఎంసీల సామర్థ్యం కాగా, ప్రస్తుతం 883.50 అడుగులు, 207.4103 టీఎంసీలకు చేరుకుంది. నిజాంసాగర్‌కు 39 వేల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండగా.. మొత్తం 5 గేట్లు ఎత్తి దిగువకు అదే స్థాయిలో నీటిని మంజీరా నదిలోకి విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 1405 అడుగులు(17.802 టీఎంసీలు) కాగా ప్రస్తుతం 1404.62 అడుగుల(17.252 టీఎంసీల) నీరు నిల్వ ఉన్నట్టు ప్రాజెక్టు అధికారులు తెలిపారు. నిజాంసాగర్ ఎగువ భాగాన సింగూరు ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండి నీటిని విడుదల చేస్తుండటంతో ప్రాజెక్టుకు వరద నీటి ప్రవాహం కొనసాగుతోంది.

ఎస్సారెస్పీలో ఒకరు గల్లంతు

నవతెలంగాణ-బాల్కొండ

శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు గోదావరి నదిలో ఆదివారం ఒకరు గల్లంతయ్యారు. మహారాష్ట్రలోని ముంబైకి చెందిన ఫెరోజ్ (28) జగిత్యాల జిల్లా కోరుట్లలో స్నేహితుల వద్దకు వచ్చాడు. ఈ క్రమంలో వారితో కలిసి ఆదివారం శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు సందర్శనకు వచ్చి ప్రమాదవశాత్తు గోదావరి నదిలో పడి కొట్టుకుపోయాడు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ చేపట్టారు.

పోరాటాల గొంతుక మూగబోయింది

- ఐద్వా పట్టణ అధ్యక్షులు సూర్ణపు సావిత్రమ్మ మృతి
- సీపీఐ(ఎం) సీనియర్ నేత సోమన్నకు సతీ వియోగం
- నివాళులు అర్పించిన పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య
- పలు పార్టీ శ్రేణుల ఘన నివాళి



నవతెలంగాణ-మహబూబాబాద్

పేదలకు భూ పంపిణీ, గుడిసెల పోరాటంలో నేనున్నా.. అంటూ వెన్నంటే నిలిచిన ఐద్వా మహబూబాబాద్ పట్టణ అధ్యక్షులు సూర్ణపు సావిత్రమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. మానుకోట పట్టణ రాజకీయాల్లో నాలుగు దశాబ్దాలుగా అహర్నిశలు కృషి చేస్తున్న పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, సీపీఐ(ఎం) మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సూర్ణపు సోమయ్య సతీమణి సూర్ణపు సావిత్రమ్మ(54).. ఆయన వెంటనే నడుస్తూ పార్టీ నిర్వహించే అన్ని పోరాటాల్లో అండగా నిలిచారు. సోమయ్య ఆరుసార్లు ప్రజాప్రతినిధులు గెలుపొందడంలో సావిత్రమ్మ కీలక పాత్ర పోషించారు. ఆమె మృతి పట్ల సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, పార్టీ జిల్లా నాయకులు.. ఆమె మృతదేహంపై ఎర్రజెండా కప్పి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. నివాళి అర్పించిన వారిలో.. ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎంపీ మాలోతు కవిత, మున్సిపల్ చైర్మెన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులు ఉన్నారు. హైదరాబాదులో ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్, మున్సిపల్ మాజీ చైర్మన్ డాక్టర్ ఉమా పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యేలు బానోతు శంకర్ నాయక్, బండి పుల్లయ్య బండి పుల్లయ్య ఆమె మృతదేహాన్ని సందర్శించి సంతాపం తెలిపారు. సావిత్రమ్మ మరణ వార్త వినగానే జిల్లా నలుమూలల నుంచి ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు ప్రజాసంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి నివాళులు అర్పించారు. నేడు సోమవారం మానుకోటలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్టు పార్టీ శ్రేణులు తెలిపారు.

మైనర్ బాలికపై లైంగిక దాడి

- గర్భం దాల్చిన బాలిక
- యువకులపై పోక్సో కేసు నమోదు
- నిందితులను రిమాండుకు తరలించిన పోలీసులు
- మీడియాకు వివరాలు వెల్లడించిన సిద్దిపేట ఏసీపీ



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

మైనర్ బాలికకు ముగ్గురు యువకులు మాయ మాటలు చెప్పి, వేరు వేరు సమయాల్లో పలుమార్లు ఆమెపై లైంగికదాడికి పాల్పడగా, బాలిక గర్భవతి కావడంతో ఘటన వెలుగులోకి వచ్చింది. దాంతో ఆ ముగ్గురు యువకులపై పోక్సో కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించిన ఘటన సిద్ధిపేట జిల్లా దుబ్బాక పట్టణంలో ఆదివారం చోటుచేసుకుంది. సిద్దిపేట ఏసీపీ జి. మధు తెలిపిన వివరాల ప్రకారం.. దుబ్బాక మండలంలోని ఒక గ్రామానికి చెందిన తొమ్మిదో తరగతి చదివే బాలిక ఇటీవల అనారోగ్యానికి గురి కావడంతో బాలిక తల్లి బాలికను సిద్దిపేట జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకు వెళ్ళింది. అక్కడ బాలికను పరీక్షించిన వైద్యులు ఆమె గర్భవతి అని తేల్చారు. వెంటనే వైద్యులు సిద్దిపేట భరోసా కేంద్రానికి సమాచారం ఇవ్వడంతో.. అధికారులు గర్భవతయిన బాలిక నుంచి పూర్తి వివరాలను సేకరించారు. దుబ్బాక మండలానికి చెందిన ఒక యువకుడు, అక్బర్ పేట-భూంపల్లి మండలానికి చెందిన ఇద్దరు యువకులు గత మార్చి, ఏప్రిల్ నెలల్లో బాలిక తల్లి ఇంట్లో లేని సమయంలో వివిధ సమయాల్లో ఇంటికి వచ్చి బాలికకు మాయ మాటలు చెప్పి, లోబర్చుకొని పలుమార్లు లైంగికదాడి చేశారు. బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముగ్గురు యువకులపై పోక్సో కేసు నమోదు చేయగా, ఆ యువకులను ఆదివారం రిమాండ్‌కు తరలించారు. ఎవరైనా బాలికలు, మహిళలపై అఘాయిత్యాలకు, అకృత్యాలకు, వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఏసీపీ మధు హెచ్చరించారు.

ఇంకా చల్లారని మణిపూర్



ఇంఫాల్ : గత ఏడాది మే 3న ప్రారంభమైన మణిపూర్ హింసాకాండ ఇంకా చల్లారలేదు. దాదాపు 400 రోజులు గడిచిన ఈ హింసాకాండలో 230 మందికి పైగా మరణించారు. సుమారు 67 వేల మంది నిరాశ్రయులయ్యారు. అయినా హింసాకాండా కొనసాగుతూనే ఉంది. తాజాగా శనివారం జరిగిన అల్లర్లల్లో ఆరుగురు మృతి చెందారు. దీంతో ప్రభుత్వం నిషేధాజ్ఞలను మరింతగా కఠినతరం చేసింది. కేంద్ర, రాష్ట్రాల్లో బిజెపి ప్రభుత్వాలే ఉన్నా ఇక్కడ హింసాకాండను నిరోధించలేకపోతున్నాయి.

హింసాకాండకు ప్రారంభం

మెయితీ కమ్యూనిటీలకు ఎస్‌టీ హోదాను వ్యతిరేకిస్తూ 2023 మే 3న ఆల్ ట్రైబల్ స్టూడెంట్ యూనియన్ మణిపూర్ (ఏటీఎస్‌యూఎం) పిలుపుమేరకు ఇంఫాల్‌లో 'గిరిజన మద్దతు ర్యాలీ' నిర్వహించారు. ఈ ర్యాలీలో వేలాది మంది పాల్గొన్నారు. దీనికి ప్రతిస్పందనగా మెయితీకి చెందిన కొని సంస్థలు మరొక ర్యాలీని నిర్వహించాయి. ఈ సందర్భంగా కొన్ని వాహనాలకు నిప్పు పెట్టారు. అలాగే కొంత మంది దుండగులు ఆంగ్లో-కుకి యుద్ధ శతాబ్ది ద్వారాన్ని దగ్ధం చేయడంతో పరిస్థితి దిగజారింది. ఈ రోజు నుంచి హింసాకాండకు నాంది పలికినట్లయింది. హింసాకాండ ప్రారంభ రోజుల్లోనే ఇళ్లతో పాటు చర్చిలు, దేవాలయాలు, వాహనాలను తగులబెట్టారు. మే 8 నాటికే 60 మంది మరణించారని, 231 మంది గాయపడ్డారని, మతపరమైన ప్రదేశాలతో పాటు 1,700 ఇళ్లు ధ్వంసమయ్యాయని ముఖ్యమంత్రి ఎన్ బీరేన్ సింగ్ ప్రకటించారు. ప్రారంభంలోనే తీవ్రంగా ఉన్న హింసాకాండ కారణంగా వేలాది మంది ప్రజలను తమ ఇళ్లను ఖాళీ చేయవల్సి వచ్చింది. మే 5 నాటికి 20 వేల మంది, మే 14 నాటికి 40 వేల మంది ఇళ్లను ఖాళీ చేసి 178 శరణార్థి శిబిరాల్లో నివసిస్తున్నారని ప్రభుత్వం నివేదించింది.

హింసాకాండతో ఎనిమిది జిల్లాలో కర్ఫ్యూలు విధించిన ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా మొబైల్ ఇంటర్నెట్ సేవలను నిలిపివేసింది. మరోవైపు కేంద్ర బలగాలను, సైన్యాన్ని రాష్ట్రంలో మోహరించారు. అయినా హింసాకాండను ప్రభుత్వం అదుపులోకి తీసుకుని రాయలేకపోయింది. పైగా హింసాకాండ తీవ్రతరమయింది. జూన్ 14న రాష్ట్ర క్యాబినేట్‌లో ఏకైక మహిళా మంత్రి నెమ్చా కిప్‌జెన్ అధికార నివాసంపై దాడి చేసి నివాసాన్ని తగులబెట్టారు. ఇతర ప్రాంతాల్లో కూడా దాడులు పెరిగాయి. పైగా ఈ దాడుల్లో అధునాతన అయుధాలు వినియోగించడంపై దేశవ్యాప్తంగా ఆందోళనలకు కారణమయింది. మే 4 నుంచి మే 29 వరకూ మధ్యనే పోలీసుల నుంచి సుమారు 3 వేల ఆయుధాలను ఆందోళనకారులు దోచుకున్నారు. వీటితో పాటు అనేక అధునిక ఆయుధాలను కూడా ఆందోళనకారులు బహిరంగంగా ప్రదర్శించడం, సోషల్ మీడియాలో పోస్టులు చేయడంతో దేశం నివ్వరపోయింది. కొంత మంది వ్యక్తులు వీధుల్లో ఆయుధాలు, యూనిఫారాలతో కవాతు చేయడం, ఇళ్లపై దాడులు చేస్తున్న వీడియోలు దేశాన్ని కుదిపేశాయి. కేవలం కొన్ని ఇండ్లపైనే కాకుండా కాలనీలు, ఊర్లకు ఊర్లను తగులబెట్టడం మణిపూర్‌లో సామాన్య విషయంగా మారింది.

కుకీలు అధికంగా ప్రాంతాలు అధికంగా దాడులకు గురయ్యాయి. అలాగే బీహార్, హర్యానా, నాగాలాండ్ నుంచి వచ్చిన వలస కార్మికుల ఇండ్లపై దాడులు జరిగాయి. అలాగే, పోలీసులు, కేంద్ర బలగాల సిబ్బంది, ఆర్మీపై కూడా దాడులు జరిగాయి. తాజాగా శనివారం జిరిబామ్ జిల్లాలో జరిగిన హింసాకాండలో ఆరుగురు మృతి చెందారు. మణిపూర్‌లో ఇంతటి స్థాయిలో హింసాకాండ జరుగుతున్నా కేంద్ర ప్రభుత్వం నుంచి సరైన చర్యలు లేవు. మణిపూర్‌లోని హింసాకాండ ఇతర ఈశాన్య రాష్ట్రాలకు కూడా వ్యాప్తి చెందే అవకాశాలు ఉన్నా మోడీ మాత్రం దీనిపై పెదవి విప్పడం లేదు. కనీసం అక్కడ పర్యటనకు కూడా వెళ్లలేదు.

మణిపూర్‌లో మళ్లీ చెలరేగిన హింస.. ఆరుగురు మృతి

ఇంఫాల్ : ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో మళ్లీ హింస చెలరేగింది. జిరిబామ్ జిల్లాలో ఆరుగురు మృతి చెందారు. శనివారం ఉదయం ఓ వ్యక్తిని నిద్రలోనే కాల్చి చంపారు. దీంతో ఇరు వర్గాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీసింది. కాల్పులు కూడా చోటు చేసుకున్నాయి. ఈ కాల్పుల్లో మరో ఐదుగురు సాయుధులు ప్రాణాలు కోల్పోయినట్టు మణిపూర్ పోలీసులు పేర్కొన్నారు. మరోవైపు చూరాచాంద్‌పుర్‌లో మిలిటెంట్లకు చెందిన మూడు బంకర్లను భద్రతా బలగాలు ధ్వంసం చేశాయి. బిష్ణుపుర్ జిల్లాలో రాకెట్ దాడులను ఇక్కడ్నుంచే చేపట్టినట్టు తెలుస్తోంది.రాకెట్ దాడుల్లో ఓ వద్ధుడు ప్రాణాలు కోల్పోగా, మరో ఆరుగురు తీవ్రంగా గాయపడిన సంగతి తెలిసిందే. తొలి రాకెట్ దాడి తెల్లవారుజామున 4.30 గంటలకు ట్రోంగ్లావ్‌బిలో చోటు చేసుకుంది. ఈ దాడిలో రెండు నిర్మాణాలు దెబ్బతిన్నాయి. రెండో దాడి మ. 3 గంటలకు మొయిరంగ్‌లోని మాజీ సీఎం మైరెంబమ్ కొయిరెంగ్ నివాస ఆవరణలో జరిగింది. రాకెట్‌కు అమర్చిన బాంబులు పేలడంతో వద్ధుడు మతి చెందాడు. ఈ పరిణామాల నేపథ్యంలో చూరాచాంద్‌పుర్‌లోని మువాల్‌సంగ్, లైకా మువాల్ను గ్రామాల్లో ప్రత్యేక ఆపరేషన్ చేపట్టి మూడు బంకర్లను కూల్చేశారు పోలీసులు.

దేశంలో ఎంపాక్స్ తొలి కేసు?..

- భయాందోళన వద్దన్న కేంద్రం



న్యూఢిల్లీ: ప్రపంచాన్ని భయపెడుతున్న మంకీపాక్స్ (ఎంపీఓఎక్స్) తొలి కేసు దేశంలో నమోదైనట్టు తెలుస్తున్నది. ఈ వైరస్ లక్షణాలున్న వ్యక్తికి ఎంపాక్స్ సోకినట్టు అనుమానిస్తున్నారు. ప్రత్యేక ఆస్పత్రిలోని ఐసొలేషన్‌లో అతడ్ని ఉంచి చికిత్స అందిస్తున్నారు. ఆ వ్యక్తి నుంచి సేకరించిన నమూనాలను పరీక్షకు పంపినట్టు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. అయితే ప్రజలు ఎలాంటి భయాందోళన చెందవద్దని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. ఎంపాక్స్ వైరస్‌తో పోరాడుతున్న దేశం నుంచి ఇటీవల భారత్‌కు తిరిగి వచ్చిన యువకుడ్ని అనుమానిత కేసుగా గుర్తించినట్టు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఆదివారం తెలిపింది. ఆ రోగిని ఐసొలేషన్‌లో ఉంచి చికిత్స అందిస్తున్నట్టు చెప్పింది. అతడి ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు పేర్కొంది. ఆ వ్యక్తికి ఎంపాక్స్ సోకిందా లేదా అన్నది నిర్ధారించేందుకు అతడి నమూనాలను పరీక్ష కోసం పంపినట్టు వెల్లడించింది. కాగా, ఎంపాక్స్‌కు సంబంధించిన ప్రోటోకాల్‌కు అనుగుణంగా ఈ కేసును డీల్ చేస్తున్నట్టు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. ఆ వ్యక్తిని కలిసిన వారిని గుర్తించేందుకు, అతడి నుంచి వైరస్ వ్యాప్తిని నిర్ధారించే ప్రయత్నాలు కొనసాగుతున్నాయని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది. నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ (ఎన్సీడీసీ) జారీ చేసిన ప్రమాద అంచనాలకు అనుగుణంగా చర్యలు చేపడుతున్నట్టు వెల్లడించింది. ఈ నేపథ్యంలో ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. మంకీపాక్స్‌ను ఎదుర్కొనేందుకు పూర్తి సిద్ధంగా ఉన్నట్లు వివరించింది.

మరోవైపు తాజాగా ప్రపంచాన్ని వణికిస్తున్న ఎంపాక్స్ వ్యాప్తిపై ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) ఆందోళన వ్యక్తం చేసింది. ప్రజారోగ్య అత్యవసర పరిస్థితిగా గత నెలలో ప్రకటించింది. 2022 జనవరి నుంచి 2024 ఆగస్ట్ వరకు 120కుపైగా దేశాల్లో ఎంపాక్స్ వ్యాప్తి చెందినట్లు తెలిపింది. లక్షకుపైగా కేసులు నిర్ధారణ కాగా, 220కుపైగా మరణాలు నమోదైనట్టు పేర్కొంది

ఉత్తరప్రదేశ్‌లో రోడ్డు ప్రమాదం..

- 17 మంది మృతి



లక్నో: ఉత్తరప్రదేశ్‌లోని హత్రాస్ జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన వారి సంఖ్య 17కు చేరింది. హత్రాస్ జిల్లాలోని చాంద్‌పా ప్రాంతంలో 93వ జాతీయ రహదారిపై ప్రమాదం జరిగింది. ప్రయాణికులతో హత్రాస్ నుంచి ఆగ్రాకు వెళ్తున్న వ్యానును.. ఆగ్రా- అలీగఢ్ జాతీయ రహదారిపై ఆర్టీసీ బస్సు వెనుక నుంచి ఢీకొట్టింది. దీంతో అక్కడికక్కడే 15 మంది మరణించారు. దవాఖానాలో చికిత్స పొందుతూ ఇద్దరు చిన్నారులు మృతి చెందారు. దీంతో మరణాల సంఖ్య 17కు చేరింది. మరో 16 మంది గాయపడ్డారని అధికారులు చెప్పారు. వారిలో 11 మందిని హత్రాస్ హాస్పిటల్‌కు, ఐదుగురిని అలీగఢ్ దవాఖానకు తరలించామన్నారు.

చనిపోయిన వారిలో ఇర్షాద్ (25), మున్నె ఖాన్ (55), ముస్కాన్ (16), తల్లి (28), తబస్సుమ్ (28), నజ్మా (25), భోలా (25), ఖుష్బు (25), జమీల్ (50), చోటే (25), అయాన్ (2), సుఫియాన్ (1), అల్ఫాజ్ (6), షోయబ్ (5), ఇష్రత్ (50), అప్పి (2), గుల్షన్‌గా గుర్తించారు.కాగా, ప్రమాద విషయం తెలుసుకున్న సీఎం యోగి ఆదిత్యనాథ్ ఘటనాస్థలాన్ని పరిశీలించారు. సహాయక చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులను ఆదేశించారు. క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలన్నారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు, తీవ్రంగా గాయపడిన వారికి రూ.50 వేలు చొప్పున ఆర్థిక సాయం ప్రకటించారు. ఈ ఘటనపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రధాని మోడీ స్పందించారు. మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు.

మమతా ప్రభుత్వానికి షాక్..

- రాజ్యసభ ఎంపీ రాజీనామా



కోల్‌కతా : పశ్చిమబెంగాల్‌లో మమతా బెనర్జీ ప్రభుత్వానికి మరో షాక్ తగిలింది. తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) రాజ్యసభ ఎంపీ జవహర్ సిర్కార్ ఆదివారం రాజీనామా చేశారు. ఆర్‌జి కర్ మెడికల్ కాలేజీ , ఆస్పత్రిలో ట్రైనీ డాక్టర్ హత్యాచారం, ఆస్పత్రిలో జరిగిన అవినీతికి సంబంధించి తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్టు టీఎంసీ పార్టీ చైర్‌పర్సన్, పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి రాసిన లేఖలో పేర్కొన్నారు. "ఆర్‌జి కర్ ఆస్పత్రిలో ఘోరమైన ఘటనపై తీవ్రంగా బాధపడ్డాను, ఈ ఘటన జరిగిన తర్వాత ఓపిగ్గా నెలరోజులపాటు ఎదురు చూశాను. మీరు పాత స్టైల్‌లో జూనియర్ డాక్టర్ల సమస్యపై ప్రత్యక్షంగా.జోక్యంగా చేసుకుంటారని ఆశించాను. కానీ, అది జరగలేదు. ప్రభుత్వం ఇప్పుడు చాలా ఆలస్యంగా అరకొర చర్యలు తీసుకుంటుంది. పార్లమెంట్‌లో బెంగాల్ సమస్యలు ప్రస్తావించేందుకు మీరు నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. నేను ఇక ఎంపీగా కొనసాగలేను. అవినీతి, మతతత్వం, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల్లో నియంతఅత్వంపై పోరాడటంలో ఏమాత్రం రాజీలేదు" అని జవహర్ తన లేఖలో పేర్కొన్నారు. ప్రభుత్వం వాస్తవాలను సత్యాన్ని చెప్పినప్పటికీ .. ప్రభుత్వంపై వ్యతిరేకత, అవిశ్వాసాన్ని ఇన్ని సంవత్సరాలలో ఎప్పుడూ చూడలేదని అన్నారు. ఆప్తులైన కొద్ది మంది అవినీతిపరుల అడ్డూఅదుపులేని, మితిమీరిన వైఖరికి వ్యతిరేకంగా ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ప్రజలు చేపడుతున్న ఆందోళన ప్రభుత్వాన్ని తాకుతోందని అన్నారు. బాధితులకు రాజకీయాలు వద్దని, న్యాయం కావాలని, నిందితులకు శిక్ష విధించడం కావాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి, పార్టీకి వ్యతిరేకంగా ఎంతగా ఉద్యమిస్తున్నారో అభయకు న్యాయం జరగాలని అంతగానే ఉద్యమిస్తున్నారని అన్నారు.

పాక్‌లో విద్యా అత్యవసర పరిస్థితి



ఇస్లామాబాద్ : పాకిస్థాన్‌లో విద్యా అత్యవసర పరిస్థితిని విధించారు. సెప్టెంబరు 8న అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ ఈ నిర్ణయాన్ని ప్రకటించారు. దేశంలో దాదాపు 26 మిలియన్ల డ్రాపౌట్స్ చిన్నారులకు విద్య అందించేందుకు, ప్రతి విద్యార్థి తన చదువును పూర్తి చేసేలా ప్రోత్సాహం ఇచ్చేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రధానమంత్రి ప్రకటించారు. ఈ విషయంలో ప్రభుత్వంతో చేతులు కలపాలని ప్రైవేటు, పౌర సంస్థలను ఆయన కోరారు. 'మేము దేశవ్యాప్తంగా విద్యా అత్యవసర పరిస్థితిని ప్రకటించాము. విద్యార్థుల నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించాం. అలాగే పాఠశాలల్లో పిల్లలకు మధ్యాహ్న భోజనాన్ని ప్రారంభించాం' అని ప్రధాని తెలిపారు. అక్షరాస్యత అనేది దేశ భవిష్యత్తుకు హామీ ఇచ్చే ప్రాథమిక, రాజ్యాంగ హక్కు అని ప్రధానమంత్రి పేర్కొన్నారు. అలాగే అక్షరాస్యత అంటే కేవలం చదవడం, రాయడం అనే సామర్థ్యం మాత్రమే కాదని, అక్షరాస్యత అంటే సాధికారత, ఆర్థిక అవకాశాలు, సమాజంలో కీలకమైన భాగస్వామ్యానికి గేట్‌వే' అని ప్రధాని స్పష్టం చేశారు.

బుడమేరు గండ్లు పూడ్చివేత

ఇంకా అడుగులోతు నీటిలోనే పల్లపు ప్రాంతాలు

- కేసరపల్లి వద్ద మరో గండి
- రియల్ ఎస్టేట్ వ్యాపారి గల్లంతు



విజయవాడ: ఎన్‌టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కొండపల్లి శాంతినగర్-కవులూరు వద్ద బుడమేరుకు పడిన మూడు గండ్లను ఎట్టకేలకు పూడ్చి వేశారు. రెండు గండ్లను నాలుగు రోజుల క్రితమే పూడ్చి వేసిన అధికారులు.... మూడో గండి పూడ్చివేతను శనివారం మధ్యాహ్నానికి పూర్తి చేశారు. ఈ గండ్లను సంప్రదాయ పద్ధతిలోనే పూడ్చి వేశారు. అయితే, విజయవాడ దిగువన కృష్ణా జిల్లా గన్నవరం మండలం కేసరపల్లి వద్ద ఆదివారం బుడమేరుకు మరో భారీ గండిపడింది. బుడమేరులో కారుతో సహా కొట్టుకుపోయిన రియల్ ఎస్టేట్ వ్యాపారి గల్లంలయ్యారు. మొదటి రెండు గండ్ల పూడ్చివేతకు దాదాపు 50 వేల టన్నుల మెటీరియల్ వినియోగించారు. బుడమేరు కరకట్ట పనులు ఇంకా కొనసాగుతున్నాయి. వరద మరింత పెరగకుండా ఉండేందుకు కరకట్టను మరో నాలుగు అడుగులు ఎత్తు పెంచేందుకు రెండో లేయర్ పనులను యుద్ధప్రాతిపదికన కొనసాగిస్తున్నారు. ఎగువ ప్రాంతాల్లో శనివారం నుండి కురుస్తున్న వర్షాలతో బుడమేరులో ఇంకా మూడడుగుల మేర సుమారు మూడు వేల క్యూసెక్కుల నీరు ప్రవహిస్తోంది. గండ్లు పూడ్చివేత పనులను ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు రేయింబవళ్లు దగ్గరుండి పర్యవేక్షించారు. కరకట్ట పటిష్టత పనులను కూడా ఆయన పర్యవేక్షిస్తున్నారు. ఆర్మీ, ఎన్‌డీఆర్‌ఎఫ్ అధికారులు సహాయ సహకారాలు అందిస్తున్నారు.

తగ్గిన వరద ఉధృతి

బుడమేరు ప్రధాన గండ్ల పూడ్చివేతతో ముంపు ప్రాంతాల్లో వరద నీరు తగ్గింది. ముంపు నుంచి కొద్దిగా తేరుకుంటున్నారు. పునరావాస కేంద్రాలు, బంధువులు, స్నేహితుల ఇళ్లల్లో తలదాచుకున్నవారు తమ ఇళ్లకు తిరగి వెళ్తున్నారు. అయితే, శనివారం నుంచి కురుస్తున్న వర్షాలతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోంది. కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి మంత్రి లోకేష్ సహాయ చర్యలను పర్యవేక్షిస్తున్నారు.

2 వేల ఎకరాల్లో పంటలు మునక

బుడమేరుకు మరో భారీ గండిపడడంతో రెండు వేల ఎకరాల్లో పంటలు నీట మునిగాయి. జగనన్న కాలనీ నీటిలో తేలియాడుతోంది. మచిలీపట్నం మండలం హుస్సేన్‌పాలెం గ్రామానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి కలిదిండి ఫణికృష్ణ (40) హైదరాబాద్ నుండి కారులో గన్నవరం-కంకిపాడు ప్రధాన రహదారిలో వస్తుండగా పొంగిపొర్లుతున్న బుడమేరులో కారుతో సహా కొట్టుకుపోయి గల్లంతయ్యారు. ఆయన కోసం పోలీసు, ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి.

క్షేత్రస్థాయికి అందని ప్రభుత్వ సహాయం



అజిత్‌సింగ్ నగర్, పాయకాపురంలోని శాంతి నగర్, ప్రకాష్ నగర్, వాంబే కాలనీ, ఎల్‌బిఎస్ నగర్ తదితర ప్రాంతాల్లోని పల్లపు ప్రాంతాల్లో రోడ్లపై వరద నీరు ఇంకా నిల్చే ఉంది. అత్యధిక మంది ఇళ్లల్లో ఇంకా వంట చేసుకునే పరిస్థితి లేదు. రోడ్లపై వ్యర్థాలు పేరుకుపోయి ఉండడంతో వ్యాధులు ప్రబలే ప్రమాదం పొంచి ఉంది. రోజువారీ పనులు చేసుకుని జీవనం సాగించే వారు చేతిలో చిల్లి గవ్వలేక ఇబ్బంది పడుతున్నారు. రేషన్ సరుకులు అత్యధిక చోట్ల ఇంకా పంపిణీ జరగలేదు. అనేకమందికి ఈ నెల అందాల్సిన సామాజిక పింఛను అందలేదు. వ్యక్తిగత రవాణా వాహనాలకు కొంత వెసులుబాటు వచ్చినా ప్రజా రవాణా వాహనాలు అందుబాటులోకి రాలేదు. క్షేత్రస్థాయికి సహాయం ఇప్పటికీ పూర్తిగా అందడం లేదు. మరోపక్క శనివారం రాత్రి సింగ్‌నగర్ కృష్ణ హోటల్ సెంటర్లోని మున్సిపల్ కాంప్లెక్స్‌లో ఐదు షాపుల షట్టర్లు దొంగలు బద్దలు కొట్టి సామగ్రి దొంగిలించడానికి విఫలయత్నం చేశారు.

12వ నెలలోకి ప్రవేశించిన ఇజ్రాయిల్ మారణకాండ

శాంతి పునరుద్ధరణ యత్నాలకు మోకాలడ్డుతున్న నెతన్యాహు



బందీలను విడిపించాలని, కాల్పుల విరమణ పాటించాలని డిమాండ్ చేస్తూ టెల్ అవీవ్‌లోని కిర్యా సమీపంలో ఆందోళన చేస్తున్న ఇజ్రాయిలీలు

గాజా సిటీ: గాజాలో ఇజ్రాయిల్ సాగిస్తున్న మారణ హోమానికి ఈ నెల7 వతేదీతో పదకొండు మాసాలు పూర్తయ్యాయి. దాడులు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. శాంతి నెలకొనే సూచనలు కనుచూపు మేరలో ఎక్కడా కానరావడం లేదు. ఇజ్రాయిల్ జైళ్లలో ఉన్న పాలస్తీనీయులను, హమాస్ చెరలో ఉన్న ఇజ్రాయిలీయులను పరస్పరం అప్పగించుకునేందుకు ఉద్దేశించిన ఒప్పందానికి నెతన్యాహు ప్రభుత్వం తిరస్కరించింది గత ఏడాది అక్టోబరు 7కి ముందున్న స్థితిని పునరుద్ధరించేందుకు ఇజ్రాయిల్ దళాలను పూర్తిగా వెనక్కి తీసుకోవాలని హమాస్ డిమాండ్ చేస్తోంది. ఇందుకు ఇజ్రాయిల్ ససేమిరా అంటోంది. గాజా, ఈజిప్టు సరిహద్దు వెంబడి తమ బలగాలు కొనసాగుతాయని చెబుతోంది. ఈజిప్టు, అమెరికా, ఖతార్ మధ్యవర్తిత్వంలో సాగిన శాంతి చర్చలు ఇజ్రాయిల్ మొండి వైఖరి వల్లే నిష్ఫలమయ్యాయి. ఈ పదకొండు మాసాల కాలంలో ఇజ్రాయిల్ మొత్తం 40, 939 మందిని అమానుషంగా పొట్టనబెట్టుకుంది. వీరిలో ఎక్కువ మంది మహిళలు, పిల్లలే. అక్టోబరు7న జరిపిన దాడిలో హమాస్ బందీలుగా పట్టుకున్న 251 మంది ఇజ్రాయిలీయుల్లో 97 మంది ఇప్పటికీ గాజాలో ఉన్నారు. ఇజ్రాయిల్ సైన్యం జరిపిన దాడుల్లో 33 మంది బందీలు చనిపోయారు. లండన్ నుంచి వెలువడే ప్రఖ్యాత సైన్స్ జర్నల్ లాన్సెట్ క్షేత్ర స్థాయిలో పరిశీలించి ఇచ్చిన రిపోర్టు ప్రకారం ఇజ్రాయిల్ దాడుల్లో లక్షా80 వేల మంది దాకా పాలస్తీనీయులు చనిపోయారని ఒక అంచనా. ఇజ్రాయిల్ దాడులకు వ్యతిరేకంగా ప్రపంచ వ్యాపితంగా విద్యార్థులు, యువత, కార్మికులు, మేధావులు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. చివరికి ఇజ్రాయిల్‌లో కార్మికవర్గం, మెజార్టీ ప్రజానీకం నెతన్యాహు రక్తదాహానికి వ్యతిరేకంగా వీధుల్లోకి వచ్చారు. తక్షణమే కాల్పుల విరమణ ప్రకటించాలని డిమాండ్ చేశారు. అయినా నెతన్యాహు ప్రభుత్వం అమెరికా, ఇతర పశ్చిమ దేశాల దన్ను చూసుకుని కాల్పులవిరమణతో సహా శాంతి పునరుద్ధరణకు జరిగే ప్రతి యత్నాన్ని ఏదో ఒక సాకు చూపి అడ్డుకుంటోంది. ఇజ్రాయిల్‌ను అనాగరిక రాజ్యంగా టర్కీ అధ్యక్షుడు రెసిప్ తయీప్ ఎర్డోగన్ వ్యాఖ్యానించారు. ఇదిలావుండగా శనివారం గాజాలో ఇజ్రాయిల్ సాగించిన వైమానిక, బాంబు దాడుల్లో 17 మంది దాకా మరణించినట్లు ఎఎఫ్‌పి వార్తా సంస్థ తెలిపింది. బురీజ్ క్యాంపుపై జరిగిన దాడిలో మరో నలుగురు చనిపోయారు. దక్షిణ లెబనాన్‌లో మంటలను ఆర్పుతున్న పౌర రక్షణ సిబ్బందిపై ఇజ్రాయిల్ జరిపిన బాంబు దాడిలో ఇంకో ముగ్గురు చనిపోయారని లెబనాన్ ఆరోగ్య మంత్రిత్వశాఖ తెలిపింది.


నెతన్యాహు ప్రభుత్వానికి వ్యతిరేకంగా మరోసారి నిరసనల వెల్లువ

టెల్‌అవీవ్: నెతన్యాహు ప్రభుత్వ యుద్ధోన్మాదానికి వ్యతిరేకంగా ఇజ్రాయిల్‌లో తాజాగా ఉవ్వెత్తున నిరసనలు ఎగసిపడ్డాయి. టెల్ అవీవ్‌లో ఆదివారం అయిదు లక్షలమందితో భారీ నిరసన ర్యాలీ జరిగింది. గాజాలో కాల్పుల విమరణ ప్రకటించాలని, అక్టోబరు 7 న పాలస్తీనా సాయుధ పోరాట సంస్థ హమాస్ చెరలో బందీలుగా ఉన్న ఇజ్రాయిలీయుల విడుదలకు ఒప్పందం కుదుర్చుకోవాలని నిరసనకారుల నినాదాలతో టెల్ అవీవ వీధులు మార్మోగాయి. కాల్పుల విరమణ, శాంతి పునరుద్ధరణకు జరిగిన యత్నాలను నెతన్యాహు తిరస్కరించడం, ఇజ్రాయిల్ దాడుల్లో హమాస్ వద్ద ఉన్న బందీల్లో కొందరు చనిపోవడం వంటి పరిణామాల నేపథ్యంలో ప్రధాని తప్పుకోవాలంటూ ఇజ్రాయిలీ కార్మిక వర్గం గత వారం దేశ వ్యాపిత సమ్మెకు దిగిన సంగతి తెలిసిందే. ఇది జరిగిన కొద్ది రోజులకే టెల్ అవీవ్‌లోను, జెరూసలెం, హైఫా, బీ ఎర్ షెవా తదితర పట్టణాల్లోను, కేసరియాలోని ప్రధాని ప్రైవేట్ నివాసానికి సమీపంలోను పెద్దయెత్తున ప్రజలు గుమి కూడి నిరసనలు తెలిపారు. ఈ నిరసనల్లో హమాస్ వద్ద బందీలుగా ఉన్న ఇజ్రాయిలీయుల కుటుంబ సభ్యులు, మాజీ సైనిక ప్రధానాధికారి, నెతన్యాహు ప్రభుత్వంలో రక్షణ మంత్రి కూడా అయిన మోషే యాలోన్ కూడా పాల్గొనడం విశేషం.

రాజద్రోహ కేసుల్లో నిర్దోషులే ఎక్కువ

ఉపా కేసుల్లో నేరారోపణలు రుజువు కష్టం

- 2014-2022 మధ్య 8,719 కేసులు
- కేంద్ర ప్రభుత్వ డేటా



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

కఠినమైన ఉగ్రవాద నిరోధక చట్టం (యూఏపీఏ) కింద నమోదైన కేసుల్లో నేరారోపణలు రుజువు చేయడం లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలకు కష్టంగా ఉంది. ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం రూపొందించిన డేటా స్పష్టం చేస్తుంది. 2014 నుంచి 2022 వరకు కఠినమైన చట్టవిరుద్ధ కార్యకలాపాల నిరోధక చట్టం (ఉపా) కింద మొత్తం 8,719 కేసులు నమోదు అయ్యాయి. వీటిలో 567 కేసులలో నిర్దోషులుగా తేలింది. డేటా ప్రకారం, 2014 నుండి నేరారోపణల రుజువు అయిన వారికంటే, నిర్దోషులే చాలా ఎక్కువగా ఉన్నారు. 2014 నుంచి 2022లో కూడా అత్యధికంగా నిర్దోషులుగా విడుదలయ్యారు. 2014లో 976 కేసులు నమోదయ్యాయి. కానీ ఆ సంవత్సరం కేవలం తొమ్మిది మంది మాత్రమే దోషులుగా నిర్ధారించబడ్డారు. 24 కేసుల్లో నిర్దోషులుగా ప్రకటించబడ్డారు. సంవత్సరాలుగా కొంత వైవిధ్యంతో ఈ ట్రెండ్ కొనసాగింది. 2015లో వివిధ పోలీసు బలగాలు, కేంద్ర ఏజెన్సీలు, రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో ఉపా కింద 897 కేసులు నమోదు అయ్యాయి. ఆ సంవత్సరం, 11 నేరారోపణలు నమోదు చేయబడ్డాయి. 65 కేసుల్లో నిందితులు నిర్దోషులుగా విడుదలయ్యారు.

2016లో కూడా అలానే కొనసాగింది. ఉపా కింద దాఖలైన కేసుల్లో 11 కేసుల్లో నేరారోపణలు నమోదు అయ్యాయి. 22 కేసుల్లో నిర్దోషులుగా విడుదల అయ్యారు. ఏదేమైనా, 2017 సంవత్సరంలో నిందితులు 34 మంది కాగా, 33 నిర్దోషులుగా విడుదల అయ్యారు. దేశవ్యాప్తంగా వివిధ చట్ట అమలు చేసే సంస్థల ద్వారా మొత్తం 901 కేసులు నమోదు చేయబడ్డాయి. కానీ 2018, 2019లో 1,182 కేసులు, 1,226 కేసులు నమోదయ్యాయి, నిర్దోషుల రేట్లు చాలా ఎక్కువగా ఉన్నాయి. 2018లో 68 కేసుల్లోనూ, 2019లో 64 కేసుల్లోనూ నిందితులను కోర్టు నిర్దోషులుగా ప్రకటించింది.

2020లో నిర్దోషుల సంఖ్య 99కి పెరిగింది. అయితే నేరారోపణలు 27కి తగ్గాయి. ఈ ట్రెండ్ వచ్చే ఏడాది కూడా 2021లో 39 నిర్దోషులుగా, 27 నేరారోపణలతో కొనసాగింది. 2022 సంవత్సరంలో అత్యధికంగా 153 మంది నిర్దోషులుగా ఉన్నారు. ఆ సంవత్సరం కేవలం 36 నేరారోపణలు మాత్రమే నమోదయ్యాయి.ఉపా కింద నమోదైన కేసుల్లో నేరారోపణలు రుజువు చేయడంలో కష్టసాధ్యంగా ఉందని, అటువంటి కేసులలో దర్యాప్తును నిర్వహించడంలో విపరీతమైన సంక్లిష్టత కారణంగా ఉందని, దీనికి ఉన్నత స్థాయి వృత్తి నైపుణ్యం అవసరమని భద్రతా నిపుణులు అభిప్రాయపడ్డారు.

జన'గణన' స్టాండింగ్ కమిటీ రద్దు



న్యూఢిల్లీ : ప్రతి సమావేశంలోనూ జనగణనలో జాప్యాన్ని ప్రశ్నిస్తున్నందుకు ప్రముఖ ఆర్థికవేత్త ప్రణబ్ సేన్ నేతృత్వంలోని 14 మంది సభ్యుల స్టాండింగ్ కమిటీ ఆన్ స్టాటిస్టిక్స్ (ఎస్‌సిఒఎస్)ను కేంద్రప్రభుత్వం రద్దు చేసింది. ఈ విషయాన్ని కేంద్ర గణాంకాలు, కార్యక్రమ అమలు మంత్రిత్వ శాఖ డైరెక్టర్ జనరల్ గీతాసింగ్ రాథోడ్ సభ్యులకు ఇమెయిల్ ద్వారా తెలిపారు. కమిటీని రద్దు చేయడానికి ఎలాంటి కారణాన్ని తెలపలేదని ప్రణబ్ సేన్ మీడియాకు తెలిపారు. తాము ప్రతి సమావేశంలోనూ జనగణన ఇంకా నిర్వహించకపోవడాన్ని ప్రశ్నిస్తున్నామని చెప్పారు. ఇది డేటా సేకరణకు ఎంతో ముఖ్యమైనదని గుర్తు చేస్తున్నామని తెలిపారు. 'దేశ విధానాలను శాస్త్రీయంగా నిర్ణయించడానికి జనాభా గణన ఒక ముఖ్యమైన సాధనం. ఇందులో జరుగుతున్న జాప్యాన్ని ప్రశ్నించాం. బహుశా కమిటీ రద్దు చేయబడటానికి ఇదే కారణం కావచ్చు' అని పేరు చెప్పడానికి ఇష్టపడని సభ్యులు ఒకరు పేర్కొన్నారు. 2021లో నిర్వహించాల్సిన జన గణనను కేంద్రం ఇంకా ప్రారంభించని విషయం తెలిసిందే.

సమన్వయ లోపమే కొత్తకోట బదిలీకి కారణం?

- శాంతిభద్రతల విషయంలో ప్రభుత్వం సీరియస్ :

సి.వి ఆనంద్‌పై భరోసాతో తిరిగి పగ్గాలు



నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించి కిందిస్థాయి అధికారులతో సమన్వయ లోపం కారణంగానే కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డిని ప్రభుత్వం బదిలీ చేసిందనే ఊహాగానాలు సాగుతున్నాయి. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టాక తొలిదశలోనే నగర పోలీసు కమిషనర్‌గా కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డికి పగ్గాలను అప్పగించిన విషయం తెలిసిందే. ముఖ్యంగా, రాజధానిలో పెరిగిపోయిన డ్రగ్ మాఫియాను అరికట్టటంతో పాటు శాంతిభద్రతలను పరిరక్షించే లక్ష్యాలను కొత్తకోటకు నిర్దేశించారు. అయితే, దాదాపు ఈ పదినెలల కాలంలో దాదాపు 30కి పైగా హత్యలు చోటు చేసుకోవటం, మరికొన్ని ప్రాంతాల్లో మతపరంగా ఉద్రిక్తతలు తలెత్తటం వంటి కారణాలు అసెంబ్లీలో సైతం చర్చకు దారితీశాయి. పోలీసుశాఖలోని వివిధ స్థాయిలోని అధికారులతో సమన్వయాన్ని సాధించటంలో శ్రీనివాస్‌రెడ్డి కొంత వైఫల్యం చెందారనే ఆరోపణలు కూడా ప్రతిపక్షాల నుంచి వచ్చాయి. అదే సమయంలో అంతర్గతంగా కొందరు కాంగ్రెస్ నాయకులు సైతం శ్రీనివాస్‌రెడ్డి వ్యవహారశైలిపై ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేసినట్టు తెలుస్తున్నది.

అదే సమయంలో హైదరాబాద్ నగరాన్ని అన్ని రకాల నేరాల నుంచి విముక్తి చేయాలనే లక్ష్యంతో ఉన్న రేవంత్‌రెడ్డి తాజా పరిణామాల నేపథ్యంలో ఒక సమర్థుడైన సీనియర్ ఐపీఎస్ అధికారికి నగర పోలీస్ బాస్‌గా బాధ్యతలను అప్పగించాలనే నిర్ణయానికి వచ్చినట్టు తెలిసింది. ఈ నేపథ్యంలోనే గతంలో నగర పోలీసు కమిషనర్‌గా పని చేసిన అనుభవం ఉన్న ఏసీబీ డీజీ సివి ఆనంద్‌కు తిరిగి పగ్గాలను అప్పగించాలని నిర్ణయం తీసుకొని శనివారం అందుకు తగిన జీవోను జారీ చేశారు. ముఖ్యంగా, గణేశ్ నవరాత్రి ఉత్సవాలు కూడా నగరంలో ప్రారంభం కావటం, పదిరోజుల్లో లక్షలాది మంది ప్రజలు పాల్గొనే గణేశ్ నిమజ్జనోత్సవం కూడా వస్తుండటంతో అనుభవజ్ఞుడైన సీనియర్ ఐపీఎస్ అధికారి ఆనంద్‌కు నగర కొత్వాల్ బాధ్యతలను అప్పగించి ప్రభుత్వ లక్ష్యాలను ఆయన తెలియజేసినట్టు సమాచారం. కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డికి విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీపీగా బాధ్యతలను అప్పగించిన ప్రభుత్వం రాష్ట్ర పోలీసు ఆర్గనైజేషన్స్ అదనపు డీజీ విజయ్ కుమార్‌కు ఏసీబీ పగ్గాలను అప్పగించింది.

హిండెబర్గ్ నివేదికపై విచారణ జరిపించాలి

- కాంగ్రెస్ డిమాండ్



న్యూఢిల్లీ : హిండెబర్గ్ నివేదికపై విచారణ జరిపించాలని కాంగ్రెస్ మరోసారి డిమాండ్ చేసింది. ఆ నివేదికలో పేర్కొన్న మారిషస్ ఆధారిత విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడిదారులు (ఎఫ్‌పీఐ) ఎస్‌బీఐ నిబంధనలను సవాలు చేస్తున్నారని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన ఎక్స్‌లో ట్వీట్ చేశారు. ఒకే స్టాక్‌లో పెట్టుబడిదారులు అధిక పెట్టుబడులు పెట్టకూడదనే నిబంధనలను రెండు ఎఫ్‌పీఐలు ఉల్లంఘించాయని విమర్శించారు. "సెబీ నిబంధనలను ఉల్లంఘించి, తన సొంత కంపెనీల్లో బినామీ పేర్లతో వాటాలను కూడబెట్టుకునేందుకు అదానీ గ్రూప్ చేస్తున్న సిగ్గులేని ప్రయత్నాల్లో భాగస్వామ్యయ్యారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎఫ్‌పీఐలు ఇవే" అని ఎక్స్‌లో పేర్కొన్నారు. అఫ్‌షోర్ నిధుల 'అంత్యమైన ప్రయోజనకర యజమాని'ని గుర్తించే అవసరాన్ని సెబీ తొలగించడం వల్ల ప్రయోజనం పొందిన సంస్థలు ఇవని, ఈ నిర్ణయాన్ని ప్రజల ఒత్తిడితో 2023 జూన్‌లో సెబీ నేరాన్ని అంగీకరించడం ద్వారా వెనక్కి తీసుకోవాల్సివచ్చిందని తెలిపారు. ఈ ఉల్లంఘనలపై రెండు నెలల్లో పూర్తికావాల్సిన దర్యాప్తు 18 నెలల తర్వాత కూడా పూర్తి కాలేదని విమర్శించారు. సెబీ చైర్‌పర్సన్‌పై ఇటీవల వచ్చిన ఆరోపణలపై సెబీ వివరణనివ్వాల్సి వుందని జైరాం రమేష్ పేర్కొన్నారు. హిండెన్ బర్గ్ రీసెర్చ్ అదానీ గ్రూప్‌పై 2023 నివేదికలో పేర్కొన్న ఇద్దరు ఎఫ్‌పీఐలు సెక్యూరిటీస్ అప్పిలేట్ ట్రిబ్యునల్ (ఎస్‌ఏటీ)లో పిటిషన్ వేశారు. సెప్టెంబర్ 9 గడువు లోపు సెబీ నూతన విదేశీ పెట్టుబడిదారుల నిబంధనలను పాటించడం నుంచి తక్షణ ఉపశమనం కల్పించాలని కోరింది.

కాంగ్రెస్‌లోకి హర్యానా బీజేపీ వైస్ ప్రెసిడెంట్



చండీగఢ్ : హర్యానాలో అధికార బీజేపీకి ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ఆ పార్టీ వైస్ ప్రెసిడెంట్ జి.ఎల్ శర్మ కాంగ్రెస్‌లో చేరారు. ఆయనతో పాటు 250 మందికి పైగా ఆఫీస్ బేరర్లు, పలువురు బీజేపీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. ఈ మేరకు కాంగ్రెస్ ఒక ప్రకటనలో పేర్కొన్నది. జి.ఎల్ శర్మ.. హర్యానా ప్రభుత్వంలో డైరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మెన్‌గా ఉన్నారు. తిరిగి సొంతగూటికి చేరుకున్నందుకు జి.ఎల్ శర్మకు హర్యానా మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ అగ్ర నాయకుడు భూపిందర్ సింగ్ హుడా అభినందనలు తెలిపారు. అన్ని వర్గాల ప్రయోజనాలను కాపాడేది ఒక్క కాంగ్రెస్ పార్టీయేనని ఆయన అన్నారు. ఉద్యోగ, అభివృద్ధి, క్రీడలు, పెట్టుబడుల్లో రాష్ట్రాన్ని మళ్లీ నెంబర్ 1 గా నిలిపేందుకు తాము కలిసి పని చేస్తామని భూపిందర్‌సింగ్ హుడా విశ్వాసం వ్యక్తం చేశారు.

నవతెలంగాణ
ఎల్బీనగర్ - మహేశ్వరం
సోమవారం | సెప్టెంబర్ 09, 2024 | www.navatelangana.com

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

నవతెలంగాణ - హస్తినాపురం



హస్తినాపురం డివిజన్ పరిధిలోని నాగర్జున కాలనీలో ఉన్న బిజ్జల రోజా వేణు న్యూట్రీషిన్ సెంటర్‌లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నీలం మధు సూదన్ గుప్తా మాట్లాడుతూ అధ్యాపకులు బాదం నరసింహా గుప్తా, మునుగోటి యాదయ్య గుప్తా, శ్యామ్ సుందర్ గుప్తా, క్రిష్ణయ్య గుప్తాలను సంఘం తరుపున ఘనంగా సత్కరించినట్టు తెలిపారు. ఈ వేడుకలలో సంఘం ప్రతినిధులు బిజ్జల వేణు గుప్తా, కోశాధికారి బండారు సుధాకర్ గుప్తా, రాజు, రవీందర్, గణేష్, వెంకన్న తదితరులు ఉన్నారు.

రౌడీ షీటర్లకు డీసీపీ కౌన్సెలింగ్

నవతెలంగాణ - చంపాపేట్



వినాయక నవరాత్రి ఉత్సవాలు, మిలాన్ ఉన్ నబీ పండుగలను పురస్కరించుకొని సౌత్ ఈస్ట్ జోన్ పరిధిలోని పది పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఉన్న రౌడీ షీటర్లందరికీ సైదాబాద్ పోలీస్ స్టేషన్ ఆవరణలో సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ పాటిల్ కాంతిలాల్ సుభాష్ కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జంట పండుగల సందర్భంగా రౌడీ షీటర్లు ఎటువంటి అవాంఛనీయ ఘటనకు పాల్పడ్డా కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. రౌడీ షీటర్లందరూ ప్రతి రోజు స్థానిక పోలీస్ స్టేషన్లో సంతకాలు చేయాలని, అందరిపై నిఘా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సౌత్ ఈస్ట్ జోన్ పరిధిలోని వివిధ డివిజన్ల ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హమాలీల సమస్యలపై సర్వే



నవతెలంగాణ - ఎల్బీనగర్

ఎన్‌టీఆర్ నగర్ కూరగాయల మార్కెట్లో సీఐటీయూ ఆధ్వర్యంలో హమాలీల సమస్యలపై ఆదివారం సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సరూర్‌నగర్ సర్కిల్ సీఐటీయూ కన్వీనర్ యం వీరయ్య మాట్లాడుతూ హమాలీ అన్‌లోడింగ్, లోడింగ్‌లకు సరైన కూలీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. హమాలీ కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి సరైన రేటు ఇవ్వాలన్నారు. అధికారులకు రాత పూర్వంగా అనేక పర్యాయలు వినతిపత్రం ఇచ్చినా హమాలీ లైసెన్స్ ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

వెంటనే హమాలీ సమస్యలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం హమాలీ లైసెన్స్ వెంటనే ఇవ్వాలని కోరారు. హమాలీలకు గుర్తింపు కార్డు, సంవత్సరానికి రెండు జతలు యూనిఫామ్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సర్వేలో ఆర్‌కేపురం డివిజన్ సీఐటీయూ నాయకులు యం.గోపి, సిహెచ్ వెంకన్న, హమాలీ కార్మికులు పి శ్రీను, స్వామి, టి మల్లేష్, యస్ బాలరాజు, యం నర్సింహ, షాలవొద్దీన్ ఖాజా, మహేష్, రవి, నవీన్, యం నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

'30న చలో లేబర్ ఆఫీస్ ముట్టడి'



నవతెలంగాణ - వనస్థలిపురం

ఈ నెల 30న నిర్వహించనున్న చలో లేబర్ ఆఫీస్ ధర్నాను జయప్రదం చేయాలని ట్రాన్స్‌పోర్ట్ యూనియన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కడారి రాములు, సీఐటీయూ ఎల్బీనగర్ సర్కిల్ కన్వీనర్ ఆలేటి ఎల్లయ్యలు ఆటో డ్రైవర్లను కోరారు. ఎల్బీనగర్ గుంటి జంగయ్య ఆటో స్టాండ్ వద్ద ఆదివారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరిస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంతవరకు ఆ సమస్యలపై ఏం మాట్లాడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆటో డ్రైవర్లకు ఆటో కొనుగోలు చేయడానికి ప్రభుత్వమే బ్యాంకుల నుండి లోన్ ఇవ్వాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కొత్త ఆటోలు కొనుక్కోవటానికి షోరూమ్ డీలర్లకు ఒక్కటే రేటు నిర్ణయించాలని డిమాండ్ చేశారు. సిటీలో ఆటో కొనుక్కోవటానికి రేట్లు ఎక్కువగా ఉన్నందున ఇబ్బంది పడుతున్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఒకటే రేటు ఉండేటట్టు చూడాలన్నారు. ఆటో డ్రైవర్లకు 10 లక్షలు ఇన్సూరెన్స్, స్వయంగా ప్రభుత్వమే ఆటో స్టాండ్‌లను ఏర్పాటు చేయాలన్నారు. ట్రాఫిక్ పోలీసులు ఇబ్బందులు పెట్టకుండా చూడాలన్నారు. 10 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ కార్డులను జారీ చేయాలి, ట్రాన్స్‌పోర్ట్ కార్మికులకు ప్రత్యేకంగా లేబర్ బోర్డు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. 75 షెడ్యూల పరిశ్రమంలో పనిచేస్తున్న కార్మికుల జీవోలను సవరించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 30న నిర్వహించనున్న చలో లేబర్ ఆఫీస్ ముట్టడిలో కార్మికులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. అనంతరం గుంటి జంగయ్య కాలనీ ఆటో యూనియన్ నూతన కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి తిరుపతి, ఉపాధ్యక్షులు జయరాజ్, సహాయ కార్యదర్శి జై రాజు కోశాధికారి ఎం గోపాల్, కమిటీ సభ్యులు జే రాముడు, జే రాజు, బాల శేఖర్, కే తిరుపతి, శేషు, రామకృష్ణ, బి ఆనంద్, బి రాజు, కావలి నాగరాజు తదితరులు నియమితులైనట్టు తెలిపారు.

శ్రీ చైతన్య స్కూల్లో స్పోర్ట్స్ డే సంబరాలు



నవతెలంగాణ-వనస్థలిపురం

వనస్థలిపురం డివిజన్ పరిధిలోని ప్రశాంత్ నగర్‌లో ఉన్న శ్రీ చైతన్య స్కూల్లో స్పోర్ట్స్ డే సంబరాలను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంగళ గౌరీ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీచైతన్య దిల్‌సుఖ్‌నగర్ జోన్ ఏజీఎం సతీష్, రీజినల్ ఇంచార్జి వెంకట రెడ్డి, జోనల్ పీఈటి ఇంచార్జి అయోధ్య ముఖ్య అతిథులుగా విచ్చేసి.. స్పోర్ట్స్ జెండాను ఎగురవేసి, క్రీడా జ్యోతిని వెలిగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేజర్ ధ్యాన్ చంద్ పుట్టినరోజు ఆగష్టు 29న భారత దేశంలో నేషనల్ స్పోర్ట్స్ డే గా జరుపుకుంటున్న విషయం తెలిసిందేనని అన్నారు. శ్రీచైతన్య విద్యార్థులు ఎన్నో పోటీలలో పాల్గొని బహుమతులు గెల్చుకున్నారని తెలిపారు. క్రీడలలో గెలిచిన విద్యార్థులకు బహుమతులను అందజేసినట్టు తెలిపారు.

క్రీడలు మానసిక వికాసానికి, శారీరక దారుఢ్యం పెంపొందించడానికి, వివేకాన్ని, వికాసాన్ని కలిగించాడానికి ఉపకరిస్తాయని వివరించారు. రీజినల్ ఇంచార్జి వెంకట రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులందరూ రోజుకి ఒక అరగంట సేపైనా వ్యాయామం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీన్ మహేష్, సి. బ్యాచ్ ఇంచార్జి రమేష్, ప్రైమరీ ఇంచార్జి స్రవంతి, ప్రిప్రైమరీ ఇంచార్జి దుర్గ, ఏవో మల్లేష్, పీటీలు లక్ష్మి హరీష్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సెల్ షాప్ యజమానులు సహకరించాలి

- ఇన్‌స్పెక్టర్ నాగరాజు

నవతెలంగాణ-హయత్‌నగర్

సెల్ షాప్ దుకాణదారులు దొంగతనం చేసిన ఫోన్లను కొనుగోలు చేయకుండా పోలీసులకు సహకరించాలని హయత్‌నగర్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు కోరారు. ఆదివారం హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న సెల్ షాప్ యజమానులు ఏర్పాటు చేసుకున్న నూతన కమిటీతో స్టేషన్‌లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ ముఖ్యంగా సెల్ ఫోన్ దొంగలు ఎక్కువ అవుతున్నారని అన్నారు. దుకాణ యజమానులు కాసుల కక్కుర్తి పడి తక్కువ ధరకు కొనుగోలు చేసి జైలు పాలు కావొద్దని అన్నారు. దొంగతనాలు నివారించేందుకు గాను ప్రతి దుకాణ దారుడు సీసీ కెమెరాల ఏర్పాటు తప్పని సరి అని, లేని యెడల నోటీసులు జారిచేస్తామని అన్నారు. యూపీఐ ద్వారా కూడా పరిచయం లేని వారి నుండి నగదు కొట్టించుకోవద్దన్నారు. ఆయన వెంట ఎస్ఐలు వెంకట్ రెడ్డి, లింగారెడ్డి, సైదులు తదితరులు ఉన్నారు.



మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యం



- ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

నవతెలంగాణ- బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఆదివారం మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అల్మాస్‌గూడ గ్రామంలోని పలు కాలనీలు గతంలో తేలికపాటి వర్షానికే ముంపునకు గురయ్యేవి గుర్తుచేశారు. ఆ ప్రాంతాలకు శాశ్వత పరిష్కారం కోసం గత ప్రభుత్వం హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చలవతో రూ.14 కోట్ల రూపాయల ప్రత్యేక నిధులతో బాలాజీ, ఎస్‌జెఆర్ కాలనీ, రామిడి మల్లారెడ్డి నగర్, బోయపల్లి ఎంక్లేవ్, మధురపురి ఫేస్ 1, ఫేస్ 2, సిఎంఆర్ కాలనీ ఫేస్ 1, ఫేస్ 2, సివైఆర్ కాలనీ, షిరిడి నగర్, రామిడి హిల్స్, సౌభాగ్యనగర్ వంటి కాలనీలలో శాశ్వత పరిష్కారం కోసం ఎస్ఎన్‌డిపి నాలా నిర్మాణం పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా కోమటి కుంట నుండి పెద్ద చెరువు వరకు రూ.9 కోట్ల రూపాయల నిధులతో ఎస్ఎన్‌డిపి నాలా పనులు అతి తొందరలోనే ప్రారంభమవుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామిడి రాంరెడ్డి, కార్పొరేటర్లు సంరెడ్డి స్వప్న వెంకట్ రెడ్డి, రామిడి మాధురి వీరకర్ణారెడ్డి, కాలనీవాసులు, నాయకులు, తుపాన్ రెడ్డి, రామిడి శురకర్ణా రెడ్డి, మహేందర్ రావు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సుస్థిర అభివృద్ధి పర్యావరణ పరిరక్షణే ధ్యేయం

సుస్థిర అభివృద్ధి పర్యావరణ పరిరక్షణే ధ్యేయమని మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఆదివారం మహేశ్వరం నియోజకవర్గంలోని జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని అర్బన్ ఫారెస్ట్ పార్కును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో ఈ అర్బన్ ఫారెస్ట్ పార్కును రూ.59 లక్షల రూపాయల నిధులతో అభివృద్ధి చేయడం జరిగిందని, కానీ సరైన నిర్వహణ లేక అవి శిథిలావస్థకు చేరుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు తప్పకుండా ఎప్పటికప్పుడు దీన్ని మరమ్మతులు చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని, అంతేకాకుండా చిల్డ్రన్స్ పార్క్ మరియు ఓపెన్ గేమ్ లో ఫిట్నెస్ మైంటైన్ చేయాలని అధికారులకు ఆదేశించారు.





ఇక్కడికి విచ్చేస్తున్న సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు కలకుండా అన్ని సదుపాయాలు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం మన అందరీ బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో జల్‌పల్లి మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు సురెడ్డి కృష్ణా రెడ్డి, కౌన్సిలర్లు పల్లపు శంకర్, షేక్ పమిద అఫ్జల్, మాజీ ఎంపీటీసీ జనార్దన్, మాజీ సర్పంచ్ మేరాఖాన్ జీ. యువ నాయకులు యంజాల అర్జున్, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఎంతో మేలు చేస్తున్న సీఎంఆర్ఎఫ్

సీఎం సహాయ నిధి పథకం పేద ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ గ్రామంలోని పలు కాలనీలలో నివాసముండే పోచారం శ్రీనివాస్, రేణుక, ఎర్ర యాదయ్య, రాములమ్మ, మహేందర్, ప్రతాప్ రెడ్డి, యాదిరెడ్డి, ఆగిరెడ్డి పలువురికి సీఎం సహాయ నిధి చెక్కులు మంజూరయ్యారు. ఈ మేరకు ఆదివారం ఆ చెక్కులను ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం సహాయ నిధి పథకం పేదలకు ఓ వరం అని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ అధికారంలో ఉన్న సమయంలో సీఎం సహాయ నిధి పథకంతో కోట్లాది రూపాయలను ఎంతో మందికి అందజేయడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, నాదర్‌గుల్ రైతు సేవ సహకార సంఘం బ్యాంకు డైరెక్టర్ శ్రీరామ్ రెడ్డి, అత్తాపురం శ్రీనివాసరెడ్డి, తిమ్మని గిరీష్, నాయకులు హరిగౌడ్, కందికంటి అరవింద్ గౌడ్, రఫీక్, నితిన్ రెడ్డి, పాండు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



బీసీ కమిషన్ ఏర్పాటు హర్షం

డీసీసీ అధికార ప్రతినిధి బొంగు వెంకటేష్ గౌడ్

నవతెలంగాణ-హయత్‌నగర్



కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కమిషన్ ఏర్పాటు చేయడం, నలుగురు సభ్యులతో సామాజిక న్యాయం పాటిస్తూ కమిషన్ ఏర్పాటు చేయడం మూలంగా తెలంగాణ రాష్ట్రంలో బీసీలు హర్షం వ్యక్తం చేశారని డీసీసీ అధికార ప్రతినిధి బొంగు వెంకటేష్ గౌడ్ అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే అన్ని కులాలను సమన్వయ పరుస్తూ ముందుకు వెళుతున్నారని అన్నారు. ముఖ్యంగా మహాలక్ష్మి పథకంతో మహిళలందరూ బస్సు సౌకర్యం వినియోగించుకుంటున్నారని అన్నారు. విద్యుత్, గ్యాస్ సబ్సిడీలను ఉపయోగించుకుంటున్నారని మరియు రైతులకు ఆగస్టు 15 లోపు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ అని కొనియాడారు. ప్రభుత్వం ఏర్పడిన తొమ్మిది నెలల కాలంలోనే అన్ని కులాలకు కార్పొరేషన్ల చైర్మన్‌లను సభ్యులను నియమించి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన దిశగా అడుగులు వేసిందని గుర్తు చేశారు.

గత టీఆర్ఎస్ ప్రభుత్వం రెండు ఎమ్మెల్సీల పదవి చెల్లదని కోట్లు మెట్లు ఎక్కి కోర్టులో కేసు వేసిన అనతి కాలంలోనే కోర్టు వారికి చెంప చెల్లుమనిపించిందని గుర్తు చేశారు. తెలంగాణలో అనతి కాలంలోనే స్థానిక ఎన్నికలు నిర్వహించి.. ఎన్నికల ముందే కులగణన చేస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఆ ఆలోచనతోనే ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. అందుకనే రాష్ట్రంలో బీసీ కమిషన్ ఏర్పాటు చేసి దానికి చైర్మన్‌గా గోపి శెట్టి నిరంజన్, సభ్యులుగా రాపాలు జయ ప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాల లక్ష్మిలను నియమించడం చాలా సంతోషం అని అన్నారు. జనాభాలో మెజార్టీ ఉన్న బీసీలు తమ వాటా కావాలని కోరుతున్నారని అన్నారు. పంచాయతీ ఎన్నికల ముందే కులగణన చేసి ఎన్నికలకు వెళుతుందని, ఎన్నికల ముందు చెప్పిన ప్రకారం కులగణన చేసి స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ చేసి పంచాయతీ ఎన్నికలను నిర్వహిస్తుందని, బీసీ కులాలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలియజేశారు.

'లక్ష్మారెడ్డి పాలెం' కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-పెద్దఅంబర్‌పేట

పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మారెడ్డి పాలెం వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. గౌరవ అధ్యక్షులుగా సబ్బినేని రామ్మోహన్ రావు, అధ్యక్షులుగా భాగన్నగారి గోవిందా రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎమ్ డి.మజీద్ బాబా, ఉపాధ్యక్షులుగా ఉయ్యాల శివ నాగరాజు, బలుగూరి రాజ్ కుమార్, సెక్రెటరీగా కొండ వినోద రాజ, జాయింట్ సెక్రెటరీ, సంపత్ గౌడ్, కోశాధికారి ఉదారి రవీందర్, కార్యవర్గ సభ్యులు ఐతగొని అంజయ్య గౌడ్, టి.సతీష్ రెడ్డి, జాల చంద్రశేఖర్, డి.శ్రీనాథ్ రెడ్డి, శ్యాంసుందర్, కాలె నరసింహ, డి.శ్రీనివాసరావు, ఎం.సురేష్ బాబు, జి.శ్రీనివాసరావు, వంగూరి యాదగిరి యాదవ్, మోహన్ రావు, టి.వెంకటరెడ్డిలు నియమితులయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు సుబ్బనేని రామ్మోహన్ రావు మాట్లాడుతూ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా కాలనీ అభివృద్ధి పథంలో కమిటీ సభ్యులు అందరం కలిసి వెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



నూతనంగా ఎన్నికైన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను ఆదివారం జల్‌పల్లి మున్సిపల్ 16వ వార్డు కౌన్సిలర్ బుడుమాల యాదగిరి ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిశారు. తర్వాత ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు యంజాల వినోద్ కుమార్, దయానంద్ గౌడ్, మోహన్ గౌడ్, రిపోర్టర్ యాదగిరి పాల్గొన్నారు.

నవతెలంగాణ- బడంగ్‌పేట్

కాలుష్య నియంత్రణకు ప్రత్యేక డ్రైవ్



నవతెలంగాణ-హయత్‌నగర్

పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, ట్రాఫిక్ పోలీసులు, ఆర్‌టీఏ అధికారుల సమన్వయంతో ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 7న నీలి ఆకాశం కోసం అంతర్జాతీయ స్వచ్ఛమైన గాలి దినోత్సవం సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రెటరీ నదీం ఆనంద్ ఆదేశాలకు అనుగుణంగా టిజిపిసిబి కన్సల్టెంట్ చింతపల్లి రామకృష్ణ ఆధ్వర్యంలో ఆదివారం ఇబ్రహీంపట్నం మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ షేక్ మున్నీ, ఎల్బీనగర్ ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాసులు ఎల్బీ నగర్ చౌరస్తాలో త్రీ వీలర్, ఫోర్ వీలర్, టు వీలర్ వాహనాల కోసం ఉచిత కాలుష్యం నియంత్రణ పియుసి డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉచిత కాలుష్యం నియంత్రణ డ్రైవ్ లో ఐక్యరాజ్యసమితి సెప్టెంబర్ 7వ తేదీని 20-20 నుండి నీలి ఆకాశం కోసం స్వచ్ఛమైన గాలి కోసం అంతర్జాతీయ దినోత్సవంగా పాటించాలని ప్రకటించారన్నారు. వాహనదారుల డ్రైవర్లకు అవగాహన కల్పించాల్సిన ప్రాముఖ్యత ఎంతైనా ఉందన్నారు. గాలి నాణ్యత తెలంగాణలో హైదరాబాద్, నల్గొండ, సంగారెడ్డి మూడు నాన్ అటైన్ మెంట్ సీట్లు ఉన్నాయన్నారు. గాలి నాణ్యతను మెరుగుపరచడానికి కార్యాచరణ ప్రణాళిక అమలులోకి వచ్చిందన్నారు. 500 వాహనాలు ఉచిత పియుసి పరీక్షను ఉచితంగా నిర్వహించారన్నారు. టిజిపిసిబి, ట్రాఫిక్ పోలీసులు విభాగానికి చెందిన అందరూ తమ వాహనాలను క్రమం తప్పకుండా పరీక్షించుకోవాలని కోరారు. మోటారు సామర్థ్యాన్ని పెంచడానికి అందరికీ ఆరోగ్యకరమైన భవిష్యత్‌ను గుర్తించడానికి ఉద్గారాలను తగ్గించడానికి సహాయ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎం. జాన్, ఎస్ఐ పి.జె రాజు, సత్యనారాయణ, వెంకటేష్, రాజేష్, వెంకటేశ్వర్లు, పియుసి ప్రెసిడెంట్ మల్లికార్జున్ పాల్గొన్నారు.

కానిస్టేబుల్ ఆత్మహత్యాయత్నం

నవతెలంగాణ-హయత్‌నగర్

కుటుంబ తగాదాలతో మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్యకు ప్రయత్నం చేసిన ఘటన ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ వినోద్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని సద్గురు నగర్ కాలనీలో కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటున్న మమత... రాచకొండ కమిషనరేట్‌లో(ఏఆర్‌పీసీ) రిసెప్షన్‌గా పనిచేస్తుంది. ఈ నెల 7న వినాయక చవితి సందర్భంగా భార్యాభర్తలు గొడవ పడి ఇంట్లో తన చున్నీతో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు ప్రయత్నం చేయగా.. చుట్టుపక్కల వారు గమనించి వెంటనే 100కు సమాచారం అందించారు. ఘటనాస్థలానికి ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 1మొబైల్‌లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ (హెచ్ సీ 153) నర్సింహులు హుటాహుటిన విచ్చేసి ఆమెను వెంటనే ఉరి నుండి కాపాడి.. తదనంతరం సీపీ ఆర్ చేసి చికిత్స నిమిత్తం కామినేని ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.

గణపతి పూజలో పాల్గొన్న నాయకులు



నవతెలంగాణ-నాగోల్

గణేష్ ఉత్సవాల్లో భాగంగా బీఎన్‌రెడ్డి నగర్‌లోని ఆఫీసర్స్ కాలనీలో నిర్వహించిన పూజ కార్యక్రమానికి టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఐవీఎఫ్ అధ్యక్షుడు చింతల రజినీకాంత్ గుప్త, మహేష్, అశోక్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - వనస్థలిపురం

వనస్థలిపురం డివిజన్ పరిధిలోని ఎఫ్‌సిఐ కాలనీ కమ్యూనిటీ హాల్స్‌లో, మల్లికార్జు నగర్ కాలనీ అసోసియేషన్, క్రిస్టియన్ కాలనీ అసోసియేషన్ల ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా నిర్వహించిన పూజ కార్యక్రమంలో కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కమిటీ సభ్యులు, భక్తులు సాయి కిరణ్, అనిల్, జస్వంత్, బాల్ రెడ్డి, హరేందర్ రెడ్డి, ప్రేమ్ కుమార్, నిరంజన్, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
మేడ్చల్-మల్కాజిగిరి-ఉప్పల్
సోమవారం | సెప్టెంబర్ 09, 2024 | www.navatelangana.com

రావుల అంజయ్యకు ఎమ్మెల్యే మర్రి పరామర్శ



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మల్కాజిగిరి నియోజకవర్గంలోని బీఆర్ఎస్ నాయకులు రావుల అంజయ్య అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరి చికిత్స అనంతరం ఇంటికి వచ్చారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి ఆదివారం రావుల అంజయ్య నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య క్షేమాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, నాయకులు కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి, జీ.కే. హనుమంత్ రావు, ఢిల్లీ పరమేష్, శివ గౌడ్, పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడిగా కర్నే సురేందర్



నవతెలంగాణ- జవహర్‌నగర్

తెలంగాణ ప్రయివేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రం బాగ్ లింగంపల్లి హైదరాబాదులో ప్రయివేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్‌కు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందజేశారు. కాగా జవహర్ నగర్‌కు చెందిన శ్రీశ్రీజ్ఞాన్ మందిర్, పాఠశాల గబ్బిలాల్ పేట్, అంబేద్కర్‌నగర్‌లో గణిత శాస్త్ర ఉపాధ్యాయుడిగా సేవలందిస్తూ, వివిధ స్కూళ్లలో 16 ఏండ్ల ఉన్న కర్నే సురేందర్ మేడ్చల్ జిల్లా నుంచి ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక అయ్యారు. ఆయనకు ఉన్నత విద్యా మండలి చైర్మెన్ ప్రొఫెసర్ లింబాద్రి అవార్డు అందజేశారు.

ప్రొఫెసర్ నరేష్‌రెడ్డికి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ఎంపిక



జి.నరేష్ రెడ్డి

నవతెలంగాణ-కీసర

ఉస్మానియా విశ్వవిద్యాలయ కామర్స్ విభాగపు సీనియర్ ప్రొఫెసర్ జి.నరేష్ రెడ్డికి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించినది. ప్రొఫెసర్ నరేష్ రెడ్డి ఎంకామ్‌లో ర్యాంక్ సాధించి బంగారు పతకాన్ని పొందారు. వారికి 26 ఏండ్ల బోధన, పరిశోధన అనుభవం కలదు. 63 పరిశోధన వ్యాసాలు, 17 పుస్తకాలు ప్రచురించి 38 తర్జుమాలు పూర్తి చేసి, 46 సెమినార్లకు హాజరయ్యారు. 6జాతీయ, 2అంతర్జాతీయ సెమినార్లను నిర్వహించారు. ఆయన మార్గదర్శనంలో 16 మంది పీహెచ్‌డీలు పొందగా మరో 10 మంది స్కాలర్లు పరిశోధనలను కొనసాగిస్తున్నారు. వివిధ విశ్వవిద్యాలయాల్లో అనుబంధ ప్రొఫెసర్‌గా సేవలందిస్తున్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్ ఎస్‌లెట్ కార్యదర్శిగా ఉన్నారు. యూ జీసీ, హెచ్ఆర్‌డీసీలో విజిటింగ్ ఉపన్యాసలిస్తారు. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియాలో అసోసియేట్‌గా, ఆల్ ఇండియా అకౌంటింగ్ అస్సోసియేషన్, అల్ ఇండియా కామర్స్ అసోసియేషన్, తెలంగాణ కామర్స్ అసోసియేషన్‌లలో సభ్యుడిగా కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా కేజీఆర్ కళాశాల చైర్మెన్ డాక్టర్ కె. గోవింద రెడ్డి, ప్రొఫెసర్ రమణారావులు ప్రొఫెసర్ నరేష్ రెడ్డిని అభినందించారు.

ఘనంగా శ్రీనారాయణ గురుదేవ్ జయంతి



నవతెలంగాణ-నేరేడ్‌మెట్, అల్వాల్

శ్రీనారాయణ ఎడ్యుకేషన్ అండ్ కల్చరల్ సొసైటీ ఆధ్వర్యంలో శ్రీనారాయణ విద్యా భవన్‌లో కేరళ వాసులు పవిత్రంగా భావించే శ్రీనారాయణ గురుదేవ్ 178వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. శ్రీనారయణ గురుదేవ్ జయంతి వేడుకల్లో పాల్గొనడం, మలయాళీ సోదర సోదరీమణులను కలుసుకోవడం, వారి సంప్రదాయాలు తెలుసుకోవడం సంతోషంగా ఉన్నదన్నారు. పూర్వం కులమతాల పట్టింపులు ఎక్కువగా ఉన్న సమయంలోనే, ఒకే మతం ఒకే దేవుడు అనే నినాదంతో అందరినీ ఏకతాటిపై నడిపించి, దళితులకు ఆలయ ప్రవేశం కోసం కృషి చేశారని తెలిపారు. ఎన్నో సంస్కరణలకు ఆజ్యం పోసిన మహా గురువు అన్నారు. ఈ కార్యక్రమంలో జగతి రాజు, సువర్ణ అనిల్ కిషోర్ విజయశాంతి కుమార్, రాఘవ పాల్గొన్నారు.

కుంపటి కృష్ణ ప్రసాద్ బాబుకు నివాళి



నవతెలంగాణ-కాప్రా

ఎన్ఎఫ్‌సీ రిటైర్డ్ సైంటిఫిక్ ఆఫీసర్ కుంపటి కృష్ణ ప్రసాద్ బాబు అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ మృతుడి భౌతిక దేహానికి పూలదండ వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎంప్లాయిస్ ఫోరం రాష్ట్ర నాయకుడిగా ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి చేదోడువాదోడుగా ఉన్నారని నాటి జ్ఞాపకాలను గుర్తు చేశారు. కుంపటి కృష్ణ ప్రసాద్ బాబు లేని లోటు ఉద్యమా నికి, ఆయన కుటుంబానికి తీరనిదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, ఎన్ఎఫ్‌సీ ఫోరం ఎంప్లాయిస్, స్నేహితులు పాల్గొన్నారు.

119వ వారం జ్ఞానమాల సమర్పణ



నవతెలంగాణ-కాప్రా

కాప్రా మండల పరిధిలోని జమ్మిగడ్డ ప్రాంతం బీజేఆర్ కాలనీలోని జ్యోతిరావుఫూలే, బీఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావు విగ్రహాలకు జ్ఞానమాల టీం ఆధ్వర్యంలో ఆదివారం జ్ఞానమాల సమర్పించారు. ఈ సందర్భంగా జ్ఞానమాల కార్యక్రమం 119 వ వారానికి చేరిందని తెలిపారు. కార్యక్రమంలో జ్ఞానమాల టీం ఆర్గనైజర్ గగన్ కుమార్ సభ్యులు ఎస్ఏ రహీం, నర్సింహ్మాచారి, దయానంద్, అనీల్ కుమార్, నాగేష్, మెకానిక్ కొండల్ పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలను పూజించాలి : ఈటల



నవతెలంగాణ-కాప్రా

ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలను పూజించాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్‌లోని వసంత రెడ్డి స్వీట్ హౌస్ సెంటర్‌లో1000 మట్టి గణపతి విగ్రహాలను బీజేపీ మల్కాజ్గిరి మేడ్చల్ అధికార ప్రతినిధి మునిగంటి రామ్ ప్రదీప్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఈటల రాజేందర్ హాజరై మాట్లాడుతూ.. అందరూ మట్టి విగ్రహాలని పూజించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు. మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ అసోసియేషన్ సభ్యులకు ఉచితంగా వినాయకుడి విగ్రహాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు బ్రహ్మాచారి, గోపాల్ రెడ్డి, ప్రసాద్, వెంకన్న గౌడ్, బాలరాజ్, తాళ్లపల్లి లింగం, తిమ్మారెడ్డి, సూర్యప్రకాష్, దేవేందర్, అపర్ణగౌడ్, ఉమారాణి, భారతి పాల్గొన్నారు.

డ్రయినేజీ పైపులైన్ పనులు పరిశీలన



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని ఇంద్రానగర్ కాలనీలో డ్రయినేజీ పైప్ లైన్ నిర్మాణ పనులను కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాలనీ ప్రజలకు డ్రయినేజీ ఓవర్ ఫ్లో కష్టాలు లేకుండా పెద్ద పైప్ లైన్ నిర్మాణాలు చేపడుతున్నామని తెలిపారు. పనిలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ వేణు గోపాల్, కాలనీవాసులు, నాయకులు సాయి, నిస్సార్, అహ్మద్‌గోరి, నరేందర్ తదితరులున్నారు.

మరో 7 డయాలసిస్ కేంద్రాలు



- గ్రేటర్‌లో ఏర్పాటునకు సర్కార్ సన్నాహాలు
- ఇప్పటికే 12 కేంద్రాల కొనసాగింపు
- కిడ్నీ రోగులకు తప్పనున్న ఇబ్బందులు

నవతెలంగాణ-సిటీబ్యూరో

మూత్ర పిండాల వైఫల్య బాధితులకు ఊరట కలిగించేలా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోనున్నది. రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా 16 డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తుండగా.. అందులో 7 గ్రేటర్ హైదరాబాద్‌లోనే ఉన్నాయి. కిడ్నీ ఫెయిల్యూర్ బాధితుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. డయాలసిస్ కోసం గ్రేటర్ వ్యాప్తంగా ఇప్పటికే 12 కేంద్రాలున్నప్పటికీ అవి సరిపోని పరిస్థితి. దీంతో కొన్ని కేంద్రాల్లో ఎక్కువ సెషన్స్ నడుస్తున్నాయి. కొన్ని రక్త శుద్ధి కేంద్రాలపై రోగుల భారం ఎక్కువగా ఉంటుంది. బాధితులు కొన్నిసార్లు డయాలసిస్ కోసం కిలోమీటర్ల దూరానికి మించి ప్రయాణం చేయాల్సిన సందర్భాలూ ఉంటున్నాయి. ఈ నేపథ్యంలో కొత్త డయాలసిస్ కేంద్రాల ఏర్పాటుకు వైద్య, ఆరోగ్యశాఖ సమాయత్తమైంది. దీంతో ఉన్న డయాలసిస్ కేంద్రాలపై భారంతో పాటు కొత్త కేంద్రాల ఏర్పాటుతో రోగులు వేచి చూడాల్సిన సమయం కూడా తగ్గనుంది.

పెరుగుతున్న రోగుల సంఖ్య

హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల్లో కిడ్నీ సంబంధిత ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న రోగుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ, డయాలసిస్ కేంద్రాలు తగినంత సంఖ్యలో అందుబాటులో లేక రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పేద, మధ్యతరగతి రోగులు కార్పొరేట్ హాస్పిటల్స్‌ను ఆశ్రయిస్తూ అప్పుల పాలవుతున్నారు. మూత్రపిండాల వైఫల్యంతో బాధపడుతున్న రోగులు, ట్రాన్స్ ప్లాంటేషన్ కోసం వేచి చూస్తున్నారు. అందరికీ వారి వారి అవసరాన్ని బట్టి వారంలో ఒకటి లేదా రెండుసార్లు లేదా మూడుసార్లు డయాలసిస్ చేయించుకుంటారు. కానీ ఇందుకు తగ్గట్టుగా డయాలసిస్ సెంటర్లు మాత్రం పెరగకపోవడం రోగులకి తీవ్ర ఇబ్బందులను తెచ్చి పెడుతోంది.

మూడు జిల్లాల్లో పన్నెండే..

ఒక్క హైదరాబాద్ జిల్లాలోనే 2వేలకు పైగా రోగులు ప్రభుత్వాసత్రుల్లో చికిత్స పొందుతున్నారు. వారంలో రెండు, మూడుసార్లు డయాలసిస్ కోసం ప్రయివేటు హాస్పిటల్స్‌ను ఆశ్రయిస్తున్న రోగుల సంఖ్య అంతకంటే ఎక్కువగానే ఉందని అంచనా. హైదరాబాద్ జిల్లా పరిధిలో కేవలం ఏడు డయాలసిస్ కేంద్రాలు ఉండగా, రంగారెడ్డిలో కేవలం నాలుగు మాత్రమే ఉన్నాయి. ఇక మేడ్చల్- మల్కాజిగిరి జిల్లాలో ఒకే ఒక్కటి ఉంది. హైదరాబాద్ జిల్లా పరిధిలో కింగ్‌కోఠి జిల్లా హాస్పిటల్, నాంపల్లి ఏరియా హాస్పిటల్, గోల్కొండ ఏరియా హాస్పిటల్, మలక్‌పేట ఏరియా హాస్పిటల్, నిమ్స్, ఉస్మానియా, గాంధీ హాస్పిటల్స్‌లో మాత్రమే డయాలసిస్ కేంద్రాలు ఉన్నాయి. రంగారెడ్డి జిల్లా పరిధిలో వనస్థలిపురం, షాద్‌నగర్, చేవెళ్ల, మహేశ్వరం, ఇబ్రహీపట్నంలో మాత్రమే డయాలసిస్ సెంటర్లు ఉన్నాయి. ఇక మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో ఘట్కేసర్ ఏరియా హాస్పిటల్‌లో ఉన్న 35 బెడ్స్ డయాలసిస్ కేంద్రం తప్పా, స్థానికులకు మరేదీ అందుబాటులో లేదు.

ప్రయివేటులో బిల్లు మోపెడు

ప్రయివేటు హాస్పిటల్స్‌లో ఒక్క సిట్టింగ్ డయాలసిస్‌కు కనీసం రూ.3వేల నుంచి రూ.4వేల వరకు వసూలు చేస్తున్నారు. దీంతో నిరుపేద, మధ్య తరగతి రోగులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులకు గురి కావాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో కిడ్నీ రోగుల సంక్షేమాన్ని దష్టిలో పెట్టుకున్న సర్కార్ మరిన్ని డయాలసిస్ సెంటర్లను ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తున్నట్టు సమాచారం.

పెరిగిన రోగుల సంఖ్య..

'ఆయుష్మాన్ భారత్ పథకాన్ని రాష్ట్ర ఆరోగ్యశ్రీలో విలీనం చేసిన తర్వాత హైదరాబాద్ జిల్లాలో చికిత్స పొందుతున్న రోగుల సంఖ్య పెరిగింది. జిల్లాలో 2వేలకు పైగా రోగులు ఆరోగ్యశ్రీ పథకం కింద ప్రభుత్వం నిర్వహిస్తున్న డయాలసిస్ కేంద్రాల్లో ఉచిత చికిత్స పొందుతున్నారు. కాగా ఆరోగ్యశ్రీ కార్డును అనుమతించాల్సి ఉన్నప్పటికీ కొన్ని ప్రయివేటు హాస్పిటల్స్ సాకులు చెప్పి తప్పించుకుంటున్నాయని రోగులు ఆరోపిస్తున్నారు.

మరో 7 కేంద్రాలు ఏర్పాటు

డయాలసిస్ రోగుల ఇబ్బందులను గుర్తించిన సర్కార్ గ్రేటర్ వ్యాప్తంగా మరో 7 కొత్త డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తున్నట్టు సమాచారం. హైదరాబాద్ జిల్లాలో అంబర్‌పేట యూసీహెచ్‌సీ, బార్కాస్ సీహెచ్‌సీ, రంగారెడ్డి జిల్లాలో శంషాబాద్, కొండాపూర్ ఏరియా హాస్పిటల్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో మేడ్చల్ సీహెచ్‌సీ, మల్కాజిగిరి సీహెచ్‌సీ, ఉప్పల్ సీహెచ్‌సీలలో 5 నుంచి 10 బెడ్లతో కూడిన కొత్త డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు.

స్ఫూర్తి గ్రూప్‌లో కేకే ప్రసాద్‌బాబుకు నివాళి



నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూపు ఆధ్వర్యంలో కమలానగర్ పార్టీ ఆఫీస్‌లో ఆదివారం కేకే ప్రసాద్ బాబుకు స్ఫూర్తి గ్రూపు సభ్యులు నివాళులర్పించారు. కార్యక్రమానికి స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు అధ్యక్షత వహించగా ప్రముఖ విజ్ఞానవేత్త కర్రె మల్లేశం, ప్రసాద్ బాబు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గొడుగు యాదగిరి రావు మాట్లాడుతూ.. స్ఫూర్తి గ్రూపు కార్యకలాపాలలో పాల్గొని స్ఫూర్తి గ్రూప్‌కు అభివృద్ధికి కృషి చేశారని అన్నారు. ఆరో తేదీన అణు శాస్త్రవేత్త జాన్ డాల్టన్ 253వ జయంతిలో పాల్గొని తమతో వివిధ అంశాలు చర్చించిన రెండున్నర గంటలకు ప్రసాద్ బాబు హార్ట్ ఎటాక్‌తో చనిపోవడం బాధాకరమని అన్నారు. కర్రె మల్లేశం మాట్లాడుతూ.. ప్రసాద్ బాబు బహుజన కార్యక్రమాలతో పాటు విద్యా, వైజ్ఞానిక విషయాల్లో గొప్ప కృషి చేశారని చెప్పారు. విద్యార్థుల్లోనూ ప్రజల్లో సైంటిఫిక్ టెంపర్ ఏర్పరచటంలో వారి కృషి గణనీయమని తెలిపారు. బడుగు బలహీన వర్గాల పిల్లలకు ఎన్ఎఫ్‌సీలో ఉద్యోగాలు రావటానికి ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. కోమటి రవి మాట్లాడుతూ.. లాల్..నీల్ ఐక్యతకు వారు చేసిన కృషి ఎంతో ప్రయోజనకరంగా జరిగిందన్నారు. అనంతరం కృష్ణ ప్రసాద్ బాబు గారి చిత్రపటానికి సభ్యులందరూ పూలను వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జయరాజు, పద్మ, శారద, శివన్నారాయణ, శ్రీమన్నారాయణ, బాలు, పార్థసారథి, సత్యం, చంద్రశేఖర్, వెంకటేశ్వరరావు, వినోద, రషీద్, కర్రె మల్లేశం, వెంకట్, ఆర్ ఎస్ ఆర్ ప్రసాద్, అశోక్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మాజీ మంత్రి హరీశ్‌రావుపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

- రుణమాఫీపై తప్పుడు ప్రచారం చేసినందుకు చర్యలు తీసుకోవాలి
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్‌కు భువనగిరి ఎంపీ లేఖ

నవతెలంగాణ-సిటీబ్యూరో

మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావుపై క్రిమినల్ కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని భువనగిరి ఎంపీ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ మేరకు ఆదివారం ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి కలెక్టర్ గౌతమ్‌కు లేఖ రాశారు. ఇటీవల మేడ్చల్‌లో రైతు సురేందర్‌రెడ్డి ఆత్మహత్యపై అదే రోజు హరీశ్‌రావు మాట్లాడిన తీరు రైతులను రెచ్చగొట్టే విధంగా ఉందన్నారు. హరీశ్‌రావు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రైతు రుణమాఫీపై తప్పుడు ప్రచారం చేస్తూ రైతులను ఆందోళనకు గురి చేస్తున్నారని తెలిపారు. 2014, 2018లో గత ప్రభుత్వ హయాంలో రూపొందించిన విధి విధానాలను ప్రాతిపదికగా తీసుకుని కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ ప్రక్రియను ప్రారంభించిందని తెలిపారు. రుణమాఫీ ప్రక్రియ ఇంకా పూర్తి కాకు ముందే రైతులను రెచ్చగొట్టేలా, ప్రజల్లోకి ప్రభుత్వంపై తప్పుడు సంకేతాలు వెళ్లేలా హరీశ్‌రావు మాట్లాడారని తెలిపారు. రైతు సురేందర్ రెడ్డి ఆత్మహత్య విషయంలో నిజానిజాలు దాచి పెట్టి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. చనిపోయిన సురేందర్ రెడ్డి కుటుంబంలో వారి తల్లికి రూ.లక్షా 50వేల రుణమాఫీ అయ్యిందని తెలిపారు. రుణమాఫీ కానివారి వివరాలను సేకరించి వారికి రుణమాఫీ జరిగేలా అధికారులు, ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంటే, ఇక రుణమాఫీ జరగదు అనేలా హరీష్ రావు మాట్లాడిన తీరు రైతుల మనోస్థైర్యాన్ని దెబ్బతీసి వారిని ఆత్మహత్యకు పురి గొలపేలా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) ప్రకారం నేరపూరిత కుట్ర 61(2), ఆత్మహత్యకు ప్రేరేపణ సెక్షన్ 108 ప్రకారం హరీశ్‌రావుపై కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను ఎంపీ కోరారు.

అంబేద్కర్ కొందరి వాడు కాదు అందరివాడు



- ఐదో వారం అంబేద్కర్ జ్ఞానమాల

నవతెలంగాణ - జవహర్‌నగర్

జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాజీ నగర్ చౌరస్తాలో అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావు విగ్రహాలకి ఆదివారం ఐదోవారం జ్ఞానమాల సమర్పించారు. ఈ సందర్భంగా జ్ఞానమాల నిర్వాహకులు మహంకాళి భిక్షపతి మాట్లాడుతూ.. ప్రతి ఆదివారం అంబేద్కర్ జీవిత చరిత్రను, భారత రాజ్యాంగంలోని ముఖ్యమైన సెక్షన్లను ప్రతి ఒక్కరికీ తెలిసేలా ఒక్కొక్క అధ్యాయంగా, చదివి ప్రజలను చైతన్యం చేస్తున్నామని చెప్పారు. అంబేద్కర్ కొందరి వాడు కాదనీ, అందరివాడు అని తెలిసేలా మాటలతో పాటలతో అలరించడమే జ్ఞానమాల ఉద్దేశం అని తెలిపారు. రాజకీయ, విద్య, వైద్య, ఉద్యోగ రంగాలలో అంబేద్కర్ అందించిన ఫలాలు అందుకున్న వారందరూ అంబేద్కర్‌కు ఘన నివాళి అర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ , మీడియా మిత్రులు గాదె రమేష్ భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 15 గురించి చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు, గడ్డం గిరి, ఎర్ర రమేష్, కొయ్యడ వెంకటేష్, బూడిద వెంకటేష్, రమణ రెడ్డి, మల్లేష్ , శంకర్, పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని అన్ని కాలనీల్లోని ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నానని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ అన్నారు. మల్కాజిగిరి డివిజన్‌లోని బలరాం నగర్‌లో కాలనీ సభ్యుల ఆధ్వర్యంలో పలు సమస్యలపై సమావేశం ఏర్పాటు చేసి, పాదయాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..హైడ్రా మీద కాలనీవాసులు భయాన్ని వ్యక్తం చేయగా, హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తో మాట్లాడానని కార్పొరేటర్ తెలిపారు. మధ్యతరగతి వారిని ఇబ్బంది పెట్టబోమని కమిషనర్ తెలిపారని చెప్పారు. అనంతరం కాలనీలోని స్ట్రీట్ లైట్స్, కరెంట్ పోల్స్ తదితర సమస్యలపై ఈఈ లక్ష్మణ్, ఏడీఈ యాదగిరిలతో మాట్లాడి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు రాధాకృష్ణ యాదవ్, గోపాల్ సింగ్, సూరజ్ సింగ్, అడ్వొయిట్, క్రాంతి, కాలనీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌కు శుభాకాంక్షల వెల్లువ



నవతెలంగాణ- మేడ్చల్

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులైన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను ఆదివారం మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ నాయకులు ఆర్.మల్లారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మల్లారెడ్డి మాట్లాడుతూ పార్టీ నూతన రథసారథి మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో మేడ్చల్ నియోజకవర్గంలో సత్తా చాటుతామని ధీమా వ్యక్తం చేశారు. క్రమశిక్షణ గల కార్యకర్త స్థాయి నుండి రాష్ట్ర అధ్యక్షుడిగా దాకా ఎదిగిన మహేష్ కుమార్ గౌడ్ నేటి యువతరానికి ఆదర్శమని కొనియాడారు. ఎన్నికలలో పార్టీలు టికెట్లు కేటాయిం చకపోతేనే రోజుకో పార్టీ మారుతున్న నేటి కాలంలో నమ్మిన సిద్ధాం తం కోసం పనిచేస్తూ స్టూడెంట్ యూనియన్ లీడర్ స్థాయి నుండి రాష్ట్ర అధ్యక్షుడు దాకా ఒకే పార్టీలో ఎదగడం గొప్ప విషయం మన్నారు. కలిసిన వారిలో నాగేశ్వర్ రావు ఉన్నారు.

మట్టి వినాయకుడితోనే పర్యావరణానికి రక్షణ

- కాంగ్రెస్ మీడియా కన్వీనర్ గుండా నిరంజన్
- గుండా బ్రదర్స్ ఆధ్వర్యంలో మట్టి గణపతులు పంపిణీ





నవతెలంగాణ-నేరేడ్‌మెట్

వినాయక చవితి సందర్భంగా మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని రాఘవేంద్ర థియేటర్ వద్ద శనివారం గుండా సత్యనారాయణ జ్ఞాపకార్థంగా తన కుమారులు గుండా నరేందర్, గుండా సునీల్, కాంగ్రెస్ మీడియా కన్వీనర్ గుండా నిరంజన్‌లు పూజ సామాగ్రితో కలిపి సుమారు 5 వందల మట్టి వినాయక విగ్రహాలను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గుండా నిరంజన్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మనమందరం మట్టి వినాయకులను ప్రతిష్ఠించి, పూజించాలని అన్నారు. ప్రతి ఒక్కరూ వినాయక నవరాత్రులను భక్తిశ్రద్ధలతో శాంతియుతంగా జరుపుకోవాలని కోరారు.

మహేష్ కుమార్‌కు కలిసిన తూంకుంట మున్సిపల్ నేతలు



నవతెలంగాణ-శామీర్‌పేట

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుడిగా నియమితులైన శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను ఆదివారం హైదర్ గూడ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి, మున్సిపల్ 4వ వార్డు కౌన్సిలర్ సింగిరెడ్డి మధుసూధన్ రెడ్డి, అల్వాల్ సొసైటీ మాజీ డైరెక్టర్ మొగుళ్ళ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వలందాస్ మురళి గౌడ్, మున్సిపల్ కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు పిన్నింటి ధర్మారెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి మోతుకుల మల్లేష్ యాదవ్, నాయకులు శ్రీనివాస్ యాదవ్, మిర్యాలకర్ సాయి కుమార్,శ్రీనివాస్ చారీ, తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాలతో సత్కరించి జ్ఞాపిక అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ నేతలు



నవతెలంగాణ-హైదరాబాద్‌డెస్క్

కాంగ్రెస్ ప్రజాపాలనకు ఆకర్షితులై బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. ఆదివారం జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జ్ సునీత మహేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ సమక్షంలో మండల అధ్యక్షుడు శంకర్ గౌడ్, బాబగూడ గ్రామ అధ్యక్షుడు వాసుదేవ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ బాబగూడ గ్రామ అధ్యక్షుడు సింగిరెడ్డి దీపక్ రెడ్డి, మండల రైతు సంఘం అధ్యక్షులు దాసరి కృష్ణారెడ్డి, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు సింగిరెడ్డి బాబుల్ రెడ్డితో పాటు 100 మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి వజ్రేష్ యాదవ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి, తూంకుంట మున్సిపల్ అధ్యక్షుడు భీమిడి జైపాల్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహేందర్ యాదవ్,కిషోర్ యాదవ్, అశోక్, ఆనంద్, కంఠం కృష్ణారెడ్డి, వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు, తదిరతులున్నారు.

పీసీసీ అధ్యక్షుడిని కలిసిన గడ్డం రవికుమార్



నవతెలంగాణ-ఉప్పల్

తెలంగాణ నూతన పీసీసీ అధ్యక్షుడిగా నియమితులైన ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను ఆదివారం కాంగ్రెస్ నాయకులు గడ్డం రవి కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా శాలువాతో ఘనంగా సన్మానించారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

నా రాజకీయ గురువు మా నాన్న లింగం గౌడ్ : కార్పొరేటర్

నవతెలంగాణ - జగద్గిరిగుట్ట



తన రాజకీయ గురువు మా నాన్న కీర్తిశేషులు లింగం గౌడ్ అని రంగారెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ బీ.విజయశేఖర్ గౌడ్ అన్నారు. 10వ వర్ధంతి సందర్భంగా కుత్బుల్లాపూర్‌లోని లింగంగౌడ్ ఘాట్ వద్ద కుటుంబ సభ్యులు, అభిమానలతో కలిసి ఆదివారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ మున్సిపల్ చైర్మెన్‌గా మూడున్నర దశాబ్దాల పాటు ఈ ప్రాంతంలోని పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి కృషి చేశారన్నారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ఆశయ సాధనకు కృషి చేస్తానన్నారు.ఈ ప్రాంత ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని కొనియాడారు. అనంతరం కుత్బుల్లాపూర్, చింతల్, విజయనగర్ కాలనీ చౌరస్తాలలోని లింగంగౌడ్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, డివిజన్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

పిడమర్తి రవికి ఎమ్మెల్సీ ఇవ్వాలి : బాబూరావు

నవతెలంగాణ - బాలానగర్

రాష్ట్రంలో అధిక జనాభా గల మాదిగలకు మరియు ఉద్యమ నేత మాదిగ సామాజిక వర్గానికి చెందిన పిడమర్తి రవికి ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని నేషనల్ దళిత సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు బూదాల బాబురావు ఆదివారం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వంలో మాదిగలకు సంచిత స్థానం కల్పించే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్య తీసుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద కులమైన మాదిగలకే కేటాయించాలని, నామినేటెడ్ పదవుల్లో మాదిగలకు స్వాముచిత స్థానం కల్పించాలని, తెలంగాణ రాష్ట్ర హెూం శాఖ మంత్రికి మాదిగలకు అవకాశం కల్పించాలని బాబూరావు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో దళిత దండు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్రమళ్ళ మొగులయ్య, బీఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్, మాదిగ, యూత్ రాష్ట్ర అధ్యక్షులు నక్క మహేష్, మాదిగ, జేఏసీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు జెర్రిపోతుల సాయి, నాయకులు మధుకర్, దేవరకొండ నరేష్, జోగు గణేష్, రేవంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్‌లో టాపర్‌గా నిలిచిన వంశీగౌడ్‌కు చెక్కు అందజేత



నవతెలంగాణ- జగద్గిరిగుట్ట

ఇంటర్ పరీక్ష ఫలితాల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్టకు చెందిన పాండాల వంశీగౌడ్ అత్యద్భుత ప్రతిభ కనబరిచి కళాశాల టాపర్‌గా నిలిచాడు. ఈ మేరకు ఆదివారం కూకట్పల్లిలోని ఎం.కే.ఎస్.ఆర్ గార్డెన్స్ లో ది సిటిజన్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ (బ్యాంక్) 27వ సర్వసభ్య సమావేశం సాయంత్రం జరిగింది. సొసైటీ అగ్ర ప్రతినిధులు(జగద్గిరిగుట్ట బ్రాంచ్‌కు చెందిన) పాండాల శ్రీనివాస్ గౌడ్, పాండాల కల్పనల రెండవ కుమారుడు వంశీగౌడ్ ఉత్తమ ఫలితాలు సాధించిన సందర్భంగా రూ.10 వేల చెక్కును వారి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా ఉన్నత చదువుల్లో చక్కని ప్రతిభ కనబరిచి ఉన్నత శిఖరాలధిరోహించాలని ఆకాంక్షించారు. పదవ తరగతిలో, ఇంటర్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు నగదు పారితోషికాలను అందజేస్తూ ప్రోత్సహిస్తున్నామన్నారు. వంశీగౌడ్ మాట్లాడుతూ తన ప్రతిభకు ఇంతటి అరుదైన గౌరవం లభించడం మరింత రెట్టింపు ఉత్సాహాన్నిచ్చిందని, తన తల్లీదండ్రుల ఆశీర్వాదంతోనే ఈ ఫలితాలు సాధించానని తెలిపారు.

రాజ మల్లయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన నేతలు



నవతెలంగాణ - బాలానగర్

కూకట్‌పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలోని దామోదర సంజీవయ్య కాలనీలో ఇటీవల దాయాదుల చేతిలో హత్యకు గురైన కాంగ్రెస్ పార్టీకి చెందిన రాజమల్లయ్య భార్య సావిత్రి, కుమారుడు ముఖేందర్ దారుణ హత్యకు గురయ్యారు. ఈ మేరకు రాజ మల్లయ్య కుటుంబ సభ్యులను కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ఆదివారం స్థానిక నాయకులతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ముఖేందర్, సావిత్రి చిత్రపటాలకు పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుష్పారెడ్డి, సీనియర్ నేత గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, మాజీ వైస్ చైర్మెన్ లక్ష్మయ్య, సీనియర్ నాయకుడు సయ్యద్ బాబు, అస్లాం అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

'కానిస్టేబుల్ యాదయ్య రాష్ట్రపతి శౌర్య పతకం సాధించడం గొప్ప విషయం'



నవతెలంగాణ - కూకట్ పల్లి

విధి నిర్వహణలో విశేష ధైర్య సాహసాలు ప్రదర్శించి రాష్ట్రపతి శౌర్య పతకాన్ని సాధించిన తెలంగాణ ముద్దు బిడ్డ కానిస్టేబుల్ యాదయ్యను భగవాన్ స్వచ్ఛంద సేవ సంస్థ అధినేత భగవాన్ ఆధ్వర్యంలో వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వడ్డేపల్లి ఎన్‌క్లేవ్‌లో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగరావులతో పాటు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ హాజరయ్యారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ చదువు యాదయ్య హెడ్ కానిస్టేబుల్ విధి నిర్వహణలో విశేష ధైర్య సాహసాలు ప్రదర్శించి రాష్ట్రపతి శౌర్య పథకాన్ని సాధించడం గొప్ప విషయం అని, ఎంతో మందికి స్ఫూర్తిప్రధాతగా నిలిచారు అని, ఆయన సేవలు అమోఘం అని, కొనియాడారు. రాష్ట్రపతి శౌర్య పథకాన్ని సాధించడం ఎంతో మంది కోరిక అని, యాదయ్య విధి నిర్వహణలో నిక్కచ్చిగా, నిజాయితీగా, నిబద్ధతతో పనిచేసి విశేష ధైర్య సాహసాలు ప్రదర్శించి రాష్ట్రపతి శౌర్య పథకం పొందడం గొప్ప విజయంగా భావిస్తున్నాం అని పేర్కొన్నారు, ప్రతి ఒక్కరు యాదయ్య ను ఆదర్శంగా తీసుకొని విజయ తీరాలను అధిరోహించాలని, నమ్ముకున్న వృత్తి పట్ల నిజాయితీగా పనిచేసి సంఘంలో మంచి పేరు ప్రఖ్యాతులు పొందేలా కృషి చేయాలని ఎమ్మెల్యే గాంధీ అభిలాషించారు. అదేవిధంగా భగవాన్ స్వచ్ఛంద సేవా సంస్థ అధినేత భగవాన్ సమాజహితం, అనేక సేవ కార్యక్రమాలు చేయడం జరిగిందని, కానిస్టేబుల్ యాదయ్యను సన్మానించుకోవడం గొప్ప విషయం అని అన్నారు. భగవాన్ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు భవిష్యత్‌లో మరిన్ని సేవ కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు మంచి జరిగేలా మంచి సేవ సంస్థగా చరిత్రలో నిలిచిపోవాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో భగవాన్ స్వచ్ఛంద సేవ సంస్థ భగవాన్, సర్ప రావు నాయుడు, ప్రసాద్, పరసపరమేశ్వర్ రావు, మిరియాల రాఘవరావు, అరవ రామాకృష్ణ, చందు శ్రీనివాసరావు, రత్నం, పార్థసారథి, డాక్టర్ కోళ్ల వెంకటేశ్వరరావు, సీతారామయ్య లోథా ఆనందరావు, డి వి నాగేశ్వరరావు, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

పలు చోట్ల గణేష్ నవరాత్రి ఉత్సవాలు



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ ఆవరణలో శ్రీ రామాంజనేయ యువజన సంఘం ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, శ్రీ రామాంజనేయ యువజన సంఘం చైర్మెన్ , పెద్దలు కె.యం.ప్రతాప్ కుటుంబ సమేతంగా విచ్చేసి విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామాంజనేయ యువజన సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నవతెలంగాణ - కూకట్‌పల్లి

అపార్ట్మెంట్లో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జరిగిన అన్నదాన కార్యక్రమానికి కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రేష్మ శ్రీకాంత్ గుప్తా, లుంగీ రాజు, శేషగిరిరావు, మొజ్, మరియు అపార్ట్మెంట్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ- దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రగతి నగర్ నందు సౌమ్య మెడికల్ దగ్గర శ్రీ వాసవి సేవక్ కమిటీ ఆధ్వర్యంలోని వినాయక ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పంగా శ్రీనివాసరావు, వాసవి సేవక్ ప్రెసిడెంట్ అల్లాడి మహేష్, కమిటీ



మూసాపేట్‌లోని బాల్‌రెడ్డి భవన్ సభ్యులు వెంకటేష్, మురళి, శ్రవణ్, అనిల్, వంశీ,



జగద్గిరిగుట్ట బస్ స్టాప్‌లో గణనాధుని పూజల్లో పాల్గొన్న ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు..



అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ కొలుకుల జగన్, కమిటీ సభ్యులు..



గణనాధుని పూజల్లో కార్పొరేటర్ రావుల శేషగిరి దంపతులు, కమిటీ నిర్వాహకులు..



గణనాధుని పూజల్లో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి, కమిటీ సభ్యులు..

వినయ్, హరి, సనత్, సదాశివరావు, రమేష్, సొలస రమేష్, తేజ్ ప్రకాష్, శివ, లక్ష్మణ్ ప్రసాద్, కృష్ణమూర్తి, సాయి కృష్ణ, అంకారావు, జ్ఞాన శేఖర్, భరత్ కుమార్, రాంబాబు పాల్గొన్నారు.



నవతెలంగాణ - కూకట్ పల్లి

మూసాపేట్ నవయువక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మూసాపేట్ మాజీ కార్పొరేటర్, నవయువక యూత్ అసోసియేషన్ అధ్యక్షులు తూము శ్రావణ్ కుమార్, మూసాపేట్ మాజీ సర్పంచ్ తూము శ్రీనివాస్ రావు, నవయువక యూత్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తూము వేణు, నవయువక యూత్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



మహేష్ కుమార్ గౌడ్‌కు శుభాకాంక్షలు



నవతెలంగాణ - కుత్బులాపూర్

నూతన పీసీసీ ప్రెసిడెంట్‌గా నియమితులైన ఎమ్మెల్సీ బి. మహేష్ కుమార్ గౌడ్‌ను మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పట్నం సునీత మహేందర్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్‌ను శాలువతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు డా. అవిజె జేమ్స్, దమ్ముని శ్రవణ్ కుమార్, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, నర్సింగ్ రావు, నరేష్ రెడ్డి పాల్గొన్నారు.

నవతెలంగాణ - బాలానగర్

తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడను పలువురు కాంగ్రెస్ నేతలు మర్యాద పూర్వకంగా కలిశారు. తర్వాత శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షులు డాక్టర్ పి నాగిరెడ్డి, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు మేకల రమేష్, బాలానగార్ డివిజన్ అధ్యక్షులు ఆర్.మధుగౌడ్, ఫతేనగర్ డివిజన్ కె రమేష్, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, భరత్ నగర్ కాలనీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశోక్ ముదిరాజ్, కూకట్ పల్లి నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ సంతోష్ కుమార్ పాల్గొన్నారు.



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్



తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన రథసారథి బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ని ఆదివారం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే క్వార్టర్స్ లోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారి సారధ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం తీసుకుంటున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తారనే ఆశాభావం వ్యక్తం చేశారు.

నవతెలంగాణ - కూకట్ పల్లి

కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన బొమ్మ మహేష్ గౌడ్‌ను ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో కూకట్పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. తర్వాత పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వేంకటేశ్వర రావు తదితరులు.



సిటిజన్ కో ఆపరేటివ్ సర్వసభ్య సమావేశం



నవతెలంగాణ - కూకట్ పల్లి

కూకట్‌పల్లి ఎన్‌కేఎస్ ఆర్ గార్డెన్ లో ఆదివారం ది సిటిజన్ కో ఆపరేటివ్ సొసైటి 27 వ సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్ఎస్ ఆర్వి ప్రసాద్, పిఆర్విపిఎస్ రాజులు మాట్లాడారు. 2023-24 ఆర్థిక సంవత్సరాని గాను రూపాయలు 3922.76 కోట్లు లావాదేవీలు నమోదైనట్లు తెలిపారు. ఇందులో 2081.96 కోట్లు డిపాజిట్లు రూపాయల 1840-60 కోట్లు లోన్లు, అడ్వాన్సులుగా అందాయని పేర్కొన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి 18 శాతం డివిడెండు ప్రకటించారు. ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించే లక్ష్యంలో ఎప్పటికప్పుడు నవీకరించుకుంటున్నామన్నారు. ఈ సమావేశంలో సోసైటీ చైర్మెన్ ఎంఎస్ఆర్‌వి ప్రసాద్, చైర్మెన్ పి.ఆర్.వి.పి. ఎస్ రాజు, ఎం.డి వెంకట సుబ్బయ్య. చైర్మెన్(ఏమార్టిన్స్) ఎంఎస్ ఆర్ వి ప్రసాద్, చైర్మెన్ పి.ఆర్.వి.పి.ఎస్ రాజు, వైస్ చెర్మెన్ వై.ఎస్.ఆర్ మూర్తి, డైరెక్టర్లు, జి.సి.రావు, ఎ. కోటేశ్వరావు, జె. సత్యనారాయణ, ఎ. సోమలింకా రౌడ్, ఎమ్. శ్రీనివాపులు, చి ప్రభాక్రారావు, ఎమ్. కోపాలక్రిష్ణయ్య ఆయా బ్రాంచ్‌ల అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



తల్లిదండ్రులే విశ్వరూపమని తెలిపిన వినాయకుడు

నందమూరి బాలకృష్ణ



నవతెలంగాణ-బంజారాహిల్స్

రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకూ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేస్తూ భారతీయుల ముఖ్య పండుగలలో వినాయక చవితి ఒకటని తల్లి రక్షణకు ప్రాణమిచ్చి, మాతృ వాక్పరిపాలనా కొడుకుగా నిలిచి, తల్లిదండ్రులే విశ్వరూపమని తెలియజేసిన 'వినాయకుడు' పూజనీయుడు. వినాయకుని ఆశీస్సులుంటే, ప్రతికార్యం విజయవంతం అవుతుందని బసవ తారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రి చైర్మెన్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తెలిపారు. అనంతరం ఆస్పత్రి ఆవరణలో ఏర్పాటుచేసిన మట్టి వినాయకునికి ప్రత్యేక పూజలు చేసి ఆ గణనాథుని సేవించుకొంటామని భాద్రపద శుక్ల చతుర్థి సందర్భంగా మొదలయ్యే వినాయక చవితి వేడుకల్ని ప్రతి ఒక్కరూ ఘనంగా జరుపుకోవాలని కోరుకొంటున్నట్లు తెలిపారు.

10న అలేఖ్య బృందం చాకలి ఐలమ్మ కూచిపూడి నృత్యరూపకం

నవతెలంగాణ-కల్చరల్

తెలంగాణ ఉద్యమ వీర వనిత చాకలి ఐలమ్మ జీవితం తొలిసారి కూచిపూడి నృత్య రూపకంలో వేదిక పైకి రానున్నది.! తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ, సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదీ సాయంత్రం ఆరున్నర గంటలకు రవీంద్రభారతిలో ప్రముఖ నాట్య గురువు, సంగీత నాటక అకాడమీ చైర్ పర్సన్ డా. అలేఖ్య పుంజాల బృందం ప్రదర్శించనున్నారు. ఆధునిక సామాజిక పరిణామానికి, భూపోరాటానికి నాంది పలికిన మహిళ చిట్యాల ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఈ నృత్య రూపకం నివాళిగా ప్రదర్శిస్తున్నట్లు తెలిపేరు అకాల మృతి చెందిన సినీ గేయ రచయిత డా. వడ్డేపల్లి కృష్ణ ఈ నృత్య రూపకాన్ని రచించగా వి. బి.ఎస్.మురళి బృందం సంగీతం అందించారు. తన నృత్య దర్శకత్వంలో ఐలమ్మ పాత్ర పోషించనున్నట్లు డా. అలేఖ్య పుంజాల చెప్పారు. ఉద్యమ నాయకురాలు చాకలి ఐలమ్మ జయంతి ప్రతియేటా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నదని ఆమె వివరించారు. ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ప్రదర్శించే ఈ నృత్య రూపక ప్రదర్శనకు అతిథులుగా సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి తదితరులు హాజరు కానున్నట్లు తెలిపారు.

రోడ్లను పరిశీలించిన ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

నవతెలంగాణ-జూబ్లీహిల్స్



శ్రీనగర్ కాలనీలోని ఆర్బిఐ క్వార్టర్స్ పరిసరాలలో వర్షానికి రోడ్లు పాడై పోయి గుంతలుగా ఏర్పడ్డాయి. అదే విధంగా ఆర్బిఐ క్వార్టర్స్‌లో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేయడం చేశారు. ఆదివారం అధికారులతో కలిసి జూబ్లీహిల్స్ శాసనసభ్యులు బీఆర్ఎస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపినాథ్ పర్యటించి, వెంటనే రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలని, నీటి సమస్య లేకుండా చూడాలని అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ పర్యటనలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న రామకృష్ణ



నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ వార్డ్ 5, కాకగూడ నల్ల పోచమ్మ ఆలయ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ బోర్డ్ నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణ ముఖ్య అతిథిగా విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయాలు మన సంస్కృతికి, ధర్మానికి ప్రతీకలని, అవి బాగుంటే మనం బాగుంటామన్నారు. ఈకార్యక్రమంలో భిక్షపతి, శంకర్, బాలకృష్ణ, పరశురామ్, పూజారి హేమంత్ శర్మతో పాటు తదితరులు పాల్గొన్నారు.

బోయిన్ చెరువులో మొదలైన వినాయక నిమజ్జనం

- పరిశీలించిన జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ డీసీ కృష్ణయ్య

నవతెలంగాణ-కంటోన్మెంట్



పాత బోయిన్‌పల్లి అస్మత్ పెట్ బోయిన్ చెరువులో వినాయక నిమజ్జన ఏర్పాట్లను కూకట్‌పల్లి మున్సిపల్ అధికారులు ఆదివారం పరిశీలించారు. ఆదివారం నుండి వినాయకులు నిమజ్జనం కావడంతో కమిషనర్ అపూర్వ చౌహాన్ జోనల్ కమిషనర్ కృష్ణయ్య సిబ్బంది పాల్గొని పరిశీలించారు. కాగా భారీ విగ్ర హాలను చెరువులో నిమజ్జనం చేసేందుకు మూడు భారీ క్రేన్లను కూడా అధికారులు ఏర్పాటు చేశారు. నిమజ్జన కార్యక్రమాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించేందుకు అధికారులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. చెరువులో వేసిన గణపతిలను ఎప్పటికప్పుడు సిబ్బంది తొలగిస్తూ చెరువును శుభ్రం చేసే పనిలో కింది స్థాయి సిబ్బంది పనిచేస్తున్నారు. ఈకార్యక్రమంలో మనోహర్ సూపర్‌వైజర్లు స్వామి, శ్రీనివాస్, నవీన్, ఇంకా జవాన్, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కలిసిన సనత్‌నగర్ ఇన్‌చార్జి కోట నీలిమ



నవతెలంగాణ-బేగంపేట్

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడుడిగా సీనియర్ నేత మహేష్ కుమార్ గౌడ్‌ను అధిష్టానం ఖరారు చేసింది. ఈ మేరకు ఏఐసీసీ శుక్రవారం సనత్ నగర్ నియోజకవర్గం ఇన్‌చార్జి కోట నీలిమ మహేష్ కుమార్ గౌడను మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకేను అందజేసి శుభాకాంక్షలు కూడా తెలిపారు.

కోర్టు దిక్కరణ కేసులో మహంకాళి ఈవోకు జైలు శిక్షపై సుప్రీం కోర్టు స్టే

నవతెలంగాణ-బేగంపేట్

కోర్టు దిక్కరణ కేసులో సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి దేవాలయ ఈవోకు హైకోర్టు విధించిన నెల రోజుల సాధారణ జైలు, రూ.2వేల జరిమానా తీర్పుపై సుప్రీం కోర్టు స్టే మంజూరు చేసింది. చీరెలు, జాకెట్ ముక్కలు, కొబ్బరి చిప్పల సేకరణ నిమిత్తం సికింద్రాబాద్ మహంకాళి ఆలయ ఈవో మార్చి 3వ తేదీన జారీ చేసిన టెండర్ నోటిఫికేషన్ సవాలు చేస్తూ రాకేష్‌తో పాటు మరి కొంత మంది హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై న్యాయమూర్తి పిటిషనర్ల లీజును జూలై 1వ తేదీ నుంచి 5 నెలలు పొడిగించాలని ఉత్తర్వులు జారీ చేశారు. జూన్ 13న కోర్టు తీర్పు ఇచ్చిన ఈవో వాటిని ఉల్లంఘించి జూన్ 26వ తేదీన మళ్లీ టెండర్ నోటిఫికేషన్ జారీ చేశారని కోర్టు దృష్టికి తెచ్చారు. హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను ఈవో కావాలనే అమలు చేయకుండా టెండర్లకు మళ్లీ నోటిఫికేషన్ జారీ చేసి కోర్టు దిక్కరణకు పాల్పడ్డారని పిటిషనర్లు దిక్కరణ కేసు దాఖలు చేశారు. పిటిషనర్ల వాదనలు విన్న హైకోర్టు కొద్ది రోజుల క్రితం ఈవోకు నెల రోజుల సాదారణ జైలు, రెండు వేల జరిమాను విదించిన సంగతి తెలిసిందే. దీనిపై ఈవో సుప్రీం కోర్టును ఆశ్రయించగా ఈవోకు హైకోర్టు విధించిన నెల రోజుల జైలు శిక్ష తీర్పుతో పాటు పిటిషనర్లకు 5 నెలల పాటు లీజును పొడిగించాలనే తీర్పుపై 6వ తేదీన సుప్రీం కోర్టు స్టేను మంజూరు చేసింది.

హలోపతి డయాగ్నొస్టిక్ సెంటర్‌ను సద్వినియోగించుకోవాలి



నవతెలంగాణ-బేగంపేట్

మెషీన్స్ ఇన్ హలోపతి డయాగ్నొస్టిక్ సెంటర్‌ను ఆదివారం సనత్ నగర్ నియోజకవర్గంలోని పద్మారావు రావు నగర్ ప్రాంతంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రారంభించారు. హలోపతి సెంటర్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. హలోపతి చాలామంది వాడుతున్నారని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, బాలకృష్ణ, టీపీసీసీ సెక్రెటరీ సందీప్ రాజ్ పాల్గొన్నారు.

జనసంద్రంగా మారిన ఖైరతాబాద్ పరిసర ప్రాంతాలు

- మహాగణపతికి తొలి పూజ చేసిన సీఎం రేవంత్‌రెడ్డి
- 75 అడుగుల కండువా, జంధ్యం, గరికమాల అందజేసిన పద్మశాలి సంఘం
- గణనాథుడిని దర్శించుకున్న గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

నవతెలంగాణ-బంజారా హిల్స్



ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఖైరతాబాద్ మహా గణపతికి తొలి పూజలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించారు. ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది కూడా ఖైరతాబాద్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మహా గణపతికి 75 అడుగుల కండువా, జంధ్యం, గరికమాలను సమర్పించారు. ఖైరతాబాద్ లోని రాజ్ దూత్ చౌరస్తా నుంచి చేనేత కార్మికులు ప్రత్యేకంగా రూపొందించిన 70 అడుగుల కండువా, జంధ్యం, గరికమాలను ఊరేగింపుగా గణపతి చెంతకు తీసుకువచ్చారు. ప్రత్యేక గుర్రపు బగ్గీలో వీటిని ఉంచి ఒగ్గు డోలు కళాకారులు, సాంప్రదాయ నృత్యాలు నడుమ గణపతి చెంతకు చేర్చారు. అత్యంత భక్తి శ్రద్ధలతో సాగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఐఏఎస్ అధికారి చిరంజీవిలు, రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి సురేంద్రమోహన్, ఐఏఎస్ అధికారి వెంకటేశ్వర్లు, హైదరాబాద్ ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ వెంకటేశ్వర్లు, దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్‌ఓ శ్రీధర్, తెలంగాణ సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ, సంఘం అధ్యక్షులు కడారి శ్రీధర్, ప్రధాన కార్యదర్శి ఏలే స్వామి, గుర్రం కొండయ్య తదితరులు హాజరయ్యారు. 70వ సంవత్సరం వేడుకను అంగరంగ వైభవంగా నిర్వహించుకుంటున్న సందర్భంగా ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ కమిటీ 70 అడుగుల ఎత్తులో సప్తముఖ గణపతిని ఏర్పాటు చేశారు. ఏడు ముఖాలతో 14 చేతులతో మహాగణపతి అల్లంత ఎత్తున ఏకదంతుని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ముఖ్యమంత్రి తొలి పూజ అనంతరం మధ్యాహ్నం గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ గణనాథుడిని దర్శించుకున్నారు.



పటిష్ట బందోబస్తు...

మహాగణపతి దర్శించుకునేందుకు లక్షలాది మంది భక్తులు వస్తున్న నేపథ్యంలో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. సుమారు 600 మంది పోలీసులు బందోబస్తు వీధుల్లో నిమగ్నం అవుతున్నారు. వీరికి తోడు గణేష్ ఉత్సవ సమితి ప్రయివేట్ సెక్యూరిటీ సిబ్బంది సైతం నియమించింది.

సీసీ కెమెరాలతో పరివేక్షణ..

మహా గణపతి చెంతన ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు అవకాశం లేకుండా సిసి కెమెరాలతో ప్రతిక్షణం పర్యవేక్షిస్తున్నారు. ప్రత్యేక కంట్రోల్ రూమ్ ను సైతం ఏర్పాటు చేశారు. క్షేత్రస్థాయిలో విధుల్లో ఉన్న పోలీసులకు సీసీ కెమెరా విజువల్స్ ద్వారా ఎక్కడైనా ఇబ్బందులు కలిపితే తక్షణమే వారిని అప్రమత్తం చేస్తున్నారు.

వక్ఫ్ అమెండ్మెంట్ బిల్లును రద్దు చేయాలి

- ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ అబ్బాస్

నవతెలంగాణ-ధూల్‌పేట్



వక్ఫ్ అమెండ్మెంట్ బిల్లుని రద్దు చేయాలని ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ అబ్బాస్ అన్నారు. ఆదివారం ఆవాజ్ సౌత్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఐఎస్ సదన్ చౌరస్తాలోని ఆలం ఖుంద్మీరి భవన్‌లో రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ నిర్వహిం చారు. అబ్దుల్ సత్తార్ ఆవాజ్ నగర కార్యదర్శి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్ర మానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. ఈ బిల్లు ముస్లిం సమాజాన్ని సామాజికంగా, ఆర్థికంగా తీవ్రంగా నష్టం చేసే అవకాశం ఉంద న్నారు. 44 పాయింట్లతో తీసుకుని ఇచ్చిన ఈ బిల్లుని ముస్లిం సమాజం తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. దీన్ని తక్షణమే రద్దు చేయాలని మోడీ ప్రభుత్వా నికి డిమాండ్ చేశారు. ఇప్పటికే వక్ఫ్ ఆస్తులు కర్పూరం లాగా కరిగిపోతున్న ముస్లిం సమాజం చట్టాన్ని గౌరవిస్తూ కట్టుబడి ఉంటున్నారన్నారు. బీజేపీ ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా మైనారిటీలపై దాడులు జరుగుతున్నప్పటి కీ రక్షణ కల్పించలేని ప్రభుత్వం ఇప్పుడు వక్ఫ్ భూముల ద్వారా ముస్లింలను ఉద్ధరిస్తామని చెప్పడం హాస్యాస్పదమన్నారు. తక్షణమే ఈ బిల్లుని రద్దు చేయాలని ఆవాజ్ కమిటీ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ సందర్భంగా అనేక సంస్థల సంఘాల నాయకులు పాల్గొని వక్ఫ్ అమెండ్మెంట్ బిల్ 2024 రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సన్నావుల్లా ఖాన్, మౌలానా ఖైరుద్దీన్ సూఫీ,షాబాజ్ ఖాన్, మహ్మద్ అతీగతీ, మహబూబ్ అలీ, మహ్మద్ షకీల్, మహ్మద్ అఫ్జల్, మహ్మద్ కలీముద్దీన్, గులాం నసీర్,ముశ్తాఖ్, మాజిద్ తదితరులు పాల్గొన్నారు.

నిమజ్జన కార్యక్రమాలు సద్వినియోగించుకోవాలి





- ఏఎంహెచ్ఓ డాక్టర్ హేమలత

నవతెలంగాణ-అంబర్‌పేట

జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో అంబర్‌పేట నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన నిమజ్జన కార్యక్రమాన్ని స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఏఎంహెచ్‌ఓ డాక్టర్ హేమలత అన్నారు. ఆదివారం అంబర్‌పేట డివిజన్ పరిధిలోని అలికేఫ్ ఏరియాలో ఏర్పాటు చేసిన నిమజ్జనం కార్యక్రమం అక్కడ కావాల్సిన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసి వాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిమజ్జనం వస్తున్న గణనాథులకు వాహనాల పార్కింగ్, మంచినీటి సౌకర్యం, మొబైల్ టాయిలెట్ ఏర్పాటు చేశామని ట్యాంక్ బండ్ దగ్గర కాకుండా ఇక్కడ కూడా అన్ని రకాల ఏర్పాటు చేశామని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

19 నుంచి మాదిగల మేలుకొలుపు యాత్ర

- డాక్టర్ పిడమర్తి రవి

నవతెలంగాణ-బంజారాహిల్స్



తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ జిల్లాల వారీగా చేయాలనే ప్రధాన డిమాండ్‌తో ఈ నెల19 నుంచి హైదరాబాద్ సాయి నగర్ నుంచి మాదిగల మేలు కొలుపు యాత్ర ఉంటుందని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. ఆదివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఏ జిల్లాలో ఎస్సీ జనాభా ఎంత ఉందో వారి జనాభా దామాషా ప్రకారం ఆ జిల్లాల వారీగా రిజర్వేషన్ ఫలాలు అందాలని ఈ ప్రతిపాదనను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిపాదించారని ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జిల్లాల వారీగా వర్గీకరణ చేసే అవకాశం ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రకారం.. తెలంగాణ రాష్ట్రంలోనూ జిల్లాల వారీగా వర్గీకరణ చేపట్టి రానున్న విద్యా ఉద్యోగ రంగాలలో వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రభుత్వం నియామకాలు చేపట్టబోయే డీఎస్సీ, గ్రూప్ 1, గ్రూప్ 2 మొదలగు ప్రభుత్వ ఉద్యోగాలలో ఎస్సీ వర్గీకరణ అనుగుణంగా జనపదామాస ప్రకారం ఎవరి రిజర్వేషన్లు ఎంతనో ఆ కులానికి అంత రిజర్వేషన్లు జిల్లాల వారీగా కల్పించాలని విజ్ఞప్తి చేశారు. 19న ప్రారంభమై తెలంగాణలోని అన్ని జిల్లాలలో మేలుకొలుపు యాత్ర జరిగి సెప్టెంబర్ 30న భువనగిరిలో ముగుస్తుందన్నారు. మాదిగలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద కులమైన మాదిగలకు ఒక్క మంత్రి పదవి కూడా ఇవ్వకపోవడం చాలా బాధాకరమైన విషయమని ఇప్పుడు జరిగే మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలని మాదిగ రాజకీయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఒకలగడ్డ చంద్రశేఖర్ మాదిగ శక్తి రాష్ట్ర అధ్యక్షులు సురేందర్ సన్నీ డిమాండ్ చేశారు. మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఉద్యమ నేత పిడమర్తి రవికి ఎమ్మెల్సీ ఇవ్వాలనీ బుద్దాల బాబురావు, కనకం వంశీలు ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో అధిక జనాభా గల మాదిగలకు ఒక ఎమ్మెల్సీ ఇవ్వాలని గజ్వేల్ మల్లికార్జున్, మైసా ఉపేందర్ నేషనల్, దళిత సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు బూదాల బాబురావు, తెలంగాణ దళిత సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కనకం వంశీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దళిత దండు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్రమళ్ళ మొగులయ్య, బీఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్, మాదిగ యూత్ రాష్ట్ర అధ్యక్షులు నక్క మహేష్, మాదిగ జేఏసీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు జెర్రీపోతుల సాయి,నాయకులు మధుకర్ దేవరకొండ నరేష్,జోగు గణేష్,రేవంత్,రాజు తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో ఎకో ఫ్రెండ్లీ మట్టి గణనాథుడు

నవతెలంగాణ-బంజారాహిల్స్



హైదరాబాద్‌లని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ ఆవరణలో ఏర్పాటు చేసిన మండపంలో ఎకో ఫ్రెండ్లీ మట్టి గణపతికి ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్య క్రమానికి అధ్యక్షులు ఎల్.వేణుగోపాల నాయుడు, సంయుక్త కార్యదర్శి చిలుకూరి హరి ప్రసాద్, ఈసీ సభ్యులు బాపురావు, టీ. శ్రీనివాస్ సహా ప్రెస్ క్లబ్ సభ్యులు పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకుడిని పూజించాలన్నారు.

భక్తి శ్రద్ధలతో గణనాథుడికి ప్రత్యేక పూజలు



గణపతి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్



అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గోపీనాథ్



బేగంపేట



వెంకటగిరిలో ఘనంగా వినాయక పూజలు

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ శాసనసభ్యులు బీఆర్ఎస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపీనాథ్ వెంగళరావునగర్ డివిజన్, వెంగళరావు నగర్‌లో బీఆర్ఎస్ నాయకులు నర్సింగ్ రావు ఏర్పాటు చేసిన గణపతి మండపానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రత్యేక పూజలో శనివారం పాలొన్నారు. ఈ కార్యక్రమంలో వెంగళరావునగర్ డివిజన్ కార్పొరేటర్ దేదీప్యరావు, అభిమన్యు, రాజేశ్వర్, శ్యామ్ కుమార్, గంగాధర్, సారంగరావు, అంబటి రామకృష్ణ, విజయ్ ముదిరాజ్, వేణుగోపాల్, పూజారి బాలరాజు, పవన్ ముదిరాజ్, ప్రసాద్ శర్మ, కోడే సాంబశివరావు, సుశీల్ కుమార్, కుమార్ నాయక్, రాజు రజక, ఉప్పలయ్య, డివిజన్ స్థాయి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

జూబ్లీహిల్స్ శాసనసభ్యులు బీఆర్ఎస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపినాథ్, శ్రీ నగర్ కాలనీ డివిజన్‌లోని, జయప్రకాశ్ నగర్‌లో శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణపతి మండపం వద్ద ఆదివారం ముఖ్య అతిథిగా పాల్గొని అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీనగర్ కాలనీ డివిజన్ ప్రెసిడెంట్ అప్పు ఖాన్, మధు యాదవ్, నాగేశ్వరావు, మారుతీ, అవినాష్, జహీర్, ఖలీం, సత్తన్న, బనార్జీ, పాపన్న, బిక్షగపతి, సిర్ష భార్గవి నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక పూజాలు

జూబ్లీహిల్స్ శాసభ సభ్యులు బీఆర్ఎస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపీనాథ్, శనివారం వినాయక చవితి సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహం వద్ద, కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వెంకటగిరిలో ఘనంగా వినాయక పూజలు

వెంకటగిరి యూత్, డెవలప్మెంట్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో మొదటిరోజు పూజా కార్యక్రమంతో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు ప్రారంభించడం జరిగింది. గత 29 సంవత్సరాలుగా ఈ ఉత్సవాలను కమిటీ ఘనంగా నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కమిటీ సభ్యులు పులి రామ్ (అసోసియేషన్ అధ్యక్షుడు), బరిగేల జ్ఞానేశ్వర్ (ఉపాధ్యక్షులు), లక్ష్మణ్ రెడ్డి (ఉపాధ్యక్షులు), బడుగు సతీష్ (ప్రధాన కార్యదర్శి) , రవికుమార్ గౌడ్ (కార్యదర్శి) కమిటీ సభ్యులు పొన్నాల శ్రీనివాసరావు, కొండా శ్రీనివాస్, ఎన్.సందీప్, హరికిషన్, సర్వేశ్వర్, నీలేశ్వర్, రాజు, గోపి తదితరులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

బేగంపేట

ఖైరతాబాద్ గణనాథుని దర్శించుకున్న సనత్ నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కోట నీలిమ ఆదివారం ఆమె గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో విశాల్ సుదాం, ఇతర సీనియర్ కాంగ్రెస్ నాయకులు అందరూ పాల్గొన్నారు.

అంబర్‌పేట

సికింద్రాబాద్ గణపతి ఆలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన టీమిండియా ఫీల్డింగ్ కోచ్ దిలీప్ మాజీ చైర్మెన్ వొదెల సత్యనారాయణ, ఆలయ కమిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాగ్ అంబర్‌పేటలో..

జై గణేశ భక్త సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంగిని బాలరాజ్ ఆధ్వర్యంలో బాగ్ అంబర్‌పేట డివిజన్ పరిధిలోని శివం రోడ్‌లో ఉచిత మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జై గణేష్ భక్తి సమితి వ్యవస్థాపక అధ్యక్షులు జైన్ కుమార్ విశ్వకర్మ, సభ్యులు అనిల్, ప్రేమ్, మురళి, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

నరేంద్ర నగర్‌లో..

అంబర్‌పేట డివిజన్ పరిధిలోని నరేంద్ర నగర్‌లో ఏర్పాటు చేసిన గణపతి పూజ వేడుకలో పాల్గొన్న కార్పొ రేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్, నాయకులు మల్లేష్ యాదవ్, గణపతి మండపాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

సుల్తాన్‌బజార్

సనాతన ధర్మం విశిష్టతను ప్రపంచం గుర్తించి మొగ్గు చూపుతున్నారని మల్కాజిగిరి లోక్‌సభ సభ్యుడు ఈటల రాజేందర్ అన్నారు. వినాయక చవితి పురస్కరించుకొని సిద్ధి అంబర్ బజార్‌లోని భాగ్య నగర్ గణేష్ ఉత్సవ సమితి కార్యాలయంలో జరిగిన పూజ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నేటి యువత పాశ్చాత్య సంస్కృతికి బానిసలై సనాతన సంస్కృతిని కాలరాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం భాగ్య నగర్ గణేష్ ఉత్సవ సమితి కార్యదర్శి రావినూతల శశిధర్ మాట్లాడుతూ.. హిందువులలో ఐక్యతను తెచ్చేందుకు సామూహిక వినాయక నిమజ్జనం ప్రారంభమైందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొండా విశ్వర్ రెడ్డి, ఆర్మూర్ శాసన సభ్యుడురాకేష్ రెడ్డి, భాగ్య నగర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు రాఘవ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజ్ వర్ధన్ రెడ్డి, ఉపాధ్యక్షుడు మెట్టు వైకుంఠం, కార్యదర్శి మ హేందర్, కోశాధ్యక్షుడు శ్రీ రామ్ వ్యాస్, యమన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-ధూల్‌పేట్

పాతబస్తీ జంగమ్మెట్ బీఆర్ అంబేద్కర్ నగర్ బస్తీ లో గణేష్ ప్రతిష్టన ప్రత్యేక పూజా కార్యక్రమంలో నాయకులు జి శివకుమార్, జి ఈశ్వర్, బోయిని విజయకుమార్, యూత్ నాయకులు తదితరులు..



గణపతి పూజ కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ అంబర్‌పేట డివిజన్ అధ్యక్షులు సిద్దార్థ ముదిరాజ్ తదితర నాయకులు

నవతెలంగాణ-అంబర్‌పేట



అంబర్‌పేట



బాగ్ అంబర్‌పేటలో



భాగ్య నగర్ గణేష్ ఉత్సవ సమితిలో వినాయక చవితి పూజలు



ధూల్‌పేటలో

13
నవతెలంగాణ
సమస్త తెలుగు దినపత్రిక
హైదరాబాద్
HMDA
సోమవారం | సెప్టెంబర్ 09, 2024 | www.navatelangana.com

యాదవులు, ముదిరాజులను మోసం చేసిన కాంగ్రెస్

● ప్రజా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్రంలో బీసీ జనాభాలో సగ భాగానికి పైగా ఉన్న యాదవులు, ముదిరాజ్ సామాజిక వర్గాలని కాంగ్రెస్ పార్టీ రాజకీయంగా అణచి వేసిస్తుందని ప్రజా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ అన్నారు. బీసీల్లో అధిక జనాభా గల ఈ సామాజిక వర్గాలకు ఒక్క మంత్రి పదవి కూడా లేకపోవడం కించపర్చడమే అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా యాదవులకు మంత్రి పదవి ఉండేదని గుర్తు చేశారు. ప్రత్యేక తెలంగాణలో నామినేటెడ్ పదవులు, కాంగ్రెస్ పార్టీ పదవుల్లో యాదవులు, ముదిరాజులకు సముచిత స్థానం దక్కడం లేదన్నారు. క్యాబినెట్ విస్తరణ చేస్తే యాదవ, ముదిరాజ్ సామాజిక వర్గాల వారికి మంత్రి పదవులు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీని డిమాండ్ చేశారు. బీసీ కుల గణన చేపట్టిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలనీ, లేని పక్షంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ఖాతం అవుతుందన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ హామీని కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు.

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ-సిటీబ్యూరో

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న సీవో అండ్ ఏపీ ఉద్యోగుల నూతన రాష్ట్ర కార్యవర్గం ఆదివారం నాంపల్లిలోని టీఎన్జీవో భవన్‌లో ఫౌండర్ ప్రెసిడెంట్ తెలంగాణ కాంట్రాక్ట్ అండ్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంఘం జగన్నాథం ప్రవీణ్ ఆధ్వర్యంలో జరిగింది. రాష్ట్ర అధ్యక్షులుగా మురహరి విజయకుమార్, ప్రధాన కార్యదర్శిగా జె.గిరిగౌడ్, కోశాధికారిగా జీడీఆర్.పట్నాయక్, రాష్ట్ర కో-ఆర్డినేటర్‌గా టి.రఘు, వైస్ ప్రెసిడెంట్‌లుగా రామకృష్ణ, వెంకటేష్, సుధీర్ రెడ్డి, గురు చరణ్ సింగ్ ఎన్నికయ్యారు. అన్ని జిల్లాలకు ప్రాతినిధ్యం ఇస్తూ.. రాష్ట్ర నూతన సంఘం ఏర్పడిందని, రాష్ట్ర సీవో అండ్ ఏపీ సమస్యలు ఈ నూతన రాష్ట్ర కార్యవర్గం పరిష్కరించాలని ఈ సందర్భంగా ఉద్యోగులు కోరారు.

మట్టి గణపతిని పూజిద్దాం- పర్యావరణాన్ని పరిరక్షిద్దాం



నవతెలంగాణ-సిటీబ్యూరో

గణేష్ చతుర్థి సందర్భంగా జిల్లా విద్యాశాకాధికారిని ఆర్. రోహిణి ఆదేశాలు మేరకు జిల్లా సైన్స్ అధికారి సి. ధర్మేందర్ రావ్ రాష్ట్ర ఎన్‌జీసీసీ ప్రాజెక్టు ఆఫీసర్ రాజ్ శేఖర్ సహకారంతో జిల్లాలోని 9 ప్రభుత్వ, ప్రయివేట్ హై స్కూల్స్ విద్యార్థుల చేత మట్టి వినాయక ప్రతిమలను తయారు చేయించారు. సి. ధర్మేందర్ రావ్ మాట్లాడుతూ విద్యార్థులచే మట్టి విగ్రహాలు తయారు చేయించడం వలన పర్యావరణ ప్రాముఖ్యత విద్యార్థులలో కలుగుతుందని తెలిపారు. వినాయక విగ్రహాలను ప్లాస్టర్ అఫ్ ప్యారీస్‌తో తయారు చేయడంతో సముద్రం, జీవులను నీటి వనరులను తీవ్రంగా కలుషితం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో నగరంలోని జీబీహెచ్ఎస్ సుల్తాన్ షాహీ, నృపతుంగ హై స్కూల్, జానా భారతి మోడల్ హై స్కూల్, విజ్ఞాన మోడల్ హై స్కూల్, నైటింగ్ హెూమ్ ముషీరాబాద్, ఎస్సీ బాలికల హాస్టల్ కవాడిగూడ, భారతీయ విద్యా భవన్ అంబర్‌పేట్, కేశవ్ మెమోరియల్ హై స్కూల్, సెయింట్ ఆంథోనీ హై స్కూల్‌కు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులను ప్రోత్సహించిన ప్రధానోపాధ్యాయులకు, గైడ్ టీచర్స్‌కు డీఎస్‌వో ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం డీఎస్‌వో ధర్మేందర్ రావ్, రాష్ట్ర ఎన్‌జీసీసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ రాజశేఖర్‌తో కలిసి విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు .

ఓవైసీ ఫాతిమా కాలేజీని ఎప్పుడు కూలుస్తారు..?

● కూల్చేస్తేనే సీఎం రేవంత్‌రెడ్డి హీరో.. లేదంటే జీరోనే..

● నోటీసులిచ్చి ఆలస్యమెందుకు

: గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఓవైసీ ఫాతిమా కాలేజీని కూల్చేస్తేనే సీఎం హీరో అవుతారనీ, లేదంటే రేవంత్‌రెడ్డి జీరోనే అని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. నోటీసులిచ్చి ఇప్పటి వరకు ఎందుకు కూల్చలేదని ప్రజలు అడుగుతున్నారనీ, ఈ కాలేజీని ఎప్పుడు కూలుస్తారనీ, ఆలస్యమెందుకు అవుతుందని సీఎం రేవంత్‌రెడ్డి, హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను ప్రశ్నించారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎంఐఎంతో కాంప్రమైజ్ చేసుకున్నారా..? లేక ఓవైసీకి భయపడ్డారా..? అని ప్రశ్నించారు. ఓవైసీ సోదరులు లవ్ జిహాద్‌ని ఏర్పాటు చేసి హైదరాబాద్‌లో కబ్జాలకు పాల్పడ్డారని ఆరోపించారు. వీరు కొంతమంది ప్రభుత్వం ప్రోద్భలంతో ప్రజల భూములు, ప్రభుత్వ భూములను కబ్జా చేశారని తెలిపారు. హైడ్రా కాదు, హై డ్రామా అని ప్రజలు అంటున్నారని తెలిపారు. బోరబండలో సున్నం చెరువు పేదల కట్టడాలను కూల్చడానికి పెద్ద పెద్ద జేసీబీలు దొరుకుతాయి కానీ.. ఫాతిమా కాలేజీని కూల్చడానికి జేసీబీలు ఎందుకు దొరకడం లేదని ప్రశ్నించారు.

IN THE COURT OF JUNIOR CIVIL JUDGE CUM XIV ADDI. M.M. AT HAYATHNAGER, RR DISTRICT
I.A.NO. 500 OF 2024
IN
O.S.NO. 174 OF 2016

Between
Sri. Syed. Waheed Lateef & Others
.....Petitioners/Respondents
Represented by GPA Holder Sri. Mohammed Waseem
And
Smt. M. Saubhagya W/o. M. Yadaiah
..Respondents/Plaintiff

To,
Smt. M. Soubhagya, W/o M. Yadaiah Plot # 105, Srinagar Colony, Nalgonda - 508001 Telangana

NOTICE TO APPEAR BEFORE THE COURT

You are hereby notified that; the Hon'ble Court has directed you to appear personally or through authorized representative or Attorney before this Hon'ble Court on 19/09/2024 at 10:30AM

Failure to appear on the specified date and time may result in decision made in your absence.

BY THE ORDER OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE CUM XIV ADDL. M.M. AT HAY-ATHNAGAR - RANGA REDDY DISTRICT - TELANAGANA

Shaik Saifullah
Advocate
16-2-867/5, Akberbagh, Sayeedabad, Hyderabad
Ph: +919246372248
+918179385666

ముజీబ్ ఆధ్వర్యంలో 'ఎంఎన్‌జే' ఆస్పత్రిలో అన్నదానం



నవతెలంగాణ-సిటీబ్యూరో

అసద్ అన్వార్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, టీఎన్జీవోస్ కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని(ముజీబ్) ఆధ్వర్యంలో శనివారం మెహిది నవాబ్ జంగ్ క్యాన్సర్ ఆస్పత్రిలో 600 నిరుపేద రోగుల సహాయకులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీఎన్జీవోస్ యూనియన్ రంగారెడ్డి అధ్యక్షులు కె. లక్ష్మణ్, కేంద్ర సంఘం క్రీడా కార్యదర్శి బోలిగిద్ద శంకర్ విచ్చేసి రోగుల సహాయకులకు అన్నం వడ్డించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ కె.ఆర్.రాజ్ కుమార్, పబ్లిసిటీ కార్యదర్శి వైదిక్ శాస్త్ర, శ్రీధర్ నాయుడు, ముభీమ్ ఖురేషి, ఏపీఆర్వో ముహమ్మద్ వహీద్, ఆస్పత్రి సభ్యులు శేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి కె.లక్ష్మణ్ మాట్లాడుతూ వివిధ జిల్లాలు, ప్రాంతాల నుంచి వచ్చే రోగుల సహాయకులకు అన్నదాన కార్యక్రమం చేయడం ముజీబ్‌కు దేవుడిచ్చిన గొప్ప వరం అని, ఇలాంటి మంచి కార్యక్రమంలో తాను పాల్పంచుకున్నందుకు ఎంతో ఆనందంగా కలుగుతుందని తెలిపారు.

IN THE COURT OF JUNIOR CIVIL JUDGE CUM XIV ADDI. M.M. AT HAYATHNAGER, RR DISTRICT
I.A.NO. 499 OF 2024
IN
O.S.NO. 174 OF 2016

Between
Sri. Syed. Waheed Lateef & Others
Represented by GPA Holder Sri. Mohammed Waseem
..Petitioners/Respondents
And
Smt. M. Saubhagya W/o. M. Yadaiah
....Respondents/Plaintiff

To,
Smt. M. Soubhagya, W/o M. Yadaiah Plot # 105, Srinagar Colony, Nalgonda - 508001 Telangana

NOTICE TO APPEAR BEFORE THE COURT

You are hereby notified that; the Hon'ble Court has directed you to appear personally or through authorized representative or Attorney before this Hon'ble Court on 19/09/2024 at 10:30AM

Failure to appear on the specified date and time may result in decision made in your absence.

BY THE ORDER OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE CUM XIV ADDL. M.M. AT HAY-ATHNAGAR - RANGA REDDY DISTRICT - TELANAGANA

Shaik Saifullah
Advocate
16-2-867/5, Akberbagh, Sayeedabad, Hyderabad
Ph: +919246372248
+918179385666

IN THE COURT OF THE HON'BLE IXth JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT HYDERABAD
O. S. No: 3479/2022

Between :
State Bank of India
...Plaintiff
AND
K Gopal Reddy
...Defendant

To,
K Gopal Reddy S/o K Raghav Reddy Aged 52 years, Occ: Employee, R/o H. No 1-5-15/1, NR Church Babu Complex, Chaitanyapuri, Hyderabad 500060

NOTICE

Take notice that the plaintiff bank filed the above suit for recovery of amount against the defendant and the said suit is stands posted for your appearance on 11.09.2024. Hence your are hereby directed to appear before the said court on 11.09.2024 at 10.30 AM personally or through an advocate failing which the matter will be heard in your absence.

// By order of the Court //
B. Sriram Kartik, S Kishore, Advocates,
Plot No.22,Sri Sai Nagar Colony, Road No.4, GSI Post, Hyderabad-500068.

IN THE COURT OF THE HON'BLE XII ADDL CHIEF JUDGE CITY CIVIL COURTS: AT:SECUNDERABAD
O.S. No. 109 of 2024

Between:
Paras Gandhi & others
...Plaintiffs
And
Tahsildhar Secunderabad Mandal & All Concerned
...Defendants

To,
2) ALL CONCERNED

Please take NOTICE that the above named plaintiffs has filed the above Suit for DECLARATION to declare them as Legal Heirs of Late Poonam Chand Gandhi and Late Roshan Devi Gandhi and to declare the plaintiffs are successors and entitle to succeed the respective Suit Schedule properties before the Hon'ble XII Addl Chief Judge, City Civil Courts at Secunderabad.

Therefore the General Public are hereby informed that if any person or persons have any objection or interest should appear & file the same before the above said Hon'ble Court on 29/10/2024 at 10:30 Am through counsel or in person failing which the said Suit will be decided on merits.

(By Order)
Hon'ble Judge XII Addl Chief Judge, City Civil Courts at Secunderabad
M/s K.VEDHAMBER REDDY ADVOCATES
Flat No.202, Silverline Apts Vivekanandapuram, Sainikpuri, Secunderabad

నేడు సిటీ సీపీగా ఆనంద్ బాధ్యతలు స్వీకరణ



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ కమిషనర్ ఆఫ్ పోలీస్‌గా నేడు సీవీ.ఆనంద్ పదవీ బాధ్యతలు చేపట్టనున్నారు. ఉదయం 10 గంటలకు బంజారా హిల్స్‌లోని టీజీ ఐసీసీసీ బిల్డింగ్‌లో బాధ్యతలు స్వీకరించనున్నారు.



భగత్ సింగ్ నవ యువత హేమావతి నగర్ ఎర్రగడ్డ ప్రాంతంలో వినాయక మండపం దగ్గర డ్రగ్స్ను నిర్మూలిద్దాం సమాజాన్ని మేలుకొలుపుదాం కళాయాత్ర ప్రజానాట్యమండలి కళాకారుల ఆటపాట

-నవతెలంగాణ, సిటీ డెస్క్

ప్రగతి నగర్‌లో వీధికుక్కల స్వైర విహారం

నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా దమ్మాయి గూడ మున్సిపాలిటీ పరిధిలోని ప్రగతినగర్‌లో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. పదుల సంఖ్యలో రోడ్డు మీద నడుస్తున్న వారిని కరుస్తున్నాయనీ, ముఖ్యంగా చిన్న పిల్లలు బాగా భయపడుతున్నారని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయమై దమ్మాయిగూడ వీఆర్‌ఓ తోపాటు డాగ్స్ విభాగం సూపర్‌వైజర్‌కి ఎన్ని సార్లు ఫోన్ చేసినా పెద్దగా ఉపయోగం లేదని స్థానికులు వాపోతున్నారు. చాలా వీధి కుక్కలకు ఆపరేషన్ చేయించామని అధికారుల చెబుతున్నా.. కుక్కలు మాత్రం కరవడం, ఇబ్బందులు పెట్టడం మానడం లేదని చెబుతున్నారు. చిన్న చిన్న కుక్క పిల్లలు రోడ్ల మీద కనిపిస్తున్నాయనీ, దీనికి కారణమేంటో అధికారులే చెప్పాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. కుక్కల సంతతి పెరగకుండా ఆపరేషన్ చేయించడానికి దమ్మయిగూడ మున్సిపాల్టీ బ్లాక్రాస్ సొసైటీతో ఒప్పందం కుదుర్చుకున్నా పెద్దగా ఉపయోగం లేదన్నారు.

చాలా కుక్కలు వాహనాల కింద, ఖాళీగా ఉన్న ఫ్లాట్స్‌లో పిల్లల్ని పెడుతూ.. అటు వైపుగా వెళ్తున్న వారిని కరవడానికి మీదకి ఎగబడుతున్నాయని స్థానికులు భయందోళన చెందుతున్నరు. వీధి కుక్కలను నియంత్రించాల్సిన అధికారులు నిమ్మకి నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారనీ, ఫోన్ చేసినా పట్టించుకోవడం లేదనీ, ఈ కుక్కల బారి నుంచి తమని కాపాడాలని కాలనీవాసులు కోరుతున్నారు.

నాట్యంలో నృత్య రూపకల్పనకు అవగాహన ముఖ్యం

నవతెలంగాణ-కల్చరల్

శాస్త్రీయ నాట్యం లో నృత్య రూపకల్పన పై పరిపూర్ణ అవగాహన ముఖ్యమని అలా ఉంటేనే నాట్యం రక్తి కడుతుందనీ ప్రముఖ నాట్య గురువు డాక్టర్ భాగవతుల సేతురామ్ అన్నారు. కృష్ణ దేవరాయ తెలుగుభాషా నిలయంలోని సమావేశ మందిరంలో భాగవతుల సేతురాం నా నాట్య ప్రస్థానంలో నృత్య రూపకల్పన అంశం పై ప్రదర్శనా సహిత సోదాహరణంగా ప్రసంగించారు. తాను నృత్య రూపకల్పన నృత్యంతో మేళవిం పు చేసుకునే విధానం వివరించారు. అభిన య దర్పణ ఆర్ట్స్ అకాడమీ నిర్వహణలో జరిగిన కార్యక్రమంలో అతిథులు గా నాట్య గురువులు ప్రసన్న రాణీ యశోద ఠాకూర్ నిర్మల ప్రభాకర్ పాల్గొన్నారు వోలేటి రేఖ పర్యవేక్షణ చేయగా సంస్థ డైరెక్టర్ వోలేటి రంగ మణి స్వాగతం పలికారు



IN THE COURT OF THE 1 ADDL JUNIOR CIVIL JUDGE, RANGA REDDY,DISTRICT: AT: RAJENDERNAGAR
I. A. No.359 OF 2022
IN
O. S. No. 445 OF 2009

Between:-
Mr.Rashed. Ali Khan & Others
Pet/Proposed Defendants
AND
Jitender Kumar Gupta & Others
...Res/Plaintiffs/Defendants

NOTICE TO RESPONDENT NO. 6 TO 7

To,
1. Jitender Kumar Gupta S/o. late. Bal Kishan Gupta Aged 47 years Occ: Business
2. Navneet Kumar Gupta S/o. late. Bal Kishan Gupta Aged 42 yers occ: Business Both are R/o.H.No. 6-1-249/2, Rond No. 1. Banjara Hills, Hyderabad.
3.Smt. Vikarunnisa W/o. Abdul Mateen Khan Aged about 57 years Occ: House hold
4. Abdul Moid Khan Sto. Abdul Mateen Khan Aged 33 years Oce: Business
5. Abdul Moiz Khan S/o. S/o. Abdul Mateen Khan Aged 23 years Occ: Business All are Rio.H.No. 10-2-385/3, Vijaynagar Colony Hyd.
6.Mr. Mujeeb Ur Rahaman S/o. Tanzeem Ur Rahaman Aged 38 years Occ: Business R/o H.NO. 12-2-823/C/33, SBI Colony Humayun Nagar Mehdipatnam Hyd. (R-6)
7.Mr. Syed. Haseebuddin S/o. Syed. Raheemuddin Ansari aged 43 years Oce: Business R/o.H.No.22-4-409/10. Hussaini Mohalla Basheerbagh Hyd. (R-7)
8.Mr. Abood Bin Jaffar S/o. Jaffar Bin Salam aged 48 years Occ: Business R/o.H.No. 22-800 Noor Khan Bazar Hyderabad (R-8)
Sirs.

It is hereby informed you that our clients Mr. Rashed Ali Khan & Others have filed IA.No.359 of 2022 in O.S.No.445 of 2009 on the file of I Addl. Junior Civil Judge Rajendernagr R.R.Dist for impleading them as parties to the suit and the said I.A.No. 359 of 2022 is posted to 24/09/2024, for your appearance. So, make it convenient to appear before the said court at about 10.30 A.M without fail., either by person or by pleader.

(ISSUED BY ORDER OF THE COURT)
MUHAMMED RIYAZ PASHA
Advocate
Off: Flat No. 402, 4th Floor, A. N. Square, Pillar No. 214, Beside Bajaj Electronics, Rajendranagar X Road, Upperpally village, R. R. District

IN THE COURT OF THE PRL. JUNIOR CIVIL JUDGE AT WANAPARTHY
I.A NO 64 OF 2024
IN
O.S. No. 23 OF 2016

BETWEEN:
Smt. Pittala Nagalaxmi and another
..Petitioners/Plaintiffs
AND
Kavali Balaiah and others
...Respondents/Defendants.

కోర్టు వారి నోట్

To
6. Mudam Sathyanarayana Reddy S/o M. Janga Reddy Age: 57 years, Occupation: Agriculture R/o H.No.10-21, Shamshabad, R.R District
7. S. Nageswar Reddy S/o S. Rami Reddy Age: 62 years, Occupation: Advocate,R/o H. No. 802 MS1 Old MLA Quatars, Hydarguda Hyd.
8. Smt. Thatagairi Aruna W/o T. Rajasekar Reddy Age: 57 years, Occupation: House Hold R/o H. No. 505 Sai Balaji Tower, Kavuri Hills Madapur, Haydarabad.
9. Smt. Narva Anuradha W/o S. Raghunatha Reddy Age: 61 years, Occupation: House hold R/o Flat No. 204 Sai Balaji Tower Kavuri Hills Madapur, Hydarabad.
10.Smt. E. Aruna Reddy W/o E. Mohan Reddy Age: 63 years, Occupation: House hold R/o Flat No. 201 Sriram Residency Kondapur Hydarabad,
11. Smt. Tadiparthi Sirisha W/o Tadiparthi Sai Charan age: 35 Occ: House Hold R/ o Plot No. 402 Plot No H4, and H5 Pinnacle Metropolis, Pachavathi Colony, Manikonda of Hyderabad Rangareddy 500089.

ఇందుమూలంగా పై వ్యక్తికి తెలియజేయుటం ఏమనగా Petitioners పై కోర్టు లో మరియు పై దావా లో implead petition చేసి ఉన్నారు. అట్టి దావా లో మీకు చాలా సార్లు కోర్టు నుండి నోటీసులు పంపినప్పటికి మీరు ఉద్దేశపూర్వంగా తిరస్కరిస్తున్నారు. కావున ఈ బహిరంగ ప్రకటన ద్వారా సమన్సు/ నోటీసులు పంపబడునది. పై కేసు తేది: 11-09-2024 నాడు వాయిదా వేయబడి ఉన్నది. అట్టి వాయిదా తేది నాడు ఉదయం 10:30 నిమిషాలకు మీరు గాని, మీ అనుమతి పొందిన వ్యక్తి ద్వారా గాని హాజరు కాగలరు మరియు జవాబు వేయగలరు. లేని పక్షంలో పై దావా లో మీకు వ్యతిరేకంగా తీర్పు నిర్ణయించబడుతుంది.

కోర్టు వారి ఉత్తర్వులు

D భారత్ కుమార్
ఎంఏ. మహమూద్
న్యాయవాదులు, వనపర్తి
Ph. 9394022382

IN THE COURT OF HON'BLE JUNIOR CIVIL JUDGE AT : JADCHERLA
I.A.No. 720 OF 2023
IN
O.S. NO. 20 OF 2017

BETWEEN:
S. Srinu
...Petitioner/Plaintiff
And
Sabavath Dasya and others
Respondents/ Defendant No.1 to 18/ Proposed Defendants 19 to 21

NOTICE

To,
M/s. MSN Institute of Medical Sciences Private Limited, Registered office at 8-3- 167/D/16, Kalyan Nagar, Phase-1, Near AG Colony, Hyderabad, Telangana, represented by its Director Dr. Manne Satyanarayana Reddy S/o. Manne Achi Reddy
(Respondent/Proposed D20)
M/s. Prathima Resorts and Restaurants Private Limited, Registered Office at Plot No. C- 13, Industrial Estate, Sanath Nagar, Hyderabad represented by its Executive D.Shashidhar Reddy S/o. Harisudhar Reddy.
(Respondent/Proposed D21)

Take notice that the Petitioner/Plaintiff herein filed the above IA and suit for partition of suit schedule properties and to implead you both in the above I.A. as Defendants **No.20** and **21.** Earlier notices sent to you were not served and returned as unserved. So the above I.A. and suit is posted to **20.09.2024** for your appearance. So be present either personally or through an advocate on the above date before the above said Hon'ble Court, at **10.30 AM.**, failing which the matter will be determined in your absence by way of ex-parte.

(BY ORDER OF THE COURT)
B. PURUSHOTHAM RAO
B.A, LL.B.,
ADVOCATE
#5-2, Old Bazar, Stn. JADCHERLA Dist. Mahabubnagar-509 301
Cell: 9440981076

విదేశాల్లో తెలుగు వారు భాషా సంస్కృతులు పరిరక్షణకు కృషి చేస్తున్నారు



నవతెలంగాణ- కల్చరల్


విదేశాల్లో వేరు వేరు కారణాల రీత్యా స్థిరపడినప్పటికీ వారు తెలుగు భాషా సంస్కృతుల పరిరక్షణకు వారి ప్రాంతాలలో కృషి చేస్తున్నారని ప్రముఖ నటుడు సుమన్ అన్నారు. రవీంద్ర భారతి సమావేశ మందిరంలో ఘంటసాల ఆర్ట్స్ అకాడమీ నిర్వహణలో ఇటీవల ఆంధ్రపదేశ్ అమెరికన్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడిగా ఎంపిక ఇన గిరీష్ ఇయ్యపు (అమెరికా) దంపతులకు ఆత్మీయ సత్కారం చేశారు. తూర్పు సంపూర్ణ కాశీ పీఠం అధిపతి వరసిద్ధి వర ప్రసాద్ శుభాభినందనలు గిరీష్ దంపతులకు తెలుపగా ముఖ్య అతిథిగా సుమన్ పాల్గొని మాట్లాడుతూ.. అమెరికా లో తెలుగు వారికి మూడు నాలుగు సంఘాలు వున్నాయని వారంతా తెలుగు ప్రాంతాలలో అవసరం వున్న సమయం లో సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని అన్నార.ు గిరీష్ అయన పదవీ కాలం లో సాహిత్య సమాజిక సాంస్కృతిక కార్యక్రమాలుకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. వేదికపై నటుడు శివారెడ్డి ఘజల్ గాయకుడు శ్రీనివాస్ వంశీ రామరాజు తదితరులు తమ అభినందనలు తెలిపారు. తొలుత ప్రముఖ గాయకుడు శరత్ చంద్ర స్వర సారథ్యంలో వర ప్రసాద్, తదితర వర్ధమాన గాయనీ గాయకులు ఘంటసాల సోలో యుగళ గీతాలు మధురంగా ఆలపించారు. కార్యక్రమం శివ రమ్య ధరణీ ప్రగడ సమన్వయం చేయగా నారాయణ విజయ్ శ్రీరాం పర్యవేక్షణ చేశారు. తులసి రాం వ్యాఖ్యానం సందర్భోచితంగా ఉంది.

మద్యం మత్తులో యువకుడు హల్ చల్

● విద్యుత్ స్తంభం పైకి ఎక్కి చనిపోతానంటూ బెదిరింపు

● రంగంలోకి దిగిన ఫైరింగ్, పోలీస్ శాఖ సిబ్బంది

● ఎట్టకేలకు కిందికి దింపి, చికిత్స నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలింపు



నవతెలంగాణ - జవహర్ నగర్

మద్యం మత్తులో వెంకటేష్ అనే యువకుడు విద్యుత్ స్తంభం పైకి ఎక్కి చనిపోతాను అంటూ బెదిరింపులకు పాల్పడిన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వికలాంగుల కాలనీలో నివాసం ఉంటున్న వెంకటేష్ అనే వ్యక్తి ఇంటిదగ్గర చిన్న గొడవ కారణంగా, మద్యం మత్తులో చెన్నాపురంలో కరెంటు స్తంభం పైకి ఎక్కి కరెంటు వైర్లు పట్టుకొని చనిపోతానంటూ హంగామా చేశాడు. విద్యుత్ స్తంభం ఎక్కుతుండడం గమనించిన స్థానికులు వెంటనే విద్యుత్ నిలిపి వేయించారు. కరెంటు స్తంభం పై నిలబడి నాకు డబ్బులు కావాలని హంగామా చేశాడు కింద ఉన్నవారు ఎంతమంది పిలిచిన కిందికి రాకుండా హడావిడి చేయడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే సంఘటన స్థలానికి జవహర్ నగర్ సిఐ నాగరాజు పోలీస్ బృందంతో సంఘటన స్థలానికి చేరుకున్నారు. కరెంట్ స్తంభం ఎక్కిన అతన్ని దించడానికి పోలీసులు చాలా ప్రయత్నం చేసినప్పటికీ చివరికి ఫైరింగ్ సిబ్బంది సహాయంతో కిందికి దించారు. దీనితో అతను ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నాడు. వెంకటేష్ అనే వ్యక్తి ఇలా బెదిరించడం ఇది నాలుగవ సారి అని సిఐ నాగరాజు తెలిపారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు, చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.

హైదరాబాద్‌లో పలు చోట్ల భారీ వర్షం

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్‌లో మళ్లీ వర్షం మొదలైంది. గ్రేటర్‌లోని పలు ప్రాంతాల్లో ఆదివారం ఏకధాటిగా వర్షం కురిసింది. ఈ భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. రోడ్లపై వరద నీరు నిలిచిపోవడంతో.. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పలు చోట్ల భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. భారీ వర్షాలు కురుస్తాయనే వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో డీఆర్ఎఫ్, జీహెచ్ఎంసీ సిబ్బంది అప్రమత్తమైంది. బోరబండ, అమీర్‌పేట, ఎస్ఆర్‌నగర్, జూబ్లీహిల్స్, మాదాపూర్, బంజారాహిల్స్, పంజాగుట్ట, ఖైరతాబాద్, మణికొండ, ఫిలింనగర్, కొండాపూర్, హైటెక్‌సిటీ, యూసఫ్‌గూడ, కూకట్‌పల్లి, దిల్‌సుఖ్‌నగర్, బీఎన్‌రెడ్డి, హయత్‌నగర్, మోహిదీపట్నం, ఎల్బీనగర్‌తోపాటు పలు ప్రాంతాల్లో వాన దంచి కొట్టింది. భారీ వర్షం పడటంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం



నవతెలంగాణ-ముషీరాబాద్

హైదరాబాద్ నగరంలో వివిధ ప్రాంతాలలో రోడ్ల పక్కన ఫుట్ పాత్ మీదనే జీవనం సాగిస్తున్న అనాథలు, నిరాశ్రయుల కు స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో 260వ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదానంలో ప్రెసిడెంట్ వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ. పావని, సభ్యులు అఖిల్, ఎం. విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలీ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల ప్రదానం



నవతెలంగాణ-అంబర్‌పేట

అంబర్‌పేట నియోజకవర్గం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో 2023-24 విద్యాసంవత్సరంలో పది, ఇంటర్, డిగ్రీలలో మంచి ప్రతిభ కనబర్చి ఉత్తీర్ణులైన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను ప్రధానం చేయనున్నట్లు సంఘం అధ్యక్షుడు వర్కాల కృష్ణ తెలిపారు. ఆదివారం కార్యాలయంలో సంఘం ప్రధాన కార్యదర్శి చిలుక శివకుమార్, కోశాధికారి బి.అశోక్, ప్రధాన సలహాదారుడు డా.పుట్ట పాండురంగయ్య, ఉపాధ్యక్షుడు గంగిశెట్టి సత్తయ్యలతో కలిసి మాట్లాడారు. గత విద్యాసంవత్సరం ఉత్తీర్ణులైన వారు ఈ నెల 10వ తేదీ నుంచి 25వ తేదీలోపు తమ దరఖాస్తులను శివంరోడ్డులోని న్యూ ఆజాం కాంప్లెక్స్‌లో గల సంఘం కార్యాలయంలో సమర్పించాలన్నారు.దరఖాస్తుతో పాటు విద్యార్థి కులం, ఆధార్, మార్కుల మెమో, పాస్పోర్ట్ సైజ్ ఫోటోను జతపరచాలని చెప్పారు. వివరాలకు నంబర్లు 9391396698, 63038929700 సంప్రదించాలని తెలిపారు.

నమ్మకమైన వ్యాపారం నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలి

- ఎమ్మెల్యే ముఠా గోపాల్



నవతెలంగాణ-ముషీరాబాద్

నాణ్యతతో కూడిన నమ్మకమైన వ్యాపారం నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, గాంధీనగర్ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ అన్నారు. ముషీరాబాద్ నియోజకవర్గంలోని గాంధీ నగర్ డివిజన్, ఆంధ్ర కేఫ్ లైన్‌లో సంతు సురేందర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాల ఉత్పత్తులు, ఐస్ క్రీమ్ సంబంధించిన మోడల్ మిల్క్ ప్రొడక్ట్స్, ఐస్ క్రీం పార్లర్ దుకాణంను ఎమ్మెల్యే ముఠాగోపాల్, కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలకు నాణ్యమైన పాల ఉత్పత్తుల అందిస్తూ నమ్మకమైన వ్యాపారం నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు ముఠా జైసింహ, సికింద్రాబాద్ పార్లమెంట్ బీజేపీ జాయింట్ కన్వీనర్ వినయ్ కుమార్,డివిజన్ ప్రెసిడెంట్ రాకేష్ కుమార్, బీజేపీ నాయకులు ఆనంద్ కుమార్, మీడియా ఇన్‌చార్జి ముచకుర్తి ప్రభాకర్, నిర్వాహకులు విష్ణు రాజ్, లలిత్ రాజ్, జయంతి, జయలక్ష్మి మహేందర్, అశోక్, శివకాంత్ ,యాదగిరి ,తుకారాం రమేష్ ,రాజు తదితరులు పాల్గొన్నారు.

గౌడ్ అఫీషియల్స్, ప్రొఫెషనల్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-ముషీరాబాద్

గౌడ్ అఫీషియల్స్, ప్రొఫెషనల్స్ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో గోపా (గౌడ్ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్) వివిధ జిల్లాల గోపా కమిటీ సభ్యులు, జీవిత సభ్యులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన నూతన రాష్ట్ర కమిటీ ఎన్నిక ప్రక్రియలో అధ్యక్షులుగా డీవీ.బండి సాయన్న గౌడ్, ప్రధాన కార్యదర్శిగా జి.వి.శ్రీనివాస్ గౌడ్, కోశాధికారిగా మొగిలి రఘునాథ్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నిక ప్రక్రియను గోపా కోర్ కమిటీ సభ్యులు డాక్టర్ ఈడి శేషగిరి రావు గౌడ్, హైదరి వెంకట్ రాజ్ గౌడ్, డాక్టర్ బీ.విజయ భాస్కర్ గౌడ్ అందరి ఆమోదంతో విజయవంతంగా నిర్వహించారు. రాష్ట సర్వసభ్య సమావేశం, ఎన్నికల ప్రక్రియలో పాల్గొన్న జీవిత సభ్యులు నూతన కమిటీ బాధ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

'బలమైన ఉద్యమాలే ప్రజల హక్కులను కాపాడతాయి'

- హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొ. కె.లక్ష్మీనారాయణ



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

బలమైన ఉద్యమాలే ప్రజల హక్కులను కాపాడతాయని, ఉద్యమాలు నిర్మించేందుకు విద్యార్థులు ముందుకు రావాలని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ కె.లక్ష్మీనారాయణ సూచించారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యు) తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కమిటీల ఆధ్వర్యంలో అక్టోబర్ 24న ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో నిర్వహించే 50ఏండ్ల పీడీఎస్‌యు వార్షికోత్సవ సభను జయప్రదం చేయాలని కోరారు. ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో వార్షికోత్సవ సభ లోగోను ప్రొఫెసర్ కె.లక్ష్మీనారాయణ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పీడీఎస్‌యు రెండు సంస్థలు ఐక్యంగా ఈ సభను నిర్వహించడం, భవిష్యత్తులో ఐక్యం అవుతామని ప్రకటించడం మంచి పరిణామన్నారు. పీడీఎస్‌యు విద్య కార్పొరేటీకరణ కాషాయీకరణకు వ్యతిరేకంగా పోరాడుతుందన్నారు. అక్టోబర్ 24న ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించే సభను విజయవంతం చేయాలని, సభ స్ఫూర్తితో శాస్త్రీయ విద్య, కామన్ విద్యా విధానం, సమ సమాజం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ ఈ.ఉపేందర్, ఏఈ గోపికృష్ణ, డాక్టర్ రంజిత్, డాక్టర్ పోటు నారాయణ, పీడీఎస్ యు రాష్ట్ర మాజీ అధ్యక్షులు మామిడికాయల పరుశురామ్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పి.మహేష్, కార్యదర్శులు పి.నాగరాజు, బోనగిరి మధు, ఈ.భూషణం, కె.భాస్కర్, ఎల్.రాజశేఖర్, వెస్ట్ బెంగాల్ పీడీఎస్ యు నాయకుడు హరిజ్ఞ, నాయకులు గడ్డం శ్యామ్, శ్రీనివాస్, నవీన్, శ్యామ్, శరణ్, సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలి

నవతెలంగాణ-ముషీరాబాద్



కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని, సీఎం రేవంత రెడ్డి హైడ్రాను తీసుకురావడం మంచి విషయమని సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా యునైటెడ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.పురు షోత్తం అన్నారు. ఆదివారం సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా యునైటెడ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గంధం లక్ష్మీనారాయణ అధ్యక్షతన చిక్కడపల్లిలోని రాష్ట్ర కార్యాలయంలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.పురుషోత్తం హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిటీ నాయకులు పురుషోత్తం జన్మదినం సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి హైడ్రా పేరుతో తీసు కొచ్చిన కార్యక్రమం చాలా మంచిదని తెలిపారు. కానీ హైడ్రా నిరుపేదల జోలికి రావద్దని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మాదాపూర్ అపార్ట్మెంట్ సున్నం చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలోని అపార్టుమెంట్‌ను కూల్చివేయడంతో మహిళ యజమాని కన్నీరు పెట్టుకుంటూ వీధిన పడ్డారు వీళ్లను ఆదుకోవాల్సిన బాధ్యత సీఎం రేవంత్ రెడ్డి తీసుకొని తగు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బి.సుజాత ,భాను ప్రసాద్ ,సురేష్ ,యాకయ్య, ఝాన్సీ, జ్యోతి, మహేష్ , తదితరులు పాల్గొన్నారు

మూసీ సుందరీకరణ పేరుతో
పేదల ఇండ్లను కూల్చడం ఆపాలి

- సీపీఐ(ఎం) నగర కార్యదర్శి శ్రీనివాస్



నవతెలంగాణ-అంబర్‌పేట

సుందరీ కారణ పేరుతో నిరుపేదల ఇండ్లను తొలగించడం ఆపాలి అని సీపీఐ(ఎం) నగర కార్యదర్శి ఎం.శ్రీనివాస్ అన్నారు. ఆదివారం సీపీఐ(ఎం) అంబర్‌పేట నియోజకవర్గం సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో మూసీ పరివాహక ప్రాంత బాధితులతో గోల్నాక పేరెల్ గార్డెన్స్‌లో బాధితులతో సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు మహేందర్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన సీపీఐ(ఎం) పార్టీ నగర కార్యదర్శి ఎం.శ్రీనివాస్ హాజరై మాటాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో నగరంలో చెరువులు, గుంటలు, నాలాలు కబ్జా చేసిన వారిపై హైడ్రా సంస్థతో కూల్చివేతల ప్రారంభం చేయడం జరిగింది. ఈ కూల్చివేతలు పెద్దపెద్ద బడా వ్యాపార సంస్థలు అక్రమాలకు గురిచేసిన నాయకుల ఇండ్లను తొలగించడం చాలా శుభపరిణామం. నగరంలోని చెరువులను కాపాడి పర్యావరణాన్ని రక్షించడంలో సీఎం రేవంత్ రెడ్డి మంచి చొరవ చూపుతున్నారు. కానీ మూసీ సుందరీకరణ పేరుతో మూసీ పరివాహక ప్రాంతంలో నివాసముం టున్న అనేకమంది పేదల ఇండ్లను కూలగొట్టి అక్కడ పెద్ద పెద్ద షాపింగ్ మాల్స్ హొటల్స్ తీసుకొచ్చి టూరిస్ట్ పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తానంటూ ప్రచారం చేస్తున్నారు. అనేక సంవత్సరాలుగా రూపాయి కూడా పెట్టి తమ రెక్కల కష్టం మీద తక్కువ ధరకు వస్తుందని 50 గజాలు 100 గజాలు కొనుక్కొని ఇండ్లు నిర్మించుకొని నివాసం ఉంటున్న పేదల ఇండ్లను కూల్చాలని నిర్ణయించడం అత్యంత దుర్మార్గమైనటువంటి చర్య అని దానిని మేము సీపీఐ(ఎం) పార్టీగా తీవ్రంగా ఖండిస్తున్నామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. హైదరాబాద్ నగరం అభివృద్ధి చెందాలంటే పేద ప్రజలు ఇండ్లే కుల్చాల, అనేకమంది రాజకీయ నాయకులు బడా వ్యాపారవేత్తలు ప్రభుత్వ భూములు కబ్జాలు చేసి ఆర్భాటంగా విల్లాలు నిర్మించుకొని ఫామ్ హౌస్‌లను నిర్మించుకొని జల్సాలు చేస్తా ఉంటే వారిని వదిలేసి మూసీ పరివాహక ప్రాంతమని, నాలా అని కుంట అని అనేక పేర్లు చెప్పి పేదల ఇండ్లను కూల్చడం సరైనది కాదని వారికి ప్రత్యామ్నాయ మార్గాలు చూపకుండా ఇండ్లు కూల్చడం సీపీఐ(ఎం) పార్టీ సహించబోమని పేద ప్రజల నివసించే మూసీ పరివాహక ప్రాంత బాధితుల తరపున సీపీఐ(ఎం) వారికి న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తుందని భవిష్యత్తులో జరగబోయే ప్రతి పోరాటంలో సీపీఐ(ఎం) పార్టీ వారికి పూర్తిస్థాయి మద్దతు ఇస్తుందని బాధితులకు హామీ ఇచ్చారు. లంక పరివాహక ప్రాంత బస్తీ వాసులు మహేష్, దుర్గా, ఉమాదేవి, నరసింహ, కృష్ణ, సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ మేం గత 70 సంవత్సరాలుగా ఇండ్లు నిర్మించుకొని నివాసమంటున్నామని మాకు నల్లాలు, కరెంటు, ప్రాపర్టీ టాక్స్ ప్రభుత్వాన్ని చెల్లిస్తున్నామని మూడు, నాలుగు తరాల కుటుంబాలు నివాసాలు ఉన్నాయని కానీ ఇప్పుడు మూసీ సుందరీకరణ పేరుతో మా ఇండ్లు కూల్చాలని చూస్తున్నారని మేము ఒప్పుకోమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మా ఇండ్లు కూల్చకుండా మూసీని సుందరీకరణ చేయండి, కానీ మా పొట్ట కొట్టొద్దని మా ఇండ్లు కూల్చొద్దని వాళ్లు ప్రభుత్వానికి విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం)పార్టీ అంబర్ పేట్ జోన్ కమిటీ సభ్యులు జి రాములు, బి సుబ్బారావు, షబానా, వరలక్ష్మి, అఖిల్, రైస్ మహేష్, నరసింహ్మా రెడ్డి, దుర్గ, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యమ అమరుడు సత్తెనపల్లి రామకృష్ణకు నివాళి

- సీపీఐ (ఎం) కార్యవర్గ సభ్యులు ఎం.శ్రీనివాస్



నవతెలంగాణ-ముషీరాబాద్

విద్యుత్ ఉద్యమ అమరుడు సత్తెనపల్లి రామకృష్ణకు ఘన నివాళి సీపీఐ(ఎం) కార్యవర్గ సభ్యులు ఎం.శ్రీనివాస్ అర్పించారు. టీఆర్‌ఎస్వీ గ్రేటర్ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి మరియాల గోపాల్ అధ్యక్షతన విద్యుత్ ఉద్యమ అమరవీరుడు సతనపల్లి రామకృష్ణ 24 వర్ధంతి సందర్భంగా ఆదివారం గోల్కొండ చౌరస్తా వద్ద గల నగర కార్యాలయంలో వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సభకు సీపీఐ (ఎం) కార్యవర్గ సభ్యులు ఎం.శ్రీనివాస్ రావు హాజరై రామకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్ళరించారు. అనంతరం మాట్లాడుతూ 2000 సంవత్సరంలో బషీర్ బాగ్‌లో జరిగినటువంటి విద్యుత్ పోరాటంలో సత్తెనపల్లి రామకృష్ణతో నేను ఉద్యమంలో పాల్గొన్న అనుభవం ఉందని గుర్తుచేశారు. అమరుల స్ఫూర్తితో హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. టీఆర్‌వీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుమ్మడి రాజు, నరేష్ మాట్లాడుతూ సత్తనపల్లి రామకృష్ణ సంఘం కోసం పనిచేశారని తెలిపారు. అనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని, విద్యుత్ ప్రైవేటీకరణ పోరులో పోలీస్ కాల్పుల్లో మరణించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి రాపర్తి ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షులు లోంకా సోమయ్య పి భాస్కర్ రావు, జిల్లా కమిటీ సభ్యులు బి.వెంకటేశ్వరరావు, బి తుల్జారాం , పి రాజు, ఆర్ తిరుపతి, కె మంగయ్య సిహెచ్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు స్కీమ్‌లను ప్రయివేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వొద్దు

- సీపీఐ(ఎం) గౌలిగూడ మహాసభ డిమాండ్



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

భవన నిర్మాణ స్కీమ్‌లను ప్రయివేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కు తీసుకోవాలని సీపీఐ(ఎం) గౌలిగూడా శాఖ మహాసభ డిమాండ్ చేసింది. ఆదివారం ఎస్.వెంకటేష్ అధ్యక్షతన కిషన్ గంజ్‌లోని గోషామహల్ జోన్ పార్టీ కార్యాలయంలో జరిగి న భారత కమ్యునిస్టు పార్టీ (మార్క్సిస్టు) గౌలిగుడ శాఖ మహాసభలో కార్యదర్శి తుపాకి అంజనేయులు ప్రవేశ పెట్టిన ఆ తీర్మానాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) పార్టీ గోషామహల్ జోన్ నాయకులు కే.జంగయ్య తీర్మానాన్ని బలపరుస్తూ మాట్లాడుతూ.. కార్మి కులు అనేక సంవత్సరాలు పోరాడి సాధించుకున్న భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు నిధులను కొట్టేయాలని ప్రయివేటు ఇన్సూరెన్స్ కంపెనీలు కుట్ర పన్నుతున్నాయన్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వ లేబర్ అధి కారుల నియంత్రణలో ఉన్న కోట్లాది రూపాయల కార్మికుల సొమ్మును భవన నిర్మాణ కార్మికులకు అందకుండా ప్రయివేట్ కంపెనీల జేబులు నింపడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తే సీపీఐ(ఎం) కార్మికవర్గాన్ని ఏకంచేసి పోరాడుతుందని తీర్మానించారు. ఈ మహాసభలో స్థానికంగా కార్మికులకు ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని పలు తీర్మానాలను మహాసభ ఆమోదించింది. ఈ మహాసభలో సీపీఎం గోషామహల్ జోన్ కన్వీనర్ పి.నాగేశ్వర్, జోన్ నాయకులు కే.జంగయ్య, స్థానిక పార్టీ సభ్యులు కే హన్మంతు, కలమంద వెంకటేష్, వేముల అంజయ్య సి.భైరప్ప, ఎస్.గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

'మతోన్మాద శక్తులను తిప్పి కొట్టాలి'




- సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం చరిత్ర పుటల్లో సువర్ణ అక్షరాలతో లిఖించబడిందని, ఈ మహోత్తరమైన పోరాటంతో ఏ సంబంధం లేని మతోన్మాదశక్తులు ఇవాళ ఈ చరిత్రకు మతం రంగును పులుముతూ హిందూ, ముస్లిం పోరాటంగా చిత్రీకరిస్తున్నారని, మత చాందసవాదుల కుట్రలను వక్రీకరణను తిప్పికొడుతూ తెలంగాణ సాయుధ పోరాటాన్ని వాస్తవికత చరిత్రను ప్రజల్లో విస్తృత ప్రచారం చేసి తెలంగాణను లౌకిక ప్రజాస్వామ్యం వైపు నడిపించాలని సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. సీపీఐ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఆదివారం బషీర్ బాగ్ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను నాలుగు భాషలు ముద్రించి ప్రచురించిన బుక్లెట్‌ను సురవరం సుధాకర్ రెడ్డి తన చేతుల మీదుగా విడుదల చేశారు. అంతకు ముందు తెలంగాణ సాయుధ పోరాట సేనాని పద్మ విభూషణ్, మాజీ ఎంపీ రావి నారా యణరెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఛాయాదేవి అధ్యక్షతన జరిగిన ఈ బుక్ ఆవిష్కరణ కార్యక్రమంలో జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట రెడ్డి, జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి, సామాజిక శాస్త్రవేత కృష్ణ ప్రసాద్, సీపీఐ కార్యదర్శివర్గ సభ్యులు ఈ.టి. నరసింహ, బి.విజయలక్ష్మి, ఉజ్జిని రత్నాకర్ హాజరయ్యారు. బీజేపీ మోసపూరితమైన కుట్రలను ప్రజలు తిప్పికొట్టడంతో పాటు సెప్టెంబర్ 11-17 మధ్య తెలంగాణ సాయుధ పోరాటాన్ని స్మరించుకుందామని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ హైదరాబాద్ జిల్లా సహాయ కార్యదర్శులు స్టాలిన్, కమతం యాదగిరి, సీపీఐ నాయకులు రవీంద్ర చారి, ముత్యాల యాది రెడ్డి, శేఖర్ రెడ్డి, చందు, పల్లె నర్సింహ, కలకొండ కాంత య్య, కాంపల్లి శ్రీనివాస్, మామిడి చెట్ల వెంకటస్వామి, నెర్లకంటి శ్రీకాంత్, ఉమరాన్, చెట్టు కింద శ్రీనివాస్, కిషన్, లక్ష్మణ్, అనిల్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

'సమాజ సేవలో డా. రాజ్ నారాయణ ముదిరాజ్ సేవలు అమోఘం'

నవతెలంగాణ-హిమాయత్‌నగర్



నాలుగు శతాబ్దాలుగా నిరంతరం సమాజ సేవలో డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ సేవలు అమోఘమని ఉమ్మడి తెలుగు రాష్ట్రాల మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కర రావు అన్నారు. ప్రముఖ సంస్కృతిక, సామాజిక సేవా సంస్థ తెలుగు కళావేదిక ఆధ్వర్యంలో అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ నార్త్ టెక్సిస్‌లో మన రాష్ట్రం నుండి డాక్టర్ రాజ్ నారా యణ ముదిరాజ్ ఒక్కరికే యూనివర్సిటీ ప్రొఫెసర్లచే సన్మానించబడి తిరిగి వచ్చిన సందర్భంగా ఆదివారం ఆయనను శాలువా, జ్ఞాపికను అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాదెండ్ల భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర చైర్మెన్, ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ అయిన తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడిగా గత 40 సం.గా బాధ్యతలు నిర్వ హిస్తూ పర్యా వరణ పరిరక్షణ, శాంతి, మతసామరస్యం, జాతీయ సమైక్యత, మాదక ద్రవ్యాల నివారణ, కాలుష్య నియంత్రణ, ఉచిత ఆరోగ్య శిబిరాలు, క్షయ, ఎయిడ్స్, గుండె, బ్లడ్ ప్రెషర్, చక్కెర వ్యాధితో పాటు సమాజ సంక్షేమ అభివృద్ధికై నిరంతరం సేవలందిస్తున్నారని తెలిపారు. అనంతరం నవభారత్ నిర్మాన్ సంఘ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సూర్య పల్లి రవికుమార్ మాట్లాడుతూ గత 40 సం.గా డా.రాజ్ నారాయణ ముదిరాజ్ చేసిన కార్యక్రమాలు చాలా అభినందనీయమన్నారు. నారాయణ ముదిరాజ్ రాష్ట్ర ముఖ్య మంత్రి, కేంద్ర మంత్రులు, గవర్నర్లు, హైకోర్టు న్యాయమూర్తులచే ఎన్నో అవార్డులను అందుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు కళావేదిక అధ్యక్షులు, సభ్యులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

మహిళలకు ఆర్థిక సాయం ఎప్పుడో..?

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్, సోనియా, ప్రియాంక గాంధీలు గత అసెంబ్లీ ఎన్నికలు, పార్లమెంట్ ఎన్నికల ముందు తెలంగాణ రాష్ట్రంలోని 18 ఏండ్లు నిండిన నిరుపేద మహిళలందరికి నెలకు 25 వందలు నెలకు ఆర్థిక సాయం అందిస్తామని బహిరంగంగా ప్రకటించారని, అధికారంలోకి వచ్చాక 8నెలలు గడిచినప్పటికి అట్టి హామీని సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం నేటి వరకు అమలు చేయలేదని గోషామహల్ నియోజకవర్గం బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు తెలంగాణ శేఖర్ చారి అన్నారు. ఆదివారం అబిడ్స్‌లో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోని లక్షలాది మంది నిరుపేద మహిళలు రాష్ట్ర ప్రభుత్వం అందించే నెలకు 25వందల ఆర్థిక సాయం కోసం గత 8నెలలుగా ఎదురుచూస్తున్నారని, సదరు నిరుపేద మహిళలకు ఆర్థిక సాయం అందించకుండా వాయిదాలతో మభ్యపెడుతూ మోసగిస్తూ వస్తున్నారన్నారు. నిరుపేద మహిళలకు నెలకు 25 వందల ఆర్థిక సాయం హామీపై దృష్టి సారించడం లేదని మండిపడ్డారు.

టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్‌కు శుభాకాంక్షల వెల్లువ

- పీసీసీ కార్యదర్శి సంజయ్ కుమార్ యాదవ్

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ నూతన అధ్యక్షులుగా నియమితులైన మహేష్ కుమార్ గౌడ్‌కు గోషామహల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ, కార్యకర్తల తరపున హార్దిక శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని పీసీసీ కార్యదర్శి సంజయ్ కుమార్ యాదవ్ తెలిపారు. ఆదివారం గౌలి గూడలో ఆయన మాట్లాడుతూ.. మహేష్ కుమార్‌గౌడ్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ప్రజా జీవితంలో కొనసాగాలని పార్టీకి కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ తమ సేవలు కొనసాగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు



నవతెలంగాణ-అంబర్‌పేట

పీసీసీ నూతన అధ్యక్షులుగా నియమితులైన మహేష్ కుమార్ గౌడ్‌ని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోలుపునూరి కృష్ణగౌడ్ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పీసీసీ కార్యదర్శి లకుపతి యాదగిరి గౌడ్, లేబర్ బోర్డు మాజీ వైస్ చైర్మెన్ నాగభూషణం, శ్రీనివాస్ గౌడ్, జితేందర్, తోలుపునూరి నరేష్ గౌడ్, నాని తదితర నాయకులు పాల్గొన్నారు.

టీపీసీసీ అధ్యక్షుడిగా మహేష్ గౌడ్ నియామకం హర్షనీయం

- తెలంగాణ గౌడ కల్లు గీత సంఘాల సమన్వయ కమిటీ

నవతెలంగాణ-ముషీరాబాద్

బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌కు టీపీసీసీ అధ్యక్షులుగా నియమించడం పట్ల తెలంగాణ గౌడ కల్లు గీత సంఘాల సమన్వయ కమిటీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదివారం మహేష్ గౌడ్ ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మెన్ బాలగోని బాల్‌రాజ్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ యెలికట్టె విజయ్ కుమార్ గౌడ్,



రాష్ట్ర కన్వీనర్ ఆయిలి వెంకన్న గౌడ్‌లు మాట్లాడుతూ ఒక సాధారణ కార్యకర్తగా మొదలు కొని ఎన్ఎస్‌యుఐ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శిగా, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షుని గా ఎమ్మెల్సీగా పదవులు చేపట్టి నేడు అంచలంచలుగాఎదిగి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నియమించబడం సంతోషకరమని తెలిపారు. మా గౌడ జాతి బిడ్డను గుర్తించి అధ్యక్షుడిగా గౌరవించడం పట్ల తెలంగాణ గౌడ కల్లు గీత సంఘాల సమన్వయ కమిటీ తరుపున ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.

పీడీఎస్‌యూ 50 వసంతాల సభను జయప్రదం చేయండి

- పీడీఎస్‌యూ రాష్ట్ర కమిటీ, మాజీ రాష్ట్ర నాయకుల పిలుపు

నవతెలంగాణ-ముషీరాబాద్



ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) అక్టోబర్ 12 ,13 వరకు 50 వసంతాలు పూర్తి చేసుకోబోతుంది. 50 వసంతాల సభను జయప్రదం చేయాలని రాష్ట్ర కమిటీ నాయకులు తెలిపారు. ఈ మేరకు ఆదివారం విద్యానగర్ లోని మార్క్స్ భవన్‌లో పీడీఎస్‌యు మాజీ రాష్ట్ర అధ్యక్షులు కార్యదర్శుల చేతులమీదుగా లోగో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ మాజీ రాష్ట్ర నేతలు యం. హన్మేష్, ఎస్ఎల్.పద్మ ఏ.అశోక్ లు మాట్లాడుతూ విప్లవోద్యమాల ప్రభావంతో పురుడు పోసుకున్న పీడీఎస్‌యూ అనేక ఒడిదుడుగాను ఎదుర్కొన్నది. ఎమర్జెన్సీ సమయంలో ప్రజల గొంతుకగా నిలిచిందన్నారు. సామ్రాజ్యవాద పెట్టుబడిదారీ విధానాలకు వ్యతిరేకంగా డబ్ల్యూటీఓ, జీఏటీఐఎస్ సంస్థలలో విద్యను చేర్చి పేదలకు అందని ద్రాక్షాలుగా మార్చే కుట్రలపై పోరాడిందన్నారు. ఈ సందర్భంలో ఉద్యమ బాటలో అమరులైన విద్యార్థి కిశోరాలు కామ్రేడ్ జార్జిరెడ్డి ,జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, శ్రీపాద శ్రీహరి, కోలాశంకర్, చెరాలు, రంగవల్లి ఆశయాల సాధనకు కృషి చేస్తూ పీడీఎస్‌యూ 50 ఏండ్ల ఉద్యమాన్ని సమీక్షించుకొని భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావడానికి సెప్టెంబర్ 30న ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహిస్తున్న పీడీఎస్‌యూ 50 వసంతాల సభను జయప్రదం చేయాలని విద్యార్థులు మేధావులు కళాకారు పీడీఎస్‌యూ మాజీ నాయకులు ప్రజానీకానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు పెద్దింటి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్,ఉపాధ్యక్షులు పృథ్వి, అనిల్, భాస్కర్, నరేందర్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సాయి కుమార్, ప్రవీణ్ కుమార్ రాష్ట్ర కోశాధికారి సురేష్ రాష్ట్ర నాయకులు వెంకటేష్, మహేందర్, రాకేష్,గణేష్,అనిల్, పవిత్ర,అజయ్,నరేందర్, పూర్వ నాయకులు జూపాక శ్రీనివాస్, బోయిన్ పల్లి రాము, ప్రదీప్, సుధాకర్, కాశేశ్వర్, అరుణ్ కుమార్, రామయ్య ,అంబాదాస్,కొత్తపల్లి రవి, కిరణ్, మన్యం, వెంకట్, రవి కుమార్, సంధ్య, మంద సురేష్ తదితరులు పాల్గొన్నారు.

విరాట్ విశ్వకర్మ ఆరాధన కరపత్ర ఆవిష్కరణ

నవతెలంగాణ-చాంద్రాయణగుట్ట



శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆరాధనా దినోత్సవం ఈనెల 22న జరగనుందని ఉప్పుగూడా శ్రీమద్ విరాట్ విరాట్ పోతులూరి వీంబ్రహ్మేంద్ర స్వామి వారి ఆరాధన దినోత్సవం విశ్వకర్మ మనమయ సంఘ ఆధ్వర్యంలో జరగనుందని కరపత్రాన్ని ఆవిష్కరించారు. సంఘం ప్రధాన కార్యదర్శి తోట శ్రీనివాసచా, అధ్యక్షులు దాసోజు కనకాచారి, కోశాధికారి బోనాల మధుసూదన చారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తోట శ్రీనివాసచారి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా శ్రీమతి విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆరాధన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తామని కమిటీ సభ్యుల సహాయ సహకారాలతో భక్తుల సహకారంతో కలిసిమెలిసి ఈ ఆరాధన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జల్లపల్లి లక్ష్మణ చారి, సజ్జనవు షణ్ముఖ చారి, లక్కుంట్ల శ్రీనివాసాచారి , కూరెళ్ళ బాలకృష్ణ చారి, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

శ్వేతా మంత్రి... ఓ హాస్య నటి. ఓ వికలాంగురాలిగా తనలాంటి వారు ఎదుర్కొనే సమస్యల గురించి పూర్తి అవగాహనతో ఉన్నారు. అవసరమైన మౌలిక సదుపాయాలు లేక వికలాంగులు సమాజంలో వెనకబడి పోవడం గురించి ఆవేదన చెందుతున్నారు. అందుకే వైకల్యంపై ప్రజలకున్న అపోహల గురించి అవగాహన కల్పించేందుకు నడుం బిగించారు. దానికోసం స్టాండ్ అప్ కామెడీని ఆయుధంగా మలుచుకున్న ఆమె పరిచయం నేటి మానవిలో....

మాట్లాడటం మార్పుకు మొదటి మెట్టు



శ్వేతా జీవితంలోకి కామెడీ ఊహించని విధంగా ప్రవేశించింది. 2014లో ఆమె వికలాంగులు ఎదుర్కొంటున్న సవాళ్లపై ఓ చలనచిత్రాన్ని రూపొందించారు. ఇందులో ఆమె అనేక సమస్యల గురించి తెలియజేశారు. అయితే కంటెంట్ ప్రేక్షకులకు అంతగా నచ్చలేదు. దాంతో ఆమెకు ఎదురుదెబ్బ తగిలింది. వికలాంగులకు అనేక సదుపాయాలు అందుబాటులో ఉన్నప్పటికీ ఇలాంటి సినిమా ఎందుకు తీయాల్సి వచ్చిందని ప్రజలు ఆమెను ప్రశ్నించారు. వైకల్యాల పట్ల ప్రజలకున్న అవగాహన గురించి ఈ అనుభవం ఆమెకు నేర్పింది. అప్పటి నుండి వైకల్య అవగాహన కార్యక్రమాల్లో చురుకుగ్గా పని చేయడం మొదలుపెట్టారు. వికలాంగుల కోసం ఇతర మార్గాలు వెతకడం ప్రారంభించారు. అప్పుడే ఆమె స్టాండ్-అప్ కామెడీ సరైన మాధ్యమం అనే నిర్ణయానికి వచ్చారు. వైకల్యాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలనే కోరిక, కళారూపంపై ఆమెకున్న ఆసక్తి... ఈ రెండింటినీ కలపడానికి దారితీసింది. 'స్టాండ్-అప్‌లో ప్రేక్షకుల నుండి స్పందన తక్షణమే ఉంటుంది. నాకు కామెడీ అనేది వైకల్యం గురించి అవగాహన పెంచడం మాత్రమే కాదు. అది నా శక్తిని తిరిగి పొందడం కూడా' అని ఆమె పంచుకున్నారు.

వాష్‌రూంకు వెళ్లడమే కష్టమయ్యేది

శ్వేత పుట్టడమే వెన్నెముక సమస్య అయిన స్పైనా బిఫిడాతో జన్మించారు. దీనివల్ల ఆమె ఎడమ కాలు పనిచేయలేదు. ఫిజియోథెరపీతో కొంత కదలిక వచ్చింది. ఏడేండ్ల వయసు వరకు ఇతరుల సహాయంతో ఆమె పాఠశాలకు వెళ్లారు. ఆ తర్వాత క్రచెస్, లెగ్ బ్రేస్‌లను ఉపయోగించారు. కదలిక అనేది ఆమె ఇప్పటికీ ఎదుర్కొంటున్న సమస్య. గతంలో ఆమె కాలు నొప్పి లేకుండా 5 నుండి 7 నిమిషాలు నిలబడగలిగేవారు. ఇప్పుడు కేవలం నిమిషం మాత్రమే నిలబడగలరు. వాష్‌రూమ్‌కు తరచుగా వెళ్లాల్సి వచ్చేది. సరైన మౌలిక సదుపాయాలు లేకపోవడంతో ఈ సవాళ్లు ఆమెకు రోజురోజుకు పెరిగిపోయాయి. కాలేజీలో ఎలక్ట్రిక్ వీల్ చైర్ ఇచ్చారు. అయితే చాలా చోట్ల ర్యాంప్‌లు లేకపోవడంతో ఆ ప్రాంతాలు ఉపయోగించుకోలేకపోయే వారని ఆమె గుర్తుచేసుకున్నారు. నేటికీ పరిస్థితి పెద్దగా మెరుగుపడలేదు. వాష్‌రూమ్‌లు పని చేయకపోయినా, ఫ్లోరింగ్ నడవడానికి సౌకర్యంగా లేకపోయినా ఆమె ఈవెంట్‌లను దాటవేస్తున్నారు.

సానుభూతి చూపేవారు

కామెడీ క్లబ్‌లో జారే నిగనిగలాడే ఫ్లోరింగ్ ఉండేదని ఆమె గుర్తు చేసుకున్నారు. 'నాకు దానిపై నడవడం అసాధ్యం. వాష్‌రూమ్‌కు వెళ్లడం కూడా పెద్ద సమస్యగా మారింది. ప్రతిసారీ సహాయం కోసం అడగవలసి వచ్చేది. ఇది నా పనితీరుపై కూడా ప్రభావం చూపింది' అని ఆమె చెప్పారు. వైకల్యంతో జీవించడానికి రోజువారీ జీవితంలో ప్రణాళిక అవసరం. వేదిక పై అంతస్తులో ఉంటే, అక్కడ ఎలివేటర్ లేనట్లయితే ఆమె ముందుగానే ప్లాన్ చేసుకోవాలి. స్టేజిపైకి వెళ్లే మెట్లు చాలా ఎత్తుగా ఉంటే ఆమె వేదిక కిందే ప్రదర్శన ఇవ్వాలి. తన చిన్నతనంలో ప్రజలు ఆమెను భిన్నంగా



చూసేవారని కూడా గుర్తు చేసుకున్నారు. 'ఇది చాలా దురదృష్టకరం' అంటూ ప్రజలు సానుభూతి చూపేవారు. బంధువులు నా భవిష్యత్తు, కెరీర్, వివాహం గురించి మాట్లాడేవారు. నాకు పూర్తి అవగాహన లేనప్పుడే ఈ విషయాలన్నీ నేను వినాల్సి వచ్చింది. కానీ అవి ఇప్పటికీ నాపై శాశ్వత ప్రభావాన్ని మిగిల్చాయి' అంటూ ఆమె పంచుకున్నారు.

అర్హులు కాదని...

ఆమె కామెడీ ఓ సాధనంగా ప్రారంభమై ఉండవచ్చు. కానీ ఇప్పుడు హాస్యంలోని సూక్ష్మ నైపుణ్యాలను నేర్చుకుంటున్నట్టు చెబుతున్నారు. ఎదుగుదల, అభ్యాసంతో కూడిన ప్రయాణంగా మారింది. ఇక వైకల్యం విషయానికి వస్తే లోతైన సమాజిక వివక్ష ఉందని, వికలాంగులు గౌరవప్రదమైన జీవితాన్ని గడపడానికి అర్హులు కాదని సామాజం భావిస్తుందని ఆమె అంటున్నారు. 'వికలాంగుల జీవితాలకు మద్దతు ఇవ్వడానికి మా వద్ద వనరులు ఉన్నాయి. ఏదేమైనా వారి సామర్థ్యాలపై వివక్ష పితృస్వామ్యం వలె లోతుగా పాతుకుపోయింది. మార్పు కోసం మేము ప్రయత్నిస్తున్నాం. కానీ చాలా సమయం పడుతుంది. వికలాంగులు ఇళ్ల నుంచి బయటకు రావడానికి ఇష్టపడరని చాలా మంది అనుకుంటారు. కానీ ఇది నిజం కాదు. వారికి అనుకూలమైన మౌలిక సదుపాయాలు లేకపోవడం వల్లనే సమాజంలో వికలాంగుల కదలిక తక్కువగా ఉంటుంది. ఈ శారీరక, మానసిక అడ్డంకులను ఛేదించడానికి సమిష్టి కృషి అవసరం' ఆమె అంటున్నారు.

సవాళ్లు ఎదురయ్యాయి

శ్వేత తల్లిదండ్రులిద్దరూ చార్టర్డ్ అకౌంటెంట్లు. చిన్నప్పటి నుండి బ్యాలెన్స్ షీట్లు, ట్రయల్ బ్యాలెన్స్‌ల గురించి వింటూ పెరిగారు. అయితే సీఏ కావడం తన వల్ల కాదని ఆమెకు తెలుసు. దానికి బదులుగా ఆమె సంగీతానికి ఆకర్షితురాలయ్యారు. అయితే ఆమె వృత్తిపరంగా దాన్ని కొనసాగించలేదు. గ్రాడ్యుయేషన్ తర్వాత పూణేలోని సింబయాసిస్‌లో ఎంబిఏ పూర్తి చేశారు. కోర్సు పూర్తయిన వెంటనే ముంబైలో ఉన్న పీఆర్ కంపెనీలో చేరారు. అయితే రోజూ వెళ్లి రావడం గురించి తల్లిదండ్రులు ఆలోచించారు. కంపెనీ బాస్ వారిని స్వయంగా కలిసి ఒప్పించారు. అయితే శ్వేతకు కొన్ని సవాళ్లు ఎదురయ్యాయి. ముఖ్యంగా వర్షాకాలంలో టాక్సీ దొరకడం, దొరికినా లోపల వరకు రావడం వంటివి కష్టంగా మారాయి. చివరకు ఆమె ఉద్యోగాన్ని వదిలిపెట్టి స్వగ్రామానికి తిరిగి వచ్చేవారు. ఫ్రీలాన్స్ రచయితగా కెరీర్ ప్రారంభించారు. అలాగే తన న్యాయ వాద వృత్తిలో కూడా నిమగ్నమయ్యారు.

హాస్యనటన కోసం

శ్వేత స్నేహితురాలితో కలిసి 'గివ్ సమ్ స్పేస్' అనే ప్రాజెక్ట్‌లో పనిచేశారు. ఇందులో వారు ఎస్‌బీ రోడ్, ఫెర్గూసన్ కాలేజ్ రోడ్, పూణేలోని సమీప ప్రాంతాలలో ర్యాంప్‌లను ఏర్పాటు చేశారు. వీల్‌చైర్ వినియోగదారులకు పుస్తక దుకాణాలు, రెస్టారెంట్లు ఉపయోగించుకునేందుకు ఇవి ఎంతో ఉపయోగపడేవి. 2016లో తన హాస్యనటన కోసం స్నేహితులను స్క్రిప్ట్ రాయమని కోరారు. కానీ వారు తిరస్కరించారు. ఎందుకంటే శ్వేత పరిష్కరించాలను కుంటున్న సవాళ్లకు సంబంధించి వారు న్యాయం చేయలేమన్నారు. ఆమెనే రాయాల్సిందిగా ప్రోత్సహించారు. వారి సలహాతో ఓ స్కిట్ రాసి ఈవెంట్‌లో ప్రదర్శించారు. సానుకూల స్పందన వచ్చింది. ఇది ఆమెను ముందుకు సాగేలా చేసింది.

రెస్ట్‌రూమ్ ప్రాజెక్ట్

న్యాయవాద పనిని కొనసాగిస్తూనే 'రెస్ట్‌రూమ్ ప్రాజెక్ట్' అనే ఆర్ట్ ఇన్‌స్టాలేషన్‌ను రూపొందించారు. ఈ కళాకృతి పూణేలోని వివిధ ప్రదేశాలలో ప్రదర్శించేందుకు సిద్ధమయ్యారు. టాయిలెట్ సీట్లు కాగితంతో రూపొందించబడ్డాయి. సందర్శకులు సీట్లను ఎత్తినప్పుడు, వారు ప్రతి రెస్ట్‌రూమ్‌కు సంబంధించిన నిర్దిష్ట సమస్యలను వైకల్యం కోణం నుండి వీక్షించ గలరు. ఆమె 2017లో ఓపెన్ మైక్‌తో కామెడీకి మరో షాట్ ఇచ్చారు. ప్రేక్షకుల నుండి చాలా ప్రేమను అందుకుంది. 'నేను వైకల్యం గురించి ప్రజలకు అవగాహన కల్పించాలను కుంటున్నాను. అయితే కళారూపానికి కూడా అన్యాయం చేయకూడదను కుంటున్నాను' అని జతచేస్తున్నారు. ఆమె ప్రసంగించే అంశాల సున్నితత్వం కారణంగా ప్రజలు తన జోకులు విని నవ్వని సందర్భాలు ఉన్నాయని ఆమె అంగీకరించారు. అయితే కామెడీ, స్టోరీ టెల్లింగ్‌లోని సూక్ష్మ నైపుణ్యాలను నేర్చుకోవ డం ద్వారా ఈ ఛాలెంజ్‌ను ఎలా విజయవంతం చేయాలో తెలుసుకుంటున్నాని ఆమె చెప్పారు. ■



విత్ దిస్ ఎబిలిటీ

మార్పుకు మార్గం స్టాండ్-అప్ కమెడియన్‌ను ఆమె ఎంచుకున్నారు. అయినా తన న్యాయవాద వృత్తికి మాత్రం ఆమె కట్టుబడి ఉన్నారు. వైకల్యం ఉన్న వ్యక్తిగా ప్రేమ, లైంగికత విషయాల పట్ల వివిధ ప్రాజెక్ట్‌లు, ప్యానెల్ చర్చల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. ఆమె చేతిలో ప్రస్తుతం 'విత్ దిస్ ఎబిలిటీ' అనే కాన్సెప్ట్ షో ఉంది. ఇది ఒక గంట కామెడీ సంభాషణ. ఈ కార్యక్రమాన్ని కార్పొరేట్ ప్రేక్షకుల కోసం, అలాగే పబ్లిక్ షోలలో కూడా ప్రదర్శిస్తారు. వైకల్యం గురించి మాట్లాడటం మార్పుకు మొదటి మెట్టు అని ఆమె అభిప్రాయం. వికలాంగుల వసతి అవసరాలను సాధారణీకరించవలసిన అవసరాన్ని కూడా ఆమె నొక్కి చెబుతున్నారు.

వైద్యులను రక్షించలేం

(మొదటిపేజీ తరువాయి)

విషయం తెలిసిందే. దీంతో దేశవ్యాప్తంగా వైద్యులు, వైద్య సిబ్బందిపై హింసకు వ్యతిరేకంగా చర్యలు తీసుకోవాలంటూ పలు డిమాండ్లు వినిపించాయి. హింసకు వ్యతిరేకంగా వైద్యులకు రక్షణ కల్పించాలంటూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఏ)తో పాటు పలు మెడికల్ అసోసియేషన్లు దేశవ్యాప్తంగా క్యాంపెయిన్‌ను నిర్వహించాయి. అయితే, ఇవేమీ పట్టని కేంద్రం.. ఎలాంటి ప్రత్యేక చట్టాన్ని రూపొందించటంలేదని తెలపటం గమనార్హం. వాస్తవానికి 2019లోనే ప్రత్యేక చట్టాన్ని కేంద్రం ప్రతిపాదించింది. ఆ తర్వాత దానిని రద్దు చేసిందన్న విషయం ఈ ఆర్టీఐ ప్రశ్నతో బహిర్గతమైంది. కేరళకు చెందిన సామాజికకార్యకర్త, వైద్యులు కె.వి బాబు ఆర్టీఐ చట్టం కింద సమాచారాన్ని కోరారు. 'ది హెల్త్‌కేర్ సర్వీసెస్ పర్సనల్ అండ్ క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ (ప్రొహిబిషన్ ఆఫ్ వయోలెన్స్ అండ్ డ్యామేజ్ టు ప్రాపర్టీ) బిల్లు, 2019ను ఆరోగ్య, కుటుంబ మంత్రిత్వ శాఖ రూపొందించిందనీ, సంప్రదింపుల కోసం దానిని సర్క్యులేట్ చేసిందని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఆర్టీఐ ప్రశ్నకు సమాధానంగా చెప్పింది. ఆ తర్వాత ప్రత్యేక చట్టాన్ని రూపొందించకూడదన్న నిర్ణయానికి వచ్చినట్టు వివరించింది. అయితే, ప్రభుత్వ వైఖరిని మమ్మల్ని నిరుత్సాహపర్చదని ఐఎంఏ జాతీయాధ్యక్షులు డాక్టర్ ఆర్.వి అశోకన్ అన్నారు. కేంద్ర చట్టం కోసం తాము తమ పోరాటాన్ని కొనసాగిస్తామని చెప్పారు.

రాజకీయాలకతీతంగా ఆదుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

విశ్వేశ్వర్‌రెడ్డి ఆదివారం పర్యటించారు. వరద ప్రభావం గురించి బాధితులను అడిగి తెలుసుకున్న కిషన్‌రెడ్డి.. బియ్యం, నిత్యావసర వస్తువులతో పాటు రగ్గులు పంపిణీ చేశారు. అనంతరం పునరావాస కార్యక్రమాలను పర్యవేక్షించారు. రాష్ట్ర విపత్తు నిధులను వినియోగించుకొని బాధితులకు నిత్యావసర వస్తువులతో పాటు తాత్కాలిక నివాసాలు కల్పించాలని కోరారు. ప్రకృతి సృష్టించిన వైపరిత్యాలను అందరం కలిసి కట్టుగా ఎదుర్కోవా లన్నారు. ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ పనులను వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కేంద్ర బృందాలు వచ్చి సర్వే చేస్తాయని, తర్వాత కేంద్రం నిధులు ఇస్తుందన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని విపత్తును జాతీయ విపత్తుగా ప్రకటించి కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీ సహాయం చేయకపోవడమే కాకుండా వరదతో బురద రాజకీయాలు చేస్తుందని విమర్శించారు. కార్యక్రమంలో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, సీపీ సునీల్ దత్, బీజేపీ కిషన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కలపల్లి నరేందర్, జిల్లా ఉపాధ్యక్షులు గుండా శ్రీనివాస్‌రెడ్డి, పాలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ, మాజీ జడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్ పాల్గొన్నారు.

బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం సోమవారం నాడు తీవ్ర వాయుగుండంగా మారే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రధాన అధికారి డాక్టర్ కె.నాగరత్న తెలిపారు. సోమవారం సాయంత్రం, రాత్రి సమయంలో అది పూరి-దీఘాల మధ్య తీరం దాటే అవకాశం ఉందనీ, అది పశ్చిమ, వాయువ్య దిశగా సాగుతూ బెంగాల్, జార్ఖండ్, ఉత్తర ఛత్తీస్‌గఢ్ మీదుగా కొనసాగే సూచనలున్నాయని తెలిపారు. తెలంగాణ మీదుగా నైరుతి రుతుపవనాలు చురుగ్గా కొనసాగుతున్నాయని చెప్పారు. వీటి ప్రభావం వల్ల రాష్ట్రంలో వచ్చే రెండు రోజుల పాటు మోస్తరు వర్షాలు పడే సూచనలున్నాయనీ, పలుజిల్లాల్లో అక్కడక్కడా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపారు. గాలులు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వీస్తాయని పేర్కొన్నారు. కొమ్రంభీమ్ అసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో పలుచోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు పడొచ్చు. ఈ మేరకు ఆ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. ఆదిలాబాద్, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, సూర్యాపేట, వరంగల్, హన్మకొండ, జనగామ, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షం కురిసే అవకాశముంది.

హైడ్రా దడ..

నవతెలంగాణ-మియాపూర్/అమీన్‌పూర్



ఎఫ్టీఎల్, బఫర్ జోన్లలో అక్రమంగా చేపట్టిన నిర్మాణాలపై హైడ్రా కొరడా ఝులిపిస్తున్నది. రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల్లో ఆదివారం తెల్లవారుజామున నుంచే కూల్చివేతలను అధికారులు ప్రారంభించారు. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం ఖానామెట్ గ్రామ పరిధిలోని సున్నం చెరువులో అక్రమ నిర్మాణాలను హైడ్రా అధికారులు కూల్చివేశారు. సున్నం చెరువు ఎఫ్‌టీఎల్ బఫర్ జోన్‌లో నిర్మించిన శాశ్వత భవనాలు మూడింటిని, తాత్కాలికంగా ఏర్పాటు చేసిన భారీ షెడ్లు 16కు పైగా నేలమట్టం చేశారు. గతంలో ఈ చెరువు కబ్జాలకు గురవుతుందని ప్రజాసంఘాల నాయకులు.. వివిధ శాఖల అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. చెరువుల పరిరక్షణ కోసం ఏర్పాటు చేసిన హైడ్రాకు ఫిర్యాదులు అందాయి. దీనిపై స్పందించిన హైడ్రా ఆదివారం ఉదయం కూల్చివేతలను ప్రారంభించింది. ఒకవైపు కూల్చివేతలు చేపడుతుండగా చాలా రోజులుగా ఇక్కడ నివాసం ఉంటున్నామని, తమకు నోటీసులు ఇవ్వకుండా ఎలా కూల్చివేతలు చేపడతారని స్థానికులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. అయితే భారీ పోలీస్ బందోబస్తు మధ్య అధికారులు కూల్చివేతలను పూర్తి చేశారు.

శేరిలింగంపల్లి మండలపరిధిలో 26 ఎకరాల్లో విస్తరించి ఉన్న సున్నం చెరువు.. దాదాపు మాయమైపోయిందనే చెప్పాలి. ఈ చెరువు చాలాకాలంగా కబ్జాలకు గురవుతోంది. 2013లో సర్వే నిర్వహించిన ఇరిగేషన్ అధికారులు ఈ చెరువులో 15.23 ఎకరాల్లో నీళ్లు ఉన్నాయని నిర్ధారించారు. 2013లో హెచ్ఎండీఏ 4805 ఐడీ నంబర్ ఇచ్చింది. చెరువు ఎన్టీఎల్ పరిధిలోనే సర్వే నంబర్ 13, సర్వే నంబర్ 14, సర్వే నంబర్ 16 ఉన్నట్టుగా నిర్ధారించింది. ఆ సర్వే నంబర్లలోనే బఫర్ జోన్లు ఉన్నాయి. సున్నం చెరువు ఎన్టీఎల్, బఫర్ జోన్‌లను నిర్ధారిస్తూ 2014 మే 14న నోటిఫికేషన్ జారీ చేశారు. హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా నిర్ధారించిన ఎన్టీఎల్‌కు ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. కొందరు కబ్జారాయుళ్లు దాన్ని ముందుకు జరపగా.. ఇంకొందరు ఫెన్సింగే లేకుండా చేశారు. సర్వే నంబర్ 13, 14ల్లో చెరువు భూమి లేకుండా చేయగా, ప్రస్తుతం సర్వే నంబర్ 16పై కబ్జారాయుళ్ల కన్నుపడింది. ఎన్టీఎల్, బఫర్‌జోన్ లేకుండా చేయడానికి గత బీఆర్ఎస్ నేతల సూచనల మేరకు ఇలా రోడ్డు నిర్మించారన్న ఆరోపణలూ ఉన్నాయి. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బాలానగర్ మండలం అల్లాపూర్ రెవెన్యూ పరిధిలోకి వచ్చే ఈ చెరువు, రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలంలోని గుంట్లబేగంపేట రెవెన్యూ పరిధిలోనూ కొంత ఉంటుంది. రెండు జిల్లాల యంత్రాంగం పట్టించుకోకపోవడంతో కబ్జాకు గురైంది. అంతేకాదు, ఒకవైపు అక్రమ నిర్మాణాలు, మరోవైపు చెరువు పరిసర ప్రాంతాలను మట్టితో కప్పి బోర్లు వేసి నీటి వ్యాపారం చేస్తున్నారు. గతంలో రెవిన్యూ అధికారులు అడపాదడప నీటి వ్యాపారంపై చర్యలు తీసుకున్నా ఫలితం లేకుండా పోయింది. ఒక్క సున్నం చెరువులోనే 700 ట్యాంకర్లతో వ్యాపారం జరుగుతుందని గతంలో అనేక ఆరోపణలు వచ్చినా పట్టించుకోలేదు. దుండిగల్‌లోని కొత్వా చెరువులో అక్రమంగా నిర్మిస్తున్న 11 డూప్లెక్స్ విల్లాలను అధికారులు తొలగించి రెండు ఎకరాల చెరువును తిరిగి స్వాధీనం చేసుకున్నారు.

అమీన్‌పూర్‌లో అక్రమ కట్టడాలపై హైడ్రా కొరడా..

సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లో ఇది వరకే పలు నిర్మాణాలు కూల్చేసిన అధికారులు.. తాజాగా మరిన్ని నిర్మాణాలను ఆదివారం నేలమట్టం చేశారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆదేశాలతో డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు అమీన్‌పూర్ పెద్దచెరువు సర్వే నంబర్ 322, 323, 324, 329లో ఆక్రమించిన ఎఫ్టీఎల్, బఫర్ జోన్లలోని అక్రమ నిర్మాణాలను బుల్డోజర్లతో ఏకకాలంలో నేలమట్టం చేశారు. అంతేకాదు, మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డికి చెందిన 20 ఎకరాల భూములపై నజర్ పెట్టి కూల్చివేతలు చేశారు. కాంపౌండ్‌వాల్‌తో సహా గదులను సైతం నేలమట్టం చేశారు. తెల్లవారుజాము నుంచే రంగంలోకి దిగిన మూడు శాఖల అధికారులు పెద్దఎత్తున అక్రమ నిర్మాణాలను ధ్వంసం చేశారు. హైడ్రా కమిషనర్ గత వారం రోజుల కింద పర్యటించిన నేపథ్యంలో అధికారులు వెంటనే రంగంలోకి దిగారు. చెరువులు, కుంటలు, నాళాలు ఆక్రమించి నిర్మించిన కట్టడాలను ఎట్టి పరిస్థితుల్లో వదిలేది లేదని హైడ్రా అధికారులు స్పష్టం చేశారు.

రైలు ప్రయాణం సురక్షితమా?

పట్టాలు తప్పిన జబల్‌పూర్ ఎక్స్‌ప్రెస్..

క్షేమంగా బయటపడ్డ ప్రయాణికులు

ఇటీవల .రైలు ప్రమాదాలు నిత్యం జరుగుతూనే ఉన్నాయి. పట్టాలు తప్పటం..బోగీలు వీడిపోవటం లాంటి ఘటనలతో పాటు ఘోర ప్రమాదాల్లో ప్రాణాలు గాల్లోకలిసిపోతున్నాయి. అయితే రైలు ప్రయాణం ఎంత వరకు సురక్షితమనే ప్రశ్న తలెత్తుతోంది. తాజాగా మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో ఎక్స్‌ప్రెస్ రైలు పట్టాలు తప్పింది. బీహార్ బక్సర్‌లో మగధ్ ఎక్స్‌ప్రెస్ రైలు కప్లింగ్ వీడిపోవటంతో రెండుగా కంపార్ట్‌మెంట్‌లు తెగిపోయాయి. చాలా దూరం అలానే ప్రయాణించాయి. అయితే ఈ రెండు ఘటనల్లో ప్రయాణికులు ప్రాణాలతో బయటపడటంతో అధికారులు ఊపిరిపీల్చుకున్నారు.



భోపాల్: మధ్యప్రదేశ్‌లోన్ జబల్‌పూర్‌లో పెను ప్రమాదం తప్పింది. ఇండోర్-జబల్‌పూర్ ఎక్స్‌ప్రెస్‌కు చెందిన రెండు బోగీలు పట్టాలు తప్పాయి. శనివారం ఉదయం జబల్‌పూర్ ఎక్స్‌ప్రెస్ ఇండోర్ నుంచి జబల్‌పూర్ వస్తున్నది. ఈ క్రమంలో జబల్‌పూర్ రైల్వే స్టేషన్ సమీపంలో రైలు పట్టాలు తప్పింది. అయితే రైలు చాలా తక్కువ స్పీడ్‌లో ఉన్నదని, ప్లాట్‌ఫామ్‌పై ఆగుతుండగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నది అధికారులు వెల్లడించారు. ప్రయాణికులంతా క్షేమంగానే ఉన్నారని చెప్పారు.అయితే రైలు దిగడానికి సిద్ధమవుతుండగా ఒక్కసారిగా కుదుపులకు లోనవడంతో ప్రయాణికులు భయాందోళనలకు గురయ్యారు. ప్రమాదం గురించి సమాచారం అందుకు రైల్వే సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. పట్టాలు తప్పిన బోగీలను మళ్లీ



ట్రాక్‌పైకి ఎక్కించేందుకు ప్రయత్నిస్తున్నారు.రైలు జబల్‌పూర్ స్టేషన్‌కు చేరుకోబోతుండగా దాని రెండు కోచ్‌లు పట్టాలు తప్పాయని రైల్వే పీఆర్‌వో హర్షిత్ శ్రీవాత్సవ చెప్పారు. ఆ సమయంలో రైలు వేగం గంటకు 5 కిలోమీటర్లుగా ఉందన్నారు. అందువల్ల పెద్ద ప్రమాదం జరుగలేదని తెలిపారు. అయితే ప్రమాదం జరుగడానికి గల కారణాలను తెలుసుకుంటున్నామని చెప్పారు. కాగా, రైలు పట్టాలు తప్పడంతో ఆ మార్గం గుండా వెళ్లాల్సిన ఇతర రైళ్ల రాకపోకలు అంతరాయం ఏర్పడింది.

ట్రైన్ కప్లింగ్ బ్రేక్..

రెండుగా విడిపోయిన మగథ్ ఎక్స్‌ప్రెస్

పాట్నా: ట్రైన్ కంపార్ట్‌మెంట్స్ మధ్య కప్లింగ్ బ్రేక్ అయ్యింది. దీంతో ఆ రైలు రెండుగా విడిపోయింది. ఈ నేపథ్యంలో ప్రయాణికులు భయాందోళన చెందారు. బీహార్‌లోని బక్సర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. న్యూఢిల్లీ నుంచి ఇస్లాంపూర్‌కు వెళ్తున్న మగథ్ ఎక్స్‌ప్రెస్‌కు కప్లింగ్ తెగిపోయింది. దీంతో ట్వినిగంజ్, రఘునాథ్‌పూర్ రైల్వే స్టేషన్ల మధ్య ఆ రైలు రెండుగా విడిపోయింది. ఆదివారం ఉదయం 11.08 గంటల సమయంలో ఈ సంఘటన జరిగినట్టు రైల్వే అధికారులు తెలిపారు. అయితే ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరుగలేదని చెప్పారు. రైలు ట్వినిగంజ్ స్టేషన్ దాటినప్పుడు ఈ సంఘటన జరిగింది. రైలు ఇంజన్ నుంచి 13, 14వ కంపార్ట్‌మెంట్స్ అయిన ఎస్-7, ఎస్-6 కోచ్‌ల మధ్య కప్లింగ్ బ్రేక్ అయ్యింది. ఆ రైలు రెండుగా విడిపోయింది' అని ఈస్ట్ సెంట్రల్ రైల్వే చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ (సీపీఆర్‌వో) సరస్వతి చంద్ర వెల్లడించారు.కాగా, రెస్క్యూ టీమ్, సాంకేతిక బందాలు సంఘటనా స్థలానికి చేరుకున్నాయని రైల్వే అధికారులు తెలిపారు. సమస్యను సరిచేసేందుకు ప్రయత్నిస్తున్నట్టు చెప్పారు. రైలు కప్లింగ్ బ్రేక్‌పై దర్యాప్తు జరుపుతున్నట్టు వెల్లడించారు. ఈ సంఘటన వల్ల డౌన్‌లైన్‌లో రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడినట్టు వివరించారు.

యూఎస్‌లో రాహుల్

న్యూఢిల్లీ : కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ యూఎస్ పర్యటన మొదలైంది. ఆదివారం ఆయన యూఎస్‌లో అడుగు పెట్టారు. మూడు రోజుల పాటు ఆ దేశంలో రాహుల్ పర్యటించనున్నారు. ఆయన రాక సందర్భంగా అక్కడి ప్రవాసీ భారతీయులు, ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్(ఐఓసీ) సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. యూఎస్ పర్యటనలో తనకు స్వాగతం పలికిన చిత్రాలను సోషల్ మీడియా వేదికగా రాహుల్ పంచుకున్నారు. టెక్సాస్, డల్లాస్‌లో తనకు లభించిన స్వాగతం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నానని రాహుల్ రాసుకొచ్చారు. ఈ పర్యటనలో రెండు దేశాల మధ్య బంధాన్ని మరింత బలోపేతం చేసే అర్థవంతమైన చర్చలు, అంతర్‌దృష్టితో కూడిన సంభాషణలలో పాల్గొనేందుకు తాను ఎంతో ఆసక్తితో చూస్తున్నానని ఆయన వివరించారు. భారత్‌లో లోక్‌సభ ఎన్నికలు ముగిసిన తర్వాత అమెరికా పర్యటనకు రావటం రాహుల్‌కు ఇదే తొలిసారి. ఆదివారం డల్లాస్, టెక్సాస్‌లో, 9,10 తేదీలలో వాషింగ్టన్ డిసి లలో రాహుల్ పర్యటించనున్నారు. కాగా, రాహుల్ వెంట ఐఓసీ చీఫ్ శామ్ పిట్రోడా ఉన్నారు.

నలిమెల భాస్కర్‌కు కాళోజీ పురస్కారం

(మొదటిపేజీ తరువాయి)

సర్కార్ ఎంపిక చేసింది. ఈ నెల తొమ్మిదిన హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగే కార్యక్రమంలో అవార్డును ప్రధానం చేయనున్నారు. ఈ పురస్కారం కింద రూ.1,01,116 నగదుతో పాటు ప్రశంసా పత్రాన్ని ప్రధానం చేస్తారు.

రైతు రుణమాఫీ సగం కూడా కాలేదు

(మొదటిపేజీ తరువాయి)

రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.

పబ్లిక్ అకౌంట్స్ కమిటీని వెంటనే ప్రకటించాలి

పబ్లిక్ అకౌంట్స్, అండర్ టేకింగ్, ఎస్టిమేట్ కమిటీలను వెంటనే ప్రకటించాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. మూడు కమిటీలకు సంబంధించిన ప్రక్రియ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా పూర్తయిందనీ, 38 రోజులు గడుస్తున్నా వాటిపై ఎందుకు నిర్ణయం తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఢిల్లీలో కాంగ్రెస్ నేత వేణుగోపాల్ పీఏసీ చైర్మెన్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారని గుర్తు చేశారు. ఢిల్లీలో ఒక నీతి, తెలంగాణలో మరో నీతి కాంగ్రెస్ ప్రదర్శిస్తున్నదని ఆరోపించారు. రాజ్యాంగం గురించి మాట్లాడే రాహుల్ గాంధీ తెలంగాణలో జరుగుతున్న రాజ్యాంగేతర పనుల గురించి ఎందుకు మాట్లాడటం లేదని నిలదీశారు. మండలిలో ప్రతిపక్ష నేతగా మధుసూధనాచారి పేరిచ్చి 40 రోజులు గడుస్తున్నా ఇంకా నిర్ణయం తీసుకోలేదని గుర్తు చేశారు. స్పీకర్ పార్టీల కతీతంగా సరైన నిర్ణయం తీసుకోవాలని సూచించారు.

ప్రకాశం బ్యారేజీకి మళ్లీ వరద



గుంటూరు : ప్రకాశం బ్యారేజీకి మళ్లీ వరద పోటు పెరిగింది. ఎగువ నుంచి 4.50 లక్షల క్యూసెక్కులు ఆదివారం రాగా వచ్చిన నీటిని వచ్చినట్టు దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం జలాశయానికి 2.86 లక్షల క్యూసెక్కులు రాగా 2.79 లక్షల క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. దిగువ నాగార్జునసాగర్‌కు 2.60 లక్షల క్యూసెక్కుల వరద రాగా అదే స్థాయిలో దిగువకు విడుదల చేస్తున్నారు. పులిచింతల జలాశయయానికి 2.09 లక్షల క్యూసెక్కుల నీరు వస్తుండగా 2.02 లక్షల క్యూసెక్కులను దిగువకు విడుదల చేశారు. పులిచింతల దిగువన కురుస్తున్న వర్షాలతో పాటు ఖమ్మం జిల్లా మున్నేరు వాగుతో పాటు కట్టలేరు ప్రవాహం కూడా కలవడంతో ప్రకాశం బ్యారేజీకి 2.48 లక్షల క్యూసెక్కులు వచ్చి కలవడంతో నాలుగున్నర లక్షల ఇన్‌ఫ్లో కొనసాగుతోంది. దీంతో వచ్చిన నీటిని వచ్చినట్టు సముద్రం లోకి విడుదల చేస్తున్నారు.



పారిస్ పారాలింపిక్స్‌లో టీమ్ ఇండియా సరికొత్త శిఖరాలు అధిరోహించేందుకు రంగం సిద్ధం చేసుకుంది. పారాలింపిక్స్ చరిత్రలోనే అత్యధికంగా 29 పతకాలు ఖాతాలో వేసుకుంది. జావెలియన్ త్రోలో నవదీప్ సింగ్ బంగారు పతకం సొంతం చేసుకోగా.. పరుగు పందెంలో సిమ్రన్ శర్మ కాంస్య పతకం సాధించింది. ఏడు బంగారు, తొమ్మిది రజత, పదమూడు కాంస్య పతకాలు భారత పారా అథ్లెట్లు సాధించారు.

నవదీప్ పసిడి త్రో

- జావెలిన్ త్రోలో బంగారు పతకం
- 200మీ రేసులో సిమ్రన్‌కు కాంస్యం

పారిస్ 2024 పారాలింపిక్స్



నవతెలంగాణ-పారిస్

2024 పారాలింపిక్స్‌లో భారత జోరు కొనసాగుతుంది. పోటీల చివరి రోజు సైతం భారత పారా అథ్లెట్లు పతక వేటలో అసమాన ప్రదర్శన చేశారు. జావెలిన్ త్రోలో నవదీప్ సింగ్ బంగారు పతకం గెల్చుకోగా.. 200 మీటర్ల పరుగు పందెంలో సిమ్రన్ శర్మ కాంస్య పతకం సొంతం చేసుకుంది. పారిస్ పారాలింపిక్స్‌లో భారత్ ఇప్పటివరకు 29 పతకాలు సొంతం చేసుకుని.. పారాలింపిక్స్ చరిత్రలోనే అత్యుత్తమ ప్రదర్శన కనబరిచింది.

నవదీప్.. సూపర్ త్రో

2020 టోక్యో పారాలింపిక్స్ నవదీప్ సింగ్‌కు తీరని వ్యథ మిగిల్చింది. పురుషుల జావెలిన్ త్రో ఎఫ్41 విభాగంలో నవదీప్ సింగ్ నాల్గో స్థానంలో నిలిచాడు. కాంస్య పతకం సాధించిన ఇరాక్ పారా అథ్లెట్ విల్డన్ 41.39 మీటర్ల త్రోతో మూడో స్థానంలో నిలువగా.. 40.80 మీటర్ల త్రోతో నవదీప్ సింగ్ నాల్గో స్థానంలో నిలిచాడు. సెంటీమీటర్ల వ్యత్యాసంతో పారాలింపిక్స్ పతకానికి దూరమయ్యాడు. మూడేండ్ల తర్వాత పారిస్ పారాలింపిక్స్‌లో కథ మార్చివేశాడు నవదీప్. టోక్యోలో జరిగిన దానికి పూర్తి భిన్నంగా పారిస్‌లో జరిగింది. పురుషుల జావెలిన్ త్రో ఎఫ్41 విభాగంలో నవదీప్ సింగ్ నిజానికి రెండో స్థానంలో నిలిచాడు. 47.32 మీటర్ల త్రోతో సిల్వర్ మెడల్ సొంతం చేసుకున్నాడు. కానీ ఇరాన్‌కు చెందిన పారా అథ్లెట్ 47.64 మీటర్ల దూరంతో బంగారు పతకం సాధించాడు. కానీ పసిడి సాధించిన ఆనందంలో అతడు పారాలింపిక్స్ క్రీడల నిబంధనలకు విరుద్ధంగా గుర్తింపు లేని రాజ్యం జాతీయ పతాకం ప్రదర్శించటంతో అతడిపై అనర్హత వేటు వేశారు. దీంతో రెండో స్థానంలో నిలిచిన నవదీప్ సింగ్‌కు బంగారు పతకం దక్కింది. డిఫెండింగ్ చాంపియన్, చైనా పారా అథ్లెట్ సన్ కాంస్య పతకాన్ని సిల్వర్ మెడల్ చేసుకోగా.. నాల్గో స్థానంలో నిలిచిన నుకుల్‌వాయ్ కాంస్య పతకం సాధించాడు. 23 ఏండ్ల నవదీప్ సింగ్ తొలినాళ్లలో జావెలిన్‌పై మక్కువ చూపించలేదు. తండ్రి దల్బీర్ సింగ్ బాటలోనే నడిచి రెజ్లింగ్‌లో సాధన చేశాడు. జాతీయ స్థాయిలో కొన్ని టోర్నమెంట్లలోనూ పోటీపడ్డాడు. కానీ మరో పారా జావెలిన్ త్రోయర్ సందీప్ చౌదరిని చూసి స్ఫూర్తి పొందిన నవదీప్ సింగ్ జావెలిన్ త్రోను కెరీర్‌గా ఎంచుకున్నాడు. నాలుగు అడుగుల నవదీప్ సింగ్‌కు ఆరంభంలో ఏడు అడుగుల జావెలియన్‌ను పట్టుకోవటం కాస్త ఇబ్బందిగా ఉండేది. కానీ ఒక్కసారి సాధన షురూ చేశాక ఎక్కడా వెనక్కి తగ్గలేదు. 2024 పారిస్ పారాలింపిక్స్‌లో ఏకంగా పసిడి పతకంతో సరికొత్త చరిత్ర సృష్టించాడు.

సిమ్రన్.. కాంస్య పరుగు


ట్రాక్ అండ్ ఫీల్డ్‌లో భారత్‌కు మరో మెడల్ లభించింది. మహిళల 200 మీటర్ల టీ12 విభాగం ఫైనల్లో సిమ్రన్ శర్మ కాంస్య పతకం సాధించింది. ఈ విభాగంలో వరల్డ్ చాంపియన్‌గా పతక వేటకు బరిలోకి దిగిన సిమ్రన్ శర్మ.. తొలి ప్రయత్నంలోనే పారాలింపిక్స్ పతకం సొంతం చేసుకుంది. 100 మీటర్ల టీ12 విభాగం ఫైనల్లో నాల్గో స్థానంలో నిలిచి 0.05 సెకండ్ల తేడాతో పతకం చేజార్చుకున్న సిమ్రన్ శర్మ.. 200 మీటర్ల విభాగంలో మెడల్ పోడియంపై నిలిచింది. 24.75 సెకండ్లలో రేసును పూర్తి చేసిన సిమ్రన్ శర్మ..భారత పతకాల సంఖ్యను 29కు మెరుగుపర్చింది. క్యూబా పారా స్ప్రింటర్ ఓమర 23.62 సెకండ్లతో బంగారు పతకం గెల్చుకుంది. వెనుజులా పారా స్ప్రింటర్ లోపెజ్ సిల్వర్ మెడల్ సాధించింది.

బెలారస్ భామ, రెండో సీడ్ అర్యాన సబలెంకా ఎట్టకేలకు సాధించింది. యు.ఎస్ ఓపెన్‌లో గత మూడేండ్లుగా నిరాశ చవిచూసిన సబలెంకా.. 2024 సీజన్‌లో అదరగొట్టింది. నిరుడు ఫైనల్లో రన్నరప్‌గా నిలిచిన సబలెంకా.. అంతకుముందు వరుస సీజన్లలో సెమీఫైనల్లోనే నిష్క్రమించింది. అమెరికా అమ్మాయి, తొలిసారి గ్రాండ్‌స్లామ్ ఫైనలిస్ట్ జెస్సికా పెగులాపై ఉత్కంఠ విజయం సాధించిన సబలెంకా మహిళల సింగిల్స్ చాంపియన్‌గా అవతరించింది.

చాంపియన్ సబలెంకా

- మహిళల సింగిల్స్ టైటిల్ కైవసం
- ఫైనల్లో జెస్సికా పెగులాపై గెలుపు
- యు.ఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్

నవతెలంగాణ-న్యూయార్క్



మహిళల సింగిల్స్ టైటిల్‌ను రెండో సీడ్ బెలారస్ స్టార్ అర్యాన సబలెంకా సొంతం చేసుకుంది. సుమారు రెండు గంటల పాటు సాగిన ఉత్కంఠభరిత టైటిల్ పోరులో సబలెంకా కెరీర్‌లోనే అత్యుత్తమ ప్రదర్శన కనబరిచింది. ఆరో సీడ్ అమెరికా అమ్మాయి జెస్సికా పెగులాపై 7-5, 7-5తో వరుస సెట్లలో విజయం సాధించింది. తొలిసారి యు.ఎస్ ఓపెన్ మహిళల సింగిల్స్ కిరీటం దక్కించుకుంది. సబలెంకా కెరీర్‌లో ఇది మూడో గ్రాండ్‌స్లామ్ టైటిల్ విజయం కాగా.. ఈ సీజన్‌లోనే రెండోది. ఈ ఏడాది ఆరంభంలో ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్ సాధించిన సబలెంకా టెన్నిస్ ఓపెన్ చరిత్రలో ఓ సీజన్‌లో రెండు హార్డ్‌కోర్టు గ్రాండ్‌స్లామ్ టైటిళ్లు (ఆస్ట్రేలియన్, యు.ఎస్ ఓపెన్) సాధించిన ఐదో క్రీడాకారిణిగా నిలిచింది.

అద్యంతం ఉత్కంఠ : మహిళల సింగిల్స్ ఫైనల్ అంచనాలకు భిన్నంగా సాగింది. తొలిసారి గ్రాండ్‌స్లామ్ ఫైనల్లో పోటీపడిన జెస్సికా పెగులా కండ్లుచెదిరే పోరాట పటిమ చూపించింది. ఆఖరు పాయింట్ వరకు గట్టి పోటీ ఇచ్చింది. రెండు గంటల టైటిల్ పోరులో సబలెంకా ఎక్కడా సులువుగా పాయింట్లు సాధించలేదు. ప్రతి పాయింట్ కోసం చెమటోడ్చక తప్పలేదు. నెట్ గేమ్ వద్ద పెగులాపై పైచేయి సాధించిన సబలెంకా.. ఫైనల్లో విజయం సాధించింది. నెట్ వద్ద సబలెంకా 18 పాయింట్లు సాధించగా.. పెగులా కేవలం ఐదు పాయింట్లు సాధించింది. సబలెంకా రెండు సెట్లలో ఏకంగా ఆరు సార్లు పెగులా సర్వ్‌ను బ్రేక్ చేసింది. పెగులా సైతం నాలుగు బ్రేక్ పాయింట్లు సాధించినా.. సబలెంకాపై పైచేయి సాధించటంలో విఫలమైంది. సబలెంకా ఆరు ఏస్‌లు కొట్టగా.. జెస్సికా నాలుగు ఏస్‌లు సంధించింది. విన్నర్ల పరంగా సబలెంకా 40 విన్నర్లు గెలుపొందగా.. జెస్సికా 17 విన్నర్లను మాత్రమే గెల్చుకుంది. పాయింట్ల పరంగా 88-79తో సబలెంకా పైచేయి సాధించింది.

దీప్తికి రూ. కోటి నజరానా

గ్రూప్-2 ఉద్యోగం సైతం.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన



నవతెలంగాణ-హైదరాబాద్/పర్వతగిరి : పారాలింపిక్స్‌లో పతకం సాధించి భారత దేశం గర్వపడేలా చేసిన తెలంగాణ ముద్దుబిడ్డ, పారా అథ్లెట్ దీప్తి జీవాంజికి రాష్ట్ర ప్రభుత్వం భారీ నగదు ప్రోత్సాహకం ప్రకటించింది. పారిస్ పారాలింపిక్స్‌లో కాంస్య పతకం సాధించిన దీప్తి జీవాంజి శుక్రవారం హైదరాబాద్‌కు చేరుకోగా.. అభిమానులు, శాట్జ్ యంత్రాంగం భారీ స్థాయిలో స్వాగతం పలికిన సంగతి తెలిసిందే. శనివారం ఉదయం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని దీప్తి జీవాంజి ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా పారాలింపిక్స్‌లో పతకం సాధించిన దీప్తి జీవాంజిని, ఆమె కోచ్ నాగపురి రమేశ్‌ను సీఎం అభినందించారు. తెలంగాణ గర్వపడే పతక ప్రదర్శన చేసినందుకు దీప్తి జీవాంజికి రూ. 1 కోటి నగదు ప్రోత్సాహకంతో పాటు జీవనోపాధికి గ్రూప్-2 ఉద్యోగం ప్రకటించారు. కోచ్ నాగపురి రమేశ్‌కు రూ.10 లక్షల నగదు ప్రోత్సాహకం సైతం ప్రకటించారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది. పారాలింపిక్స్ చాంపియన్ దీప్తి జీవాంజికి నగదు ప్రోత్సాహకంతో పాటు ప్రభుత్వ ఉద్యోగం కల్పించటం పట్ల క్రీడా వర్గాలు హర్షం వ్యక్తం చేశాయి. సీఎంను కలిసిన వారిలో.. శాట్ చైర్మెన్ శివసేనారెడ్డి, ఎంపీ బలరాంనాయక్, దీప్తి తల్లిదండ్రులు యాదగిరి, ధనలక్ష్మి, కోచ్ నాగపురి రమేష్, అథ్లెటిక్ మృదుల, వర్ధన్నపేట కాంగ్రెస్ అధికార ప్రతినిధి శేఖర్‌రావు, కల్లెడ గ్రామ పార్టీ అధ్యక్షులు ముదురకోల రమేష్, వడ్లకొండ రమేష్, మేడగాని యాకయ్య, ఎన్నమనేని వెంకటేశ్వర్‌రావు తదితరులు ఉన్నారు.

చైనాతో విజయంతో షురూ

3-0తో భారత్ ఘన విజయం
ఆసియా హాకీ చాంపియన్స్ ట్రోఫీ

హులన్‌బిర్ (చైనా) : హాకీ ఆసియా చాంపియన్స్ ట్రోఫీని డిఫెండింగ్ చాంపియన్ టీమ్ ఇండియా విజయంతో మొదలెట్టింది. ఆదివారం చైనాలోని హులన్‌బిర్ నగరంలో ఆరంభమైన ఆసియా చాంపియన్స్ ట్రోఫీ తొలి మ్యాచ్‌లో ఆతిథ్య చైనాపై భారత్ ఎదురులేని విజయం సాధించింది. 3-0తో సూపర్ విక్టరీ నమోదు చేసింది. సుఖ్‌జీత్ సింగ్, ఉత్తమ్ సింగ్, అభిషేక్‌లు గోల్స్ నమోదు చేసి భారత్‌ను గెలుపు పథంలో నడిపించారు. అనుభవలేమి, యువ చైనా జట్టును భారత్ ఉక్కిరిబిక్కిరి చేసింది. గోల్ అవకాశాలు సృష్టించుకోవటంలో చైనా తేలిపోయింది. 14వ నిమిషంలో సుఖ్‌జీత్ గోల్ కొట్టగా.. 27వ నిమిషంలో ఉత్తమ్ సింగ్ స్కోరును రెట్టింపు చేశాడు. అభిషేక్ మూడో గోల్‌తో భారత్ గెలుపును లాంఛనం చేసుకుంది. సోమవారం జరిగే మరో మ్యాచ్‌లో జపాన్‌తో భారత్ తలపడనుంది.



ఉత్సాహంగా ఫుట్‌బాల్ క్లినిక్

హైదరాబాద్ : తెలంగాణలో ఫుట్‌బాల్ క్రీడకు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ (శాట్జ్) ఆదివారం ఫుట్‌బాల్ క్లినిక్‌ను నిర్వహించింది. తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీలో శిక్షణ పొందుతున్న యువ సాకర్ క్రీడాకారులకు ప్రత్యేక శిక్షణ శిబిరం ఏర్పాటు చేశారు. తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ వైస్ చైర్మన్, ఎండీ సోనీ బాలాదేవి ఫుట్‌బాల్ క్లినిక్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఫుట్‌బాల్ కోచ్‌లు మహేశ్, బెనిటో, శాట్జ్ కోచ్‌లు రాంబాబు, రతన్ కుమార్, వినోద్, ప్రసాద్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



ప్రేక్షకులకు ధన్యవాదాలు

నివేద థామస్, ప్రియదర్శి, విశ్వదేవ్, గౌతమి, భాగ్యరాజ్ లీడ్ రోల్స్‌లో నటించిన చిత్రం '35-చిన్న కథ కాదు'. సురేష్ ప్రొడక్షన్స్, ఎస్ ఒరిజినల్స్, వాల్టెయిర్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై రానా దగ్గుబాటి, సృజన్ యరబోలు, సిద్ధార్థ్ రాళ్లపల్లి నిర్మించిన ఈ చిత్రానికి నంద కిషోర్ ఈమాని రైటర్, డైరెక్టర్. ఈనెల 6న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించి బ్లాక్‌బస్టర్ హిట్ అందుకుంది.


ఈ సందర్భంగా నిర్వహించిన థ్యాంక్స్ మీట్‌లో ప్రజెంటర్ రానా దగ్గుబాటి మాట్లాడుతూ,' ఈ సక్సెస్ చాలా తృప్తిని ఇచ్చింది. నివేద థామస్ అద్భుతంగా నటించింది. సురేష్ ప్రొడక్షన్ 'పిట్టగోడ' ద్వారానే విశ్వదేవ్ లాంచ్ అయ్యాడు. ఇందులో తన నటన సర్‌ప్రైజ్ చేసింది. చాలా సంవత్సరాల తర్వాత కిడ్స్, ఫ్యామిలీస్‌ని థియేటర్స్‌లో హౌస్‌ఫుల్‌గా చూడటం చాలా ఆనందంగా ఉంది. దర్శకుడు నందు వల్లే ఇది సాధ్యమైంది. సినిమాని ఆదరిస్తున్న ఆడియన్స్ అందరికీ థ్యాంక్స్' అని అన్నారు.

'మేము చాలా థియేటర్స్‌ని విజిట్ చేశాం. అన్నిచోట్ల సినిమా ప్రేక్షకులకు గొప్ప అనుభూతిని పంచుతోంది. కిడ్స్, ఫ్యామిలీస్ అందరూ వచ్చి ఇది చిన్న సినిమా కాదని చెప్పడం గొప్ప ఆనందాన్ని ఇచ్చింది' అని హీరోయిన్ నివేద థామస్ చెప్పారు. హీరో విశ్వదేవ్ మాట్లాడుతూ,'ఒక మంచి సినిమా వస్తే ఆడియన్స్, మీడియా ఎంత గొప్పగా సపోర్ట్ చేస్తారో మరోసారి ఈ సినిమాతో ప్రూవ్ అయ్యింది' అని తెలిపారు.

సినిమాకి ప్రేక్షకుల నుంచి అద్భుతమైన రెస్పాన్స్ వస్తుంది' అని డైరెక్టర్ నంద కిషోర్ ఈమాని చెప్పారు. నిర్మాత సిద్ధార్థ్ రాళ్లపల్లి మాట్లాడుతూ,'ఇంతమంది ఫ్యామిలీ ఆడియన్స్‌తో థియేటర్స్‌కి రావడం, సినిమాని అనుభూతి చెందడం చూస్తుంటే మా మనసు నిండిపోయింది' అని అన్నారు. 'ఇంత యునానిమస్‌గా సినిమాకి అద్భుతంగా రివ్యూస్ రావడం ఆనందంగా ఉంది' అని నిర్మాత సృజన్ యరబోలు చెప్పారు.

నవచిత్రం

విజువల్ ట్రీట్‌గా సుబ్రహ్మణ్య



అద్వయ్

నటుడు, డబ్బింగ్ ఆర్టిస్ట్ పి.రవిశంకర్ తన దర్శకత్వంలో 'సుబ్రహ్మణ్య' సినిమాతో తన కుమారుడు అద్వయ్‌ని హీరోగా పరిచయం చేస్తున్నారు. ఎస్‌జి మూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై తిరుమల్ రెడ్డి, అనిల్ కడియాల ఈ సోషియో ఫాంటసీ అడ్వెంచర్‌ను నిర్మిస్తున్నారు. ప్రవీణ కడియాల, రామలక్ష్మి సమర్పణలో ఇటీవల విడుదల చేసిన ప్రీ-లుక్‌కి అద్భుతమైన స్పందన వచ్చింది. వినాయక చతుర్థి సందర్భంగా నిర్మాతలు ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు.

కన్నడ సూపర్ స్టార్ డా. శివ రాజ్‌కుమార్ లాంచ్ చేసిన పోస్టర్‌లో అద్వయ్‌ని టైటిల్ రోల్‌లో సుబ్రహ్మణ్యగా పరిచయం చేశారు. విజువల్ ట్రీట్‌లా ఉన్న ఫస్ట్ లుక్ పోస్టర్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.

ఈ చిత్రం ఇప్పటికే 60% నిర్మాణాన్ని పూర్తి చేసుకుంది. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు ముంబయిలోని ప్రముఖ రెడ్ చిల్లీస్ స్టూడియోలో శరవేగంగా జరుగుతున్నాయి. ముంబై, హైదరాబాద్, బెంగళూరు, చెన్నై నుంచి ప్రముఖ స్టూడియోలలో వీఎఫ్ఎక్స్, సీజీ పనులు జరుగుతున్నాయి. పాన్ ఇండియా మూవీగా తెలుగు, కన్నడ, తమిళం, మలయాళం, హిందీభాషల్లో విడుదల కానుంది. ఈ చిత్రానికి దర్శకత్వం: పి.రవిశంకర్, సంగీతం: రవి బస్రూర్, డిఓపి: విఘ్నేష్ రాజ్, ఎడిటర్: విజయ్ ఎం కుమార్, ప్రొడక్షన్ డిజైనర్: ఉల్లాస్ హైదూర్.

రామ్‌నగర్ బన్నీ



చంద్రహాస్ హీరోగా నటిస్తున్న సినిమా 'రామ్ నగర్ బన్నీ'. విస్మయశ్రీ , రిచా జోషి, అంబికా వాణి, రితూ మంత్ర హీరోయిన్స్‌గా నటిస్తున్నారు.

ఈ చిత్రాన్ని దివిజ ప్రభాకర్ సమర్పణలో మలయజ ప్రభాకర్, ప్రభాకర్ పొడకండ నిర్మిస్తున్నారు. శ్రీనివాస్ మహత్ (వెలిగొండ శ్రీనివాస్) దర్శకత్వం వహిస్తున్నారు.

అక్టోబర్‌లో ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఆదివారం ఈ చిత్ర ఫస్ట్ లుక్, గ్లింప్స్ రిలీజ్ ఈవెంట్‌ను రామానాయుడు స్టూడియోలో నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ వేడుకలో వరద బాధితుల సహాయార్థం తెలంగాణ ముఖ్యమంత్రి సహాయ నిధికి తన వంతు ఆర్థిక సహాయాన్ని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కి హీరో చంద్రహాస్ అందజేశారు.

హీరో చంద్రహాస్ మాట్లాడుతూ, 'ప్రస్తుతం మూడు సినిమాల్లో నటిస్తున్నా. వాటిలో ఫస్ట్ మూవీగా ఇది మీ ముందుకు రాబోతోంది. అక్టోబర్‌లోనే రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నాం. యూత్, ఫ్యామిలీకి.. అందరికీ నచ్చుతుంది. అలాగే ఈ సినిమా కలెక్షన్స్‌లో 10 శాతం కూడా వరద బాధితుల సహాయార్థం అందిస్తాం. నేను రియల్‌గా, రీల్ లైఫ్‌లోనూ ఒకేలా ఉంటాను. అలా ఉండటం చాలా మందికి నచ్చడం లేదు. నా ప్రతిభతో మా నాన్నకి మరింత మంచి పేరు తీసుకొస్తాను' అని చెప్పారు.

ఈ చిత్రానికి ఆర్ట్ డైరెక్టర్ - రాజశేఖర్, ఎడిటింగ్ - మార్తాండ్ కె వెంకటేష్, సినిమాటోగ్రఫీ- అష్కర్ అలీ, మ్యూజిక్ డైరెక్టర్ - అశ్విన్ హేమంత్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ - విజయ్, సమర్పణ - దివిజ ప్రభాకర్, నిర్మాతలు - మలయజ ప్రభాకర్, ప్రభాకర్ పొడకండ.



మాట్లాడుతున్న కట్టా నర్సింహ



సాయుధ పోరాట స్ఫూర్తిని కొనసాగించాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి
- నాటి మహోత్తర పోరాటానికి ఇంధనం ప్రజా కళలే : ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు వేముల ఆనంద్
- శౌర్యయాత్రకు స్వాగతం పలికిన నల్లగొండ కళాకారులు



నల్లగొండ : భూమి, భుక్తి ,విముక్తి నినాదంతో ఆరంభమైన తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తిని నేటి యువత కొనసాగించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు

ఆదివారం ప్రజానాట్యమండలి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న శౌర్య యాత్ర నల్లగొండ పట్టణానికి చేరుకున్న సందర్భంగా సుభాష్ విగ్రహం దగ్గర ఆ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ వెట్టి చాకిరికి వ్యతిరేకంగా సామాజిక న్యాయ సాధన, అక్షరాస్యత, అందరికీ అభివృద్ధి, సమసమాజ స్థాపన అనేదిశగా సాయుధపోరాటం సాగిందని అన్నారు. తొలుత ఆంధ్ర మహాసభ అండతో సాంస్కృతిక సమరంగా మొదలై(1946 జులై 4న) కడివెండిలో దొడ్డి కొమరయ్య అమరత్వంతో సాయుధ పోరాట ఫిరంగులై పేలింది అని అన్నారు. ఈ మహోజ్వల పోరాటంలో దొరలు, జాగిర్దారుల దౌర్జన్య క్రీడలు, నిజాం సేనల నిరంకుశ దాడులు, రజాకార్ల దోపిడీ అకృత్యాలు , నెహ్రూ సైన్యాల అరాచకాల అన్నింటినీ మట్టి కల్పించిన వీరులను స్మరించుకుంటూ, నేటి పాలకులు నాటి చరిత్రను వక్రీకరిస్తూ హిందూ ముస్లిం మత తగాదాగా చూపిస్తున్న విష ప్రచారాన్ని తిప్పి కొడుతూ శౌర్య యాత్ర సాగుతోందని అన్నారు.

ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు వేముల ఆనంద్ మాట్లాడుతూ నాలుగువేల మంది అమరుల రక్తతర్పణతో మూడువేల గ్రామాల్లో ప్రజారాజ్య స్థాపన, పది లక్షల ఎకరాల భూ పంపిణీ ,వెట్టిచాకిరి రద్దు ఇలా అనేక విజయాలు వీర తెలంగాణ సాయుధ పోరాటం సాధించిందని అన్నారు. నిజాం రజాకార్లను నెహ్రూ సైన్యాలను మట్టికరిపించి ఈ నేలను వీర భూమిగా రూపుదిద్దిందని అన్నారు. నాటి మహోత్తర పోరాటానికి ఇంధనం ప్రజా కళలే అని అన్నారు. తెలంగాణ అమరులను స్మరించుకునేందుకు ఉద్యమ పల్లెల్ని, యోధుల సమాధుల్ని సందర్శించేందుకు ఆటపాటల్లో వారి ఆశయాలను నెమరు వేసుకొని రేపటి దిశగా నడిపించేందుకు శౌర్య యాత్ర చేపట్టామని అన్నారు

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం, చిన్నపాక లక్ష్మీనారాయణ, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాంపల్లి చంద్రమౌళి, కుమ్మరి శంకర్ , రాష్ట్ర కమిటీ సభ్యురాలు చింతల విజయ, సీపీ(ఐ)ఎం జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య, పుచ్చకాయల నర్సిరెడ్డి, పోలే సత్యనారాయణ, ప్రజానాట్యమండలి రాష్ట్ర నాయకులు ఎం జె వినోద్ కుమార్, వేల్పుల వెంకన్న, శివ, చరణ్ తదితరులు పాల్గొన్నారు

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

ఉత్తరాంధ్రలో కుండపోత

- లోతట్టు ప్రాంతాల్లో చేరిన వర్షపు నీరు
- పొంగి ప్రవహిస్తున్న నదులు, వాగులు, వంకలు
- పలు గ్రామాలకు నిల్చిన రాకపోకలు
- విశాఖలో విరిగిపడిన కొండచరియలు



విజయవాడ : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో ఉత్తరాంధ్ర జిల్లాల్లో పలుచోట్ల ఆదివారం కుండపోత వర్షాలు కురిశాయి. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఉమ్మడి ఉభయ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల్లోనూ వర్షాలు కురిశాయి. కొన్ని చోట్ల భారీ నుంచి అతిభారీ వర్షాలు పడ్డాయి. ఎడతెరిపి లేకుండా వర్షాలతో వాగులు, వంకలు పొంగి పొర్లడంతో పలుచోట్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. పంట పొలాలు నీటమునిగాయి. శ్రీకాకుళం జిల్లాలో వృద్ధురాలు గల్లంతయ్యారు. పోలాకి మండలం ముప్పిడి గ్రామానికి చెందిన డొంకాన లక్ష్మీదేవి (80) వంశధార కాలువలో ప్రమాదవశాత్తు కాలు జారి పడ్డారు. వంశధార, నాగావళి, మహేంద్రతనయ నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. లావేరు మండలంలోని బుడుమూరు పెద్దగెడ్డ పొంగి ప్రవహిస్తుండడంతో సుమారు 12 గ్రామాల ప్రజలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. రణస్థలం మండలంలోనిబుచ్చవాని గెడ్డ పొంగిపొర్లడంతో సుమారు 40 గ్రామాలకు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. మహేంద్రతనయ ఉధృతితో పాతపట్నం సమీపంలోని కాజ్‌వేపై నుంచి వరద నీరు ప్రవహించింది. దీంతో, కె.గోపాలపురం, హెచ్.గోపాలపురం గ్రామాలకు పాతపట్నం నుంచి రాకపోకలు నిలిచిపోయాయి.

విశాఖలో విరిగిపడిన కొండచరియలు

కుండపోత వర్షాలకు విశాఖ నగరంలోని గోపాలపట్నం సమీపాన ఉన్న రామకృష్ణ నగర్ కాళీమాత అమ్మవారి ఆలయ మార్గంలో కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనలో ఎవరికీ ఏమీ కాకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. ఎడతెరిపిలేని భారీ వర్షాల నేపథ్యంలో విశాఖలోని ఆరిలోవ, గోపాలపట్నం, విశాలాక్షి నగర్, కైలాసగిరి, గాజువాక, పెందుర్తి, వేపగుంట, సింహాచలం ప్రాంతాల్లో వేలాది మంది కొండవాలు ప్రాంతాలు బిక్కుబిక్కుమంటున్నారు. విశాఖ నగరంలోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి.

అల్లూరి జిల్లాలో కొట్టుకుపోయిన కల్వర్టులు

అల్లూరి సీతారామరాజు జిల్లాలో వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. పలు కల్వర్టులు కొట్టుకుపోవడంతో. గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. జికె వీధి మండలం వంచల, దేవరపల్లి పంచాయతీల్లో వాగులు పొంగి పంట పొలాలు నీటి మునిగాయి. వంచల పంచాయతీ చేమగెడ్డ వంతెన కొట్టుకుపోయింది. మారేడుమిల్లి మండలం చావడికోట పంచాయతీ బొడ్లంక గ్రామ సమీపాన ఉన్న పెళ్లి రేవు కాలువ కల్వర్టుపై వరద నీరు పొంగి ప్రవహిస్తుండడంతో ఎగువ ప్రాంత గ్రామాలకు రాకపోకలు ఆగిపోయాయి. రాజవొమ్మంగి మండలంల జడ్డంగి, మడేరు, కింద్ర పెద్దేరు, ఒట్టిగడ్డ, గింజర్తి, నెల్లిమెట్ల వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. అనకాపల్లి జిల్లా వడ్డాది వద్ద పెద్దేరు, విజయరామరాజుపేట వద్ద తాచేరు నదులు వర్షపు నీటితో పొంగి ప్రవహిస్తున్నాయి. తాచేరు వంతెనపై వాహన రాకపోకలను నిలిపివేశారు. అనకాపల్లి మండలం తుమ్మపాల, శంకరం గ్రామాల పరిధిలో వరి పొలాలు నీట మునిగాయి.

జలాశయాల్లోకి భారీగా వరద నీరు

విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లోని నాగావళి, జంఝావతి, వేగావతి, సువర్ణముఖి, గోముఖి, చంపావతి తదితర నదుల్లో నీటి ప్రవాహ ఉధృతి తంతపెరిగింది. తాటిపూడి జలాశయం గేట్లు ఎత్తివేశారు. మడ్డువలస అవుట్ ఫ్లో నీటిని కూడా పెంచారు. విజయనగరం జిల్లాలో 625.8 మిల్లీమీటర్ల సగటు వర్షపాతం నమోదైంది. పార్వతీపురం మన్యం జిల్లాలో పాచిపెంటలో కురుస్తున్న వర్షాలకు పత్తి, మొక్క జొన్న పంటలకు నష్టం వాటిల్లింది.

ఏలేరుకు భారీగా వరద

కాకినాడ జిల్లా కాకినాడ, సామర్లకోట, పిఠాపురం, గొల్లప్రోలు, ఏలేశ్వరం, జగ్గంపేట మండలాల్లో భారీ వర్షం కురిసింది. ఏలేశ్వరంలో ఏలేరు రిజర్వాయర్‌కు భారీగా వరద నీరు చేరుతుండడంతో అధికారులు ప్రాజెక్టు దిగువనగల గ్రామాలను అప్రమత్తం చేశారు. తూర్పుగోదావరి జిల్లా, కోనసీమ జిల్లాలో తెల్లవారుజాము నుంచి ఓ మోస్తరు వర్షం కురుస్తూనే ఉంది. గుంటూరు, పల్నాడు ఒక మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి. పొలాల్లో నీరు కదలడం లేదు. దీంతో, పంటలు మునిగి రైతులు ఆందోళన చెందుతున్నారు.

వ్యాన్ డ్రైవర్, క్లీనర్‌ను కాపాడిన స్థానికులు

శ్రీకాకుళం జిల్లా లావేరు మండలం బెజ్జిపురం, బుడతవలస మధ్యలో ఉన్న చిట్టిగెడ్డ కాజ్‌వై నుంచి వెళ్తున్న లగేజీ వ్యాన్ నీటి ఉధృతికి చిక్కుకుపోయింది. స్థానికులు ట్రాక్టర్ సహాయంతో వ్యానుకు తాడు కట్టి లాగుతున్న సమయంలో తాడు తెగిపోవడంతో నీటి ప్రవాహానికి వ్యాను కొట్టుకుపోయి బోల్తా పడింది. స్థానికులు అప్రమత్తమై ఈ వ్యాన్‌లోని డ్రైవర్ కె.వాసు, క్లీనర్ బి.అప్పలరాజులను కాపాడారు.

ఏపీలో 45కు చేరిన మృతుల సంఖ్య



అమరావతి : భారీ వర్షాలు, వరదల వల్ల మృతుల సంఖ్య 45కు చేరింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఎన్‌టిఆర్ జిల్లాలో 35 మంది మరణించారని తెలిపింది. విజయవాడ ఉత్తర మండలంలో 10 మంది, రూరల్‌లో 8 మంది, జి కొండూరు మండలంలో నలుగురు, మైలవరం, ఇబ్రహీంపట్నం మండలాల్లో ఇద్దరు చొప్పున, కంచికచర్ల, రెడ్డి గూడెం, విజయవాడ సెంట్రల్, వెస్ట్ మండలాల్లో ఒక్కొక్కరు చొప్పున మరణించారు. గుంటూరు జిల్లా పెద్దకాకాని మండలంలో ఐదుగురు, మంగళగిరి పట్టణం, పొన్నెకల్లులో ఒక్కరు చొప్పున మరణించారు. పల్నాడు జిల్లాలో ఒకరు, ఏలూరు జిల్లాలో ఇద్దరు మరణించారు. మొత్తం 6,44,133 మంది వరద బాధితులయ్యారని ప్రభుత్వం ప్రకటించింది. 48,528 మందిని 246 పునారావాస కేంద్రాలకు తరలించినట్లు తెలిపింది. 20 జిల్లాల్లో 1,81,538 హెక్టార్లలో పంట దెబ్బతినడం వల్ల 2,05,194 మంది రైతులు నష్టపోయారని పేర్కొంది. 12 జిల్లాల్లోని 19,686 హెక్టార్లలో హార్టికల్చర్ పంట దెబ్బతినడం వల్ల 30,877 మంది రైతులు నష్టపోయారని తెలిపింది.

బాధితులకు ఆపన్నహస్తం

- సీపీఐ(ఎం), ప్రజా సంఘాల ఆధ్వర్యాన ఆహారం, మందులు పంపిణీ
- పారిశుధ్య పనుల్లోనూ సాయం

విజయవాడ : బుడమేరు ముంపు బారిన పడిన బాధితులకు సేవలందించేందుకు సిపిఎం నేతలు, ప్రజా సంఘాల కార్యకర్తలు ముందుకొచ్చారు. మానవత్వం చాటుకుంటూ సేవా కార్యక్రమాలు చేపట్టారు. బాధితుల ఆకలి తీర్చేందుకు భోజన కేంద్రాలను ఏర్పాటు చేసి నిరంతరం ఆహారం పంపిణీ చేస్తున్నారు. వీధుల్లో వ్యర్థాలను తొలగించు చేందుకు శ్రమదానం చేస్తున్నారు. వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఉచితంగా మందులు అందిస్తున్నారు. ఏ కష్టమొచ్చినా బాధితులకు అండగా ఉన్నామంటూ భరోసా కల్పిస్తున్నారు.

విజయవాడ అజిత్ సింగ్‌నగర్, వాంబే కాలనీ, ఆర్‌ఆర్‌పేట, కండ్రిక, శాంతినగర్, ప్రకాష్‌నగర్, పాయకాపురం, నందమూరినగర్, ఆంధ్రప్రభ కాలనీ, వడ్డెరకాలనీ, ఉడా కాలనీ, ఎల్‌బిఎస్ నగర్ తదితర ప్రాంతాల్లో ప్రజా సంఘాల కార్యకర్తలు పెద్దఎత్తున శ్రమదానం చేశారు. ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, ఐద్వా, సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, కెవిపిఎస్ తదితర ప్రజా సంఘాల కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని వీధుల్లో ఉన్న వ్యర్థాలను తొలగించారు. శ్రమదానం చేసి పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. ఇళ్లలోని వ్యర్థాలను తొలగించడానికి, శుభ్రం చేయటానికి బాధితులకు సహకరించారు. రాష్ట్రం నలుమూలల నుండి వచ్చిన సుమారు 90 మందికిపైగా యువజన, విద్యార్థి కార్యకర్తలు సేవా, సహాయ కార్యక్రమాల్లో భాగస్వాములయ్యారు. బాధితులకు అండగా నిలిచి ఆపన్న హస్తంగా నిలిచారు. వరద బాధితులకు అండగా నిలిచి అవిశ్రాంతంగా వివిధ రూపాల్లో సేవలందించారు. ఆయా ప్రజా సంఘాలు, సిపిఎం కార్యకర్తల సేవలను వరద బాధితులు అభినందించారు. సేవ, సహాయ కార్యక్రమాల్లో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కె.ప్రసన్నకుమార్, ఎ.అశోక్, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వై.రాము, జి రామన్న, వివిధ ప్రజా సంఘాలు, సిపిఎం నాయకులు పాల్గొన్నారు.



విజయవాడ అజిత్‌సింగ్‌నగర్‌లో ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి హాజరైన వరద బాధితులు

కొండ చరియలు ఘటనలో నిరాశ్రయులకు భోజనం



విజయవాడ మొగల్రాజపురంలో ఇటీవల కొండ చరియలు విరిగిపడిన ఘటనలో నిరాశ్రయులైన వారికి సున్నపుభట్టీల సెంటర్ వద్ద ఉన్న పూలే అంబేద్కర్ భవనంలో ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనాలు ఏర్పాటు చేశారు. వారం రోజులుగా పూలే అంబేద్కర్ భవనంలోని పునారావాస కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న పోలీసు, రెవెన్యూ, మున్సిపల్, మెడికల్, సచివాలయం సిబ్బందికి భోజనం, అల్పాహారం అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి అంద్ర మాల్యాద్రి, డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి జి.క్రాంతికుమార్, పిఎన్ఎం, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శులు ఎస్ అనిల్ కుమార్, జి.రామన్న, ఎ.అశోక్ , యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నక్కా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

అజిత్‌సింగ్‌నగర్‌లో వైద్య శిబిరం ఏర్పాటు

అజిత్‌సింగ్ నగర్‌లో సిపిఎం ఆధ్వర్యంలో వరద బాధితుల కోసం వైద్య శిబిరం ప్రారంబించారు. డాక్టర్ మాకినేని రామారావు, డాక్టర్ కె.భాస్కరరావు స్మారకార్థం వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి వైద్య సేవలందించారు. ఇందుకు ఇండియన్ మెడికల్ అసోసియన్ వారు సహకారం అందించారు. ప్రజా వైద్యశాల కిరణ్ వాస్క్యులర్ సర్జరీ సెంటర్ వైద్యులు డాక్టర్ మాకినేని కిరణ్ సహకారంతో డాక్టర్ జిలాని, సిబ్బంది ప్రభాకర్, సిసింద్రీ, శ్రావణి తదితరులు వైద్య సేవలందించారు. శని, ఆదివారాల్లో 600 మందికిపైగా వైద్య సహాయం పొందారు. జ్వరం, జలుబు, దగ్గు, చర్మవ్యాధులు, ఆయాసం, వాంతులు, విరోచనాలు తదితర వ్యాధులతో బాధపడుతున్న వారికి చికిత్స అందించారు. సుమారు రూ.50 వేల విలువైన మందులను పంపిణీ చేశారు. ఈ శిబిరం సోమవారం కూడా కొనసాగుతుంది.

మరో భోజన పంపిణీ కేంద్రం ఏర్పాటు

వరద ప్రభావిత ప్రాంతాల్లో సిపిఎం ఆధ్వర్యాన ఆదివారం మరో భోజన కేంద్రం ఏర్పాటు చేశారు. కొత్తగా విజయవాడ వాంబేకాలనీలో నిరంతర భోజన కేంద్రం ఏర్పాటు చేయగా, రెండు రోజుల క్రితం అజిత్ సింగ్‌నగర్ పైపుల్ రోడ్డులో ఏర్పాటు చేసిన నిరంతర భోజన పంపిణీ కేంద్రం కొనసాగుతోంది. ఆదివారం 3 వేల మందికిపైగా బాధితులకు రెండు పూటలా భోజనం, రెండు వేల మందికిపైగా అల్పాహారం అందించారు. జోరు వర్షంలోనూ అక్కడికక్కడే వంట చేసి బాధితులకు అందిస్తున్నారు. కేవలం వరద బాధితులే కాకుండా ప్రభుత్వ విధుల్లో పాల్గొంటున్న పోలీసులు, ఎన్‌డిఆర్ఎఫ్, మున్సిపల్, వివిధ శాఖలకు సంబంధించిన సిబ్బంది కూడా భోజనాలు చేశారు. బాధితులకు నిరంతరం భోజనం అందించడంపట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. అవసరాన్ని బట్టి భోజన కేంద్రాన్ని కొనసాగిస్తామని సిపిఎం నేతలు ప్రకటించారు. అలాగే సిపిఎం నేతలు, ప్రజా సంఘాల కార్యకర్తలు అజిత్ సింగ్‌నగర్, పాయకాపురంలోని శాంతినగర్, ప్రకాష్‌నగర్, వాంబే కాలనీ, ఎల్‌బిఎస్ నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి బాధితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, సెంట్రల్ సిటీ కార్యదర్శి బి.రమణారావు, వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిహెచ్.బాబూరావు మాట్లాడుతూ తక్షణ సహాయంతోపాటు వరద ముంపు నుండి శాశ్వత నివారణ చర్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. మొబైల్ వ్యాన్ల ద్వారా నిత్యావసరాలు, కూరగాయలు తక్కువ ధరకు అందించాలని కోరారు. దెబ్బతిన్న వాహనాలకు బీమా పరిహారం చెల్లింపు విషయంపై స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలన్నారు. వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, బస్సులు, ప్రజా రవాణాను పునరుద్ధరించాలని, అసంఘటిత కార్మికులు,చిరు వ్యాపారులు,చేతి వృత్తులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.



అజిత్‌సింగ్‌నగర్‌లో వ్యర్థాలను తొలగిస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శ వర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు.. విద్యార్థి, యువజన సంఘాల నాయకులు



శ్రీశైలం వద్ద 8 గేట్ల ఎత్తివేత



శ్రీశైలం ప్రాజెక్టు : శ్రీశైలం జలాశయానికి ఎగువ ప్రాంతాల నుండి వరద ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. కృష్ణానది నుండి నీటి ప్రవాహం పెరిగింది. దీంతో ఎనిమిది గేట్లను పది అడుగుల మేర ఎత్తి 2,19,096 క్యూసెక్కుల నీటిని నాగార్జున సాగర్‌కు విడుదల చేస్తున్నారు. ఆదివారం సాయంత్రం 6 గంటల సమయానికి ఎగువ జూరాల నుండి 1,69,839 క్యూసెక్కులు, తుంగభద్ర ద్వారా 35,832 మొత్తం కలిపి 2,05,671 క్యూసెక్కుల నీరు వచ్చి చేరింది. అదే సమయానికి శ్రీశైలం జలాశయం నీటిమట్టం 885 అడుగులకుగాను, ప్రస్తుతం 883.40 అడుగులుగా ఉంది. నీటి నిల్వ సామర్థ్యం 206.9734 టిఎంసిలుగా ఉంది. శ్రీశైలం బ్యాక్ వాటర్ నుండి పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీ 20,000 క్యూసెక్కులు, హంద్రీనీవా సుజల స్రవంతికి 1450 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

గడచిన 24 గంటలలో ఎడమ గట్టు భూగర్భ జల విద్యుత్ కేంద్రంలో 16.790 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తిని చేస్తూ 37,116 క్యూసెక్కుల నీటిని, కుడి గట్టు జల విద్యుత్తు కేంద్రంలో 15.329 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తిని చేస్తూ 30,822 క్యూసెక్కులతోపాటు 8 గేట్ల ద్వారా, శ్రీశైలం బ్యాక్ వాటర్ నుండి, విద్యుత్ ఉత్పత్తి ద్వారా కలిపి మొత్తం జలాశయం నుండి 3,08,484 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.



ముంపు ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు పర్యటన

విజయవాడ : బుడమేరు వరద బాధిత ప్రాంతాల్లో ఆదివారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటించారు. ముందుగా ప్రకాశం బ్యారేజీ దెబ్బతిన్న గేట్ల మరమ్మతులను పరిశీలించారు. ఇరిగేషన్ అధికారులు, నిపుణులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం వన్‌టౌన్ కుమ్మరిపాలెం జంక్షన్, సితార సర్కిల్, చిట్టినగర్, మిల్క్ ప్రాజెక్టు మీదుగా జక్కంపూడి వెళ్లారు. ఆయా ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. కుమ్మరిపాలెం సెంటర్లో ఫైర్ ఇంజన్ల ద్వారా రోడ్లు క్లీన్ చేయడాన్ని పరిశీలించారు. జక్కంపూడి వెళ్లి ప్రొక్లయినర్ ఎక్కి ముంపు ప్రాంతాలను పరిశీలించి బాధితులతో మాట్లాడారు. ఆటో డ్రైవర్లతో మాట్లాడి బీమా క్లెయిమ్‌లు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం చిట్టినగర్ సెంటర్, పైపుల రోడ్డు, బిఆర్టిఎస్ రోడ్డు మీదుగా కలెక్టరేట్‌కు చేరుకున్నారు. అధికారులతో సమీక్ష నిర్వహించారు.

పుతిన్ నన్ను కించపర్చాడు : ట్రంప్



రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తన ఎన్నికల ప్రత్యర్థి, అమెరికా వైస్ ప్రెసిడెంట్ కమలా హారిస్‌కు మద్దతు తెలిపినప్పుడు తాను "చాలా బాధపడ్డాను" అని రిపబ్లికన్ అధ్యక్ష అభ్యర్థి డోనాల్డ్ ట్రంప్ అన్నారు. గురువారం వ్లాడివోస్టాక్‌లో జరిగిన అంతర్జాతీయ ఆర్థిక ఫోరమ్‌లో యూఎస్ ఎన్నికలలో మీకు "అభిమానం" ఉన్నదా? అని అడిగినప్పుడు, పుతిన్ హారిస్‌కు బిడెన్ ఆమోదాన్ని అనుసరిస్తానని , "ఆమెకు కూడా మద్దతు ఇస్తానని" చెప్పాడు. "ట్రంప్ తన ముందు వచ్చిన ఏ అధ్యక్షుడి కంటే రష్యాపై ఎక్కువ ఆంక్షలు విధించాడు" అని పుతిన్ అన్నాడు. హారిస్ "అటువంటి చర్యల నుంచి దూరంగా ఉండవచ్చు" అని అన్నారు.

శనివారం విస్కాన్సిన్‌లోని మోసినీ నగరంలో జరిగిన ప్రచార ర్యాలీలో ట్రంప్ మాట్లాడుతూ, ఎన్నికల్లో రష్యా జోక్యం చేసుకుంటోందన్న తప్పుడు వాదనపై వైట్‌హౌస్‌పై విమర్శలు గుప్పించాడు. "అయ్యో ఇది రష్యా, రష్యా, రష్యా మళ్లీ మళ్లీ ఉంది," అని ట్రంప్ అన్నారు. ఆ సమయంలో తాను అధ్యక్షుడిగా వుండి వుంటే ఉక్రెయిన్‌లో వివాదం ఎప్పుడూ జరగదని నొక్కి చెప్పారు. "నాకు పుతిన్ తెలుసు. నాకు ఆయన బాగా తెలుసు. మీకు తెలుసా, అతను కమలను ఆమోదించాడు " అని ట్రంప్ అన్నారు. "అందుకు నేను చాలా బాధపడ్డాను. అతను కమలను ఎందుకు ఆమోదించాడో అని నేను ఆశ్చర్యపోతున్నాను. పుతిన్ "చదరంగం ఆటగాడు" అని ట్రంప్ అభివర్ణించారు. పుతిన్ హారిస్ గురించి "చిరునవ్వుతో" మాట్లాడాడా..! అని తాను ఆశ్చర్యపోతున్నానని ట్రంప్ చెప్పారు.

సిఎన్ ఎన్ తో సహా కొన్ని అమెరికన్ వార్తా సంస్థలు, రష్యన్ నాయకుడు పుతిన్ హారిస్‌ను "కేవలం ట్రోలింగ్" చేస్తున్నాడని సూచించాయి. పుతిన్ ప్రతినిధి, డిమిత్రి పెస్కోవ్, అధ్యక్షుడు ఉద్దేశాన్ని స్పష్టం చేయడానికి నిరాకరించారు. అమెరికా రాజకీయాలు క్రెమ్లిన్‌కు ప్రాధాన్యతా అంశం కాదని పెస్కోవ్ స్పష్టం చేశారు. హారిస్ స్వయంగా ఈ విషయంపై వ్యాఖ్యానించలేదు. అయితే పుతిన్ ఏ అభ్యర్థికి అనుకూలంగా ఉండకూడదని అధ్యక్ష భవనం వ్యాఖ్యానించింది. మాస్కో , కీవ్‌ల మధ్య కొత్త శాంతి చర్చలను వెంటనే ఏర్పాటు చేస్తానని , రష్యా-ఉక్రెయిన్ వివాదాన్ని "24 గంటల్లో" పరిష్కరిస్తానని ట్రంప్ తన ఎన్నికల ప్రచారంలో పదేపదే పేర్కొన్నారు. ఈ విషయంలో క్రెమ్లిన్ సందేహాస్పదంగా ఉంది. అయితే ట్రంప్ వద్ద "మ్యాజిక్ మంత్రదండం" లేదని, అమెరికా మొదట ఉక్రెయిన్‌కు ఆయుధాలను పంపడం మానేయాలని ఇటీవల పెస్కోవ్ అన్నారు.

కొత్త ఫ్రెంచ్ ప్రధానికి సెగ

- మిచెల్‌కు వ్యతిరేకంగా వేలాది మంది ర్యాలీ



పార్లమెంటులో అతిపెద్ద వర్గాన్ని ఎంపిక చేయడాన్ని తిరస్కరించి, సంప్రదాయవాద రాజకీయవేత్త మిచెల్ బార్నియర్‌ను ప్రధానమంత్రిగా నియమించాలని అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ తీసుకున్న నిర్ణయంపై శనివారం ఫ్రాన్స్ లో నిరసనలు పెల్లుబికాయి. ప్రదర్శనకారులు మాక్రాన్ రాజీనామాకు పిలుపునిచ్చారు. "అధికారం దోచుకున్నారు" "ఎన్నికలను హైజాక్ చేశారు" అని ఆరోపించారు.జులై పార్లమెంటరీ ఎన్నికల్లో కూటమి అత్యధిక స్థానాలను గెలుచుకున్నప్పటికీ, గత నెలలో ఫ్రెంచ్ నాయకుడు న్యూ పాపులర్ ఫ్రంట్ (ఎన్ ఇ పి) కూటమి అభ్యర్థి లూసీ కాస్టెట్స్ ను పోస్ట్ కోసం తిరస్కరించారు.

మాక్రాన్ మిచెల్ బార్నియర్‌ను - సెంటర్-రైట్ ది రిపబ్లికన్ (ఎల్ ఆర్) పార్టీ సభ్యుడు , యూరోపియన్ యూనియన్ మాజీ చీఫ్ బ్రెక్సిట్ సంధానకర్తను ప్రధానమంత్రిగా ఎన్నికల తర్వాత రాజీనామా చేసిన గాబ్రియేల్ అట్టల్ స్థానంలో నామినేట్ చేసారు. బార్నియర్ ఎల్ ఆర్ పార్టీ లెజిస్లేటివ్ బ్యాలెట్‌లో 577-సీట్ల నేషనల్ అసెంబ్లీలో 48 సీట్లు సాధించి నాల్గవ స్థానంలో నిలిచింది. పారిస్‌లో పాల్గొన్న 26,000 మందితో పాటు శనివారం దేశవ్యాప్త ప్రదర్శనలలో 110,000 మంది పాల్గొన్నారని అంతర్గత మంత్రిత్వ శాఖ తెలిపింది. ఒక్క పారిస్ లోనే 160,000 మంది నిరసనకారులు వీధుల్లోకి వచ్చారని, 300,000 మంది ఫ్రాన్స్ అంతటా నిరసన తెలిపారని లెఫ్ట్ వింగ్ ఫ్రాన్స్ అన్‌బోడ్ (ఎల్ ఎఫ్ ఐ) పార్టీకి చెందిన మాథిల్డే పనోట్ ఎక్స్ లో రాశాడు. లియోన్, నాంటెస్, నైస్, మార్సెయిల్, రెన్నెస్ సహా ఇతర ప్రధాన నగరాల్లో కూడా ర్యాలీలు జరిగాయి.

"ప్రజాస్వామ్యం రద్దు చేయబడింది!", "మాక్రాన్ తిరుగుబాటును ఆపండి!" అనే బ్యానర్లతో పారిస్‌లో జనాలు కవాతు చేశారు. వారు బాస్టిల్ నుంచి నగరానికి తూర్పు వైపున ఉన్న ప్లేస్ డి లా నేషన్‌కు వెళ్లారు. "మేము మాక్రాన్‌తో విసిగిపోయాం!" ఒక నిరసనకారుడు అన్నాడు. "ఈ రోజు మనం స్పందించకపోతే, రేపు ఫ్రాన్స్ నియంతత్వం చేతిలో మేల్కొంటుంది" అని మరొకరు చెప్పాడు. మాక్రాన్ అతిపెద్ద పార్టీ నుంచి ప్రధానమంత్రిని నియమించే సంప్రదాయాన్ని ఉల్లంఘించారని, "అతను కోరుకున్నది" చేశారని కొందరు ఆరోపించారు. సోషలిస్టులు, కమ్యూనిస్టులు , గ్రీన్స్ తో పాటు ఎన్ ఎఫ్ పి కూటమిలో భాగమైన ఎల్ ఎఫ్ ఐ పార్టీ శనివారం నిరసనలను నిర్వహించింది.

యూరోపియన్ పార్లమెంటరీ ఓటింగ్‌లో అతని మధ్యేతర సమిష్టి వర్గం పేలవంగా పనిచేసినందున మాక్రాన్ ముందస్తు ఎన్నికలను పిలిచాడు. ఫ్రెంచ్ బ్యాలెట్‌లో కూటమి రెండవ స్థానంలో ఉన్నప్పటికీ, ప్రధానమంత్రిని పేర్కొనే ఏకైక అధికారం అధ్యక్షుడికి ఉంది. కొత్త నియామకం ఫ్రాన్స్ లో కొత్త "రాజకీయ శకం"కి నాంది పలుకుతుందని మాక్రాన్ పేర్కొన్నారు.